# గ్రామ పంచాయతీ ఎన్నికలు, 2011

## పోటీ చేయు అభ్యర్థుల కొరకు పుస్తకము.

ప్రచురణకర్త

రాష్ట్ర ఎన్నికల సంఘం

ఆంధ్రప్రదేశ్

3వ అంతస్తు, బుద్ధభవన్,

యం.జి.రోడ్, సికిందరాబాదు-500003.

# విషయసూచిక


| వరుస సంఖ్య | అంశము | పుట సంఖ్యలు పేజీ నెం. |
|---|---|---|
| 1 | అధ్యాయం I - పరిచయం | 1-2 |
| 2 | అధ్యాయం II - అర్హతలు, అనర్హతలు | 3-4 |
| 3 | అధ్యాయం III - ఎన్నికల ప్రకటన | 5- |
| 4 | అధ్యాయంIV - నామినేషన్లు | 6-10 |
| 5 | అధ్యాయంV - నామినేషన్ల పరిశీలన | 11-13 |
| 6 | అధ్యాయంVI - అభ్యర్థిత్వం ఉపసంహరణ | 14 |
| 7 | అధ్యాయంVII - పోటీ చేయు అభ్యర్థుల జాబితా మరియు చిహ్నాముల కేటాయింపు | 15 |
| 8 | అధ్యాయం VIII - ఎన్నికల ఏజెంటు, పోలింగు ఏజెంటు మరియు కౌంటింగు ఏజెంటు నియామకం | 16-18 |
| 9 | అధ్యాయంIX - ప్రచారం కాలావధి | 19-22 |
| 10 | అధ్యాయంX - పోలింగు రోజు | 23-39 |
| 11 | అధ్యాయంXI - ఓట్ల లెక్కింపు మరియు ఫలితాల ప్రకటన | 40-46 |
| 12 | అధ్యాయంXII - ఉప సర్పంచు ఎన్నిక | 47 |
| 13 | అధ్యాయంXIII - ఎన్నికల ఖర్చు లెక్కలు | 48-51 |

# అనుబంధములు


| వరుస సంఖ్య | అనుబంధములు | అంశములు | పేజీ నెం. |
|---|---|---|---|
| 1. | అనుబంధము-I | అభ్యర్థుల అనర్హతల గురించిన శాసనపరమైన నిబంధనల ఉదాహృతులు | 51-57 |
| 2. | అనుబంధము-II | సర్పంచు / సభ్యుని ఎన్నికకు ప్రకటన, నమూనా- I | 58-59 |
| 3. | అనుబంధము-III | నామినేషను పత్రం, నమూనా-III | 60-63 |
| 4. | అనుబంధము-IV | ఉత్తరువు నెం.809/ రా.ఎ.క-బీ1/ 2003, తేదీ 6.9.2003 గత క్రిమినలు చరిత్ర, ఆస్తులు, అప్పులు, బాధ్యతలు, విద్యార్హతలు. | 64-69 |
| 5. | అనుబంధము-IV ఏ | రిటర్నింగు అధికారి సమక్షంలో నామినేషను పత్రంతోపాటు అభ్యర్థి సమర్పించవలసిన డిక్లరేషను | 70-71 |
| 6. | అనుబంధము-V | ఎన్నికల ఖర్చు లెక్కల విషయంలో అభ్యర్థి ఫైలు చేయదగు డిక్లరేషను | 72 |
| 7. | అనుబంధము-VI | స్వీకరించిన నామినేషన్ల జాబితా నమూనా- V | 73 |
| 8. | అనుబంధము-VII | నామినేషన్లు చెల్లుబాటు అయిన అభ్యర్థుల జాబితా, నమూనా-VI | 74 |
| 9. | అనుబంధము-VIII | అభ్యర్థిత్వం ఉపసంహారణకు నోటీసు, నమూనా-VII | 75 |
| 10. | అనుబంధము-IX | అభ్యర్థిత్వ ఉపసంహారణ నోటీసు, నమూనా-VIII | 76 |
| 11. | అనుబంధము-X | పోటీ చేయు అభ్యర్థుల జాబితా, నమూనా-IX | 77 |
| 12. | అనుబంధము-XI | ఎన్నికల ఏజెంట్ల నియామకం, నమూనా-XI | 78 |
| 13. | అనుబంధము-XII | పోలింగు ఏజెంట్ల నియామకం, నమూనా-XII | 79 |

| | | | |
|---|---|---|---|
| 14. | అనుబంధము-XIII | కౌంటింగు ఏజెంట్ల నియామకం, నమూనా-XIII | 80-81 |
| 15. | అనుబంధము-XIV | ఎన్నికల నేరాలు | 82-96 |
| 16. | అనుబంధము-XV | స్థానికసంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడలు కోడు ఆఫ్ కాండక్టు) | 97-105 |
| 17. | అనుబంధము-XVI | నెం.179/ రా.ఎ.సం-బీ1/ 2011, తేదీ. 24.4.2011 ఎన్నికల ప్రచారానికి లౌడు స్పీకర్ల వినియోగం | 106-108 |
| 18. | అనుబంధము-XVII | సర్క్యులరు నెం.177/రా.ఎ.సం-బీ1/2011, తేదీ. 23.5.2011 ఎన్నికల సమయంలో పబ్లికు, ప్రైయివేటు స్థలాలను వికృతం (పాడు) చేయుటను నిరోధించుట | 109-110 |
| 19. | అనుబంధము-XVIII | నెం.174/ రా.ఎ.సం-బీ1/ 2011, తేదీ. 27.5.2011 కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటి ముద్రణపై నిర్బంధనలు | 111-116 |
| 20. | అనుబంధము-XIX | అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు చేయదగు, చేయకూడని వాటిపై మార్గదర్శక సూత్రాలు | 117-122 |
| 21. | అనుబంధము-XX | తుది ఫలితాల షీటు, నమూనా-XXVI | 123 |
| 22. | అనుబంధము-XXI | ఎన్నికల ఫలితాల ప్రకటన, నమూనా-XXVII | 124 |
| 23. | అనుబంధము-XXII | ఎన్నికల రిటర్ను, నమూనా-XXVIII | 125 |
| 24. | అనుబంధము-XXIII | ఎన్నికల ధృవపత్రం (సర్టిఫికేటు), నమూనా-XXIX | 126 |
| 25. | అనుబంధము-XXIV | జి.ఓ.ఎం.ఎస్.నెం.172, తేదీ.10.5.2006 | 127-132 |
| 26. | అనుబంధము-XXV | నెం.168/ రా.ఎ.సం-బీ1/ 2011, తేదీ.18.5.2011 ఎన్నికల ఖర్చు లెక్కలు నిర్వహణ మరియు పరిశీలన | 133-145 |

# పోటీచేసే అభ్యర్థులకు పుస్తకం
# గ్రామపంచాయతీలకు సాధారణ ఎన్నికలు, 2011

## అధ్యాయం-I

### 1. పరిచయం:

గ్రామపంచాయతీ సభ్యుని, సర్పంచ్ పదవికి జరిగే ఎన్నికలో మీరు పోటీచేసే అభ్యర్థిగా వున్నట్లయితే, ఈ పదవులకు జరిగే ఎన్నికలకు వర్తించే శాసనం, నియమావళి, సూచనలకు సంబంధించిన నిబంధనల గురించి మీరు తెలుసుకోవాలి. ఇందువలన, మీ అభ్యర్థిత్వానికి సంబంధించి ఏవయినా పొరపాట్లు చేయకుండ వుండటానికి వీలవుతుంది. కావున మీ సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని క్లుప్తంగా ఎన్నికలకు చెందిన ముఖ్యమయిన, సంబంధిత నియమావళి, సూచనల వివరాలను ఈ పుస్తకంలో పొందుపరచడమయింది.

### 2. పదవీ కాల పరిమితి:

సాధారణ ఎన్నికలో ఎన్నికయిన గ్రామపంచాయతీ సభ్యులు మరియు సర్పంచ్, ఎన్నికల తరువాత గ్రామపంచాయతీ మొదటి సమావేశానికి నిర్ణయించిన తేదీ నుండి 5 సంవత్సరాల కాలం పాటు పదవీకాలపరిమితి ఉంటుంది.

### 3. షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, మహిళలు మరియు వెనుకబడిన తరగతులకు రిజర్వేషను:

ఎస్.సి, ఎస్.టి, బి.సి, మహిళలకు రిజర్వు చేసినట్టి గ్రామపంచాయతీ సభ్యుల మరియు సర్పంచ్ పదవి వివరాలను ప్రతిసారి సాధారణ ఎన్నికలకు ముందు జిల్లా గెజెట్‌లో ప్రకటించటం జరుగుతుంది. ప్రతి గ్రామపంచాయతీకి నియమించబడిన ఎన్నికల అధికారి జారీ చేసే ఎన్నికల నోటీసులో కూడా ఈ సమాచారాన్ని పేర్కొనడమవుతుంది.

### 4. నమోదయిన ఓటర్లు:

గ్రామపంచాయతీ సభ్యుల మరియు సర్పంచ్ పదవులకు ఎన్నికలు వయోజన ఓటు హక్కు ప్రాతిపదికగా జరుగుతున్నాయి. 18 సంవత్సరాలు, ఆ పైబడిన వయస్సు కలిగి వుండి, గ్రామపంచాయతీ ఎన్నికల జాబితాలో ఓటరుగా నమోదయిన ప్రతి వ్యక్తి ఓటు వేయడానికి అర్హుడు.

### 5. గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా:

1994, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టపు సెక్షను 11 యొక్క నిబంధనలు, అందు జారీ చేయబడిన 2000, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (ఓటర్ల జాబితా తయారీ మరియు ప్రచురణ) నియమావళి అనుసరించి, తాజా శాసనసభ ఓటర్ల జాబితాను, ఆయా గ్రామపంచాయతీలలో సంబంధిత జిల్లా పంచాయతీ అధికారులు ప్రచురించారు. అందలి సంబంధిత భాగంలో ప్రస్తుతమున్న 7 నమోదుల ఆధారంగా గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాను తయారు చేయడం జరుగుతుంది.

ఎవరేని వ్యక్తి, ఆతని / ఆమె పేరును చేర్చేందుకు క్లైయిము చేయదలచిన లేక ఏదేని పేరు చేర్చినందుకు ఏదేని ఆక్షేపణ / గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలో గల ఏదేని నమోదులోని వివరాలకు సంబంధించిన ఏదేని ఆక్షేపణను, 1950 ప్రజాప్రాతినిధ్య చట్టపు నిబంధనలు లేదా అందు చేయబడిన, 1960 ఓటర్ల రిజిస్ట్రేషను నియమావళి క్రింద సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గపు ఓటర్ల రిజిస్ట్రేషను అధికారి సమక్షంలో తగిన క్లైయిము లేక ఆక్షేపణ చేయుట ద్వారా మొదట పరిష్కరించుకొనవలెను. అట్టి క్లైయిములు, ఆక్షేపణలను ఓటర్ల జాబితా రిజిస్ట్రేషను అధికారి (రెవిన్యూ డివిజనలు అధికారి) వద్దగాని అసిస్టెంటు ఓటర్ల జాబితా రిజిస్ట్రేషను అధికారి (మండల రెవిన్యూ అధికారి) వద్దగాని దాఖలు చేసుకొనవచ్చును.

అట్టి క్లైయిములు, ఆక్షేపణల ఆధారంగా అసెంబ్లీ నియోజకవర్గపు ఓటర్ల జాబితాలో చేసిన ఏవేని చేర్పులు, తొలగింపులు లేదా దిద్దుబాట్లను, సంబంధిత పంచాయతీరాజ్ సంస్థ ఎన్నికల నోటిఫికేషను జారీ చేయు తేదీ వరకు, ఓటర్ల రిజిస్ట్రేషను అధికారిచే, సంబంధిత గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలో కూడా తగు రీతిగా అట్టి చేర్పులు, తొలగింపులు లేదా దిద్దుబాట్లను చేయవలెను.

## అధ్యాయం-II

### అర్హతలు, అనర్హతలు

(సంబంధిత నిబంధనల ఉదాహృతులను IV **అనుబంధంలో** జతపరచడమయింది.)

**1.** గ్రామపంచాయతీ సభ్యుని లేదా సర్పంచ్ పదవికి అభ్యర్థిగా మీరు పోటీ చేయదలచుకొన్నట్లయితే, ఈ దిగువ వివరించినట్లుగా మీరు కొన్ని అర్హతలను కలిగి ఉండాలి;

(ఎ) గ్రామపంచాయతీ సభ్యుని లేదా సర్పంచ్ సీటుకు మీరు అభ్యర్థి అయినట్లయితే, మీరు ఆ గ్రామపంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితాలో నమోదయిన ఓటరుగా వుండాలి;

(బి) మీరు 21 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు కలిగి ఉండరాదు. నామినేషన్ల పరిశీలన తేదీ నాటికి మీ వయస్సు లెక్కగట్టడమవుతుంది;

(సి) షెడ్యూల్ తెగలకు చెందిన అభ్యర్థుల ద్వారా భర్తీ చేసేందుకు రిజర్వుచేసిన పదవికి మీరు అభ్యర్థిగా వున్నట్లయితే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి షెడ్యూలు తెగలుగా ప్రకటించిన కులాలలో ఏదేని కులానికి మీరు చెంది వుండాలి. షెడ్యూలు తెగకు చెందిన అభ్యర్థి రిజర్వు చేయబడని స్థానం నుండి కూడా పోటీ చేయవచ్చును;

(డి) షెడ్యూల్ కులాలకు లేదా వెనుకబడిన తరగతులకు రిజర్వుచేసిన పదవికి మీరు అభ్యర్థిగా వున్నట్లయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన, సందర్భాన్ని బట్టి, షెడ్యూల్ కులాలు లేదా వెనుకబడిన తరగతులుగా ప్రకటించిన ఏదేని కులానికి మీరు చెంది వుండాలి. షెడ్యూలు కులానికి లేక వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థి రిజర్వుచేయబడని స్థానం నుండి కూడా పోటీ చేయవచ్చును;

(ఇ) మహిళలకు రిజర్వుచేసిన పదవికి పోటీ చేసేందుకు మీరు మహిళ అయి ఉండాలి. అయినప్పటికి, మహిళ అభ్యర్థి అదే క్యాటగిరిలో జనరల్ సీటుకు కూడా పోటీ చేయవచ్చును. అంతేకాకుండా రిజర్వుడు క్యాటగిరి (ఎస్.టి, ఎస్.సి, బి.సి) కి చెందిన అభ్యర్థి రిజర్వు చేయనట్టి సీటు నుండి కూడా పోటీ చేయవచ్చును.

**2.** మీరు అభ్యర్థిగా వుండాలనుకున్నట్లయితే, నామినేషన్లు పరిశీలనకు నిర్ణయించిన తేదీ నాటికి ఈ క్రింది అనర్హతలలో దేనినీ మీరు కలిగి వుండకూడదు:

(ఎ) నైతిక కర్తవ్యాపేక్షకు పాల్పడిన నేరానికిగాను క్రిమినల్ కోర్టు మీకు కారాగారశిక్షను విధించి వుండకూడదు. అట్టి శిక్ష ముగిసిన తేదీనుండి అయిదు సంవత్సరాల కాలం పాటు ఈ అనర్హతవుంటుంది;

(బి) 1955, పౌరహక్కుల పరిరక్షణచట్టం క్రింద నేరానికిగాను మీకు కారాగారశిక్షను విధించి వుండకూడదు;

(సి) 1994, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షను 19ఏ, 19బీ, లేక 20ఏ లో పేర్కొన్న నేరానికి సంబంధించి మిమ్ములను దోషిగా నిర్ణయించి వుండకూడదు;

(డి) మీరు అస్వస్థచిత్తాన్ని లేదా మూగతనాన్ని కలిగి వుండకూడదు;

(ఇ) మీరు దివాలాదారు లేదా అప్పు చెల్లించనివారుగా న్యాయ నిర్ణయం చేయబడినవారై వుండరాదు;

(ఎఫ్) గ్రామపంచాయతీ, మండలపరిషత్తు, జిల్లాపరిషత్తు లేక రాష్ట్ర లేక కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఏదేని పని లేక కాంట్రాక్టులో ఎలాంటి ఆసక్తిని కలిగి ఉండరాదు;

(జి) గ్రామపంచాయతీ తరఫున వేతన న్యాయ ప్రాక్టీషనర్‌గా లేక దానికి విరుద్ధంగా న్యాయ ప్రాక్టీషనరుగా మీరు నియమితులై వుండకూడదు;

(హెచ్) రాష్ట్ర ప్రభుత్వం 25 శాతానికి తక్కువకాని షేరు కాపిటలు కలిగిఉన్న ఏదేని కంపెనీ లేక కార్పోరేషను (సహకార సంఘం కానట్టి)కు మేనేజరు లేక కార్యదర్శిగా నియమించబడరాదు;

(ఐ) గ్రామంలోని ఏదేని భాగంపై అధికారపరిధిలో 1973, క్రిమినల్ ప్రొసీజరు కోడ్ క్రింద మీరు గౌరవ మేజిస్ట్రేట్‌గా వుండకూడదు;

(జె) గ్రామపంచాయతీకి సంబంధించి గత ఆర్థిక సంవత్సరంతో సహా ఆ సంవత్సరం వరకు విశ్వాసబద్ధమయిన సామర్థ్యంతో, కాకుండా ఇతర సర్‌చార్జీ చేసిన పైకాలతో సహా ఏదేని బకాయిలను చెల్లించాల్సివున్నట్లయితే, వీటి విషయంలో బిల్లును లేదా నోటీసును తగువిధంగా అందజేసి, చెల్లింపుకోసం అందులో ఏదయినా సమయాన్ని నిర్ధిష్టపరచివున్నచో అట్టి సమయం ముగిసి వుండి, సదరు బకాయిలను మీరు చెల్లించకుండా వుండకూడదు;

(కె) గ్రామసేవకుడుగా లేక కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ లేక స్థానిక ప్రాధికారవర్గపు లేక ప్రభుత్వ నిధులనుండి సహాయం పొందే ఏదేని సంస్థ ఉద్యోగిగా లేక అధికారిగా ఉండరాదు. రాష్ట్ర శాసనసభ లేక పార్లమెంటు చేసిన శాసనం క్రింద ఏర్పాటు చేయబడిన ఏదేని బాడీ (సంస్థ) ఆఫీసు బేరరుగా ఉండరాదు;

(ఎల్) రాష్ట్ర శాసనమండలి (స్టేటు లెజిస్లేచరు) ఎన్నికల నిమిత్తం ప్రస్తుతం అమలులో ఉన్న ఏదేని శాసనం ద్వారా లేక దాని క్రింద మీరు అనర్హులుగా ఉండరాదు;

(ఎం) ఇద్దరికంటే ఎక్కువమంది పిల్లలను కలిగి వున్నందులకు చట్టంలోని 19(3) విభాగం క్రింద మిమ్ములను అనర్హులుగా చేసి వుండకూడదు.

# అధ్యాయం-III

## ఎన్నికల నోటిఫికేషన్ (ప్రకటన)

గ్రామపంచాయతీ సభ్యులను, సర్పంచ్‌ను ఎన్నుకోవలసిందిగా గ్రామపంచాయతీ ఓటర్లను కోరుతూ 2006 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఎన్నికల నిర్వహణ నియమావళి (ఇక మీదట ఎన్నికల నిర్వహణ నియమావళిగా పేర్కొనడమవుతుంది) లోని 4వ నియమం క్రింద రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటనను జారీచేసిన వెంటనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుంది. సదరు ప్రకటనను ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించడమవుతుంది.

సదరు ప్రకటన జారీ చేయగానే, సంబంధిత ఎన్నికల అధికారి, (రిటర్నింగు అధికారి) 1వ నమూనా **(అనుబంధం II)** లో గ్రామపంచాయతీకి ఉద్దేశించిన ఎన్నికల బహిరంగ నోటీసును ఇస్తారు.

రిటర్నింగు అధికారి ఎన్నికల ప్రకటన ప్రచురించబడిన తేదీన గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాను గ్రామపంచాయతీ నోటీసుబోర్డులో అంటించవలెను.

**ఎన్నికల వివిధ దశలకు నిర్ణయించిన తేదీలు ఈ క్రింది మార్గదర్శకాలకు లోబడి వుంటాయి, అవేవంటే:**

ఎ) నామినేషన్లు వేయడానికి చివరితేదీ, ప్రభుత్వ సెలవుదినము అయినను,కాకున్నను, రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల ప్రకటనను ప్రచురించిన తరువాత నాల్గవ రోజు కంటే ముందుగాని, పదవరోజుకంటే తరువాత గాని వుండకూడదు;

బి) నామినేషన్లు పరిశీలించే తేదీ, ప్రభుత్వ సెలవు దినమయినను, కాకున్నను, నామినేషన్లు వేయడానికి నిర్ణయించిన చివరితేదీ మరుసటిరోజు అయి వుండాలి;

సి) నామినేషన్లు నిరాకరణపై అపీలును దాఖలు చేసుకునే తేదీ, నామినేషన్ల పరిశీలనకు నిర్ణయించిన తేదీకి మరుసటిరోజు అయి వుండాలి. అపీలును పరిష్కరించే తేదీ, అపీలును దాఖలు చేసుకునేందుకు నిర్ణయించిన తేదీకి మరుసటిరోజు అయివుండాలి;

డి) అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకునే చివరితేదీ, సమయం, ప్రభుత్వ సెలవుదినమయినను, కాకున్నను నామినేషన్ల పరిశీలనకు నిర్ణయించిన తేదీ తరువాత వచ్చే మూడవరోజు మధ్యాహ్నం 3 గంటలకు మించినదిగా వుండకూడదు;

ఇ) ఎన్నిక జరుగవలసిన అవసరమున్నట్లయితే, జరిగే తేదీ లేదా తేదీలలో మొదటిది, అభ్యర్థిత్వాల ఉపసంహరణకు నిర్ణయించిన చివరితేదీ తరువాత అయిదవ రోజు కంటే ముందు తేదీగా వుండకూడదు;

ఎఫ్) గ్రామపంచాయతీ వార్డు సభ్యుని మరియు సర్పంచు పదవులకు పోలింగు పూర్తి అయిన రోజుననే ఓట్ల లెక్కింపును చేపట్టవలెను.

# అధ్యాయం-IV

## నామినేషన్లు

**1. <u>నామినేషన్ల స్వీకరణకు నిర్ణయించిన తేదీ, సమయం:-</u>**

నామినేషన్ల స్వీకరణకు నిర్ణయించిన తేదీని, సమయాన్ని, రాష్ట్ర ఎన్నికల సంఘం జారీచేసే ఎన్నికల ప్రకటనలోను, ఎన్నికల అధికారి జారీచేసే ఎన్నికల నోటీసులోను కూడా తెలియజేయడమవుతుంది. సాధారణంగా నామినేషన్లు ప్రభుత్వ సెలవుదినములతో సహా ఎన్నికల నోటీసులో ప్రకటించిన అన్ని రోజులలో (ఉదయం 11 గంటలు, మధ్యాహ్నం 3 గంటల మధ్య) స్వీకరించడమవుతుంది.

**2. <u>నామినేషన్లను దాఖలు చేసే సమయంలో గమనించవలసిన ముఖ్యాంశాలు:</u>**

నామినేషన్‌పత్రం నిర్ణీత నమూనా (3వ నమూనా) లో వుండాలి. నామినేషను ఫారం ప్రతిని **IIIవ అనుబంధంలో** జతపరచడమయింది. నామినేషన్ పత్రాలను దాఖలు చేసే సమయంలో మీరు ~~ఈ~~ క్రింది అంశాలను గమనించాలి:-

(ఎ) మిమ్ములను ప్రతిపాదించే వ్యక్తి గ్రామపంచాయతీలో నమోదయిన ఓటరుగా వుండాలి;

(బి) సర్పంచు పదవికి మిమ్ములను ప్రతిపాదించే వ్యక్తి సంబంధిత గ్రామపంచాయతీలోని ఏదేని వార్డులో రిజిస్టరయిన ఓటరుగా ఉండాలి;

(సి) ఒకే పదవికి విడిగా ఒక్కరికంటే ఎక్కువ మంది ప్రతిపాదకులు మిమ్ములను వేర్వేరు నామినేషన్ పత్రాలలో నామినేటు చేయవచ్చును;

(డి) చట్టంలోని సెక్షను 234(1) క్రింద ఒకటికంటే ఎక్కువ వార్డులకు మీరు పోటీచేయడానికి వీలుపడదు. అయితే, ఒకటికంటే ఎక్కువ వార్డులకు మీరు నామనేషన్లను దాఖలు చేసుకొని, నామినేషన్ల ఉపసంహారణకు నిర్ధారించిన సమయంలోపల మీ అభీష్టం మేరకు ఒకే వార్డుకు సంబంధించిన ఒక నామినేషను తప్ప మిగతా అన్నింటిని ఉపసంహారించుకోవచ్చును. ఆవిధంగా చేయనట్లయితే, మీ అన్ని నామినేషన్లు చెల్లుబాటు కాకుండాపోతాయి;

(ఇ) ఎన్నికలో పోటీచేసేందుకు మీ సంసిద్ధతను తెలియజేస్తూ, ప్రతి నామినేషన్ ఫారంలోని డిక్లరేషనులో మీరు సంతకం చేయాలి;

(ఎఫ్) నామినేషన్ దాఖలు చేసేందుకు నిర్ణయించిన సమయంలో, నిర్ణయించిన తేదీలలో మీ నామినేషను పత్రాన్ని స్వయంగా మీరుగాని, మీ ప్రతిపాదకుడుగాని సమర్పించేటట్లు చూడటంలో తగువిధంగా జాగ్రత్త తీసుకోవాలి. మీ నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారికి (రిటర్నింగు అధికారి) లేదా ఆయన ద్వారా అధికారం పొందిన వ్యక్తికి ఎన్నికల నోటిఫికేషన్ నిర్ధిష్టపరచిన ప్రదేశంలో సమర్పించాలి. నామినేషన్ ఫారం అన్ని విధాల సమగ్రంగా వుండేటట్లు చూడాలి. నామినేషన్లు దాఖలు చేయడానికి చివరి తేదీన నిర్ధిష్టపరచిన సమయం తరువాత దాఖలయిన నామినేషను ఫారాలను నిరాకరించడమవుతుంది;

(జి) నామినేషను పత్రం సమర్పించిన మీదట, ఎన్నికల అధికారి (రిటర్నింగు అధికారి) లేదా ఆయన ద్వారా అధికారం పొందినట్టి వ్యక్తి, నామినేషను పత్రంలో పేర్కొన్న వ్యక్తి, ఆయన ప్రతిపాదకుని పేర్లు ఎన్నికల జాబితా నెంబర్లు ఎన్నికల జాబితాలో నమోదయినట్లుగానే వున్నాయని స్వయంగా సంతృప్తి చెందాలి;

(హెచ్) అభ్యర్థి లేదా ఆయన ప్రతిపాదకుని పేరుకు సంబంధించి లేదా అభ్యర్థికి లేదా ఆయన ప్రతిపాదకునికి సంబంధించిన ఇతర వివరాల విషయంలో ఎన్నికల జాబితాలో లేదా నామినేషను పత్రంలో అవి సరిగా లేకపోయినా వ్రాతపొరపాటు లేదా ముద్రణా దోషం వున్ననూ, సందర్భాన్నిబట్టి, అభ్యర్థి లేదా ప్రతిపాదకుని గుర్తింపునకు సంబంధించి ఇతర విధంగా సహేతుకమయిన సందేహం ఏదీ లేకుండా రుజువయినట్లయితే సదరు దోషాలు నామినేషనుకు ఆటంకంగా వుండకపోవచ్చును;

(ఐ) నామినేషను పత్రాన్ని దాఖలు చేసేటప్పుడు, నామినేషను పత్రం ఎవరి సమక్షంలో దాఖలయిందో అట్టి ఎన్నికల అధికారి సదరు నామినేషను పత్రాన్ని అంగీకరించి మీకు ఇచ్చే తిరుగు రసీదును భర్తీ చేసి, అందులో సంతకం చేసేటట్లు చూడాలి;

(జె) నామినేషన్ల పరిశీలనకు నిర్ణయించిన సమయం, తేదీ, ప్రదేశం మున్నగువాటికి సంబంధించిన వివరాలను కలిగివుండే నామినేషన్ పత్రం రసీదును తీసుకోవడం మరచిపోకండి. ఈ విషయంలో నిర్లక్ష్యం చేయవద్దు.

**3. <u>నామినేషన్లతోపాటుగా రూఢి ప్రకటన (డిక్లరేషను):</u>**

**1. <u>ఎస్.సి, ఎస్.టి, బి.సి తరగతులకు సంబంధించిన రూఢి ప్రకటన (డిక్లరేషను):</u>**

(ఎ) రిజర్వుడు సీటుకు మీరు అభ్యర్థిగా వున్నట్లయితే, 3వ నమూనా **(IIIవ అనుబంధం)** లో నామినేషన్ పత్రానికి జతపరచిన డిక్లరేషను ఇచ్చి, అందులో మీరు సభ్యుడుగా వున్న ఫలాన తెగ లేదా కులం లేదా తరగతిని, ఆ తెగ లేదా కులం సందర్భాన్ని బట్టి ఏ షెడ్యూల్డు తెగలు లేదా షెడ్యూల్డు కులానికి లేదా వెనుకబడిన తరగతికి చెందినచో ఆ విషయాన్ని మీరు నిర్ధిష్టపరచాలి. ఈ రూఢి ప్రకటనను ఎవరేని ప్రభుత్వ గెజిటెడు అధికారి సమక్షమున లేక మండల రెవిన్యూ అధికారి సమక్షంలోనయినా చేయాలి;

(బి) షెడ్యూల్డు కులం లేదా షెడ్యూల్డు తెగ లేక వెనుకబడిన తరగతికి చెందిన సభ్యుడయిన అభ్యర్థి 10(1) నియమంలో రాష్ట్ర ఎన్నికల కమీషను నిర్ధిష్టపరచినట్లుగా రాయితీతోకూడిన డిపాజిటుకు హక్కు కలిగి వుంటారు. రాయితీతోకూడిన రేటుకు అర్హులయిన అభ్యర్థికూడా తన క్లెయిం మేరకు తాను షెడ్యూల్డు కులం లేదా షెడ్యూల్డు తెగకు చెందిన లేక వెనుకబడిన తరగతికి చెందిన వ్యక్తి అని పేర్కొంటూ తన నామినేషను పత్రంతోపాటుగా **(అనుబంధం-III)** లోని 3వ నమూనాకు (నామినేషను పేపరు) జతపరచిన రూఢి ప్రకటనను కూడా జతపరచాలి.

## 2. క్రిమినలు యాంటిసిడెంట్సు (నేరచరిత్ర) ఆస్తులు, బాధ్యతలు (లయబిలిటీసు) మరియు విద్యార్హతలు:

రాష్ట్ర ఎన్నికల కమీషను కోరినవిధంగాను, ఎన్నికల నిర్వహణ నియమావళిలోని నియమం 9(3) ప్రకారం ప్రతి అభ్యర్థి తన నామినేషను పత్రంతోపాటు ఆయన క్రిమినలు యాంటిసిడెంట్లు (నేరచరిత్ర), ఆస్తులు, బాధ్యతలు మరియు విద్యార్హతలకు సంబంధించి ఒక డిక్లరేషనును కూడా దాఖలు చేయవలెను. అది నిబంధించబడిన నమూనాలో ఉండి, దానిపై సాక్షుల సంతకం ఉండవలెను.

ఈ విషయంలో రాష్ట్ర ఎన్నికల కమీషను, 2003 సెప్టెంబరు 6వ తేదీ గల నిర్దేశం నెం.809 /రా.ఎ.క-బీ1 /2003 లో ఉత్తరువు జారీ చేసింది. తరువాత 2003, అక్టోబరు 24వ తేదీ గల ఉత్తరువు నెం.809/ రా.ఎ.క.బీ1/2003-8 లో దానిని ఇంకనూ సవరించింది.(సవరించబడిన ఉత్తరువు ప్రతిని అనుబంధం- IV లో) జతపరచడం జరిగింది. సదరు ఉత్తరువుననుసరించి-

(ఏ) గ్రామపంచాయతీ సభ్యుని లేక సర్పంచు పదవికి జరిగే ఎన్నికలో ప్రతి అభ్యర్థి తన నామినేషను పత్రంతోపాటు క్రిమినలు యాంటిసిడెంట్సు (గత నేరచరిత్ర), ఆస్తులు, బాధ్యతలు, విద్యార్హతలకు సంబంధించిన పూర్తి వివరాలను **అనుబంధం-IV(ఏ)** లో జతపరచిన విధంగా స్వయం డిక్లరేషను రూపంలో ఇద్దరు సాక్షుల సంతకంతో సమర్పించవలెను;

(బి) అభ్యర్థి లేక ఆయనను ప్రతిపాదించిన వ్యక్తి సదరు డిక్లరేషనును సమర్పించనట్లయితే, సదరు ఉత్తరువును ఉల్లంఘించినట్లు అవుతుంది. రిటర్నింగు అధికారి నామినేషన్ల పరిశీలన సమయంలో సంబంధిత అభ్యర్థి నామినేషనును తిరస్కరించవలెను.

## 3. ఎన్నికలు ఖర్చు, లెక్కలు గురించిన డిక్లరేషను:

అభ్యర్థి, **అనుబంధం-V** లో తెలిపిన నమూనాలో ఎన్నికల ఖర్చు నిర్వహణకు సంబంధించి, నామినేషనుల పరిశీలనకు స్థిరీకరించిన తేదీ మరియు సమయంలో రిటర్నింగు అధికారి సమక్షంలో ఒక డిక్లరేషనుపై సంతకం చేయవలెను. రిటర్నింగు అధికారి ఆ డిక్లరేషనుపై కౌంటరు సంతకం చేయవలెను.

## 4. డిపాజిట్లు:

ఎన్నికల నిర్వహణ నియమావళిలోని నియమం 10(1) ననుసరించి రాష్ట్ర ఎన్నికల కమీషను నిబంధించునట్టి డిపాజిటు మొత్తాన్ని, నామినేషనుపత్రం సమర్పించు సమయాన లేక అంతకుముందు ప్రభుత్వ ట్రెజరీలో లేక సంబంధిత స్థానిక సంస్థ అక్కౌంటును కలిగి ఉన్న బ్యాంకులోగాని జమ చేయవలెను లేదా జమ చేయించవలెను. నగదు రూపంలో అయినట్లయితే రిటర్నింగు అధికారికి చెల్లించవలెను. డిపాజిటును నగదురూపంలో చెల్లించిన యెడల, అందుకు సంబంధించిన రశీదును రిటర్నింగు అధికారి నుండి పొందవలెను.

రాష్ట్ర ఎన్నికల కమీషను ఈ క్రింద తెలిపిన డిపాజిట్ల రేట్లు నిర్దేశిస్తూ ప్రకటన చేసింది.

| పదవి | షె.కు/ షె.తె/ వె.త చెందిన వారు జమ చేయవలసిన డిపాజిటు | మిగిలినవారు జమ చేయవలసిన డిపాజిటు |
|---|---|---|
| సర్పంచి, గ్రామపంచాయతీ<br>సభ్యుడు, గ్రామపంచాయతీ | రూ. 60 | రూ.200 |

పైన తెలిపిన డిపాజిట్టు చేసిననే తప్ప ఏ అభ్యర్థిగాని తగురీతిగా నామినేషను వేసినట్లు భావించరాదు.

ఒక అభ్యర్థి ఒకే సీటుకు ఒకటికంటే ఎక్కువ నామినేషన్లను సమర్పించిన యెడల ఒకే డిపాజిట్టును మాత్రమే చేయవలసి ఉంటుంది.

ఎస్.సి/ ఎస్.టి/ వె.త/ లకు చెందిన వ్యక్తి, ఆయన రిజర్వుడు సీటు లేదా రిజర్వు చేయని సీటుకు పోటీ చేస్తున్నాడా అనే దానితో నిమిత్తం లేకుండా నిర్ధిష్టపరచిన రాయితీరేటు చొప్పున డిపాజిటు చేయవలె నన్నచో నమూనా-III లోని (నామినేషనుపత్రం) భాగం-3 లో డిక్లరేషన్ సమర్పించవలెను.

డిపాజిటు చేయవలసిన మొత్తాన్ని అభ్యర్థి లేక ఆయన ద్వారా మండలపరిషత్తు, లేక జిల్లాపరిషత్తు ఖాతాకు చేసిన చెల్లింపునకు ప్రభుత్వ ట్రెజరీ లేక బ్యాంకునుండి పొందిన రశీదును రిటర్నింగు అధికారికి అందజేసిన యెడల డిపాజిటు చేసినట్లు భావించవలెను.

## 5. డిపాజిటులను పరిష్కరించుట:

డిపాజిటు చేసిన లేక డిపాజిటు చేయబడిన ఎవరేని వ్యక్తి నుండి నిర్ధిష్టపరచబడిన సమయంలోపల ఎట్టి నామినేషను పత్రం అందని యెడల లేక అట్టి వ్యక్తి నామినేషను పత్రం తిరస్కరించబడిన యెడల లేదా ఆ వ్యక్తి తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొన్నయెడల డిపాజిటు చేసిన వ్యక్తికి దానిని వాపసు చేయవలెను.

పోలింగు ప్రారంభానికి ముందు ఎవరేని అభ్యర్థి మరణించినట్లయితే,-

(ఎ) అభ్యర్థి స్వయంగా డిపాజిటు చేసిన దానిని, ఆయన శాసనిక వారసులకు వాపసు చేయవలెను; లేక

(బి) అభ్యర్థి తరపున డిపాజిటు చేయబడిన యెడల, దానిని డిపాజిటు చేసిన వ్యక్తికి లేక ఆతని శాసనిక వారసునికి వాపసు చేయవలెను.

పైన తెలిపినట్టి డిపాజిటు చేసిన అభ్యర్థి ఎన్నిక కానియెడల, అందరి అభ్యర్థులకు పోలైన చెల్లుబాటు అయిన మొత్తం ఓట్లలో ఎనిమిది(8) శాతానికి మించకుండా సదరు అభ్యర్థికి ఓట్లు లభించినట్లయితే, ఆయన చేసిన డిపాజిటు ప్రభుత్వానికి చెందవలెను. డిపాజిటు ప్రభుత్వానికి కోల్పోయిన సందర్భంలో రిటర్నింగు అధికారి, ఆ సంగతిని సకారణంగా సంబంధిత వ్యక్తికి ఉత్తరువు ద్వారా తెలియజేయవలెను.

అభ్యర్థులు చేసిన డిపాజిట్లు, ప్రభుత్వానికి కోల్పోకుండా ఉన్నట్లయితే, ఎన్నికల ఫలితాలు ప్రచురించబడిన తరువాత 30 రోజులలోపల అభ్యర్థికి లేదా ఆయన తరపున డిపాజిటు చేసిన వ్యక్తికి వాపసు చేయవలెను.

ఎన్నికల ఫలితాలు ప్రచురించబడిన వెనువెంటనే రిటర్నింగు అధికారి లేదా ఈ విషయంలో జిల్లా కలెక్టరు అధికారమిచ్చిన వ్యక్తి, డిపాజిట్టు వాపసు చేయబడినదీ లేక ప్రభుత్వానికి కోల్పోయినదీ ఒక ఉత్తరువును జారీ చేయవలెను. సంబంధిత ఎగ్జిక్యూటివు అధికారి, ఫలితాల ప్రచురణ జరిగిన 30 రోజులలోపల అభ్యర్థికి లేక ఆయన శాసనిక వారసులకు అట్టి డిపాజిటును వాపసు చేయవలెను.

## 6. <u>నామినేషనుల జాబితా ప్రచురణ:</u>

నామినేషను పత్రాల స్వీకరణకు చివరి తేదీన, వాటి స్వీకరణకు స్థిరీకరించిన సమయం ముగిసిన తరువాత వెనువెంటనే రిటర్నింగు అధికారి లేక ఆయనచే ఈ విషయంలో ప్రాధికారమీయబడిన వ్యక్తి నమూనా-5 **(అనుబంధం VI )** లో స్వీకరించిన నామినేషన్ల జాబితాను ఎన్నికల నోటీసులో నిర్ధిష్టపరచిన స్థలం, తేదీ, మరియు సమయంలో పరిశీలనకు చేపట్టడం జరుగుతుందని తెలిపే నోటీసులో ప్రచురించవలెను.

# అధ్యాయం-V

## నామినేషన్ల పరిశీలన

### 1. పరిచయం:

(1) ఎన్నికల ప్రక్రియలో తరువాత దశ ఎన్నికల (రిటర్నింగు) అధికారిచే నామినేషన్ పత్రాల పరిశీలన. చట్టం ప్రకారం ఎన్నికల అధికారి ఎన్నికల అనుసూచిలో పరిశీలన కోసం నిర్ణయించిన తేదీ, సమయం మరియు స్థలంలో తాను స్వీకరించిన నామినేషన్ పత్రాలన్నింటిని పరిశీలించాలి.

(2) నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగు అధికారి మాత్రమే పరిశీలిస్తారు. ఇతరులెవ్వరు పరిశీలించరు. అయినప్పటికి, ఎన్నికల అధికారి అనివార్య పరిస్థితుల్లో సదరు కర్తవ్యాలను నిర్వహించలేనట్లయితే, సహాయ ఎన్నికల అధికారి నామినేషన్ల పరిశీలనను నిర్వహించవచ్చును. మీరు, మరియు లేదా మీ ప్రతిపాదకులలో ఎవరేని ఒకరు, మీరు వ్రాతపూర్వకంగా అధికారమిచ్చిన ఎవరేని ఇతర వ్యక్తి ఒకరు మాత్రమే పరిశీలన జరిగే సమయంలో హాజరవడానికి అనుమతించడమవుతుంది. ప్రతిపాదకుడు కాకుండా, పరిశీలన సమయంలో అక్కడ వుండడానికి మీరు వ్రాతపూర్వకంగా అధికారమిచ్చే వ్యక్తి గ్రామపంచాయతి ఎన్నికలకు సంబంధించిన నియమావళి, కార్యవిధానం తెలిసినవారై వుండేటట్లు చూడాలని మీకు సలహా ఇవ్వడమయింది. ఇందువలన, పరిశీలన సమయంలో ఆయన మీకు అవసరమైన మేరకు ప్రయోజనం కలిగేటట్లు చూడడానికి వీలవుతుంది. పరిశీలన సమయంలో మీరే స్వయంగా హాజరయ్యేటట్లయితే, మీరే శ్రద్ధగా చూచుకొనడానికి వీలవుతుంది.

(3) పరిశీలన సమయంలో మీతో సహా ముగ్గురు వ్యక్తులు హాజరుకావచ్చును. అభ్యర్థులనుండి అందిన నామినేషను పత్రాలన్నింటిని పరీక్షంచడానికి సహేతుకమయిన సదుపాయాలన్నిటిని పొందడానికి మీరు హక్కు కలిగివుంటారు. మీరు ఏదేని నామినేషను పత్రం విషయంలో ఏదయినా వాస్తవమయిన, ఆవశ్యకమయిన ఆక్షేపణను తెలియజేయవచ్చును. అయితే, అల్పమయిన, అసంబద్ధమయిన లేక సాంకేతికపరమయిన ఆక్షేపణలను చేయకూడదు.

### 2. నిరాకరించడానికి గల కారణాలు:

ఈ క్రింద తెలియజేసిన కారణాలలో ఏ ఒక్కదానినైనా పురస్కరించుకొని, మీ నామినేషను పత్రాన్ని నిరాకరించడానికి ఎన్నికల రిటర్నింగు అధికారి సమర్థతను కలిగివుంటారు-

(ఎ) పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షను-17 (విభాగం) క్రింద, అభ్యర్థిగా మీరు అర్హతను కలిగివుండనట్లయితే; లేదా

(బి) పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షను 18 లేదా 19 లేదా 19ఏ లేదా 19బీ లేక 20ఏ 'విభాగాల' క్రింద అభ్యర్థిగా నీవు అనర్హుడవా; లేదా

(సి) నీ నామినేషన్ పత్రాన్ని సకాలంలో అందజేయలేదా; లేదా

(డి) నీవు లేదా నీ ప్రతిపాదకుడు మినహా వేరొకరిద్వారా ఎన్నికల అధికారి లేదా సహాయ ఎన్నికల (రిటర్నింగు) అధికారికి నీ నామినేషను పత్రాలను అందచేయడం జరిగిందా; లేదా

(ఇ) ఎన్నికల అధికారి జారీచేసిన పబ్లిక్ నోటీసులో నిర్ధేశించిన స్థలంలో నీ నామినేషను పత్రాలు అందజేయడం జరగలేదా; లేదా

(ఎఫ్) ఎన్నికల (రిటర్నింగు) అధికారి లేదా ఇందుకు సంబంధించి ఆయన అధికారమిచ్చిన వ్యక్తికి కాకుండా ఇతర వ్యక్తికి నీనామినేషన్ పత్రాన్ని అందజేయడం జరిగిందా; లేదా

(జి) నీ నామినేషన్ పత్రం నిర్ధేశించిన నమూనాలో లేదా; లేదా

(హెచ్) నామినేషన్ పత్రాలలో సంతకాల కొరకు కేటాయించిన స్థలాలలో నీవు, లేదా నీ ప్రతిపాదకుడు లేదా ఇద్దరు సంతకాలు చేయలేదా; లేదా

(ఐ) చట్టాన్ని అనుసరించి నీవు అవసరమైన డిపాజిటు చెల్లించలేదా; లేదా

(జె) నామినేషనుపత్రాలపై అభ్యర్థి లేదా ప్రతిపాదకుని సంతకం వాస్తవమైనది కాదా; లేదా

(కె) షెడ్యూల్డు కులం లేదా షెడ్యూల్డు తెగలు లేదా వెనకబడిన తరగతులు లేదా మహిళలకు రిజర్వుచేసిన సీటుకు నీవు ఆ వర్గాలకు చెందనప్పటికి నామినేషను దాఖలు చేయడం జరిగిందా; లేదా

(ఎల్) నీ ప్రతిపాదకుడు సంబంధిత వార్డులోని ఓటరు కాడా; లేక

(ఎం) సర్పంచు పదవికి నీ ప్రతిపాదకుడు సంబంధిత గ్రామపంచాయతీలోని ఏదేని వార్డులోని ఓటరు కాడా; లేక

(ఎన్) క్రిమినలు యాంటిసిడెంట్సు, ఆస్తులు, బాధ్యతలు, విద్యార్హతలకు సంబంధించిన సమాచారాన్ని తెలిపేందుకు రాష్ట్ర ఎన్నికల కమీషను సూచించిన విధంగా డిక్లరేషను అందజేయలేదా, అది నిర్ణీత నమూనాలో లేదా, దానిపై ఇద్దరు సాక్షులు సంతకం చేయలేదా.

**3. <u>పరిశీలన సమయంలో నీవు సమర్పించవలసిన పత్రాలు, ఇతరములు:</u>**

నీ నామినేషను పత్రానికి వ్యతిరేకంగా రాగల ఆక్షేపణలకు సమాధానం సమకూర్చేందుకు, నామినేషన్ పత్రాల పరిశీలన సమయంలో ఈ క్రింది పత్రాలను నీవద్దే సిద్ధంగా వుంచుకోవాలి, అవేవంటే-

(ఎ) నీ పేరు, నీ ప్రతిపాదకుని పేరు కలిగిన ప్రస్తుత ఎన్నికల జాబితా ప్రతి లేదా ఎన్నికల జాబితాలోని సంబంధిత భాగపు ప్రతి లేదా ఎన్నికల జాబితాలోని నమోదయివున్న భాగం ధృవీకృతప్రతి;

(బి) నీ వయస్సుకు సంబంధించి సంతృప్తికరమైన సాక్ష్యం.;

(సి) డిపాజిటును నగదుగా చెల్లించడం జరిగిందా, ఎన్నికల అధికారి నీకు ఇచ్చిన రశీదు, ప్రభుత్వ ట్రెజరి లేదా బ్యాంకులో డిపాజిట్ చేసినట్లయితే, ట్రెజరీ రశీదు లేదా చలాను;

(డి) నామినేషను పత్రాలు దాఖలు చేసినప్పటి రశీదు, నీవు నామినేషను పత్రాన్ని సమర్పించినప్పుడు ఎన్నికల (రిటర్నింగు) అధికారి లేదా అధీకృత వ్యక్తి అందజేసిన పరిశీలన నోటీసు;

(ఇ) షెడ్యూల్డు కులం, షెడ్యూల్డు తెగ, వెనుకబడిన తరగతులకు రిజర్వుచేసిన ఏదేని సీటుకు పోటీ చేస్తున్నట్లయితే ఆ వర్గాలకు చెందినట్లుగా సాక్ష్యం;

(ఎఫ్) నామినేషనుకు వ్యతిరేకంగా ప్రస్తావించే లేదా ప్రస్తావించటానికి అవకాశమున్న ఏదేని ఆక్షేపణను ఎదుర్కొనటానికి అవసరమైన ఏదైనా ఇతర సాక్ష్యం లేదా అవశ్యకములు.

**4. చెల్లుబడికాబడిన నామినేషన్ల అభ్యర్థుల జాబితా ప్రచురణ:**

నామినేషను పత్రాలు అన్నింటిని పరిశీలించిన వెంటనే, వాటిని ఆమోదిస్తూ లేదా తిరస్కరిస్తూ తీసుకున్న నిర్ణయాలను రికార్డు చేయాలి. చెల్లుబడి కాబడిన నామినేషన్లు వేసిన అభ్యర్థుల జాబితాను నమూనా-6లో ఎన్నికల అధికారి తయారు చేసి, ప్రచురించి **(అనుబంధం-VII)** నోటీసుబోర్డులో అంటించాలి. అయితే నీ పేరును సక్రమంగా ప్రకటించనపుడు లేదా ఇతర విధంగా సక్రమంగా సూచించనపుడు ఈ విషయాన్ని ఎన్నికల (రిటర్నింగు) అధికారి దృష్టికి తీసుకువెళ్లాలి. ఆయన అవసరమైన మార్పులు చేస్తారు.

**5. తిరస్కరించిన నామినేషన్లపై అపీలు చేసుకొనటానికి నిబంధన:**

2006, ఎన్నికల నిర్వహణ నియమావళిలోని 13వ నియమం ప్రకారం, ఏదైనా కారణంపై గ్రామపంచాయతీ సర్పంచు, వార్డు సభ్యుని పదవికి నామినేషను పత్రాలు తిరస్కరించబడినప్పుడు ఎన్నికల అధికారి నిర్ణయానికి వ్యతిరేకంగా, సందర్భాన్నిబట్టి సంబంధిత రెవిన్యూ డివిజనులు అధికారికి అపీలు చేసుకొనవచ్చును. నామినేషన్లు పరిశీలన జరిగిన తదుపరి రోజున నామినేషన్లు తిరస్కరణకు సంబంధించి అపీలు దాఖలు చేసుకోవాలి. అపీలు దాఖలు చేసిన వెంటనే తదుపరి రోజున అపీలును పరిష్కరించాలి.

# అధ్యాయం -VI

## అభ్యర్థిత్వం ఉపసంహరణ

2006, ఎన్నికల నిర్వహణ నియమావళిలోని నియమం,14 యొక్క ఉపనియమం (1) ప్రకారం అభ్యర్థి, తన నామినేషను పత్రాన్ని సమర్పించిన తరువాత, వాటి పరిశీలన తేదీ తరువాత 3వ రోజు అది పబ్లిక్ సెలవు రోజు అయినను, కాకున్నను ఆ రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు మించని సమయంలో ఎప్పుడైనను, నామినేషను ఉపసంహరణకు **(అనుబంధం-VIII)** నమూనా-7 లో వ్రాతమూలకంగా నోటీసును సంతకం చేసి స్వయంగా రిటర్నింగు అధికారికి అందజేయవలెను. అభ్యర్థి అట్టి నోటీసును స్వయంగా అందజేయలేకపోయినట్లయితే, ఆతని ప్రతిపాదకుడు లేక ఈ విషయంలో ఆయన వ్రాతపూర్వకంగా అధికారమిచ్చిన ఎన్నికల ఏజెంటు ద్వారా అందజేయవచ్చును.

ఉపసంహరణ నోటీసు, అభ్యర్థి గుర్తింపు వాస్తవమైనదని సంతృప్తి చెందిన మీదట, నమూనా-VII లో రిటర్నింగు అధికారి ఒక రశీదును ఇవ్వవలెను.

అభ్యర్థి తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకుంటూ రిటర్నింగు అధికారికి నోటీసు అందజేసినమీద, ఉపసంహరణను రద్దు చేసుకోడానికి ఎట్టి పరిస్థితులలోను ఆయనను అనుమతించడం జరుగదు.

రిటర్నింగు అధికారి, ఉపసంహరణ నోటీసును స్వీకరించినమీదట, సాధ్యమైనంత వెంటనే గ్రామపంచాయతీ నోటీసు బోర్డులో **(అనుబంధం-IX)** నమూనా-8 లో ప్రదర్శింపజేయవలెను.

# అధ్యాయం-VII

## 1. పోటీ చేయు అభ్యర్థుల మరియు వారికి కేటాయించే ఎన్నిక గుర్తుల జాబితా:

ఉపసంహరణ గడువు ముగిసిన మీదట గ్రామపంచాయతీ సర్పంచు, ప్రతి వార్డు సభ్యునికి విడివిడిగా, ఎన్నికల నిర్వహణ నియమావళిలోని 15వ నియమం క్రింద **(అనుబంధం X)** నమూనా-9 లో పోటీచేయు అభ్యర్థుల జాబితాను ఎన్నికల అధికారి తయారు చేసి దానిని గ్రామపంచాయతీ నోటీసు బోర్డులో పెట్టాలి. గ్రామపంచాయతీకి కార్యాలయం ఏదీలేనట్లయితే, ఏదైన స్పష్టంగా కనిపించే ప్రదేశంలో దానిని ప్రదర్శించాలి.

ఈ జాబితాలోని అభ్యర్థుల పేర్లు, తమ నామినేషను పత్రంలో వారి పేర్లననుసరించి, తెలుగు అక్షరక్రమంలో ఉండాలి.

ఇవ్వబడిన పేరు వ్యక్తిదా లేక ఆయన ఇంటిపేరుదా అనేదానితో నిమిత్తంలేకుండా అభ్యర్థి పేరులోని మొదటి అక్షరం ఆధారంగా అభ్యర్థులపేర్లను వరుసగా వ్రాయాలి. అభ్యర్థి పేరుకు ముందు ఏవైన (ఇనీషియల్సు) ఉన్నచో వాటిని లెక్కలోనికి తీసుకొనరాదు. ఇద్దరు అభ్యర్థులు ఒకే పేరు కలిగి ఉండి వేరువేరు మొదటి అక్షరాలను ఇనీషియల్సు కలిగి ఉన్నట్లయితే, వారి ఇనీషియల్సులోని మొదటి అక్షరాన్ని బట్టి వారిపేర్లు వ్రాయవలసి ఉంటుంది. అంతేకాక ఇద్దరు లేక అంతకంటే ఎక్కువమంది అభ్యర్థులు వేరువేరు ఇంటిపేర్లతో ఉన్నట్లయితే, ఇంటిపేర్లనుబట్టే అక్షరక్రమంలో వ్రాయవలసి ఉంటుంది.

ఇద్దరు లేక అంతకంటే ఎక్కువమంది అభ్యర్థులు ఒకే పేరును కలిగి ఉన్నట్లయితే, వారి వృత్తిని లేక నివాసం లేక వేరే ఇతర విధంగా వారిని గుర్తించవలసి ఉంటుంది. పోటీ చేయు అభ్యర్థుల జాబితాలో వారిపేర్లను రిటర్నింగు అధికారి అభ్యర్థుల నామినేషన్లను స్వీకరించిన వరుసలోనే వ్రాయవలసి ఉంటుంది.

అభ్యర్థి పేరుకు ఏదైనా గౌరవప్రదమైన, విద్యా విషయికమైన, వంశపారంపర్యమైన, వృత్తిపరమైన లేక ఏదేని ఇతర బిరుదును చేర్చడం వల్ల ఎటువంటి ఆక్షేపణ ఉండబోదు. అయితే, అక్షరక్రమంలో వారిపేర్లు వ్రాసేటపుడు అట్టి బిరుదును లెక్కలోనికి తీసుకొనరాదు.

ఎన్నిక అవసరం అయినట్లయితే, రాష్ట్ర ఎన్నికల కమీషను జారీ చేసిన ఆదేశాలననుసరించి, రిటర్నింగు అధికారి, పోటీచేయు ప్రతి అభ్యర్థికి వేరువేరు ఎన్నిక గుర్తులను కేటాయించవలెను.

## 2. ఎన్నికల గుర్తుల కేటాయింపు:

రాష్ట్ర ఎన్నికల కమీషను, సర్పంచు మరియు వార్డు సభ్యుని పదవులకు విడివిడిగా (లిస్టు ఆఫ్ ఫ్రీ సింబల్సు) ఎవరికి కేటాయించని గుర్తుల జాబితాను నిర్దేశిస్తూ సింబలు నోటిఫికేషనును జారీ చేస్తుంది. కమీషను నోటిఫై చేసిన సింబల్సు జాబితానుండి వరుసగా పోటీ చేయు అభ్యర్థులకు వాటిని రిటర్నింగు అధికారి కేటాయించవలెను.

సర్పంచు ఎన్నిక విషయంలో, గుర్తుల జాబితాలోని మొదటిగుర్తును- అభ్యర్థుల జాబితాలోని మొదటి అభ్యర్థికి కేటాయించవలెను. రెండవ గుర్తును రెండవ అభ్యర్థికి కేటాయించవలెను. ఇదేవిధంగా అన్ని కేటాయింపులు జరుగవలెను.

వార్డు సభ్యుని ఎన్నిక విషయంలో కూడా ఇదేవిధమైన పద్ధతిని పాటించవలెను.

# అధ్యాయం-VIII

## ఎన్నికల ఏజెంటు, పోలింగు ఏజెంటు మరియు కౌంటింగు ఏజెంటు నియామకం

**1. <u>ఎన్నికల ఏజెంటు:</u>**

అభ్యర్థిగా నీవు, ఎవరైనా వ్యక్తిని ఎన్నికల ఏజెంటుగా నియమించుకోవచ్చు. ఎన్నికల ఏజెంటును నియమించుట అభ్యర్థి బాధ్యత. అట్టి నియామకాన్ని ఎప్పుడైనా చేయవచ్చు. అట్టి నియామకాన్ని ఫారం-XI **(అనుబంధం-XI)** లో రెండు ప్రతులలో ఎన్నికల అధికారికి అందచేయాలి. ఎన్నికల అధికారి ఒక ప్రతిని తనవద్ద వుంచుకొని, రెండవ ప్రతిని ఎన్నికల ఏజెంటుకు ఎన్నికల అధికారి సంతకముతో అట్టి నియామకాన్ని ఆమోదించినట్లుగా తెలుపుతూ తిరిగి పంపడమవుతుంది.

ఆ విధంగా నియమించబడిన ఎన్నికల ఏజెంటు ఎన్నికల సమయంలో ఎన్నికల నిర్వహణ నియమావళి క్రింద అధికారమిచ్చిన విధులను నిర్వహించవచ్చు.

అభ్యర్థి సంతకం చేయుట ద్వారా, తన ఎన్నికల ఏజెంటు నియామకాన్ని రివోక్ చేయవచ్చును. రిటర్నింగు అధికారికి అది చేరిన తేదీ నుండి అమలులోనికి వస్తుంది. ఎన్నికల ఏజెంటు మరణించిన లేక రివోక్ చేయబడినపుడు, అభ్యర్థి ఇంతకుముందు మాదిరిగానే మరొక వ్యక్తిని తన ఎన్నికల ఏజెంటుగా నియమించుకొనవచ్చును.

**2. <u>పోలింగు ఏజెంటు:</u>**

ఎన్నిక నిర్వహణ నియమావళిలోని 19వ నియమం క్రింద సభ్యుడు లేదా సర్పంచ్ పదవికి పోటీచేస్తున్న అభ్యర్థి లేదా ఆయన ఎన్నికల ఏజెంటు ప్రతి పోలింగుస్టేషనుకు ఒక పోలింగు ఏజెంటును, ఒక రిలీఫ్ ఏజెంటును నియమించుకోవచ్చును. అట్టి ప్రతి నియామకాన్ని 12వ నమూనా **(అనుబంధం-XII)** లో చేయాల్సివుంటుంది. అయితే, ఏదైన పోలింగుస్టేషను వద్ద ఏదైనా సమయంలో ఒక పోలింగు ఏజెంటు లేదా రిలీఫ్ ఏజెంటు మాత్రమే వుండాలి. ఇద్దరూ హాజరుకారాదు.

అభ్యర్థి లేదా ఆయన ఎన్నికల ఏజెంటు సంతకం చేయుట ద్వారా పోలింగు ఏజెంటు నియామకాన్ని రివోక్ చేయవచ్చును. రిటర్నింగు అధికారికి అది చేరిన తేదీ నుండి అమలులోనికి వస్తుంది. పోలింగు ముగియడానికి ముందు, పోలింగు ఏజెంటు మరణించినందున లేక రివోక్ చేయబడినందున, అభ్యర్థి లేక ఆయన ఎన్నికల ఏజెంటు ఇంతకుముందు మాదిరిగానే మరొక వ్యక్తిని తమ పోలింగు ఏజెంటుగా నియమించుకొనవచ్చును.

పోలింగు ఏజెంటు అంటే పోలింగు స్వేచ్ఛగా, సక్రమంగా జరుగుతున్నదా అనే విషయాన్ని పరిశీలించడం వరకు అతని పాత్ర వుంటుంది. పోలింగు ఏజెంటు స్థానిక ప్రాంతానికి చెందినపుడు, ఆ ప్రత్యేక బూతునకు చెందిన ఓటర్లను గుర్తించగలిగినపుడే పోలింగు ఏజెంటు తన పాత్రను నిర్వహించగలుగుతాడు.

గ్రామం వెలుపలి వ్యక్తిని పోలింగు ఏజెంటుగా నియమించినపుడు ఓటర్లను గుర్తించలేనపుడు ఆయనను నియమించిన కార్యం నెరవేరదు. అయితే, అట్టి కేసులలో, సంఘవ్యతిరేక శక్తులు, రౌడీషీటర్లు, మొదలగువారిని, ఓటర్లు, పోలింగు సిబ్బంది లేదా ఇతర అభ్యర్థుల పోలింగు ఏజెంట్లను భయపెట్టడానికి పోలింగు ఏజెంట్ల ముసుగులో బయట నుండి తీసుకురావడానికి ఎంతగానో అవకాశముంటుంది. అందుచేత పోటీ చేస్తున్న అభ్యర్థులు, పోలింగు ఏజెంట్లను నియమించటానికి సంబంధించి ఈ క్రింది మార్గదర్శక సూత్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసింది-

(i) పోటీ చేయు అభ్యర్థుల ద్వారా నియమింపబడే పోలింగ్ ఏజంట్లు, పోలింగు జరిగే ప్రాంతంలో నివాసం ఉండి, ఆ ప్రాంత ఓటర్ల జాబితాలో పేరు నమోదైన వారై ఉండాలి.

(ii) అట్టి పోలింగ్ ఏజంట్లు, ఓటరు ఫోటో గుర్తింపు కార్డు లేదా రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన గుర్తింపు ధృవపత్రాలలో ఏదో ఒకదానిని తప్పనిసరిగా కలిగి ఉండాలి.

(iii) సులభంగాను త్వరగాను గుర్తించు నిమిత్తము పోలింగ్ ఏజంట్లు అందరూ వారి యొక్క గుర్తింపు ధృవపత్రాలను సులభముగా చూడటానికి వీలగు విధంగా వార్పై ప్రదర్శించాలి.

(iv) పోలింగు ఏజంట్లు, పోలింగు స్టేషను లోపల, కూర్చొనుటకు చేయు ఏర్పాటు ఏ విధంగా ఉండవలెనంటే వారు ఓటు వేయడానికి వచ్చు వ్యక్తి పోలింగు కేంద్రంలోనికి వచ్చిన వెంటనే అతని యొక్క ముఖమును చూడగలిగే విధంగా ఉండాలి. అందువలన అవసరమయితే వారు ఓటరు యొక్క గుర్తింపును సవాలుచేయ కలుగుతారు. అంతేకాక పోలింగు ఏజంట్లు ఓటరు పోలింగు కేంద్రంలోనికి వచ్చినది లగాయితు అతను/ ఆమె ఓటు నమోదు చేసి పోలింగు కేంద్రం విడుచునంత వరకూ అతని / ఆమె కదలికలను గమనించు విధంగా ఏర్పాటు ఉండాలి. అయితే, ఏ సందర్భములో కూడా, ఓటరు ఓటు నమోదు చేయుటను పోలింగు ఏజంట్లు చూడగలిగే విధంగా ఏర్పాటు ఉండరాదు ఎందకంటే అది రహస్య ఓటింగ్ విధానంకు వ్యతిరేకం అవుతుంది.

(v) పోలింగు కేంద్రం చాలా చిన్నదిగాను చాలినంత స్థలం లేకపోయిననూ లేదా ఏదైనా నియోజక వర్గంలో పోటీ చేయు అభ్యర్థుల సంఖ్య ఆసాధారణంగా ఉన్నచో దానివల్ల పోలింగు ఏజంట్ల సంఖ్య కూడా ఎక్కువగా ఉండును. అట్టి సమయములలో పోలింగు ఏజంట్లు అందరినీ ఒకే గదిలో కూర్చొను ఏర్పాటు చేయుట కుదరదు. కావున అట్టి సమయములలో ఎన్నికల పరిశీలకుని (లను) సంప్రదించి సలహ మరియు అంగీకారము తప్పని సరిగా పొందవలెను.

(vi) పోలింగు కేంద్రం చాలా చిన్నదిగాను చాలినంత స్థలం లేకపోయిననూ లేదా ఏదైనా నియోజక వర్గంలో పోటీ చేయు అభ్యర్థుల సంఖ్య ఆసాధారణంగా ఉన్నచో దానివల్ల పోలింగు ఏజంట్ల సంఖ్య ఎక్కువగా ఉండును కావున అట్టి అవకాశముగల ప్రదేశములను, సంబంధిత రిటర్నింగు అధికారి తగినంత ముందుగా సర్వే చేయించవలెను. దాని వలన తగిన

సమయంలో సరియైన నిర్ణయములు తీసుకొనవచ్చును. ఇటువంటి పోలింగ్ కేంద్రంలను గుర్తించి, తయారు చేసిన జాబితాను సంబంధిత ఎన్నికల పరిశీలకునికి అందజేయవలెను.

(vii) పంచాయతీరాజ్ ఎన్నికల నిర్వహణ నియమాలు, 2006లోని 19వ నియమం ప్రకారం పోలింగ్ ఏజంటు యొక్క నియమకమునకు తప్పనిసరిగా ఫారం-XII ను పూర్తి చేయవలెను. (కాపీ జతపరచడమైనది).

## 3. కౌంటింగ్ ఏజెంటు:

జిల్లా ఎన్నికల అధికారవర్గం (అధారిటీ) కౌంటింగ్ కొరకు నిర్ధేశించిన స్థలం లేదా స్థలాలలో నిర్ధేశించినంతమంది కౌంటింగు ఏజెంట్లుగా ప్రతి అభ్యర్థి నియమించుకోవచ్చు. సాధారణంగా ప్రతి అభ్యర్థి ఎన్ని కౌంటింగ్ టేబుల్లు ఉంటే అంతమంది కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకోవచ్చు.

అట్టి ప్రతి నియామకాన్ని 13వ ఫారములో **(XIIIవ అనుబంధం)** రెండు ప్రతులలో చేయాల్సి వుంటుంది. ఒక ప్రతిని ఎన్నికల అధికారికి పంపాలి. వేరొక ప్రతిని ఎన్నికల అధికారికి సమర్పించేందుకు, కౌంటింగు మొదలుకావటానికి ముందు ఒక గంట దాటకుండా కౌంటింగ్ ఏజెంటుకు ఇవ్వాలి.

నీవు నియమించిన కౌంటింగు ఏజెంటు ఎన్నికల నిర్వహణ నియమావళి క్రింద అధీకృతమైన విధంగా ఓట్ల లెక్కింపుకు సంబంధించినట్టి విధులు నిర్వహించవచ్చును.

అభ్యర్థి లేక ఆయన ఎన్నికల ఏజెంటు సంతకం చేయుట ద్వారా తన కౌంటింగు ఏజెంటు నియామకాన్ని రివోక్ చేయవచ్చును. రిటర్నింగు అధికారికి అది చేరిన తేదీ నుండి అమలులోనికి వస్తుంది. కౌంటింగు ప్రారంభించడానికి ముందు కౌంటింగు ఏజెంటు రివోక్ చేయబడిన యెడల లేక మరణించిన యెడల, అభ్యర్థి లేక ఆయన ఎన్నికల ఏజెంటు ఇంతకుముందు మాదిరిగానే మరొక వ్యక్తిని కౌంటింగు ఏజెంటుగా నియమించుకొనవచ్చును.

# అధ్యాయం-IX

## ప్రచార కాలపరిమితి

**1. ఉపోద్ఘాతం:**

పోలింగుకు, అభ్యర్థిత్వాల ఉపసంహరణకు, నిర్ణయించిన చివరి తేదీకి మధ్య 5 స్పష్టమైన రోజుల వ్యవధిని ఎన్నికల చట్టం కల్పించింది. ఈ కాలాన్ని ప్రచారం చేసుకోవడానికి వినియోగించాలి. అంతేకాకుండా ఎన్నికల నిమిత్తం నియమించకోరే వర్కర్లకు, ఏజెంట్లకు శిక్షణ నిమిత్తం కూడా ఈ కాలాన్ని వినియోగించుకోవచ్చు. ఏమైనప్పటికి, పోలింగు ముగియడానికి నిర్ణయించిన సమయానికి 44 గంటలలోపు ప్రచారం చేయడాన్ని ఆపివేయాలని గమనించాలి.

**2. అవినీతి చర్యలు, ఎన్నికల నేరాలు:**

ఎన్నికల ప్రచారాన్ని చేపట్టిన సమయంలో, నీవు అత్యుత్తమ నైతిక స్థాయిని, సభ్యతను పాటించటానికి కృషిచేయాలి. దీనివల్ల స్వేచ్ఛాయుతమైన మరియు సక్రమమైన ఎన్నికలు జరపడానికి వీలు కలుగుతుంది. అవినీతి చర్యలు, ఎన్నికల నేరాలకు సంబంధించిన ఎన్నికల నియమావళిలోని శాసనపరమైన నిబంధనల ఉల్లంఘన వల్ల, స్నేహపూర్వకమైన పోటీ వాతావరణాన్ని చెడగొట్టడమే కాకుండా, సాఫీగా ఎన్నికలను నిర్వహించడాన్ని దెబ్బతీసే బలమైన కారణంగా వుంటుంది. ఎన్నికలలో దీనిని నివారించాలి. ఎన్నికల నియమావళి 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టంలోని పార్టుV లోని 2వ అధ్యాయంలో వివిధ అవినీతి చర్యలను, ఎన్నికల నేరాలను వివరించడం జరిగింది. వీటిని, తిరిగి **అనుబంధం-XIV** లో పేర్కొనడమయింది. ఏదేని అట్టి అవినీతి చర్యలు, ఎన్నికల నేరాలకు మీరు గాని, మీ ఏజెంటుగాని, వర్కర్లుగాని పాల్పడినట్లయితే, మీరు ఎన్నికలను కలుషితం చేసినవారు అవుతారు. అందుచేత మీరు ఆక్షేపణకరమైన కార్యకలాపాలలో మీ ఉత్సాహవంతులైన ఏజెంట్లు, వర్కర్లు పాల్గొనకుండా చూడాలి. మీరు ఎన్నికలలో విజయవంతమయినపుడు అవినీతికి సంబంధించిన ఏదైన ఒక సంఘటన నిరూపితమైనట్లయితే అది మిమ్మల్ని ఆ సీటు నుండి తొలగించడానికి సరిపోతుంది.

**3. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల మార్గదర్శకత్వానికి నమూనా ప్రవర్తనా నియమావళి (మోడలు కోడ్ ఆఫ్ కాండక్టు):**

పైన పేర్కొన్న అవినీతి చర్యలు, ఎన్నికల నేరాలతో పాటు ఎన్నికల ప్రచారసభలు వివిధ రకాలుగా జరగవచ్చును. దీనివల్ల వివిధ రాజకీయ పార్టీల, అభ్యర్థుల మధ్య, తీవ్రమైన ఉద్రిక్తత, కోపతాపాలకు లోనుకావడం. ఒకరినొకరు ఎదుర్కొనడం, ఆగ్రహం చెందడం వంటి భావాలు ఉత్పన్నమయి వాతావరణాన్ని కలుషితం చేయవచ్చును. ఆరోగ్యవంతమైన, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పి, సాఫీగా ఎన్నికలను నిర్వహించడానికి సహాయంగా వుండటానికి రాష్ట్ర ఎన్నికల సంఘం నమూనా ప్రవర్తనా నియమావళిని నిర్ణయించింది. దీనిని **అనుబంధం-XV** మీ అభ్యర్థిత్వం ఖరారు అయిన తరువాత సరఫరా చేయడమవుతుంది. మీరు, మీ మద్దతుదారులు, ఏజెంట్లు నమూనా ప్రవర్తన నియమావళిని ఆచరించేటట్లుగా మీరు చూడాలి. నమూనా ప్రవర్తన నియమావళికి సంబంధించి దేన్నైనా ఉల్లంఘించినట్లయితే, రాష్ట్ర ఎన్నికల

సంఘం దానిని తీవ్రంగా పరిగణించడమవుతుంది. అంతేకాకుండా మీ ఎన్నికను తీవ్రంగా ప్రభావితం చేయవచ్చును.

## 4. లౌడ్‌స్పీకర్లను వినియోగించడం:

నమూనా ప్రవర్తన నియమావళిలో ఎన్నికల సంఘం నిర్ధిష్టపరచిన గంటల తరువాత సంబంధిత అధికార వర్గాల వ్రాతపూర్వకమైన పూర్వానుమతి లేకుండా ఏదేని సమావేశానికి, లేదా ఊరేగింపుకు లేదా సాధారణ ప్రచారానికి లౌడ్‌స్పీకర్లను వినియోగించరాదు. ఈ విషయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం జారీచేసిన ఉత్తరువు ప్రతిని **అనుబంధం-XVI** లో జతపరచడం జరిగింది.

## 5. ప్రభుత్వ,ప్రైవేటు ఆస్తుల రూపు మార్చడం:

నమూనా ప్రవర్తన నియమావళిలోని 11వ అంశాన్ని ఉల్లంఘించి ఎన్నికల ప్రచారకాలంలో ఎన్నికల ప్రకటనలను అతికించడం, గోడలపై వ్రాతలను రాయడం వంటి వాటి ద్వారా ప్రభుత్వ స్థలాలు, ప్రయివేటు స్థలాలు ఆకృతిని మార్చకూడదు. అట్టి ఆకృతిని మార్చడాన్ని నివారించే క్రమంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ 1997, ఆంధ్రప్రదేశ్ బహిరంగ ప్రదేశాల ఆకృతిని మార్పు చేయడం, అశ్లీల, ఆక్షేపణీయమైన పోస్టర్లు, ప్రకటనల నివారణ చట్టంను (1997 లో 28వ చట్టం) చేసింది. అట్టి చట్టంలోని 4వ విభాగం (సెక్షను 4) ప్రకారం ప్రభుత్వ లేదా ప్రయివేటు స్థలాల ఆకృతిని మార్పు చేయడాన్ని నేరంగా పరిగణించి, 3 నెలల కాలం వరకు పొడగింపుతో కూడిన జైలుశిక్షతో పాటు రూ.2,000/- ల వరకు పొడిగింపుతో కూడిన రూ.1,000/- లకు తక్కువ కాకుండా జరిమానా లేదా రెండింటిని విధించవచ్చును. అట్టి ఆకృతి మార్పుచేయడాన్ని ప్రోత్సహించేవారు అట్టి చట్టంలోని 5వ విభాగం (సెక్షను 5) ప్రకారం శిక్షార్హులవుతారు. మీరు లేదా మీ ఏజెంట్లు మొదలైనవారు ఈ చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించకుండా మీరు చూడాలి. లేనట్లయితే క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు పిలువబడతారు. ఈ విషయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఉత్తరువు ప్రతి **అనుబంధం-XVII** లో జతపరచడం జరిగింది.

## 6. ఎన్నికల సభల వద్ద గందరగోళం:

పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి, బహిరంగ సభను నిర్వహించినపుడు, ఎవరేని వ్యక్తి సభను నిరోధించే ఉద్దేశంతో, నియమవిరుద్ధంగా వ్యవహరించడం లేదా ఇతరులను ఆ విధంగా వ్యవహరించడానికి ప్రోత్సహించినట్లయితే, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టంలోని 215వ విభాగం (సెక్షను-215) ప్రకారం రూ.250/- ల వరకు పొడిగింపుతో కూడిన జరిమానాను విధించి శిక్షించాలి.

ఈ విభాగం (సెక్షను) ఎన్నికల ప్రకటన తేదీకి, అట్టి ఎన్నికలు జరిగే తేదీకి మధ్య ఏదేని నియోజకవర్గంలో జరిగిన రాజకీయ స్వభావం కలిగిన ఏదేని బహిరంగ సభకు వర్తిస్తుంది. ఎవరేని పోలీసు అధికారి, అట్టి చట్టంలోని 215వ విభాగపు (1) (సబ్-సెక్షను) ఉప విభాగం క్రింద ఎవరేని వ్యక్తి నేరానికి పాల్పడినట్లు సహేతుకంగా అనుమానించినట్లయితే, అతను, ఆ సభ అధ్యక్షుడు కోరినట్లయితే ఆ వ్యక్తిని తక్షణమే అతని పేరును, చిరునామాను ప్రకటించవలసిందిగా కోరవచ్చును. అయితే వ్యక్తి తిరస్కరించడం లేదా అతని పేరును, చిరునామాను ప్రకటించనపుడు లేదా పోలీసు అధికారి అతను ఇచ్చినపేరు, చిరునామా

తప్పుడుదని సహేతుకంగా అనుమానించినపుడు, పోలీసు అధికారి వారంటు లేకుండా అతనిని అరెస్టు చేయవచ్చును.

ఏదేని మీ ఎన్నికలసభలలో భంగం కలిగించిన ఎవరేని ప్రత్యర్థి మద్దతుదారుడు లేదా మిమ్ములను ప్రతిఘటించిన ఎవరేని వ్యక్తిని సభా అధ్యక్షుడు పంచాయతీరాజ్ చట్టంలోని (సెక్షను) 215వ విభాగం క్రింద సభకు హాజరయ్యే పోలీసు అధికారిని, సభకు భంగం కలిగించిన ఆ వ్యక్తి చిరునామాను కనుగొనవలసిందిగా కోరవచ్చును. అదేవిధంగా, మీ వర్కర్లు, ఏజెంట్లు, మద్దతుదారులకు కూడా ప్రత్యర్థి సభలను భంగం కలిగించవద్దని చెప్పాలి.

## 7. ఎన్నికల తేదీ ముందు రోజున, ఎన్నికల తేదీన బహిరంగ సమావేశాల పై నిషేధం:

పోలింగు ముగియడానికి ముందు 48 గంటలలో బహిరంగ సభలు (పబ్లికు మీటింగులు), ఊరేగింపులు (ప్రొసెషనులు) వాటిపై నిషేధం:-

(1) 1994, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టపు సెక్షను-214 ఈ క్రిందివిధంగా నిబంధిస్తున్నది: గ్రామపంచాయతీల ఎన్నికల విషయంలో పోలింగు ముగియడానికి ముందు నలభై ఎనిమిది (48) గంటల ముందు ఏదేని పోలింగు ప్రాంతంలో ఏ వ్యక్తిగానీ,-

(ఎ) ఎన్నికలకు సంబంధించి ఏదేని బహిరంగసభ (పబ్లికు మీటింగు) ఏర్పాటు చేయరాదు, జరుపరాదు, హాజరుకారాదు, పాల్గొనరాదు లేక దానినుద్దేశించి ప్రసంగించరాదు; లేక

(బి) సినిమాటోగ్రాఫు, టెలివిజను వంటి ఇతర సాధనముల ద్వారా ఏదేని ఎన్నికల విషయాన్ని ప్రజలకు ప్రదర్శించరాదు; లేక

(సి) ఏదేని ఎన్నికల విషయాన్ని ప్రజలలో ప్రచారం చేయడానికిగాను వారిని ఆకట్టుకొనేందుకు ఏదేని మ్యూజికలు బృందాన్ని నిర్వహించడం, అట్టి వారికోసం వినోద కార్యక్రమాలను నిర్వహించడం వంటి వాటిని చేయరాదు.

(2) పై నిబంధనలను పాటించని ఏ వ్యక్తి అయినను రెండు సంవత్సరముల వరకు ఉండే జైలుశిక్షతో లేక జరిమానాతో లేదా రెండింటితో శిక్షింపదగి ఉండును.

(3) "ఎన్నికల విషయం" అనగా ఎన్నిక ఫలితాలను ప్రభావితం చేసేందుకు లేక ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన లేక లెక్కకట్టిన ఏదేని విషయం అని అర్థం. బహిరంగసభలు, ఊరేగింపులు నిర్వహించే సమయంలోపైన తెలిపిన నిబంధనలను దృష్టిలో ఉంచుకొనవలెను.

## 8. కరపత్రాలు, పోస్టర్లు మొదలైనవి ప్రచురించడం పై నిబంధనలు:

ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు **(అనుబంధం-XVIII)** ప్రచురణలకు సంబంధించి ముద్రించడంపై కొన్ని నిబంధనలను విధించినట్టి పంచాయతీరాజ్ చట్టంలోని (సెక్షను) 216వ (విభాగం) లోని నిబంధనలను

అధ్యయనం చేయవలసిందిగా మీకు సలహా ఇవ్వడమయింది. చట్టం ఉల్లంఘన లేకుండా చూడాలి. ఈ విషయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఉత్తరువు ప్రతిని **అనుబంధం- XVIII** లో జతపరచడం జరిగింది.

## 9. <u>మరణించిన, గైరుహాజరైన మరియు బోగసు ఓటర్ల జాబితా:</u>

(1) మీ కార్యకర్తలు, ఏజెంట్లు మీ కోసం ప్రచారం చేసే సమయంలో ఓటర్ల జాబితాలో పేర్లున్న కొంతమంది మరణించినట్లు, మరికొంతమంది దాదాపు ఆయా ప్రాంతాలను శాశ్వతంగా విడిచివెళ్లిపోయినట్లు, ఇంకా కొంతమంది అసలైన వ్యక్తులుకాదని గమనించి ఉంటారు. అట్టివారి జాబితాలను విడివిడిగా తయారు చేసి ప్రతి పోలింగుస్టేషనుకు అందజేయవలసిందని మీ కార్యకర్తలను ఆదేశించవలెను.

(2) ఈ జాబితాను చాలా జాగ్రత్తగా తయారు చేయవలసి ఉంటుంది. అసలైన ఓటరు ఎవ్వరూగాని ఇట్టి జాబితాలో చేరి ఉండరాదు. ఈ జాబితాలో అసలైన ఓటరును తప్పుగా చేర్చినట్లయితే, పోలింగుస్టేషనులో అతనికి చాలా ఇబ్బంది ఏర్పడుతుంది. ఓటు చేసే హక్కు అతనికి ప్రశ్నార్థకమవుతుంది.

(3) అట్టి జాబితాలను మీ మీ పోలింగు ఏజెంట్లుకు అందజేయవలెను. పోలింగు రోజున ఓటువేయడానికి వచ్చిన ఎవరేని వ్యక్తి, అట్టి ఓటరు పేరున ఓటువేయకుండా చూచేందుకు వీలవుతుంది. ఈ విషయాన్ని ప్రిసైడింగు అధికారి దృష్టికి తీసుకురావడానికి కూడా వీలవుతుంది.

(4) పై సూచనలను శ్రద్ధతో పాటించినట్లయితే మీకు మీరు సహాయం చేసుకోడమే కాకుండా బోగసు ఓటింగును అరికట్టడంలో ఎన్నికల ప్రాధికారులకు ఎంతో సహాయం చేసినవారవుతారు.

## 10. <u>అభ్యర్థుల మార్గదర్శకత్వానికి చేయదగినవి, చేయతగనివి:</u>

ఎన్నికల చట్టం పూర్తిగా సమగ్రంగాను, ప్రక్రియ పూర్తిగా సవివరంగాను వుంది. ఇది వారి ఆచరణకు లోబడి ఎన్నికల స్వచ్ఛత ఆధారపడివుంది. **అనుబంధం-XIX** లో, మీ మార్గదర్శకత్వానికి కొన్ని చేయదగిన, చేయతగనివి సూచించడమయింది. ఇవి సమగ్రమైనవి కాదని గమనించాలి. అయితే ఇవి మీ మార్గదర్శకత్వానికి ఉదాహరణలు మాత్రమే.

# అధ్యాయం - X
## ఎన్నిక (పోలింగు) రోజు

**1. ఎన్నికల తేదీన సెలవు ప్రకటించుట:**

పోలింగు తేదీ ఆదివారం మరియు ఇతర ప్రభుత్వ సెలవుదినం కానిచో ఆ ఎన్నికల రోజున స్థానికంగా సెలవును అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, ప్రభుత్వ సంస్థలకు సాధారణంగా ప్రకటించాలి. అన్ని ప్రయివేటు, వాణిజ్య సంస్థలను సాధారణ వారాంతపు సెలవు బదులుగా పోలింగు రోజును సెలవుగా పాటించాలని విజ్ఞప్తి చేయాలి. లేదా వారు ఓటు వేయడానికి సరిపోయినంత వ్యవధిని ఇచ్చి వారు ఓటు వేసి రావడానికి అనుమతినివ్వాలి.

**2. ప్రచారంపై నిబంధనలు:**

పోలింగు రోజున పోలింగుస్టేషనులో కాని, లేదా దగ్గరలో కాని మీరు ప్రచారం చేయడాన్ని నిషేధించడమయింది. ఏ వ్యక్తి క్రింది పేర్కొనిన చర్యలకు పోలింగుస్టేషను లోపల, లేదా పోలింగుస్టేషను నుండి 100 మీటర్ల లోపల బహిరంగ ప్రదేశం లేదా ప్రయివేటు ప్రదేశంలోను పాల్పడకూడదు, అవేవనగా,-

(ఎ) ఓట్ల కోసం ప్రచారం;

(బి) ఏ ఓటరునీ ఓటు కోసం అభ్యర్థించడం;

(సి) ఏ ఓటరునునైనా ఫలాని అభ్యర్థికి ఓటు వేయవద్దని ఒత్తిడి చేయుట;

(డి) ఎన్నికలలో ఓటు వేయరాదని ఏ ఓటరునైనా వత్తిడి చేయుట;

(ఇ) ఎన్నికలకు సంబంధించిన ఎటువంటి నోటీసు, గుర్తు (అధికారిక నోటీసులు తప్ప) చూపించరాదు.;

(ఎఫ్) మెగాఫోను, లేదా లౌడ్‌స్పీకరు వంటి మానవకంఠాన్ని తిరిగి వినిపించే లేదా విస్తరింపచేసే ఉపకరణాలను పోలింగుస్టేషను లోపల లేదా ప్రవేశం దగ్గర లేదా ఏదేని ప్రభుత్వ ప్రదేశం లేదా ప్రయివేటు ప్రదేశం లేదా దాని ప్రక్కన వినియోగించడం లేదా నిర్వహించడం;

(జి) పోలింగుస్టేషను లోపల లేదా ప్రవేశం దగ్గర లేదా ఏదేని ప్రభుత్వ ప్రదేశం లేదా ప్రయివేటు ప్రదేశం లేదా దాని ప్రక్కన కేకలు చేయడం లేదా నియమవిరుద్ధమైన పద్ధతిలో వ్యవహరించడం.

**3. అభ్యర్థుల ఎన్నికల (కార్యాలయాలు) బూత్‌లు:**

అభ్యర్థుల ఎన్నికల కార్యాలయాలు పోలింగుస్టేషనుకు 100 మీటర్ల లోపల ఏర్పాటు చేసుకోరాదు.

**4. అనధికార గుర్తింపు స్లిప్పులు:**

ఈ క్రింది సమాచారం కలిగిన అనధికార గుర్తింపు స్లిప్పులను అభ్యర్థులు ఓటర్లకు ఇవ్వవచ్చును-

(i) ఎన్నికల జాబితాలో ఓటరు పేరు, క్రమసంఖ్య;

(ii) ఎన్నికల జాబితా భాగం నెంబరు;

(iii) పోలింగుస్టేషను క్రమసంఖ్య, పోలింగుస్టేషను పేరు; మరియు

(iv) పోలింగు తేదీ.

గుర్తింపు స్లిప్పులు తెల్లకాగితంపై వుండాలి. అభ్యర్థి పేరు లేదా అభ్యర్థి ఎన్నికల గుర్తు దానిలో ఉండకూడదు. అభ్యర్థికి ఓటు వేయడానికి ఏవైనా నినాదాలు లేక ఏదైనా ప్రేరేపణ కూడా స్లిప్పులలో ఉండకూడదు. ఎందుచేతనంటే అట్టి స్లిప్పులను ఓటర్లు పోలింగుస్టేషనుకు తీసుకువస్తున్నందున పోలింగుస్టేషను లోపల అనుమతించదగని ప్రచారానికి అవకాశముంటుంది. పోలింగుస్టేషనుకు 100 మీటర్ల లోపల ఏవైనా స్లిప్పులను సర్క్యులేటు చేయడం కూడా చట్టం క్రింద అనుమతించదగని ప్రచారం క్రిందకు వస్తుంది.

**5. ఓటర్లను అడ్డగించుట:**

ఎవరైనా ఓటరును ఓటు వేయకుండా నిరోధించడానికిగాను శిబిరంలో లేక ఏదేని ఇతర ప్రదేశంలో ఆయన ఓటు వేయుటకు పోవునపుడు ఆయన అనుమతితో లేక అనుమతి లేకుండా నిరోధించడం శిక్షార్హము. ఎవరైన వ్యక్తిని ఆ విధంగా నిలిపివేసిన లేక అడ్డగించిన సమాచారం మీకు అందినట్లయితే మీరు పోలింగుస్టేషనుకు దగ్గరలో వున్న పోలీసు అధికారికి, ఎన్నికల అధికారికి ఆ విషయాన్ని రిపోర్టు చేయాలి. ఒక ప్రైవేటు ప్రాంతంలో నిలిపివేయడం లేక అడ్డగించడం జరిగినా గానీ అడ్డగించబడిన వ్యక్తులు వారి ఓటు హక్కును వినియోగించుకునేటట్లుగా చూడడానికి సదరు అధికారులు తగిన చర్యలు తీసుకుంటారు.

**6. పోలింగుస్టేషను వద్ద ఏర్పాట్లు:**

పోలింగు ప్రాంతం, పోలింగుస్టేషనులో ఓటు వేసే అర్హత కలిగిన ఓటర్లు, అభ్యర్థుల క్రమసంఖ్యలు, వారికి ఇచ్చిన గుర్తులతో పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితాను నిర్దిష్టపరుస్తూ ప్రతి పోలింగుస్టేషను వెలుపల, లోపల నోటీసు బోర్డు ఏర్పాటు చేయడమవుతుంది.

**7. పోలింగుస్టేషనులోకి (అనుమతి) ప్రవేశము:**

ప్రిసైడింగు అధికారి ఈ క్రింది వ్యక్తులను మాత్రమే పోలింగుస్టేషనులోకి అనుమతించడానికి అధికారమివ్వడమయింది:-

(ఎ) పోలింగు (గుమాస్తాలు) అధికార్లు;

(బి) ప్రతి అభ్యర్థి, ఆయన ఎన్నికల ఏజెంటు ప్రతి బూతువద్ద ఒకేసారి వ్రాతపూర్వకంగా నియమించిన ఒక పోలింగు ఏజెంటు;

(సి) ఎన్నికలకు సంబంధించి డ్యూటీలో వున్న ఇతర ప్రభుత్వ ఉద్యోగి; లేక

(డి) ఓటరు ఎత్తుకొని తనతో తీసుకువచ్చిన చిన్న పిల్లలు;

(ఇ) అంధుడు లేక అశక్తుడైన ఓటరుకు సహాయంగా వచ్చిన వ్యక్తి;

(ఎఫ్) ఎప్పటికప్పుడు ఓటర్లను గుర్తించడానికి (పోలింగు) ప్రిసైడింగు అధికార్లు అనుమతించినట్టి వ్యక్తులు;

(జి) రాష్ట్ర ఎన్నికల కమీషను ప్రాధికారమిచ్చిన (ఆథరైజుడు) వ్యక్తులు.

## 8. పోలింగు ఏజెంట్లు పోలింగుస్టేషన్లకు చేరుట:

పోలింగు ఏజెంటు పోలింగు ప్రారంభసమయానికి కనీసం అర్ధగంట ముందుగా చేరాలి. ఈ విధంగా వచ్చినట్లయితే బ్యాలెట్ బాక్సు టేబులు మీద పెట్టి దానికి సంబంధించిన ప్రాధమిక ఏర్పాట్లు, ఎలక్షన్ సమయమునకు ముందుగా ఏర్పాటు చేయుటకు పోలింగు అధికారికి వీలుగా వుంటుంది. సదరు ఏర్పాట్లు జరుగుతుండగా పోలింగు ఏజెంటు లేటుగా వచ్చినచో సదరు ఏర్పాటు కార్యక్రమం మొదటి నుంచి తిరిగి నిర్వహించుటకు అనుమతించరు. ప్రతి పోలింగు ఏజెంటు పోలింగుస్టేషనుకు రావడానికి, బయటకు వెళ్లడానికి అవసరమైన విధంగా అనుమతి పత్రాన్ని ప్రిసైడింగు అధికారి సరఫరా చేయడమవుతుంది.

## 9. పోలింగు ఏజెంటు విధులు:

పోలింగుస్టేషనులో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా పోలింగు జరగడానికి సంబంధించి అభ్యర్థి అభిరుచులను కాపాడడం పోలింగు ఏజెంటు ప్రధాన బాధ్యత. ఇందుకోసం పోలింగు ఏజెంటుగా ఆయనను నియమించడమయింది. ఆయన ఇతరబాధ్యతలు,-

(ఎ) దొంగతనంగా ఓట్లు వేసే ఓటర్లకోసం ప్రయత్నించే వ్యక్తులను ఆక్షేపించడం ద్వారా నిజమైన ఓటర్లు కాని వారిని గుర్తించి, నిరోధించడానికి ఎన్నికల (ప్రిసైడింగు) అధికారికి సహాయపడటం;

(బి) పోలింగుకు ముందు, తరువాత బ్యాలెట్ బాక్సులను సక్రమంగా సీలు వేసి, భద్రపరచి ఉత్తరువుల మేరకు వుండునట్లుగా సహాయం చేయడం; మరియు

(సి) పోలింగుకు సంబంధించిన పత్రములు కూడా చట్ట ప్రకారంగా, సీలు మరియు భద్రత కలిగి వుండేటట్లు చూడడం.

## 10. పోలింగు ఏజెంట్లు తెలుపవలసిన వివరములు:

పోలింగు ఏజెంట్లు ఈ క్రింది వివరాలను పోలింగుస్టేషనుకు వచ్చినపుడు తెలియజేయాలి:-

(ఎ) నియమింపబడిన లేఖ;
(బి) పోలింగుస్టేషనుకు సంబంధించిన ఓటర్ల జాబితా (కాపీ) నకలు;
(సి) జాబితాలో చేర్చిన, చనిపోయిన, తప్పుడు, గైరుహాజరైన ఓటర్ల పేర్ల జాబితా;
(డి) చిన్న ఇత్తడి సీలు;
(ఇ) పెన్ను, పేపరు, పెన్సిలు.

పోలింగుస్టేషను లోపల లేక పోలింగుస్టేషనుకు 100 మీటర్ల లోపు ఓటు వేయడానికి ప్రేరేపించడం కోసం ఫోటో లేక ఏదైనా స్లోగన్లు వున్న బ్యాడ్జి ధరించకూడదు.

## 11. బ్యాలెట్ బాక్స్‌ల ఏర్పాటు (తయారీ లేక సిద్ధం చేయుట):

బ్యాలెట్ బాక్సులు ఖాళీగా ఉన్నాయని, వానిలో లోపాలు లేవని, ప్రత్యేకించి బాక్సు మూసివేసి సీలు వేసిన తరువాత బ్యాలెటు పేపరు లేక ఇతర పేపరు దానిలో వేయడానికి వీలుకావని ప్రతి అభ్యర్థి యొక్క పోలింగు ఏజెంటు బ్యాలెట్ బాక్సులను తనిఖీ చేయడానికి పోలింగు అధికారి అనుమతిస్తారు.

బ్యాలెట్ బాక్సు భద్రత కోసం పేపరు సీలును ఉపయూగించడమవుతుంది. ఏదైనా బ్యాలెట్ బాక్సుకు సీలు వేయడానికి డామేజి అయిన పేపరు సీలును ఉపయోగించలేదని పోలింగు ఏజెంటు సరిచూసుకోవచ్చు. పోలింగు సమయంలో ఉపయోగించిన ప్రతి బ్యాలెటు బాక్సు పేపరు సీలుపై పోలింగు ఏజెంటు సంతకం చేయవచ్చు.

ప్రిసైడింగు అధికారి, ఉపయోగించిన పేపరు సీలు వివరాలను తయారు చేస్తారు. పోలింగు ఏజెంటు, ఉపయోగించిన పేపరు సీలు క్రమసంఖ్యలను వ్రాసుకోవచ్చు.

## 12. <u>పోలింగుస్టేషను వద్ద ఉపయోగించవలసిన బ్యాలెట్ పేపర్ల వరుస నెంబర్లు:</u>

ఎన్నికల సమయమునకు ముందు ప్రెసైడింగు అధికారి పోలింగుస్టేషను వద్ద ఉపయోగించు బ్యాలెట్ పేపర్ల మొదటి, చివరి వరుస నెంబర్లు పోలింగు ఏజెంట్లు వ్రాసుకోవడానికి అనుమతిస్తారు. అయితే పోలింగు ఏజెంట్లు ఓటరుకు జారీచేసిన ప్రతి బ్యాలెట్ పేపరు వరుస నెంబర్లు వ్రాసుకోరాదు. ఎన్నికల ఏజెంటు ఎన్నికల జాబితాలో లేక మరెక్కడైనా ఏవైనా వ్రాసుకోవడం లేక మార్కు చేయడం చేయకూడదు. ఇందువల్ల ఓటరుకు జారీచేసిన బ్యాలెటు పేపరు వరుస నెంబర్లు ఎవరైనా వ్యక్తి తెలుసుకోవడానికి వీలవుతుంది. ఇది రహస్య ఓటింగు పద్ధతికి వ్యతిరేకం. ఆవిధంగా వ్రాసుకునే వారిని నివారించడానికి, పోలింగు ఏజెంటు ఏమైనా వ్రాసుకున్నట్టి పత్రాలను స్వాధీనం చేసుకుని, తీసుకుపోవడానికి ప్రిసైడింగు అధికారికి అధికారం ఇవ్వడమయింది. హెచ్చరికలు చేసినప్పటికి పోలింగు ఏజెంటు వ్రాసుకోవడానికి ప్రయత్నించినట్లయితే, ఆయన దుష్ప్రవర్తనకు శిక్షగా ఆయన పోలింగుస్టేషనులో ఉండడానికి అనుమతించడం జరుగదు. ఓటు వేసిన వారి పేర్లకు ఎదురుగా ఆయనకు ఇచ్చిన ఎన్నికల జాబితా ప్రతిలో టిక్ మార్కు చేయడానికి మాత్రమే ఎన్నికల ఏజెంటును అనుమతించడమవుతుంది. పోలింగు అధికారులు బ్యాలెట్ పేపర్లను వరుసక్రమంలో జారీ చేయకుండా జాగ్రత్త వహించాలి. తద్వారా ఓటరుకు జారీచేసిన బ్యాలెటు పేపరు సీరియల్ నెంబరును ఎవరూ ఊహించలేరు.

## 13. <u>ఓటర్లు ప్రవేశించడానికి నియమం (రెగ్యులేషను):</u>

పురుషులు మరియు స్త్రీలకు విడి విడిగా (క్యూలు) వరుసలు ఉండవలెను. ప్రిసైడింగు అధికారి ఆదేశించినట్లు పోలింగుస్టేషనులోని 3 లేక 4 మంది ఓటర్లను అనుమతించవలెను. లోపలికి రావడానికి వేచిఉండే ఇతర ఓటర్లు బయట వరుసగా (క్యూలో) ఉండాలి. అశక్తులు (బలహీనులు) చంటిబిడ్డలను తమతో తీసుకొని వచ్చిన స్త్రీలను ముందుగా ఓటు వేయడానికి అనుమతించవలెను. ఒకరి తరువాత మరొకరుగా పురుషులు మరియు స్త్రీల ఓటర్లను పోలింగుస్టేషనులోనికి అనుమతించవలెను. స్త్రీ, పురుషులకు ఒకే క్యూ (వరుసను) ను అనుమతించరాదు.

## 14. <u>పత్రికా ప్రతినిధులకు, ఫోటోగ్రాఫర్లకు సౌకర్యం:</u>

శాంతిభద్రతలకు భంగం వాటిల్లనంత వరకు, పోలింగుస్టేషను వెలుపల ఓట్లు వేయడానికి లైనులో (వరుసలో) నిలబడిన ఓటర్లను ఫోటో తీయడానికి ఫోటోగ్రాఫరుకు ఎటువంటి అడ్డంకి (ఆక్షేపణ) ఉండదు. అయితే, రాష్ట్ర ఎన్నికల కమీషను నుండి ప్రాధికారపు లేఖ (లెటర్ ఆఫ్ అధారిటీ) లేకుండా, రాష్ట్ర ప్రభుత్వ పబ్లిసిటీ అధికారులతో సహా ఎవ్వరుగాని పోలింగుస్టేషనులోనికి అనుమతించరాదు.

ఓటరు ఓటుపై ముద్ర వేసే సమయంలో ఆతనిని ఫోటో తీయడానికి ఎట్టి పరిస్థితులలోను అనుమతించడం జరుగదు.

## 15. ఓటర్లను తప్పనిసరిగా గుర్తించవలసి ఉండుట:

2006, ఎన్నికల నిర్వహణ నియమావళిలోని, నియమం 41 యొక్క ఉపనియమం (సబ్-రూలు) (3) క్రింద, 1950 పంచాయతీరాజ్ చట్టం క్రింద చేయబడిన, 1960 ఓటర్ల రిజిస్ట్రేషను నియమావళిలోని నిబంధనల క్రింద ప్రతి ఓటరుకు జారీ చేయబడిన గుర్తింపుకార్డు (ఐడెంటిటీ కార్డు) ను లేక ఎన్నికల కమీషను ఉత్తరువు ద్వారా ఈ విషయంలో నిర్దిష్టపరచినట్టి ఇతర ప్రతులను ప్రిసైడింగు లేదా పోలింగు అధికారికి సమర్పించినట్లయితే ఈ విషయంలో అపుడు ఓటరు పోలింగుస్టేషనులో తన గుర్తింపును రుజువు చేసుకున్నట్లు అవుతుంది. రాష్ట్ర ఎన్నికల కమీషను ఈ క్రింది పత్రాలను తమను గుర్తించేందుకు వీలుగా సమర్పించవచ్చునని నోటిఫై చేసింది,-

i) ఓటరు ఫోటో గుర్తింపు కార్డు

ii) పాస్ పోర్టులు,

iii) డ్రైవింగ్ లైసెన్సులు

iv) ఆదాయపు పన్ను శాఖ వారిచే జారీచేయబడిన గుర్తింపు కార్డులు (పాన్ కార్డులు).

v) రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు లేదా పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు వాటి ఉద్యోగస్తులకు జారీ చేసిన ఫోటోతో కూడిన గుర్తింపు కార్డులు.

vi) ప్రభుత్వ రంగ బ్యాంకులు మరియు పోస్టాఫీసులు జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్ పుస్తకాలు మరియు కిసాన్ పాస్ పుస్తకాలు (సంబందిత స్థానిక సంస్థల ఎన్నిక నిమిత్తము నోటిఫికేషన్ జారీ ప్రకటన తేది నాటికి ప్రారంభించబడిన ఖాతాలకు మాత్రమే).

vii) ఫోటోతో కూడిన పట్టాలు, రిజిస్టర్డ్ డీడ్స్, మొదలైన ఆస్తి పత్రాలు మరియు కిసాన్ పాస్ పుస్తకాలు (సంబందిత స్థానిక సంస్థల ఎన్నిక నిమిత్తము నోటిఫికేషన్ జారీ ప్రకటన తేది నాటికి జారీ చేయబడిన ఆస్తికి సంబంధించిన పత్రములకు మాత్రమే).

viii) ఫోటోతో కూడిన రేషన్ కార్డులు (సంబందిత స్థానిక సంస్థల ఎన్నిక నిమిత్తము నోటిఫికేషన్ జారీ ప్రకటన తేది నాటికి జారీ చేయబడిన రేషన్ కార్డులు మాత్రమే).

ix) ప్రాధికారిత కలిగిన అధికారి ద్వారా జారీ చేయబడిన ఫోటోతో కూడిన యస్.సి/.యస్.టి./ ఒబిసి (SC/ST/OBC) (సంబందిత స్థానిక సంస్థల ఎన్నిక నిమిత్తము నోటిఫికేషన్ జారీ ప్రకటన తేది నాటికి జారీ చేయబడిన సర్టిఫికెట్లు మాత్రమే).

x) ఫోటోతో కూడిన మాజీసైనికుల పించను పుస్తకము ఫింఛను చెల్లింపు ఉత్తర్వులు/ మాజీసైనికుల విడో-డిపెండెంట్ ధృవపత్రములు / జాతీయ వృద్ధాప్య ఫించను పథకము ఉత్తర్వులు / వితంతు పింఛను ఉత్తర్వులు/ మొదలైన పింఛను మంజూరు పత్రములు (సంబందిత స్థానిక సంస్థల ఎన్నిక నిమిత్తము నోటిఫికేషన్ జారీ ప్రకటన తేది నాటికి జారీ చేయబడినవి మాత్రమే).

xi) ఫోటోతో కూడిన స్వాతంత్ర సమరయోధులు గుర్తింపు కార్డులు. (సంబందిత స్థానిక సంస్థల ఎన్నిక నిమిత్తము నోటిఫికేషన్ జారీ ప్రకటన తేది నాటికి జారీ చేయబడినవి మాత్రమే).

xii) ఫోటోతో కూడిన ఆయుధలైసెన్సు ప్రతములు (సంబందిత స్థానిక సంస్థల ఎన్నిక నిమిత్తము నోటిఫికేషన్ జారీ ప్రకటన తేది నాటికి జారీ చేయబడినవి మాత్రమే).

xiii) ఫోటోతో కూడిన ప్రాధికారిత కలిగిన అధికారిచే జారీచేయబడిన వికలాంగ ధృవపత్రములు మంజూరు చేయబడినవి (సంబందిత స్థానిక సంస్థల ఎన్నిక నిమిత్తము నోటిఫికేషన్ జారీ ప్రకటన తేది నాటికి జారీ చేయబడినవి మాత్రమే).

xiv) బ్యాంకులచే జారీ చేయబడిన ఫోటోతో కూడిన ఎటిఎమ్ కారులు (సంబందిత స్థానిక సంస్థల ఎన్నిక నిమిత్తము నోటిఫికేషన్ జారీ ప్రకటన తేది నాటికి జారీ చేయబడినవి మాత్రమే).

xv) బార్ కౌన్సిళ్ల ద్వారా జారీ చేయబడిన ఫోటోతో కూడిన సభ్యత్వ కార్డులు (సంబందిత స్థానిక సంస్థల ఎన్నిక నిమిత్తము నోటిఫికేషన్ జారీ ప్రకటన తేది నాటికి జారీ చేయబడినవి మాత్రమే).

xvi) పార్లమెంట్ సభ్యులకు లోకసభ/రాజ్యసభ సచివాలయము ద్వారా జారీ చేయబడిన ఫోటోతో కూడిన గుర్తింపు కార్డులు. (సంబందిత స్థానిక సంస్థల ఎన్నిక నిమిత్తము నోటిఫికేషన్ జారీ ప్రకటన తేది నాటికి జారీ చేయబడినవి మాత్రమే).

xvii) శాసనసభ, శాసనమండలి సభ్యులకు శాసనసభ సచివాలయము ద్వారా జారీ (సంబందిత స్థానిక సంస్థల ఎన్నిక నిమిత్తము నోటిఫికేషన్ జారీ ప్రకటన తేది నాటికి జారీ చేయబడినవి మాత్రమే).

xviii) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము ద్వారా జారీచేయబడిన ఉపాధి కార్డులు (సంబందిత స్థానిక సంస్థల ఎన్నిక నిమిత్తము నోటిఫికేషన్ జారీ ప్రకటన తేది నాటికి జారీ చేయబడినవి మాత్రమే).

xix) కార్మిక మంత్రిత్వ శాఖచే జారీచేయబడినవి ఫోటోతో కూడిన ఆరోగ్య భీమా కార్డులు (సంబందిత స్థానిక సంస్థల ఎన్నిక నిమిత్తము నోటిఫికేషన్ జారీ ప్రకటన తేది నాటికి జారీ చేయబడిన మాత్రమే).

xx) ఫోటో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు (సంబందిత స్థానిక సంస్థల ఎన్నిక నిమిత్తము నోటిఫికేషన్ జారీ ప్రకటన తేది నాటికి జారీ చేయబడినవి మాత్రమే).

## 16. ఓటర్ల జాబితాలోని వ్రాత తప్పులు, ముద్రణ పొరపాట్లను ఉపేక్షించవచ్చును:

ఓటర్ల జాబితాలో, ఓటరు వివరాల విషయంలో అప్పుడపుడు తప్పుగా ముద్రించడం జరుగుతుంది, లేక ఒక్కొక్కసారి అవుటాఫ్ డేటు అవ్వవచ్చు. ఉదా:- ఓటరు వయస్సు, ఓటరు యొక్క ఏదేని నమోదును గురించి ముద్రణ తప్పులు, వ్రాత తప్పులను కనిపించినట్లయితే ఆ ఓటరు గుర్తింపు విషయంలో మరో విధంగా సంతృప్తి చెందిన యెడల పోలింగు ఏజెంటు పెద్దగా ఆక్షేపణ చేయనవసరం లేదు.

## 17. బ్యాలెట్ పేపరు వెనుక పోలింగు అధికారి సంతకం:

ప్రతి పోలింగుస్టేషను ప్రిసైడింగు అధికారి, ఓటరుకు జారీ చేయడానికి ముందు ప్రతి బ్యాలెట్ పేపరు వెనుక ఆయన పూర్తి పేరును సంతకం చేయాలి.

## 18. ప్రముఖమైన గుర్తు (డిస్టింగ్విషింగు మార్కు):

రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ధారించినట్లుగా ప్రముఖమైన గుర్తును గ్రామపంచాయతీ సర్పంచి, వార్డు సభ్యుడు యొక్క ప్రతి బ్యాలెట్ పేపరు వెనుక మారు ప్రతి (కౌంటరు ఫాయిలు) పై స్టాంపు వేయడం లేదా వ్రాయడం జరుగుతుంది.

## 19. అంధులు, అశక్తులైన ఓటరు ఓటు వేయుట:

అంధులు లేక ఇతర శారీరకంగా అశక్తులైనవారు వచ్చినట్లయితే బ్యాలెటు పై గుర్తును గుర్తించడానికి, దాన్పై మార్కువేయడానికి ఓటరుకు వీలుపడదు. ఓటరు కోరిక ప్రకారం బ్యాలెటు పేపరుపై ఓటు వేయడానికి, దానిని మడిచి అదేవిధంగా రహస్యంగా బ్యాలెటు బాక్సులో వేయడానికి ప్రిసైడింగు అధికారి, 18 సంవత్సరాలకు తక్కువగాని వయోజనుని తనతో తీసుకొనివెళ్లడానికి ఓటరును అనుమతించవచ్చును.

అదేరోజున ఏ పోలింగుస్టేషనులోనైన ఒకరికంటే ఎక్కువ ఓటర్లకు సహాయకునిగా ఏవ్యక్తినిగాని అనుమతించరాదు. అలా సహాయకునిగా వచ్చిన వ్యక్తి, ఓటరు తరపున తాను ఓటు ఎవరికి వేసినదీ రహస్యంగా ఉంచునట్లు ఆ రోజున ఏ పోలింగుస్టేషనులోను ఏ ఓటరుకు సహాయకునిగా వ్యవహరించలేదని నిర్ణీత నమూనాలో డిక్లరేషను చేయవలసి ఉంటుంది.

## 20. బ్యాలెట్ పేపర్లను పోలింగుస్టేషన్ల నుండి తీసుకొని పోవుట నేరము:

మీరు లేక మీ ఏజెంటు, ఎవరైన ఓటరు చట్టవ్యతిరేకముగా, ఏదైనా బ్యాలెట్ పేపరును పోలింగుస్టేషను నుండి తీసుకొనిపోతున్నారని గట్టిగా సందేహించినట్లయితే, సదరు విషయమును మీరు లేక మీ ఏజెంటు పోలింగు అధికారికి తెలియపరచి, పోలింగుస్టేషను ద్వారము గుండా ఆయన వచ్చుచుండగా పోలీసు ద్వారా అనుమానించిన ఓటరును వెదికించమని ఆయనను కోరాలి.

## 21. బాధ్యతారహిత వ్యక్తులను తొలగించుట:

పోలింగు సమయంలో బాధ్యతారహితంగా ప్రవర్తించిన, చట్టపర్యమైన ఆదేశాలను ఆచరించని ఎవరైనా వ్యక్తిని పోలింగుస్టేషను నుండి తన ఆదేశముల ద్వారా ఎవరైనా పోలీసు అధికారి లేక ఇతర వ్యక్తి లేక వ్యక్తుల ద్వారా బయటకు పంపుటకు పోలింగు అధికారికి అధికారం కలదు.

## 22. ఓటు హక్కు:

సరియైన గుర్తింపు పొందిన ఓటరుకు ఓటు వేయు హక్కు గలదు. ఓటరు జాబితాలో వున్న ప్రింటింగు మరియు గుమాస్తా తప్పులను పోలింగు అధికారి పట్టించుకొనరాదు. ఓట్లన్నియు సంబంధిత ఓటర్లే వేయవలయును కాని ప్రత్యామ్నాయ వ్యక్తి వేయరాదు. ఏ వ్యక్తి ఒక్కసారికి మించి ఓటు వేయరాదు. ఓటు వేయు ప్రతివ్యక్తిని గుర్తించు నిమిత్తం సదరు ఓటరు ఓటు వేయుటకు వచ్చినపుడు అతని యొక్క ఎడమ చేతి చూపుడువేల్పుపై చెరిగిపోని యింకు ముద్రను బ్యాలెట్ పేపరు యిచ్చుటకు ముందు వేయుదురు. ఓటరు ఎడమచేతి మధ్య వ్రేలు గోర్పుపై, చివరి భాగం నుండి మొదటి కణుపు అడుగుభాగం వరకు వేయుదురు.

## 23. టెండర్డు ఓట్లు:

ఏ ఓటరైనను తన ఓటు వేయుటకు ముందుగానే తన ఓటును వేరే ఒకరు వేసినచో సదరు ఓటరు తనే సరైన ఓటరని తగు ఆధారంతో నిరూపించుకోవచ్చును. అటువంటి సందర్భములలో సదరు వ్యక్తి యొక్క గుర్తింపును పరిశీలించి సంతృప్తి చెందిన తరువాత పోలింగు అధికారి, ఓటరు ఎడమచేతి చూపుడు వ్రేలు గోర్పుపై, చివరి భాగం నుండి మొదటి కణుపు అడుగుభాగం వరకు ఇండెలిబిలు ఇంకుతో ఒక గీతగా గుర్తుపెట్టి సదరు ఓటరు వివరాలను టెండర్డు ఓటు జాబితాలో వ్రాసుకుని ఆయన సంతకం తీసుకొనవలెను. ఆ తదుపరి అతనికి బ్యాలెట్ పేపరును, చివరి బ్యాలెట్ పేపరు కట్టలోంచి తీసి యిచ్చి సదరు బ్యాలెటు పేపరు వెనుక టెండర్డు బ్యాలెట్ పేపరు అని వ్రాసెదరు. ఓటరు, సదరు టెండరు బ్యాలెట్ పేపరునందు గుర్తును వేసి, మడతపెట్టి, బ్యాలెటు బాక్స్‌లో వేయకుండా ప్రిసైడింగు అధికారికి ఇవ్వవలెను. ప్రిసైడింగు అధికారి వీటిని వేరుగా వుంచును. ఈ బ్యాలెట్ పేపర్లు ఎన్నికల లెక్కింపులో పరిగణలోకి తీసుకోరు.

## 24. దొంగ ఓట్లు, టెండర్డు ఓట్లు:

రాజకీయ లబ్ధిని సాధించడానికిగాను ఎన్నికల నియమావళిని ఉల్లంఘించాలని చూసేవారిని ఆసరాగా చేసుకొని సంఘ విద్రోహక శక్తులు కొన్ని ప్రాంతాలలో పెద్ద ఎత్తున దొంగ ఓట్లకు పాల్పడుతున్నారు. ఇదివరకే ఓటు వేసిన వాస్తవ ఓటరును టెండర్డు ఓటు వేయరాదని డిమాండు చేస్తూ వారిని భయపెడుతున్నారు. కొన్ని ప్రాంతాలలో, తాను టెండర్డు ఓటు వేయడానికి హక్కు కలిగి ఉన్న వాస్తవాన్ని తెలుసుకోక ఓటరు స్వయంగా వెనుదిరిగిపోవడం జరుగుతుంది. లేదా టెండర్డు ఓటును లెక్కించడం జరగదని అది ఉపయోగపడదని ఓటరు భావిస్తూ టెండర్డు ఓటు హక్కును అతను వినియోగించలేకపోవుచున్నాడు. ప్రస్తుత ఎన్నికల విధానంలో వాస్తవ ఓటరు యొక్క ఓటు లెక్క లేకుండా పోతుంది. ఇందువల్ల ఎన్నికల పవిత్రకు భంగం వాటిల్లుతుంది. హానికరమైన దొంగ ఓట్ల విధానాన్ని అరికట్టే ఉద్దేశంతో ఒక పోలింగుస్టేషనులో పోలైన మొత్తం ఓట్లలో టెండర్డు ఓట్ల మొత్తం సంఖ్య 2 శాతం కంటే తక్కువగా లేనట్లయితే ఆ పోలింగుస్టేషనులో తిరిగి ఎన్నికలు జరపాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఒక ప్రకటనను జారి చేసింది. ఈ సౌకర్యాన్ని ప్రత్యేకంగా గమనించవలిసిందిగా అభ్యర్ధులను కోరడం జరిగింది. తద్వారా ఎన్నికల పవిత్రతను కాపాడటంలో రాష్ట్ర ఎన్నికల సంఘంతో సహకరించవలసిందిగా కూడా అభ్యర్ధులను కోరడమయింది.

## 25. బ్యాలెటు పేపరు ఇవ్వడానికి ముందు ఓటరు యొక్క ఎడమ చేయి చూపుడు వేలును పరిశీలించుట:

ఓటు వేయుటకు వచ్చిన వ్యక్తి తన ఎడమచేతి చూపుడు వేలును పరిశీలించుటకు నిరాకరించినచో మరియు సదరు వేల్పుపై ఓటు వేసిన యింకు గుర్తు వున్నచో లేక సదరు యింకు గుర్తును చెరిపివేసినచో అటువంటి వ్యక్తికి ఓటు వేయుటకు బ్యాలెటు పేపరు యివ్వబడదు.

## 26. ఓటరు యొక్క హక్కును సవాలు చేయకుండుట:

మార్కు చేయబడిన ఓటర్ల జాబితా ప్రతిలో పేరు నమోదైన ప్రతివ్యక్తి ఎన్నికలో ఓటు చేయడానికి హక్కు కలిగి ఉందురు. అట్టి వ్యక్తి గుర్తింపు విషయంలో అనుమానం లేనంతవరకు, పోలింగుస్టేషనులో ప్రిసైడింగు అధికారి సమక్షంలో అట్టి వ్యక్తి అర్హతను గురించి పోలింగు ఏజెంటు ఎటువంటి ప్రశ్నలను వేయరాదు.

## 27. బ్యాలెటు పేపర్లు జారీ చేయుట:

ఓటరు యొక్క గుర్తింపు పూర్తి అయిన తరువాత ఆయనకు బ్యాలెటు పేపరు ఇవ్వడానికి ముందు, బ్యాలెటు పేపరు కౌంటరు ఫాయిలుపై అతని సంతకం లేదా వ్రేలిముద్రను తీసుకొనవలెను. ఎవ్వరైనా ఓటరు కౌంటరుఫాయిలుపై సంతకం చేయడానికి లేదా వ్రేలిముద్ర వేయడానికి నిరాకరించిన యెడల ఆయనకు బ్యాలెటు పేపరు జారీ చేయరాదు.

## 28. ఓటర్లు ఓటు వేయునపుడు గోప్యత (రహస్యాన్ని) పాటించుట:

ఓటు వేయడానికి అనుమతించబడిన ప్రతి ఓటరు పోలింగుస్టేషనులో పూర్తిగా రహస్యంగా వ్యవహరించాలి. ఆయన, ఓటువేసే విధానాన్ని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. ప్రిసైడింగు అధికారి హెచ్చరించినప్పటికి ఓటింగు ప్రక్రియను ఆయన పాటించనట్లయితే, ప్రిసైడింగు అధికారి లేక ఆయన ఆదేశాల క్రింద పోలింగు అధికారి ఓటు వేయడానికి ఓటరును అనుమతించరాదు. ఆయనకు ఇచ్చిన బ్యాలెటు పేపరును వెనక్కి తీసుకొని, ప్రిసైడింగు అధికారి దానిని రద్దు (క్యాన్సిలు) చేయవలెను.

క్యాన్సిలు చేయబడిన బ్యాలెటు పేపర్లన్నింటిని బ్యాలెటు పెట్టెలో వేయకుండా వాటి కొరకు ప్రత్యేకించబడిన కవరులో భద్రపరచవలెను.

## 29. ఓటును తిరస్కరించడం:

ఏ ఓటరైన బ్యాలెటు పేపరు తీసుకొన్న తదుపరి ఓటు వేయడానికి యిష్టపడనిచో సదరు బ్యాలెట్ పేపరును ప్రిసైడింగు అధికారికి ఎటువంటి గుర్తు వేయకుండా వాపసు చేయవచ్చును. అట్టి సందర్భంలో పోలింగు అధికారి సదరు బ్యాలెటు పేపరు యొక్క కౌంటర్ ఫాయిలుపై "తిరిగి యివ్వడమైనది", "రద్దు పరచడమైనది" అని వ్రాయాలి. ఏ ఓటరైన పొరపాటున బ్యాలెటు పేపరుపై ఒక అభ్యర్థికి బదులు వేరొకరికి గుర్తు వేసినచో, లేదా మొదట ఒక వ్యక్తికి వేసి తదుపరి వేరొక వ్యక్తికి వేయవలెనని తలంచినచో లేదా పొరపాటున పాడుచేసి సదరు పేపరు పోలింగు అధికారికి యిచ్చినచో అతనికి వేరొక పేపరు యివ్వబడుతుంది. అటువంటి సందర్భములో ఓటరు తను చేసిన పనిని పొరపాటున చేయబడినదిగా పోలింగు అధికారిని సంతృప్తి పరచాలి. అటువంటి త్రిప్పియివ్వబడిన బ్యాలెటు పేపరు యొక్క కౌంటర్ ఫాయిలుపై

“పాడైపోయినది”, “రద్దు పరచడమైనది” అని వ్రాయవలెను. బ్యాలెటు పేపరు తీసుకొని ప్రతి ఓటరు తను ఓటు వేసిన వివరములను రహస్యంగా వుంచుటకు అనుకూలమైన పరిస్థితులు వుండునట్లుగా చేసుకోవాలి. అందుకోసం, ఓటింగు విధానాన్ని లోగడ చర్చించిన విధంగా కాపాడుకోవాల్సి వుంటుంది. ఓటరుకు బ్యాలెట్ పేపరు యిచ్చిన పిదప, పోలింగు అధికారి హెచ్చరించిన పిదప ఓటింగు విధానాన్ని పాటించడానికి అతను నిరాకరించినచో ఓటరు దాన్పై ఓటు ముద్ర వేసినను, లేకున్నను అతనికి ఇచ్చిన బ్యాలెటు పత్రాన్ని పోలింగు అధికారి అతని వద్దనుండి తీసుకోవాలి. పోలింగు అధికారి అట్టి బ్యాలెటు పత్రాన్ని వెనుకకు తీసుకొన్న మీదట ఆ బ్యాలెటు పత్రం వెనుకభాగంలో మరియు కౌంటర్ ఫాయిలుపై ఓటింగు పద్ధతిని ఉల్లంఘించడమయింది, రద్దు పరచడమయింది అనే పదాలను వ్రాయాలి. ఈ విధంగా వ్రాసిన బ్యాలెటు పేపర్లను లెక్కింపునకు పరిగణణలోకి తీసుకొనబడదు.

## 30. మరణించినవారి, హాజరుకాని వారి మరియు తప్పుడు ఓటర్ల జాబితా:

అభ్యర్థి లేదా ఆయన పార్టీవారు తయారు చేయదగు మరణించిన, హాజరుకాని లేక తప్పుడు ఓటర్ల జాబితాతోపాటు ఓటర్ల జాబితా ప్రతిని పోలింగు ఏజెంటు తన వద్ద ఉంచుకొనవలెను. అట్టి వారి జాబితాను ప్రిసైడింగు అధికారికి కూడా అందజేయవలెను. అట్టి జాబితాలో ఉన్న పేరున ఓటువేయడానికి ఎవ్వరైన వ్యక్తి క్లెయిము చేసిన యెడల పోలింగు ఏజెంటు ఆ విషయాన్ని ప్రిసైడింగు అధికారి దృష్టికి తీసుకొనిరావలెను. ఇది మామూలుగా జరిగే ఛాలెంజి క్రిందకు రాదు. ప్రిసైడింగు అధికారి ఆ వ్యక్తి యొక్క గుర్తింపును చెక్ చేయవలెను.

## 31. ఓటరు గుర్తింపును సవాలు చేయడం:

ఓటువేయడానికి వచ్చిన వ్యక్తి ఓటరు జాబితాలోని వ్యక్తి కాదని పోలింగు ఏజంటుకు తెలిసినట్లయితే, ఓటరుగా వచ్చిన వ్యక్తి గుర్తింపును సవాలు చేయవచ్చు. ప్రతి సవాలుకు, సవాలు చేసే వ్యక్తి రూ.5 ల నగదును డిపాజిటు చేయవలసి వుంటుంది. ప్రతి సవాలుకు, పోలింగు అధికారి సమగ్ర విచారణ నిర్వహిస్తారు. సవాలు స్వల్పమైనదని, సదుద్దేశంతో చేసినది కాదని పోలింగు అధికారి నిర్ణయిస్తే తప్ప, విచారణ ముగిసిన మీదట డిపాజిటు వాపసు చేయడమవుతుంది. ఈ కేసుకు సంబంధించి సవాలు రుసుమును కోల్పోవడమవుతుంది.

## 32. ఎన్నికల ముగింపు:

పోలింగు అధికారి పోలింగు ముగించడానికి నిర్ణయించిన సమయమునకు పోలింగును ముగించవలసి ఉంటుంది, కాని పోలింగును ముగించడానికి ముందు పోలింగుస్టేషను వద్ద వున్న ఓటర్లందరూ వారి ఓట్లు వేయడానికి అర్హులు. కనుక వారినందరిని ఓటు వేయడానికి అనుమతించవలెను.

## 33. ఎన్నికల పత్రములను సీలు చేయుట:

పోలింగుస్టేషను వద్ద వున్న ప్రతి అభ్యర్థి లేక ఆయన ఎన్నికల ఏజెంటు లేక ఆయన పోలింగు ఏజెంటు ఈ క్రింద పత్రాలు వున్న కవరులు, ప్యాకెట్లపై సీలు వేయవచ్చు.

(i) కౌంటర్‌ఫాయిల్స్‌తో ఉన్న ఉపయోగించని బ్యాలెట్ పేపర్లు;

(ii) ఎ. టెండర్డు బ్యాలెట్ పేపర్లు; బి. టెండర్డు ఓట్ల జాబితా;

(iii) చెడిపోయిన, వాపసు చేసిన బ్యాలెట్ పేపర్లు;

(iv) సంతకం చేసి ఉపయోగించని కౌంటర్‌ఫాయిల్స్‌తో కూడిన బ్యాలెట్ పేపర్లు ఏమైనా వుంటే;
(v) మార్కు చేసిన ఎన్నికల ఓటర్ల జాబితా ప్రతి;
(vi) సవాలు చేసిన ఓట్ల జాబితా;
(vii) ఉపయోగించని పాడైన పేపరు సీళ్లు ఏమైనా వుంటే;
(viii) పోలింగు ఏజెంట్ల నియామకపు లేఖలు;
(ix) ఓటింగు పద్ధతిని ఉల్లంఘించినందుకు రద్దు చేసిన బ్యాలెట్ పేపర్లు;
(x) ఉపయోగించిన బ్యాలెట్ పేపర్ల కౌంటర్‌ఫాయిల్స్;
(xi) ఎన్నికల అధికారి సీలుచేసి ప్యాకెట్లలో వుంచవలసిందిగా ఆదేశించిన ఏదేని ఇతర పత్రం.

**34. <u>పోలింగు తరువాత బ్యాలెటు బాక్సులు మూసివేయుట:</u>**

పోలింగు ముగింపు సమయమున ఈ క్రింది వాటిని సరిచూడడానికి బ్యాలెట్ బాక్సులను తనిఖీచేయడమవుతుంది.

(i) బ్యాలెట్ పేపరు వేయు రంధ్రము ఇంకా తెరచి వుందా అని;
(ii) సందర్భాన్ని బట్టి సీలుకవరు లేక విండో కవరును తెరచిన తరువాత ప్రతి బ్యాలెటు బాక్సుపై పేపరు సీలు లేక ఇతర సీళ్లు పటిష్టంగా వేయడమయిందా, అని గమనించాలి;
(iii) బ్యాలెట్ పేపర్లు వేయు రంధ్రము తిరిగి తెరుచుకోవడానికి వీలుకాకుండా మూసివేయడమయిందా;
(iv) సందర్భానుసారంగా సీలుకవరు లేక విండోకవరును పోలింగు అధికారి సీలుతో భద్రంగా సీలు వేయడమయిందా.

**35. <u>బ్యాలెటు పేపరు అక్కౌంటు తయారు చేయుట:</u>**

పోలింగు ముగిసిన పిదట ప్రతి ప్రిసైడింగు అధికారి 2006, ఎన్నికల నిర్వహణ నియమావళిలోని నియమం 52 క్రింద కోరిన విధంగా, ఆ పోలింగుస్టేషనులో ఉపయోగించిన బ్యాలెటు పేపర్ల అక్కౌంటును తయారు చేయవలెను. అట్టి అక్కౌంటు, భాగం-I లోని నమూనా-25 లో తయారు చేయవలసి ఉంటుంది.

**36. <u>బ్యాలెటు పేపరు అక్కౌంటు యొక్క అటెస్టెడు కాపీలను పోలింగు ఏజెంట్లకు సరఫరా చేయుట:</u>**

2006 ఎన్నికల నిర్వహణ నియమావళిలోని నియమం 52 క్రింద ప్రతి ప్రిసైడింగు అధికారి, నమూనా-25 లో తాను తయారు చేసిన బ్యాలెటు పేపరు అక్కౌంటు తాలూకు అటెస్టెడు కాపీని పోలింగుస్టేషనులో ఉన్న ఏజెంట్లకు సమకూర్చవలెను.

# 1994, ఆం.ప్ర. పంచాయతీరాజ్ చట్టం నుండి ఉదాహృతులు.

**17వ విభాగం:**

**అభ్యర్థుల అర్హత:**

గ్రామపంచాయతీ ఎన్నికల జాబితాలో ఆయన పేరు వుండి, అతడు/ ఆమెకు 21 సంవత్సరాల వయస్సు కంటే తక్కువ కాకుండా ఉంటేనే తప్ప, గ్రామపంచాయతీ సభ్యుడు / సర్పంచ్ ఎన్నికకు ఏ వ్యక్తి అర్హుడుకాడు.

**18వ విభాగం:**

**(1) కొన్ని పదవులను నిర్వహించేవారికి అనర్హత:**

గ్రామసేవకుడు లేదా అధికారి లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి లేదా స్థానిక సంస్థ లేదా ప్రభుత్వ నిధులనుండి సహాయం పొందే ఏదైన సంస్థకు చెందిన ఉద్యోగి, రాష్ట్ర శాసనసభ లేదా పార్లమెంటు చట్టం క్రింద ఏర్పాటు చేసిన ఏదైన సంస్థకు చెందిన కార్యనిర్వాహక సభ్యుడు, గ్రామ పంచాయతీ / సర్పంచు సభ్యుడుగా ఎంపిక చేయబడటానికి లేదా సభ్యునిగా వుండటానికి అనర్హుడవుతాడు.

<u>**వివరణ:**</u> ~~ఈ~~ సెక్షనులోని కార్యం కొరకు "గ్రామసేవకుడు" అనే మాటకు అర్థం ~~ఈ~~ క్రిందివాటికి సంబంధించి:

(i) ఆంధ్రప్రాంతంలో, నీరగంటి, నీరడి, వెట్టికవాలకర్‌తోటి, తలయార్, తండాలగర్, సాత్‌సింధి లేదా స్థానికంగా పేర్కొనే ఏదైన హోదాలో అనగా గ్రామాధికారిగావున్న ఎవరైన వ్యక్తి;

(ii) తెలంగాణ ప్రాంతంలో నీరడి, కవాల్‌కర్, సాత్‌సింధి లేదా స్థానికంగా పేర్కొనే ఏదైన హోదాలో అనగా గ్రామాధికారిగావున్న ఎవరైన వ్యక్తి.

**(2)** భారత ప్రభుత్వం లేదా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం లేదా ఏదైనా స్థానిక సంస్థ అధికారవర్గం క్రింద ఉద్యోగం చేస్తున్న వ్యక్తి అవినీతికి పాల్పడి డిస్మిస్ అయినప్పుడు లేదా రాష్ట్రం లేదా స్థానిక అధికార వర్గానికి అవిశ్వాసంగా ఉండడం వలన తొలగించబడినప్పుడు, అట్టి తొలగింపు తేదీ నుండి ఐదు సంవత్సరాల పాటు అట్టి వ్యక్తి అనర్హుడు అవుతాడు.

**(3)** ఉపవిభాగం (సబ్‌సెక్షను) (2) కార్యం కొరకు, కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం లేదా స్థానిక అధికారవర్గం క్రింద ఉద్యోగం చేసినప్పుడు అట్టి వ్యక్తి అవినీతి చర్యకు పాల్పడినందుకు లేదా రాష్ట్రానికి లేదా స్థానిక అధికారవర్గానికి అవిశ్వాసంగా ఉన్నాడనే కారణంపై అట్టి తొలగించడం లేదా తొలగించలేదనే దానికి రాష్ట్ర ఎన్నికల కమీషనరు జారీచేసిన ధృవపత్రం, ఆ అంశానికి సంబంధించి ప్రమాణంగా వుంటుంది.

అయితే, అవినీతి చర్యల మూలంగా తొలగించబడిన వ్యక్తికి లేదా రాష్ట్రానికి లేదా స్థానిక అధికార వర్గానికి అవిశ్వాసంగా వుండటంవలన తొలగించబడిన వ్యక్తికి తన వాదనను వినిపించుకోవటానికి అవకాశం ఇచ్చిననేతప్ప ఎట్టి ధృవపత్రం జారీ చేయరాదు.

**(4)** భారత శిక్షాస్మృతి (1860 లో 45వ కేంద్ర చట్టం) (ఇండియన్ పీనలుకోడు) లోని 9ఏ అధ్యాయం క్రింద శిక్షించదగు నేరానికి శిక్షింపబడిన ప్రతివ్యక్తి లేదా ఎన్నికల రహస్యాల అతిక్రమణకు సంబంధించిన ఏదైనా నియమం లేదా చట్టం క్రింద శిక్షింపబడిన వ్యక్తి ఓటు చేయడానికి అనర్హుడవుతాడు లేదా ఈ చట్టం వర్తించే ఏదైనా ఎన్నికలో ఎన్నిక కావడానికి అనర్హుడవుతాడు లేదా ఆయన శిక్షింపబడిన తేదీనుండి అయిదు సంవత్సరాల కాలంపాటు లేదా న్యాయస్థానం వుత్తరువుద్వారా నిర్ధారించినట్టి తక్కువకాలంపాటు గ్రామపంచాయతీ సభ్యుడు / సర్పంచ్ పదవిని నిర్వహించడానికి అనర్హుడవుతాడు.

**(5)** 18,19,20 విభాగాల (1), (2) మరియు (4) ఉప విభాగాలలో నిర్దేశించిన అనర్హతలే కాకుండా, రాష్ట్ర శాసనసభల ఎన్నికల కార్యం కొరకు అమలులో ఉన్న ఏదైనా చట్టం ద్వారా లేదా క్రింద ఇతర విధంగా ఆయన అనర్హుడయినట్లయితే గ్రామపంచాయతీ సభ్యుడు / సర్పంచ్‌గా ఎంపిక చేయబడడానికి, ఉండటానికి అట్టి వ్యక్తి అనర్హుడవుతాడు:

అయితే, ఆయన 21 సంవత్సరాల వయస్సు కలిగి ఉన్నట్లయితే, 25 సంవత్సరాలకంటే, వయస్సు తక్కువగా ఉన్నదనే కారణంపై ఏ వ్యక్తిని అనర్హునిగా చేయరాదు.

అంతేకాక, ఎవరైనా వ్యక్తి గ్రామపంచాయతీ సభ్యుడు / సర్పంచ్‌గా ఉండగా, 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టం (1951 లో 43వ చట్టం) 8 వ విభాగం (1) ఉప విభాగం లేక (2) ఉప విభాగం క్రింద లేదా ఈ చట్టంలోని 19వ విభాగం క్రింద నిర్దిష్టపరచిన నేరానికి అతనికి శిక్ష విధించబడినపుడు, అట్టి శిక్ష మూలంగా అనర్హత ఏర్పడినప్పుడు అట్టి అనర్హతపై అపీలు దాఖలు చేసుకోవటానికి గడువు ముగిసేంతవరకు అట్టి అనర్హతలు అమలులోకి తీసుకొనరాదు. అపీలు దాఖలు చేసినట్లయితే అపీలు పరిష్కారమయేంతవరకు అమలులోకి తీసుకొనరాదు.

అంతేకాక ఇంకనూ, 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 8వ విభాగం (1) ఉపవిభాగం (1951 లో 43వ చట్టం) క్రింది నేరానికి శిక్ష విధించబడినప్పుడు అట్టి వ్యక్తిని గ్రామపంచాయతీ సభ్యుడు / సర్పంచుగా ఎంపిక చేసుకోవడానికి లేదా కొనసాగించటానికి శిక్షింపబడిన తేదీ నుండి ఆరు సంవత్సరాల కాలంపాటు అనర్హుడవుతాడు. దానికి సంబంధించి (2) ఉపవిభాగం క్రింద శిక్ష విధింపబడిన వ్యక్తి, ఆ తేదీ నుండి ఆరు సంవత్సరాల కాలం పాటు, విడుదల తేదీ నుండి తదుపరి అయిదు సంవత్సరాల కాలంపాటు అనర్హుడవుతాడు.

**19వ విభాగం: (సెక్షను XIX)**

గ్రామపంచాయతీ సభ్యుడు / సర్పంచ్ పదవికి పోటీ చేయడానికి ఈ క్రింద పేర్కొన్న వ్యక్తులు అనర్హులవుతారు:

**(1)** క్రిమినలు కోర్టులో శిక్షింపబడిన వ్యక్తి -

ఎ) 1955, పౌర హక్కుల పరిరక్షణ చట్టం (1955 లో 22) క్రింద నేరం; లేదా

బి) నైతిక పరమైన నేరాలకు పాల్పడినందుకు, శిక్ష విధింపబడిన తేదీనుండి అయిదు సంవత్సరాల కాలంపాటు సభ్యునిగా ఎన్నిక కావటానికి అనర్హుడవుతాడు లేదా శిక్షాకాలంలో ఆయనకు ఖైదు శిక్ష విధింపబడినప్పుడు అది పూర్తయిన తేదీనుండి అయిదు సంవత్సరాల కాలం పాటు అనర్హుడవుతాడు.

**(2)** ఎన్నికల నామినేషన్లు పరిశీలన తేదీన, లేదా నామినేషను దాఖల చేసిన తేదీన 16వ విభాగం (2) ఉప విభాగం క్రింద (సెక్షను 16 యొక్క సబ్‌సెక్షను (2)) సభ్యునిగా ఎంపిక కాబడేందుకు ఈ క్రింద పేర్కొన్న వ్యక్తి అనర్హులవుతారు -

ఎ) సమర్థ న్యాయస్థానం మతిస్థిమితం లేదని ప్రకటించిన వ్యక్తి;

బి) చెవిటి, మూగ వ్యక్తి;

సి) దివాలా తీసినట్లుగా ప్రకటించవలసిందిగా దరఖాస్తు చేసుకున్న వ్యక్తి లేదా అప్పులు తీర్చనట్లుగా ఇంకా ప్రకటించని వ్యక్తి;

డి) గ్రామపంచాయతీ, మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు లేదా ఏదైనా రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వంతో కాంట్రాక్టు చేసుకున్న లేదా ఏదైనా పని చేస్తున్న వ్యక్తి;

అయితే, ఈ క్రింది వాటిలో వాటా కలిగివుండటం లేదా ఆసక్తి కలిగివున్నారనే కారణంపై అట్టి కాంట్రాక్టు లేదా పనిలో అట్టి వ్యక్తికి ఆసక్తి కలిగివున్నట్లు పరిగణించరాదు -

i) కంపెనీలో వాటాదారునిగా మాత్రమే వుండి, డైరెక్టరుగా లేకపోవడం;

ii) ఏదైన స్థిరాస్తి కౌలు, అమ్మకం లేదా కొనుగోలు లేదా దానికి సంబంధించి ఏదైనా ఒప్పందం; లేదా

iii) పైకం రుణానికి ఒప్పందం లేదా పైకం చెల్లింపుకు మాత్రమే సెక్యూరిటీ; లేదా

iv) గ్రామ పంచాయతీ వ్యవహారాలకు సంబంధించి ఏదైన వార్తా పత్రికలో ఏదైన ప్రకటన వచ్చినప్పుడు.

<u>**వివరణ:**</u> అనుమానాలను నివృత్తి చేయటానికి ఈ విధంగా ప్రకటించడమయింది. కాంట్రాక్టును పూర్తిగా నిర్వర్తించినప్పుడు, దానిని గ్రామ పంచాయతీ, మండల పరిషత్తు, జిల్లాపరిషత్తు, రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వం తమ కాంట్రాక్టు షరతులను నిర్వర్తించనట్లుగా పరిగణించరాదు.

ఇ) గ్రామపంచాయతీ తరఫున లీగల్ ప్రాక్టీషనరుగా లేదా గ్రామపంచాయతీకి వ్యతిరేకంగా లీగల్ ప్రాక్టీషనరుగా చెల్లింపుపై నియమించబడటం;

ఎఫ్) రాష్ట్ర ప్రభుత్వానికి 25 శాతం కంటే తక్కువ కాకుండా చెల్లించిన వాటామూలధనంతో వున్న ఏదైన కంపెనీ లేదా కార్పొరేషను (సహకార సంఘం మినహా) లో మేనేజరు లేదా కార్యదర్శిగా నియమించబడటం;

జి) గ్రామంలోని ఏదైన భాగంపై అధికార పరిధి కలిగిన 1973, క్రిమినలు ప్రొసీజరుకోడు (1974 లో 2) క్రింద గౌరవ మేజిస్ట్రేటు;

హెచ్) ఇప్పటికే గ్రామ పంచాయతీ, మండలపరిషత్తు లేదా జిల్లాపరిషత్తు సభ్యుడిగా వుండి మరల ఎన్నికలు జరిగేనాటికి పదవీకాలం ముగియకుండా వుండటం లేదా ఇప్పటికే గ్రామపంచాయతీ, మండలపరిషత్తు లేదా జిల్లాపరిషత్తు సభ్యుడిగా ఎంపిక అయి ఇంకా పదవీకాలం ప్రారంభం కాకుండా వుండటం;

ఐ) ధన సంబంధమైన హోదాలో కాకుండా సర్‌చార్జిడు మొత్తాలతోపాటు గత సంవత్సరం వరకు సరైన బకాయిలు, దానితోపాటు గ్రామపంచాయతీకి చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి బిల్లు, నోటీసు ఏదైన అందచేయటం జరిగి దానిలో పేర్కొన్న చెల్లింపు తేదీ సమయం ముగిసినచో.

అయితే, ఎవరైన వ్యక్తి అట్టి బకాయిలను, గ్రామపంచాయతీ నిధులు జమచేయటానికి ప్రభుత్వం ఆమోదించిన ప్రభుత్వ ట్రెజరీ లేదా బ్యాంకులో జమ చేసి, అట్టి చెల్లింపు చేసిన గుర్తుగా చలాన్ లేదా రశీదును పొందాలి. అట్టి చెల్లింపు చేసిన తేదీ నుండి గ్రామపంచాయతీ సభ్యుడు / సర్పంచుగా ఎన్నికవడానికి ఆయన అనర్హుడుకాడు.

**(3) ఇద్దరు పిల్లలు కంటే ఎక్కువ మందిని కలిగివున్న వ్యక్తి గ్రామపంచాయతీ సభ్యుడు / సర్పంచుగా ఎన్నిక కావటానికి లేదా కొనసాగటానికి అనర్హుడవుతాడు.**

అయితే, 1994, ఆం.ప్ర. పంచాయతీరాజ్ చట్టం ప్రారంభమయిన తేదీ నుండి ఒక సంవత్సరం లోపల జన్మించిన అదనపు శిశువులను ఈ విభాగం కార్యాల కొరకు పరిగణణలోకి తీసుకోరాదు.

అంతేకాక, ఇద్దరు పిల్లలకంటే ఎక్కువ మందిని కలిగివున్న వ్యక్తి (అట్టి ప్రారంభం తేదీ నుండి ఒక సంవత్సరంలోపల పుట్టిన శిశువును మినహాయించి) అట్టి ప్రారంభం సంఖ్య పెరగకుండ వున్నంతకాలం ఈ విభాగం క్రింద అనర్హులుగా చేయరాదు.

అంతేకాక ఇంకనూ, వ్రాతపూర్వకంగా రికార్డు చేసిన కారణాలపై ఒక వ్యక్తికి ఈ విభాగం క్రింద అనర్హత వర్తించదని ప్రభుత్వం ఆదేశించవచ్చు.

**19ఏ విభాగం: (సెక్షను - 19ఏ)**

ఎవరైన వ్యక్తి భారత శిక్షాస్మృతిలోని IX ఏ అధ్యాయం క్రింద శిక్షింపదగు ఏదైన నేరానికి శిక్షింపబడినప్పుడు, 233 (సెక్షను) విభాగాన్ని అనుసరించి దాఖలు చేసిన ఎన్నికల పిటీషను తీర్పులో రికార్డు చేసిన ఏదైన అవినీతి చర్యకు ఎవరైన వ్యక్తి పాల్పడినట్లు రుజువైనప్పుడు లేదా ఈ చట్టంలోని 5వ భాగపు 2వ అధ్యాయం క్రింద శిక్షింపదగిన నేరానికి ఎవరైన వ్యక్తిని దోషిగా నిర్ణయించినప్పుడు, ఈ చట్టం క్రింద జరిగే ఏదైన ఎన్నికలో పోటీ చేయడానికి సందర్భాన్ని బట్టి అట్టి శిక్ష లేదా తీర్పు వెలువడిన తేదీ నుండి ఆరు సంవత్సరాలకాలంపాటు అనర్హులుగా చేయాలి.

**19బీ విభాగం: (సెక్షను - 19బీ)**

రాష్ట్ర ఎన్నికల సంఘం (కమీషను) సంతృప్తి చెందినట్లయితే ఒక వ్యక్తి:

(ఎ) ఈ చట్టంలో లేదా ద్వారా కోరిన రీతిలో గడువులోగా ఎన్నికల ఖర్చుల అకౌంటును సమర్పించటంలో విఫలమైనట్లు; మరియు

(బి) ఆ విధంగా విఫలం కావటానికి సరి అయిన కారణం లేదా న్యాయోచితమైన సమర్ధన లేదని రాష్ట్ర ఎన్నికల సంఘం విహితపరచిన విధానాన్ని అనుసరించి, ఈ క్రింది విధంగా ఆం.ప్ర. గెజిటులో ఉత్తరువు ప్రకటించుట ద్వారా-

(i) అతడు పదవియందుండుటను విరమించినట్లుగా; మరియు

(ii) సదరు ఉత్తరువు తేదీ నుండి మూడు సంవత్సరాలకాలంపాటు ఈ చట్టం క్రింది ఏదేని పదవికి నిర్వహించబడు ఎన్నికలో పోటీ చేయుటకు అతనిని నిరర్హునిగా ప్రఖ్యానించవలెను.

**234 విభాగం: (సెక్షను-234)**

రెండు పదవుల నిర్వహణను నిషేధించడం మరియు సీట్ల ఖాళీ:

**(1)** గ్రామపంచాయతీలోని ఒకటి కంటే ఎక్కువ వార్డులకు, మండలపరిషత్తు లేదా జిల్లాపరిషత్తులో ఒక ప్రాదేశిక నియోజకవర్గం కంటే ఎక్కువ నియోజకవర్గాలలో పోటీ చేయటానికి ఏ వ్యక్తి అర్హుడు కాడు.

**(2)** ఒకే వ్యక్తి ఏకకాలంలో గ్రామపంచాయతీ సభ్యునిగా, మండలపరిషత్తు సభ్యునిగా లేదా జిల్లాపరిషత్తు సభ్యునిగా వుండరాదు. ఆయన ఆ విధంగా ఎన్నికయినట్లయితే, ఒకే ఒక పదవిని వుంచుకొని, నిర్దేశించిన రీతిలో ఇతర పదవి లేదా పదవులను వదలివేయాలి.

**(3)** గ్రామపంచాయతీ, మండలపరిషత్తు లేదా జిల్లా పరిషత్తు సభ్యుడు, సర్పంచు లేదా అధ్యక్షుడు, లేదా ఛైర్మను పదవులలో ఒకటి కంటే ఎక్కువ వాటికి ఎన్నికైన వ్యక్తి, ఒక పదవిని వుంచుకొని, నిర్దేశించిన రీతిలో ఇతర పదవి లేదా పదవులను వదలివేయాలి. అయితే, మండలపరిషత్తు లేదా జిల్లాపరిషత్తు సభ్యునిగా వుండటం సందర్భాన్ని బట్టి అధ్యక్షుడుగా లేదా ఛైర్‌పర్సన్‌గా కొనసాగటానికి అవసరమయినట్లయితే ఆ విధంగా కొనసాగవచ్చు.

**<u>సెక్షను 20ఏ:</u>**

**<u>గ్రామసభ సమావేశాన్ని ఏర్పాటు చేయలేకపోయినందుకు సర్పంచు లేక ఉపసర్పంచు అనర్హత:-</u>**

**(1)** సెక్షను 22 యొక్క నిబంధనలకు లోబడి, సర్పంచు లేక ఉపసర్పంచు సెక్షను 6 యొక్క సబ్-సెక్షను (5) క్రింద అవసరమైన రీతిగా గ్రామసభ సమావేశాలను ఏర్పాటు చేయకపోతే, ఆయన పదవిని విరమించాలి. సభ సమావేశాలను ఏర్పాటు చేయవలసిందని కోరుతూ 10 రోజులు ముగిసిన తరువాత ఆయనకు ఇచ్చిన షోకాజు నోటీసులో తెలిపిన తేదీన గాని అంతకుముందుగాని పదవీ విరమణ చేయాలి. అయితే, అట్టి విరమణ ఇతర విధంగా జరిగితేనే తప్ప, ఆయన అధికారాలను వినియోగించరాదు, విధులను

నిర్వర్తించరాదు. పదవిని విరమించిన తేదీ నుండి ఒక సంవత్సరంపాటు సర్పంచు లేక ఉపసర్పంచుగా ఎన్నిక కావడానికి అర్హుడు కాదు.

**(2)** సబ్-సెక్షను(1) లో పేర్కొన్న అట్టి ప్రతి పదవీ విరమణను డివిజనలు పంచాయతీ అధికారి వ్రాతపూర్వకంగా సర్పంచు లేక ఉపసర్పంచుకు తెలియజేయాలి.

# అధ్యాయం-XI

## ఓట్ల లెక్కింపు మరియు ఫలితాల ప్రకటన.

### 1. ఓట్ల లెక్కింపు, తేదీ, ప్రదేశం, సమయం:

ఎన్నికల నిర్వహణ నియమావళిలోని నియమం 6 క్రింద జారీ చేసిన ఎన్నికల నోటీసులో ఓట్ల లెక్కింపుకు నిర్ణయించిన తేదీని, ప్రదేశాన్ని, సమయాన్ని తెలియజేస్తారు. ఏదేని అనివార్య కారణంగా, రిటర్నింగు అధికారి మీకు తెలియచేసిన ఆ స్థలానికి, ఆ సమయానికి అట్టి నిర్ణీత తేదీన చేరుకోలేకపోయినట్లైతే, ఆయన ఓట్ల లెక్కింపును వాయిదా వేసి మరల ఓట్ల లెక్కింపుకు మరో తేదీని, సమయాన్ని అవసరమైతే మరో స్థలాన్ని నిర్ణయించడం జరుగుతుంది. అట్టి ప్రతిమార్పును గురించి వ్రాతపూర్వకంగా మీకు లేదా మీ ఏజెంటుకు తెలియచేయడం జరుగుతుంది.

సాధారణంగా పోలింగు జరిగిన అదే రోజున ఓట్లను లెక్కించడమవుతుంది. మీరు మీ లెక్కింపు ఏజెంట్లను నియమించుకోవడానికి వీలుగా ఏర్పాటు చేయబోయే లెక్కింపు బల్లల సంఖ్యను కూడా మీకు తెలియచేయడమవుతుంది. పోలింగుస్టేషను వారీగా వార్డు సభ్యుల ఓట్లను లెక్కించడానికి, అన్ని వార్డు సభ్యుల ఓట్లను లెక్కించిన తరువాత, అన్ని ఓట్లను కలుపుతూ సర్పంచు ఓట్లను లెక్కించడానికి, రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు యిచ్చింది.

లెక్కింపును అదే రోజున పూర్తి చేయడానికి అన్ని విధాల కృషి చేయడం జరుగుతుంది. దీనికోసం పోలింగు అయిన పిదప, ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 2.00 గంటల నుండి ప్రారంభించడమవుతుంది.

లెక్కింపు సమయంలో హాజరుకావడానికి మిమ్ములను లేదా మీ ఎన్నిక ఏజెంటును, మీ లెక్కింపు ఏజెంటు అనుమతించబడతారు. లెక్కింపు బల్లలు ఎన్ని వున్నవో అంతమంది లెక్కింపు ఏజెంట్లను నియమించుకోవడానికి అనుమతించవలసిందిగా ఎన్నికల అధికారికి, రిటర్నింగు అధికారికి సూచనలు జారీ చేయడమయింది. లెక్కింపు సమయంలో హాజరు అవడానికి, లెక్కింపులో పోలింగు అధికారికి సహాయం చేయడానికిగాను ఆయన అనుమతి పొందినవారు తప్ప ఇతర ఏ వ్యక్తులను అనుమతించడం జరుగదు.

### 2. లెక్కింపుహాలులోకి అనుమతించే వ్యక్తులు:

ఈ క్రింది వ్యక్తులను మాత్రమే లెక్కింపు హాలులోకి అనుమతించడం జరుగుతుంది:

(i) అభ్యర్థులు, వారి ఎన్నికల ఏజెంట్లు మరియు లెక్కింపు ఏజెంట్లు;

(ii) లెక్కింపు సూపర్‌వైజర్లు, లెక్కింపు అసిస్టెంట్లు;

(iii) ఎన్నికలకు సంబంధించి విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వోద్యోగులు;

(iv) రాష్ట్ర ఎన్నికల కమీషను నుండి అధికారం పొందిన వ్యక్తులు.

### 3. ఓట్ల లెక్కింపును రహస్యంగా ఉంచడం:

కౌంటింగు హాలులో ఉన్న ప్రతి వ్యక్తి, ఓట్ల లెక్కింపును రహస్యంగా ఉంచవలెను. ఆ విధంగా ఉంచేటట్లు సహాయం చేయవలెను. రహస్యాన్ని వమ్ము చేయడానికి ఎట్టి సమాచారాన్ని ఏ వ్యక్తికి తెలియజేయరాదు. ఈ విషయంలో శాసన నిబంధనలను అతిక్రమించే ఏ వ్యక్తి అయినను 3 నెలల వరకు

ఉండగల జైలుశిక్షతో లేక జరిమానాతో లేక రెండింటితో (1994, ఆం.ప్ర.పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షను 217 క్రింద) శిక్షింపబడదగి ఉండును.

ఓట్ల లెక్కింపును ప్రారంభించడానికి ముందు రిటర్నింగు అధికారి, పైన తెలిపిన సెక్షను 217 నిబంధనలను అక్కడ హాజరైన వారికి చదివి వినిపించి, వారు వాటిని పాటించునట్లు చేయవలెను.

**4. పోస్టు ద్వారా అందిన ఓట్ల లెక్కింపు:**

2006, ఎన్నికల నిర్వహణ నియమావళిలోని నియమం 56 క్రింద పోస్టలు బ్యాలెటు పేపర్లను మొదట లెక్కించవలెను. రిటర్నింగు అధికారి మొదట పోస్టలు బ్యాలెటు పేపర్ల విషయాన్ని పూర్తి చేయవలెను.

ఓట్ల లెక్కింపును ప్రారంభించేందుకు స్థిరీకరించిన సమయం తరువాత నమూనా-19 లో అందిన పోస్టలు బ్యాలెటు పేపర్ల కవర్లను తెరువరాదు. వాటిని ప్రత్యేక ప్యాకెట్టులో ఉంచి, 'అప్రొప్రియేటు పర్టిక్యులరు' అని వ్రాసి ఉంచవలెను.

సకాలంలో నమూనా-19 లో అందిన కవర్లను ఒకదాని తరువాత మరొక దానిని తెరువవలెను. ప్రతి కవరును తెరచిన మీదట రిటర్నింగు అధికారి నమూనా-27 లో గల డిక్లరేషనును బయటకు తీయవలెను, మరియు నమూనా-28 లోని కవరును తీసి డిక్లరేషనును పరిశీలించవలెను. నమూనా-27 లోని డిక్లరేషను, కవరులో లేనపుడు లేక దాన్పై సంతకం చేయని యెడల లేక దాన్పై సమర్థ అధికారి ధృవీకరణ చేయనపుడు లేక ఇతర విధంగా చాలా లోపభూయిష్టంగా ఉన్న యెడల లేక డిక్లరేషనులోని బ్యాలెటు పేపరు వరుససంఖ్య నమూనా-28 లో కవరుపై గల వరుససంఖ్య వేరుగా ఉన్న యెడల, పోస్టలు బ్యాలెటు పేపరు ఉన్న కవరును తెరవనవసరం లేదు. ఆ బ్యాలెటు పేపరును తిరస్కరించవలెను. నమూనా-27 లో గల సక్రమంగా ఉన్న అన్ని డిక్లరేషన్లు విడిగా ప్యాకెట్టులో ఉంచి, వాటి గోప్యతను కాపాడవలెను.

ఆ తరువాత, నమూనా-28 లోని కవర్లను ఒకదాని తరువాత మరొక దానిని తెరిచి, అందలి బ్యాలెటు పేపర్లను పరిశీలించి, నిర్ణయానికి రావలెను. ఈ క్రింది సందర్భాలలో పోస్టలు బ్యాలెటు పేపరును తిరస్కరించవలెను-

(i) దాన్పై ఓటు రికార్డు చేయబడనపుడు; లేక
(ii) దాన్పై ఒకరికంటే ఎక్కువ మందికి ఓటు వేసిన యెడల; లేక
(iii) అది కృత్రిమమైన (కపటమైన) బ్యాలెటు పేపరు అయిన యెడల; లేక
(iv) వాటిని వాస్తవమైన బ్యాలెటు పేపరుగా గుర్తించలేనంతగా పాడైన లేక చిన్నాభిన్నం చేసిన; లేక
(v) మీరు ఓటరుకు ఇచ్చిన కవరులో దానిని తిరిగి పంపనపుడు; లేక
(vi) ఓటు ఎవరికి వేసినదీ తెలియని రీతిలో దాన్పై ముద్రవేసిన యెడల; లేక
(vii) ఓటరును గుర్తించడానికి వీలుగా దాన్పై వ్రాయుట లేక (సాధారణంగా ఓటును రికార్డు చేయడానికి వేసే మార్కు కాకుండా) మరొక మార్కు (గుర్తు) ను కలిగి ఉన్నట్లయితే.

ఓటరును గుర్తించడానికి పోస్టలు బ్యాలెటు పేపరుపై ఎటువంటి ప్రత్యేకమైన గుర్తువేయనవసరంలేదు. ఓటరు అనుమానానికి తావులేకుండా, స్పష్టంగా ఒకే అభ్యర్థికి చెందునట్లు ఏ గుర్తువేసినను ఆ బ్యాలెటు

పేపరును అంగీకరించడం జరుగుతుంది. అభ్యర్థికి కేటాయించిన ప్రదేశంలోనే గుర్తు వేసిన యెడల ఆ ఓటు చెల్లుబాటు అవుతుంది. పోస్టలు బ్యాలెటు పేపరుపై గుర్తు స్పష్టంగాలేదని లేక ఒకటికంటే ఎక్కువ సార్లు గుర్తువేయడం జరిగిందనే సాకుతో ఏ పోస్టలు బ్యాలెటు పేపరునుగాని తిరస్కరించరాదు.

చెలుబాటు అయిన ఓట్లను లెక్కించి ఆయా అభ్యర్థులకు జమ చేయవలెను. ప్రతి అభ్యర్థికి వచ్చిన పోస్టలు బ్యాలెటు పేపర్లను లెక్కించి **అనుబంధం XX** లో గల నమూనా-26 లోని రిజల్టు షీటులో నమోదు చేసి అభ్యర్థుల సమాచారం కొరకు ప్రకటించవలెను.

## 5. బ్యాలెటు పెట్టెలు మొదలైన వాటిని ఓట్ల లెక్కింపు బల్లల వద్దకు తెచ్చుట:

ఓట్లు లెక్కించునపుడు, రిటర్నింగు అధికారి, వార్డుల, పోలింగుస్టేషనుల మరియు బ్యాలెటు పెట్టెల వరుససంఖ్యలను బట్టి ప్రారంభించవలెను. అంటే రిటర్నింగు అధికారి 1వ వార్డులోని 1వ బ్యాలెటు పెట్టెతో ప్రారంభించవలెను. ఇదే విధంగా గ్రామపంచాయతీలోని అన్ని వార్డుల విషయంలో ఇదే క్రమపద్ధతిని పాటించవలెను. రిటర్నింగు అధికారి, ఒకే సమయంలో ఒక బ్యాలెటు పెట్టెను మాత్రమే తెరువ వలెను. సౌకర్యాలు ఉన్నట్లయితే వేరువేరు బల్లల వద్ద వేరువేరు వార్డుల ఓట్లను ఏకకాలంలోనే లెక్కించవచ్చును. ఒక వార్డుకు సంబంధించిన బ్యాలెటు పెట్టెలన్నింటిని ఒక కౌంటింగు టేబుల్‌పై ఉంచవలెను.

## 6. బ్యాలెటు పెట్టెల సీళ్లను సరిచూచుట:

బ్యాలెటు పెట్టెలను తెరవడానికి ముందు హాజరైన కౌంటింగు ఏజెంట్లు, అభ్యర్థులు బ్యాలెటు పెట్టెలను పరిశీలించడానికి అనుమతించవలెను. పెట్టెలపై సీళ్లు సక్రమంగా ఉన్నట్లు వారు తృప్తి చెందవలెను.

## 7. ఐడెంటిటీ మార్కులను, పేపరుసీళ్లను-అభ్యర్థులు, వారి ఏజెంట్లు చెక్ చేయవచ్చును:

బ్యాలెటు పెట్టెను తెరచినపుడు, ఈ క్రింది వాటి కొరకు ప్రతి అభ్యర్థి లేక ఆయన ఏజెంటు బాక్సు గుర్తించడానికి అనుమతించవలెను,-

(i) పేపరు సీళ్లపై గల ఐడెంటిటీ మార్కులు; మరియు
(ii) పేపరు సీళ్ల వరుస సంఖ్య.

## 8. పేపరు సీళ్ల వరుససంఖ్యను సరిపోల్చుట:

పేపరు సీళ్లను ఉపయోగించినపుడు వాటికి నెంబరు వేయవలెను. ప్రతి బాక్సు పేపరు సీలుపై ఉన్న వరుససంఖ్య పేపరు సీళ్ల అక్కౌంటులో ఇవ్వబడిన నెంబరుతో సరిపోల్చవలెను. పేపరుసీలు అక్కౌంటులో నోటు చేసిన నెంబరు బాక్సుపై ఉన్న పేపరు సీలుపై ఉన్న నెంబరు ఒకటిగాలేనపుడు ఆ బాక్సు పాడుచేయబడినదని లేక పేపరు సీలు అక్కౌంటు తప్పు అని ప్రధమత: అనుమానించవచ్చును. ఈ విషయాన్ని ప్రిసైడింగు అధికారి వాపసు చేసినట్టి ఉపయోగించని పేపరు సీళ్ల వరుససంఖ్యను, సంబంధిత ఇతర పరిస్థితులను సరిచూడడం ద్వారా రిటర్నింగు అధికారి నిర్ణయిస్తారు. పేపరు సీళ్ల అక్కౌంటును తప్పుగా వ్రాయబడినట్లు తేలినట్లయితే దానిని ఉపేక్షించవచ్చును.

ఏదేని బాక్సు యొక్క పేపరు సీలుపాడై, బాక్సుకు ఎట్టి భద్రతలేనట్లు గమనించిన యెడల రిటర్నింగు అధికారి అట్టి బాక్సులను తెరవరాదు లేక దానిలో పత్రాలను ఖాళీ చేయరాదు. రిటర్నింగు అధికారి కౌంటింగు చేయకుండానే బాక్సు తిరిగి సీలు వేయవలెను. జిల్లా ఎన్నికల అధికారి ద్వారా ఎన్నికల కమీషనుకు ఆ

విషయాలను రిపోర్టు చేయవలెను. రీపోలింగు కొరకు కమీషను ఉత్తరువులను పొందిన తరువాత సంబంధిత పోలింగుస్టేషనులో రీపోలింగును ఏర్పాటు చేయవలెను.

## 9. బ్యాలెటు పెట్టెలను తెరచుట:

(ఎ) పోలింగుస్టేషను వారీగా, వార్డు సభ్యుల బ్యాలెటు పేపర్లను లెక్కించవలెను. గ్రామపంచాయతీలోని అన్ని వార్డులకు చెందిన సభ్యుల బ్యాలెటు పత్రాల లెక్కింపు పూర్తి అయిన తరువాత వాటిని కలుపుట ద్వారా సర్పంచు బ్యాలెటు పేపర్ల లెక్కింపును ప్రారంభించవలెను;

(బి) పైన వివరించినట్లుగా పోలింగుస్టేషను నుండి బ్యాలెటు పెట్టెలను గుర్తించిన తరువాత, వాటిని చెక్ చేసి అవి ఒక ఆర్డరులో ఉన్నట్లు గమనించిన పిదప లెక్కింపు నిమిత్తం ఆ పెట్టెలలోని పేపర్లను బయటికి తీయవలెను. టెండర్డు బ్యాలెటు పేపర్లు గల కవర్లను తెరవరాదు;

(సి) బ్యాలెటు పేపర్లన్నింటిని బయటకు తీసిన తరువాత బాక్సులు ఖాళీగానే ఉన్నట్లు గమనించడానికి ఎన్నిక ఏజెంట్లను అనుమతించవలెను. తరువాత ఆ పెట్టెలను కౌంటింగు టేబుల్ల నుండి తీసివేయవలెను;

(డి) కౌంటింగు అసిస్టెంట్లు బ్యాలెటు పేపర్లు తీసే సమయంలో ఏ ఒక్కటిగాని పోకుండా వారు జాగ్రత్త వహించవలెను.

## 10. ఓట్ల లెక్కింపు ప్రక్రియ:

పోలింగుస్టేషనులో ఉపయోగించిన బ్యాలెటు పెట్టె లేదా పెట్టెలలోని బ్యాలెటు పేపర్లను బయటకు తీసి, సర్పంచు, వార్డు సభ్యులవారీగా విడదీయవలెను. సర్పంచు బ్యాలెటు పేపర్లు (పింకు రంగువి), వార్డు సభ్యుల బ్యాలెటు పేపర్లు తెల్లనివి (వైటు). గ్రామపంచాయతీలోని సర్పంచు, వార్డు సభ్యుల బ్యాలెటు పేపర్లను విడివిడిగా ఉంచవలెను. ఈ సంఖ్య ప్రిసైడింగు అధికారి పోలింగుస్టేషనులో రికార్డు చేసిన సంఖ్యతో సరితూగవలెను. అటు తరువాత వార్డు సభ్యుని బ్యాలెటు పేపర్లను అభ్యర్థుల వారీగా వేరుచేసి లెక్కించవలెను. ప్రతి అభ్యర్థికి సంబంధించిన బ్యాలెటు పేపర్లను వాటి చెల్లుబాటు గురించి పరిశీలించవలెను. అభ్యర్థి వారీగా వచ్చిన బ్యాలెటు పేపర్లను 25 చొప్పున కట్టలుగా కట్టవలెను. చెల్లుబాటుగాని, అనుమానంగా ఉన్న వాటిని మరోకట్టగా కట్టి, తదుపరి పరిశీలన నిమిత్తం విడిగా ఉండవలెను.

గ్రామపంచాయతీ సర్పంచు బ్యాలెటు పేపర్లను వేరు చేయునపుడు, నిలువుగా మడిచిన వాటిని 25 చొప్పున ఉండేటట్లు కట్టలుగా కట్టి వాటి చివర్లను రబ్బరుబాండుతో బిగించవలెను. ఈ కట్టలను రిటర్నింగు అధికారికి అందజేయవలెను. వాటి చెల్లుబాటు పరిశీలన పూర్తి అయి, కౌంటింగు చేపట్టేంతవరకు ఆయన వాటిని భద్రంగా ఉంచవలెను. అన్ని వార్డుల బ్యాలెటు పేపర్ల లెక్కింపును వరుసగా చేపట్టవలెను. ప్రతి వార్డులోని సర్పంచు బ్యాలెటు పేపర్లను కట్టలుగా కట్టి వాటిని రిటర్నింగు అధికారికి అందజేయవలెను. గ్రామపంచాయతీలోని అన్ని వార్డుల యొక్క సభ్యుల బ్యాలెటు పేపర్ల లెక్కింపు పూర్తి అయిన తరువాత, రిటర్నింగు అధికారి, సర్పంచు బ్యాలెటు పేపర్ల కట్టలను తీసుకొని ఏదైన పెద్ద డ్రమ్ము లేక ఇతర పాత్రలో వేసి వాటిని కలుపవలెను. వాటిని కలిపిన తరువాత వివరంగా లెక్కించడానికి తీసుకొనవలెను. అభ్యర్థి వారీగా వాటిని వేరు చేసిన తరువాత వాటిని లెక్కించవలెను. ప్రతి అభ్యర్థి యొక్క బ్యాలెటు పేపరును జాగ్రత్తగా

పరిశీలించి, 25 చొప్పున ఉండేటట్లు కట్టలుగా కట్టవలెను. చెల్లుబడికాని, అనుమానంగా ఉన్న వాటిని మరొక కట్టగా కట్టి రిటర్నింగు అధికారి వాటిని స్వయంగా పరిశీలించడానికి విడిగా ఉంచవలెను.

## 11. బ్యాలెటు పేపర్లను తిరస్కరించడానికి ఆధారాలు:

రిటర్నింగు అధికారి, అనుమానంగా ఉన్న, చెల్లుబాటుగాని ఓట్లను బాగా పరిశీలించి, ఏదైనా ఓటు చెల్లుబాటు అవుతుందా అని చూచి, ఒకవేళ చెల్లుబాటు అయినట్లయితే ఏ అభ్యర్థికి అనుకూలంగా ఉన్నదీ నిర్ణయించవలెను, లేక ఏదేని బ్యాలెటు పేపరు చెల్లుబడికానిది అయినట్లయితే, అట్టి దానిని తిరస్కరించవలెను.

(ఏ) ఈ క్రింది సందర్భాలలో బ్యాలెటు పేపరు చెల్లుబడికానిదిగా గుర్తించవలెను,-

(i) ఓటరును గుర్తించడానికి వీలుగా ఏదేని మార్కు లేక వ్రాతను కలిగి ఉన్నట్లయితే; లేక

(ii) ఓటు వేసినట్లు తెలిపే గుర్తును కలిగి ఉండనట్లయితే, బ్యాలెటు పేపరులో గుర్తు ఉండవలసినచోట కాకుండా మరొక చోట గుర్తును కలిగి ఉన్నట్లయితే, లేక గుర్తు వేయవలసిన పరికరంతో కాకుండా మరొకదానితో వేసిన గుర్తును కలిగి ఉన్నట్లయితే; లేక

(iii) ఒక్కరికంటే ఎక్కువ మంది అభ్యర్థులకు ఓట్లు వేసినట్లుగా ఉన్నట్లయితే; లేక

(iv) ఓటు ఎవరికి వేసినదీ తెలియనివిధంగా గుర్తు వేయబడి ఉన్నట్లయితే; లేక

(v) బ్యాలెటు పేపరు కృత్రిమమైనదిగా ఉన్నట్లయితే; లేక

(vi) ఏదైనా బ్యాలెటు పేపరు వాస్తవమైనదేనని గుర్తించడానికి వీలులేనంతగా పాడుచేయబడిన యెడల; లేక

(vii) ఏదేని పోలింగుస్టేషనులో ఉపయోగించడానికి అధికారమీయబడిన బ్యాలెటు పేపర్ల వరుససంఖ్య లేక సందర్భానుసారంగా డిజైను కాకుండా మరొక విధంగా ఉన్న యెడల; లేక

(viii) నియమం 45 నిబంధనల క్రింద బ్యాలెటు పేపరుపై ఉండవలసిన డిస్టింగ్విషింగు మార్కు, సంతకం లేనట్లయితే- అట్టివాటిని తిరస్కరించవలెను.

అయితే, క్లాజు (vii) లేక క్లాజు (viii) లో పేర్కొన్న ఏదేని లోపాన్ని గురించి రిటర్నింగు అధికారి - అట్టి తప్పు లేక వైఫల్యం ప్రిసైడింగు అధికారి లేదా పోలింగు అధికారి వల్ల జరిగినట్లు సంతృప్తి చెందినట్లయితే, అట్టి లోపం కారణంగా మాత్రమే ఆ బ్యాలెటు పేపరును తిరస్కరించరాదు.

(బి) తిరస్కరించబడినట్టి ప్రతి బ్యాలెటు పేపరుపై రిటర్నింగు అధికారి దానిపై "తిరస్కరించబడినది" అని వ్రాసి, అందుకుగల కారణాన్ని సంక్షిప్తంగా వ్రాయవలెను. అట్టి ఎండార్సుమెంటును చేతితో వ్రాయుట, రబ్బరు స్టాంపు వేయుట లేక చిన్న పొడి సంతకం (ఇనీషియలు) చేయుట ద్వారా ఉండవలెను. బ్యాలెటు పేపరును తుదిసారిగా తిరస్కరించడానికి ముందు, అభ్యర్థి లేక ఆయన ఎన్నిక ఏజెంటు దానిని తనిఖీ చేయదలచుకొంటే వారికి సబబైన అవకాశాన్ని ఈయవలెను. ఏదైనా బ్యాలెటు పేపరును వారు చేతిలోకి తీసుకోడానికి అనుమతించరాదు.

## 12. ఓట్ల రీకౌంటింగుకు అనుసరించవలసిన ప్రక్రియ:

కౌంటింగు పూర్తి అయిన వెనువెంటనే రిటర్నింగు అధికారి ఫలితాలను నమూనా-26 (**అనుబంధం XX**) లో రికార్డు చేసి ఒక్కొక్క అభ్యర్థికి పోలైన మొత్తం ఓట్లను లెక్కించి, వాటిని ప్రకటించవలెను. ఒకటి లేక రెండు నిముషాల పాటు వేచి ఉండవలెను. ఆ సమయంలో ఎవరేని అభ్యర్థి లేక ఆయన ఎన్నికల ఏజెంటు రీకౌంటింగు గురించి అడిగినట్లయితే రిటర్నింగు అధికారి ఆయనకు 15 నిముషాల పాటు వ్యవధి ఇచ్చి వ్రాతపూర్వకంగా దరఖాస్తును తీసుకొనవలెను. ఈ దశలో రిటర్నింగు అధికారి నమూనా-26 లోని ఫలితాల షీటుపై సంతకం చేయరాదు. రీకౌంటింగు గురించిన దరఖాస్తు అందిన మీదట వారు చూపిన ఆధారాలను పరిశీలించి, దాని విషయాన్ని నిర్ణయించవలెను. దరఖాస్తు సబబుగా ఉన్నట్లయితే ఆయన దరఖాస్తును పూర్తిగా గాని, అందలిభాగాన్ని గాని అనుమతించవచ్చును లేక ఆ ఆధారం అల్పమైనది లేక అన్యాయమైనదని ఆయన భావించినట్లయితే, ఉన్నది ఉన్నట్లు దానిని తిరస్కరించవచ్చును. ఆయన నిర్ణయమే అంతిమమై ఉంటుంది. అయితే ఆయన తీసుకొన్న నిర్ణయానికి గల కారణాలను సంక్షిప్తంగా రికార్డు చేసి ఉంచవలెను. ఏదేని సందర్భంలో రికౌంటింగు గురించిన దరఖాస్తును పూర్తిగా గాని అందలి భాగాన్ని కాని అనుమతించినట్లయితే, తన నిర్ణయానుసారం బ్యాలెటు పేపర్లను రీకౌంటింగు చేయవలెను. రీకౌంటింగు పూర్తి అయిన పిదప అవసరాన్ని బట్టి ఫలితాల షీటును సవరించి, తాను చేసిన మార్పులను ప్రకటించవలెను. ప్రతి అభ్యర్థికి పోలైన మొత్తం ఓట్ల సంఖ్యను ప్రకటించిన తరువాత ఫలితాల షీటును పూర్తి చేసి సంతకం చేయవలెను.

రిటర్నింగు అధికారి, నమూనా-26 లో ఫలితాల షీటు పూర్తిచేసి, సంతకం చేసిన తరువాత, రీకౌంటింగు గురించి డిమాండు చేయడానికి అభ్యర్థికి హక్కు ఉండదు.

## 13. ఓట్లు సమానంగా వచ్చుట:

ఏదేని స్థానం కోసం ఇద్దరు అభ్యర్థులు పోటీ చేస్తున్నప్పుడు వారిద్దరు అత్యధికంగా ఓట్లు (సంపాదించుకొని) గెలుచుకొని వారిద్దరికి సమానంగా ఓట్లు వచ్చిన యెడల, లాటరీ తీయుట ద్వారా ఫలితాన్ని నిర్ణయించవలసి ఉంటుంది.

<u>ఉదాహరణకు:-</u> ఏ, బీ, సీ మరియు డీ అనే అభ్యర్థులు పోటీ చేస్తూ ఈ క్రింది విధంగా ఓట్లు గెలుచుకున్నట్లయితే,-

ఏ - 703
బీ - 567
సీ - 703
డీ - 460

అత్యధికంగా ఓట్లు పొందిన ఏ మరియు సీ ల మధ్య లాటరీ తీసి, లాటరీ వరించిన అభ్యర్థి గెలుపొందినవానిగా ప్రకటించవలెను.

ఓట్లు సమానంగా వచ్చిన అభ్యర్థుల మధ్య లాటరీ తీయునపుడు, రిటర్నింగు అధికారి- ఒక్కొక్క అభ్యర్థి పేరును ఒకే కలరు, ఒకే సైజు కలిగిన 5 పేపరు స్లిప్పులపై వ్రాసి, వాటిని రెండు సార్లు గట్టిగా చుట్ట

చుట్టి, గుర్తించడానికి వీలులేని విధంగా కలుపవలెను. అలా కలిపిన తరువాత రిటర్నింగు అధికారి ఒక స్లిప్పును తీయవలెను. మొదట తీసిన స్లిప్పులో పేరున్న అభ్యర్థి ఎన్నిక అయినట్లు ప్రకటించవలెను.

## 14. ఫలితాలు ప్రకటించుట:

(1) రిటర్నింగు అధికారి, నమూనా-26 **(అనుబంధం XX)** లోని ఫలితాల షీటును పూర్తిచేసి, సంతకం చేయవలెను. ఆ విధంగా సంతకం చేసిన వాటి ప్రతులను జిల్లా ఎన్నికల అధికారికి, రాష్ట్ర ఎన్నికల కమీషనుకు పంపవలెను.

(2) అత్యధిక ఓట్లు గెలుచుకొని, తగురీతిగా ఆ స్థానానికి ఎన్నిక కాబడినట్లు నమూనా-27 **(అనుబంధం-XXI)** లో కూడా ఆయన ప్రకటించ (డిక్లేరు చేయ) వలెను. ఆ విధంగా సంతకం చేయబడిన వాటి ప్రతులను, జిల్లా ఎన్నికల అధికారికి, రాష్ట్ర ఎన్నికల కమీషనుకు పంపవలెను.

## 15. ఎన్నికల రిటర్ను:

రిటర్నింగు అధికారి, ఎన్నికల రిటర్నును నమూనా-28 **(అనుబంధం XXII)** లో పూర్తి చేసి, ధ్రువీకరించవలెను (సర్టిఫై చేయవలెను). వాటి ప్రతులను రాష్ట్ర ఎన్నికల కమీషనుకు, ఎన్నికల అధికారికి, జిల్లా ఎన్నికల అధికారికి పంపవలెను.

ఎవరేని అభ్యర్థి లేక ఆయన ఏజెంటు దరఖాస్తు చేసిన మీదట, నమూనా-28 లోని ఎన్నికల రిటర్ను ఉదాహృతి (ఎక్స్ట్రాక్టు) ప్రతిని తీసుకోవడానికి వారిని అనుమతించవచ్చును.

## 16. ఎన్నిక ధృవపత్రం (ఎన్నిక సర్టిఫికేటు):

అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించబడిన వెనువెంటనే, రిటర్నింగు అధికారి, నియమం 63 క్రింద నమూనా-29 **(అనుబంధం XXIII)** లో ఎన్నిక ధ్రువపత్రాన్ని అభ్యర్థికి గ్రాంటు చేయవలెను. ఆ వెనువెంటనే అభ్యర్థి తగు రీతిగా సంతకం చేసిన రశీదును పొందవలెను. అటు తరువాత రశీదును వెంటనే రిజిస్టర్డు పోస్టులో జిల్లా ఎన్నికల అధికారికి పంపవలెను.

## 17. ఫలితాల ప్రచురణ:

రిటర్నింగు అధికారి తగురీతిగా ఎన్నికైన అభ్యర్థుల పేర్లను తెలియజేస్తూ, ఆయన సంతకం చేసిన ఒక నోటిఫికేషనును సంబంధిత గ్రామపంచాయతీ ఆఫీసు నోటీసు బోర్డులో ప్రచురించవలెను.

# అధ్యాయం-XII

## ఉప సర్పంచు ఎన్నిక

### 1. <u>తేదీ, సమయం మరియు స్థలం:</u>

రిటర్నింగు అధికారి, సభ్యుల మరియు సర్పంచు ఫలితాలను ప్రకటించిన అదేరోజున, ఎన్నికల ప్రకటనలో తెలియజేసిన సమయం మరియు స్థలంలో ఉప సర్పంచు ఎన్నిక కొరకు ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయవలెను. జిల్లా పంచాయతీ అధికారి మరొక ఇతర స్థలాన్ని స్థిరీకరించిననే తప్ప ఆ సమావేశం గ్రామపంచాయతీ ఆఫీసులోనే జరుగవలెను. ఫలితాల ప్రచురణ జరిగిన వెనువెంటనే, ఉప-సర్పంచు ఎన్నిక నోటీసును గ్రామపంచాయతీ ఆఫీసు నోటీసు బోర్డులో అంటింపచేయడం ద్వారా సభ్యులు, సర్పంచుకు తెలియజేయవలెను.

ఏదేని కారణంవల్ల పైన తెలియజేసిన తేదీన ఉప-సర్పంచు ఎన్నిక సమావేశం జరగని యెడల, ఆ మరుసటిరోజు అది ప్రభుత్వ సెలవురోజు అయినను, కాకున్నను అట్టి సమావేశాన్ని జరుపవలెను.

సమావేశానికి నియమించబడిన ఒక గంట లోపల గ్రామపంచాయతీ మొత్తం సభ్యులలో సగం మందికి తక్కువ కాకుండా ఉండునట్లు అట్టి సమావేశానికి హాజరైననే తప్ప ఉప-సర్పంచు ఎన్నిక జరిగే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించరాదు.

### 2. <u>అధ్యక్షత వహించవలసిన వ్యక్తి;</u>

రిటర్నింగు అధికారి, ఉప-సర్పంచు ఎన్నిక సమావేశానికి అధ్యక్షత వహించి, 2006 ఆం.ప్ర. పంచాయతీరాజ్ నియమావళి (గ్రామపంచాయతీ ఉప సర్పంచు ఎన్నిక) **అనుబంధం XXIV** లో తెలిపిన రీతిలో, ఆ సమావేశాన్ని నిర్వహించవలెను.

### 3. <u>ఫలితాల (ప్రకటన) ప్రచురణ:</u>

ఫలితాల డిక్లరేషను అయిన తరువాత, రిటర్నింగు అధికారి ఉప సర్పంచుగా ఎన్నికైన అభ్యర్థి పేరును తెలియజేస్తూ, గ్రామపంచాయతీ నోటీసు బోర్డులో ఒక నోటీసును ప్రచురించవలెను. అట్టి నోటీసు ప్రతినొక దానిని ఉప సర్పంచుగా ఎన్నికైన ఆభ్యర్థికి కూడా అందజేయవలెను.

# అధ్యాయం-XIII

## ఎన్నికల ఖర్చు లెక్కలు

**1. <u>శాసనిక నిబంధనలు:</u>**

1994, ఆం.ప్ర. పంచాయతీరాజ్ చట్టపు సెక్షనులు 230, 230ఏ మరియు 230బీ లు, గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ఖర్చు లెక్కల నిర్వహణ, పరిశీలన, గరిష్ట పరిమితుల స్థిరీకరణ మరియు వాటిని ఫైలు చేసే విధానానికి సంబంధించినవై ఉన్నాయి. ఆ చట్టం క్రింద కోరబడిన సమయం, రీతిలో ఆ లెక్కలను సమర్పించనందుకు సెక్షను 19బీ లో పీనలు నిబంధన ఉన్నది. అందరికి అందుబాటులో ఉండడానికి వీలుగా పై నిబంధనలను ఈ క్రింద తెలియజేయడం జరిగింది.

**2. <u>అధ్యాయపు వర్తింపు (సెక్షను-230):</u>**

ఈ అధ్యాయం, చట్టం క్రింద జరిగే ఎన్నికల అభ్యర్థులకు వర్తిస్తుంది.

**3. <u>230ఏ (1) ఎన్నికల ఖర్చుల లెక్కలు:</u>**

ఈ చట్టము క్రింద నిర్వహింపబడిన ఏదేని ఎన్నికలో ప్రతి అభ్యర్థి తనంతతానుగాని లేక తన ఏజెంటు ద్వారాగాని, సంబంధిత అభ్యర్థి నామినేషను వేసిన తేదీకి, ఎన్నికల ఫలితాలు ప్రకటించబడిన తేదీకి మధ్య (రెండు తేదీలు కలుపుకొని) ఎన్నికకు సంబంధించి చేసిన మొత్తము వ్యయము యొక్క సరియైన లెక్కలను విడిగా తయారుచేయవలెను. (ఈ అధ్యాయములో ఇటు పిమ్మట ఎన్నికల ఖర్చులుగా పేర్కొనబడును).

**విశదీకరణ-1** ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము ఎన్నికల ఖర్చులు అనగా, ఎన్నికకు సంబంధించి,-

(ఏ) పోటీచేయుచున్న అభ్యర్థిచే లేక అతని ఎన్నికల ఏజెంటుచే చేయబడిన లేక ప్రాధీకారమీయబడిన వ్యక్తిచే చేయబడిన;

(బి) సంబంధిత అభ్యర్థి ఎన్నికను ప్రోత్సహించేందుకు లేక ఎన్నికయ్యేందుకు ఉద్దేశించి (అభ్యర్థి లేక అతని ఎన్నికల ఏజెంటు కానట్టి) ఏదేని అసోసియేషను లేక వ్యక్తుల నియామకము (బాడీ) లేక ఎవరైన వ్యక్తిచే చేయబడిన; మరియు

(సి) అభ్యర్థి ఎన్నికను ప్రోత్సహించేందుకు లేక అతడు ఎన్నికయ్యేందుకు,

అతనిని ప్రతిపాదించిన రాజకీయ పార్టీచే చేయబడిన అన్ని ఖర్చులు అని అర్థము అయితే, ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము ఏదేని రాజకీయపార్టీ, తన సాధారణ ప్రచారంలో భాగంగా వ్రాతమూలముగా లేక మాటల ద్వారా లేక గుర్తులు లేక దృశ్యమాన నివేదన ద్వారా లేక దృశ్య-శ్రవణ పద్ధతుల ద్వారా లేక ముద్రణ లేక ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా లేక ఇతర విధముగా చేసిన ఏవేని ఖర్చులను (ఒక ప్రత్యేక అభ్యర్థి ఎన్నికను ప్రోత్సహించుటకు లేదా అతడు ఎన్నికయ్యేందుకు

దాని ఎన్నికల ప్రచారము నుండి వేరు చేయదగిన ఖర్చులను) ఈ చట్టపు ప్రయోజనము నిమిత్తము ఎన్నికల ఖర్చులుగా పరిగణించరాదు.

**విశదీకరణ-2**

(1) సందేహముల నివృత్తి కొరకు, ప్రభుత్వ సేవలోని మరియు సెక్షను 17ఏ యొక్క క్లాజు (9) లో పేర్కొనిన ఏవేని తరగతులకు చెందిన ఎవరేని వ్యక్తి, దానికి గల మినహాయింపులో పేర్కొనినట్టి అధికార విధులను నిర్వర్తించుటలో లేక నిర్వర్తించుటకు ఉద్దేశించి చేసిన ఏర్పాట్లు, సమకూర్చిన సౌకర్యముల లేక చేసిన ఏదేని పని లేక తీసి కొనిన ఇతర చర్య విషయములో చేసిన ఏవేని ఖర్చులను ఈ క్లాజు ప్రయోజనముల నిమిత్తము అభ్యర్థి ద్వారా లేక అతని ఎన్నికల ఏజెంటు ద్వారా చేసిన లేక ప్రాధికారమీయబడిన ఎన్నికకు సంబంధించిన ఖర్చులుగా భావించరాదని ఇందుమూలంగా ప్రఖ్యానించడమైనది.

(2) ఎన్నికల ఖర్చుల తాలూకు లెక్కలు రాష్ట్ర ఎన్నికల కమీషను ఉత్తరువు ద్వారా నిర్దిష్టపరచునట్టి వివరములను కలిగిఉండవలెను.

(3) అట్టి ఖర్చుల మొత్తము, రాష్ట్ర ఎన్నికల కమీషను ఉత్తరువు ద్వారా నిర్థిష్టపరచునట్టి మొత్తమునకు మించరాదు.

## 4. <u>సెక్షను 230బీ జిల్లా ఎన్నికల ప్రాధికారికి లెక్కలు సమర్పించుట:</u>

ఎన్నికలో పోటీ చేసిన ప్రతియొక్క అభ్యర్థి, ఎన్నికల ఫలితాలు ప్రకటించబడిన నలభై రోజుల లోపల 230ఏ సెక్షను క్రింద అతని, లేక అతని ఎన్నికల ఏజెంటు వద్ద ఉన్న ఎన్నికల ఖర్చుల తాలూకు లెక్కల యొక్క నకలు ప్రతిని జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించవలెను.

## 5. <u>ఎన్నికల ఖర్చు లెక్కలను సమర్పించనందుకు నిరర్హత (డిస్క్వాలిఫి కేషను): (సెక్షను19బీ):</u>

రాష్ట్ర ఎన్నికల కమీషను తృప్తి చెందినట్లయితే, ఒక వ్యక్తి,-

(ఎ) ఈ చట్టం క్రింద లేక దాని ద్వారా కోరిన రీతిలో, ఆ గడువు లోపల ఎన్నికల ఖర్చు అక్కౌంటును సమర్పించని యెడల, మరియు

(బి) ఆవిధంగా సమర్పించకపోవడానికి సరియైన కారణం లేక న్యాయసమ్మతమైన సమర్థనలేదని, రాష్ట్ర ఎన్నికల కమీషను సూచించిన విధానాన్ని అనుసరించి, ఈ క్రింది విధంగా ఆం.ప్ర. గెజెటులో ఉత్తరువును ప్రకటించుట ద్వారా-

(i) ఈ చట్టం క్రింద ఏదేని పదవికి జరిగే ఎన్నికలో పోటీ చేయడానికి ఆ ఉత్తరువు తేదీ నుండి మూడు సంవత్సరాలపాటు శిక్షార్హులు అవుతారు, మరియు

(ii) ఆయన ఎన్నికైన యెడల, ఆ పదవియందుండుటను విరమించవలెను.

## 6. <u>రాష్ట్ర ఎన్నికల కమీషను జారీ చేసిన సూచనలు:</u>

రాష్ట్ర ఎన్నికల కమీషను, 2011, మే 18వ తేదీ గల నెం.168/రా.ఎ.క-బీ1/2011 ఉత్తరువులో అభ్యర్థులు నిర్వహించవలసిన రోజువారీ ఎన్నికల ఖర్చు, నియతకాలిక (పీరియాడికల్) ఎన్నికల ఖర్చు సంక్షిప్తి

నిబంధించబడిన ఆయా నమూనా (ఫార్మాట్) ల నిర్వహించడానికి, వాటిని పరిశీలించడానికి సూచనలు జారీ చేసింది. **(అనుబంధం-XXV** యొక్క ప్రతి ని, ఇందుకు జతపరచడమైనది).

**7. <u>తనిఖీ కొరకు ఉద్దేశించబడిన అధికారులు:</u>**

రాష్ట్ర ఎన్నికల కమీషను, 2011, మే 18వ తేదీ గల నెం.168/రా.ఎ.క-బీ1/2011 లో **(అనుబంధం-XXV)** అభ్యర్థులు ప్రచారకాలంలో రోజువారీ ఎన్నిక ఖర్చును, నియతకాలిక ఖర్చు వివరాలను తనిఖీ చేసి పరిశీలించడానికి కూడా అధికారులను ఉద్దేశించింది. సభ్యుల పదవికి పోటీ చేసే అభ్యర్థులు నిర్ణీత నమూనాలలో నిర్వహించిన ఖర్చు లెక్కలను సంబంధిత రిటర్నింగు అధికారి తనిఖీ చేసి, పరిశీలించవలెను. రాష్ట్ర ఎన్నికల కమీషను, 1994 ఆం.ప్ర. పంచాయతీరాజ్ చట్టం యొక్క సెక్షను 232ఏ నిబంధనలననుసరించి మామూలు ఎన్నికల సమయంలో ఎన్నికల ఖర్చు పరిశీలకులను (అబ్జర్వర్లను) కూడా నియమిస్తున్నది. సదరు పదవులకు పోటీచేసే అభ్యర్థులు నిర్వహించిన ఎన్నికల ఖర్చులను తనిఖీ చేయడానికి కూడా వీరికి అధికారమీయబడింది.

**8. <u>ఎన్నికల ఖర్చును పబ్లిక్ డాక్యుమెంటుగా పరిగణించుట:</u>**

రాష్ట్ర ఎన్నికల కమీషను 2011, మే 18వ తేదీ గల నెం.168/రా.ఎ.క-బీ1/2011 లో జారీ చేయబడిన ఉత్తరువులననుసరించి, ఎన్నికల ఖర్చు తాలూకు రోజువారీ రిటర్నులు, నియతకాలిక రిటర్నులను పబ్లికుకు, ఇతర అభ్యర్థులకూడా అందుబాటులో ఉండునట్లు బహిరంగపరచవలెనని ఆదేశించింది. రిటర్నింగు అధికారి, 1872 భారత సాక్ష్య చట్టపు సెక్షను 76 ననుసరించి రిటర్నుల ఫోటో కాపీలను కోరినపుడు ఇతర అభ్యర్థులకు, ప్రజలకు, నాన్‌గెజిటెడు ఆర్గనైజేషనులకు ధ్రువీకృత నకళ్లను జిరాక్సు చార్జీల చెల్లింపుపై అందజేయవలెను. పత్రికల వారికి ఉచితంగా అందజేయవలెను. అందువల్ల పోటీచేయు అభ్యర్థులు చేసిన ఎన్నికల ఖర్చుపై గరిష్ట పరిమితిని (సీలింగును) అమలుపరచడంలో కమీషనుకు సహాయపడినట్లవుతుంది.

**9. <u>ఎన్నికల ఖర్చుపై గరిష్ట పరిమితులు (సీలింగు లిమిట్సు):</u>**

రాష్ట్ర ఎన్నికల కమీషను, గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచు మరియు వార్డు సభ్యుల పదవులకు పోటీ చేయు అభ్యర్థులు చేయదగు ఎన్నికల ఖర్చుపై గరిష్ట పరిమితులు (సీలింగు లిమిట్సు) ను నోటిఫి కేషను ద్వారా ఈ క్రింది విధంగా నిర్ణయించింది.

| పదవి | ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి (రూ.) |
|---|---|
| సర్పంచి (నోటిఫైడ్ గ్రామపంచాయతీ) | 40,000/- |
| సర్పంచి (నాన్ నోటిఫైడ్ గ్రామపంచాయతీ) | 20,000/- |
| వార్డు సభ్యుడు (నోటిఫైడ్ గ్రామపంచాయతీ) | 5,000/- |
| వార్డు సభ్యుడు (నాన్ నోటిఫైడ్ గ్రామపంచాయతీ) | 3,000/- |

**10. రాష్ట్ర ఎన్నికల కమీషను జారీచేసిన నోటిఫికేషనులు, ఉత్తరువుల కాపీలను అభ్యర్థులకు అందజేయుట:**

రిటర్నింగు అధికారి, ఈ క్రింది డాక్యుమెంట్ల కాపీని పోటీచేయు అభ్యర్థులందరికి సమకూర్చవలెను:

(1) గ్రామపంచాయతీ సర్పంచు, సభ్యుని పదవులకు ఎన్నికల ఖర్చుపై గరిష్ట పరిమితి (సీలింగు)ని స్థిరీకరిస్తూ రాష్ట్ర ఎన్నికల కమీషను జారీ చేసిన నోటిఫికేషను.

(2) నిర్ణీత నమూనాలలో అభ్యర్థుల ఎన్నికల ఖర్చు నిర్వహణ, పరిశీలన మరియు తనిఖీలకు రాష్ట్ర ఎన్నికల కమీషను జారీ చేసిన ఉత్తరువులు.

**11. ఎన్నికల ఖర్చు తుది రిటర్ను:**

1994, ఆం.ప్ర. పంచాయతీరాజ్ చట్టపు సెక్షను 230బీ నిబంధననుసరించి, ఎన్నికల ఫలితాలు ప్రచురించబడిన తేదీ నుండి 45 రోజుల లోపల సంబంధిత మండలపరిషత్తు అభివృద్ధి అధికారి ద్వారా జిల్లా ఎన్నికల ప్రాధికారికి ఎన్నికల ఖర్చు తుది రిటర్నును సమర్పించవలెను. అట్టి రిటర్నుపై అభ్యర్థి లేక ఆయన ఏజెంటు సంతకం చేయవలెను.

ఎన్నికల ఖర్చు లెక్కలను సమర్పించకపోయినట్లయితే సెక్షను 19బీ లో తెలిపిన పీనలు చర్యకు అభ్యర్థులు పాత్రులగుదురు.

# అనుబంధం -I

## అర్హతలు మరియు అనర్హతలు

1994, ఆం.ప్ర. పంచాయతీరాజ్ చట్టపు సెక్షన్లు 17,18,19,19ఏ,19బీ మరియు 20ఏ మరియు 1951 ప్రజాప్రాతినిధ్యపు చట్టం యొక్క సెక్షను 8 యొక్క ఉదాహృతులు

**17వ విభాగం: (సెక్షను-17)**

**<u>అభ్యర్థుల అర్హత:</u>**

గ్రామపంచాయతీ ఎన్నికల జాబితాలో ఆయన/ ఆమె పేరు ఉండి, అతడు/ ఆమెకు 21 సంవత్సరాల వయస్సు కంటే తక్కువ కాకుండా ఉంటేనే తప్ప, గ్రామపంచాయతీ సభ్యుడు / సర్పంచ్ ఎన్నికకు ఏ వ్యక్తి అర్హుడుకాడు.

**18వ విభాగం: (సెక్షను-18)**

**<u>కొన్ని పదవులను నిర్వహించేవారికి అనర్హత:</u>**

గ్రామసేవకుడు లేదా అధికారి లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి లేదా స్థానిక సంస్థ లేదా ప్రభుత్వ నిధులనుండి సహాయం పొందే ఏదైన సంస్థకు చెందిన ఉద్యోగి, రాష్ట్ర శాసనసభ లేదా పార్లమెంటు చట్టం క్రింద ఏర్పాటు చేసిన ఏదైన సంస్థకు చెందిన కార్యనిర్వాహక సభ్యుడు, గ్రామ పంచాయతీ సర్పంచు / సభ్యుడుగా ఎంపిక చేయబడటానికి లేదా సభ్యునిగా వుండటానికి అనర్హుడవుతాడు.

**<u>వివరణ:</u>** ఈ సెక్షనులోని కార్యం కొరకు "గ్రామసేవకుడు" అనే మాటకు అర్థం ఈ క్రిందివాటికి సంబంధించి:

(i) ఆంధ్రప్రాంతంలో, నీరగంటి, నీరడి, వెట్టి, కవాలకర్‌తోటి, తలయార్, తండాలగర్, సాత్‌సింధి లేదా స్థానికంగా పేర్కొనే ఏదైన హోదాలో అనగా గ్రామాధికారిగావున్న ఎవరైన వ్యక్తి,

(ii) తెలంగాణ ప్రాంతంలో నీరడి, కవాల్‌కర్, సాత్‌సింధి లేదా స్థానికంగా పేర్కొనే ఏదైన హోదాలో గ్రామాధికారిగావున్న ఎవరైన వ్యక్తి.

**2.** భారత ప్రభుత్వం లేదా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం లేదా ఏదైనా స్థానిక సంస్థ అధికారవర్గం క్రింద ఉద్యోగం చేస్తున్న వ్యక్తి అవినీతికి పాల్పడి డిస్మిస్ అయినప్పుడు లేదా రాష్ట్రం లేదా స్థానిక అధికార వర్గానికి అవిశ్వాసంగా ఉండడం వలన తొలగించబడినప్పుడు, అట్టి తొలగింపు తేదీ నుండి ఐదు సంవత్సరాల పాటు అట్టి వ్యక్తి అనర్హుడు అవుతాడు.

**3.** ఉపవిభాగం (సబ్ సెక్షను) (2) కార్యం కొరకు, కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం లేదా స్థానిక అధికారవర్గం క్రింద ఉద్యోగం చేసినప్పుడు అట్టి వ్యక్తి అవినీతి చర్యకు పాల్పడినందుకు లేదా రాష్ట్రానికి లేదా స్థానిక అధికారవర్గానికి అవిశ్వాసంగా ఉన్నాడనే కారణంపై అట్టి తొలగించడం లేదా తొలగించలేదనే దానికి రాష్ట్ర ఎన్నికల కమీషనరు జారీచేసిన ధృవపత్రం, ఆ అంశానికి సంబంధించి ప్రమాణంగా వుంటుంది.

అయితే, అవినీతి చర్యల మూలంగా తొలగించబడిన వ్యక్తికి లేదా రాష్ట్రానికి లేదా స్థానిక అధికార వర్గానికి అవిశ్వాసంగా వుండటంవలన తొలగించబడిన వ్యక్తికి తన వాదనను వినిపించుకోవటానికి అవకాశం ఇచ్చిననేతప్ప ఎట్టి ధృవపత్రం జారీ చేయరాదు.

**4.** భారత శిక్షాస్మృతి (1860 లో 45వ కేంద్ర చట్టం) (ఇండియన్ పీనల్‌కోడు) లోని 9ఏ అధ్యాయం క్రింద శిక్షించదగు నేరానికి శిక్షింపబడిన ప్రతివ్యక్తి లేదా ఎన్నికల రహస్యాల అతిక్రమణకు సంబంధించిన ఏదైనా నియమం లేదా చట్టం క్రింద శిక్షింపబడిన వ్యక్తి ఓటు చేయడానికి అనర్హుడవుతాడు లేదా ఈ చట్టం వర్తించే ఏదైనా ఎన్నికలో ఎన్నిక కావడానికి అనర్హుడవుతాడు లేదా ఆయన శిక్షింపబడిన తేదీనుండి అయిదు సంవత్సరాల కాలంపాటు లేదా న్యాయస్థానం ఉత్తరువుద్వారా నిర్ధారించినట్టి తక్కువకాలంపాటు గ్రామపంచాయతీ సభ్యుడు / సర్పంచ్ పదవిని నిర్వహించడానికి అనర్హుడవుతాడు.

**5.** 18,19,20 విభాగాలలోని (1) (2) (4) ఉప విభాగాలలో నిర్దేశించిన అనర్హతలే కాకుండా, రాష్ట్ర శాసనసభల ఎన్నికల కార్యం కొరకు అమలులో ఉన్న ఏదైనా చట్టం ద్వారా లేదా క్రింద ఇతర విధంగా ఆయన అనర్హుడయినట్లయితే గ్రామపంచాయతీ సభ్యుడు / సర్పంచ్‌గా ఎంపిక చేయబడడానికి, ఉండటానికి అట్టి వ్యక్తి అనర్హుడవుతాడు.

అయితే, ఆయన 21 సంవత్సరాల వయస్సు కలిగి ఉండి, 25 సంవత్సరాలకంటే వయస్సు తక్కువగా ఉన్నదనే కారణంపై ఏ వ్యక్తిని అనర్హునిగా చేయరాదు.

అంతేకాక ఎవరైనా వ్యక్తి గ్రామపంచాయతీ సభ్యుడు / సర్పంచ్‌గా ఉండగా, 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టం (1951 లో 43వ చట్టం) 8 వ విభాగం (1) ఉప విభాగం లేక (2) ఉప విభాగం క్రింద లేదా ఈ చట్టంలోని 19వ విభాగం క్రింద నిర్దిష్టపరచిన నేరానికి అతనికి శిక్ష విధించబడినపుడు, అట్టి శిక్ష మూలంగా అనర్హత ఏర్పడినప్పుడు అట్టి అనర్హతపై అపీలు దాఖలు చేసుకోవటానికి గడువు ముగిసేంతవరకు అట్టి అనర్హతలు అమలులోకి తీసుకొనరాదు. అపీలు దాఖలు చేసినట్లయితే అపీలు పరిష్కారమయేంతవరకు అమలులోకి తీసుకొనరాదు.

అంతేకాక ఇంకనూ 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 8వ విభాగం (1) ఉపవిభాగం (1951 లో 43వ చట్టం) క్రింది నేరానికి శిక్ష విధించబడినప్పుడు అట్టి వ్యక్తిని గ్రామపంచాయతీ సభ్యుడు / సర్పంచుగా ఎంపిక చేసుకోవడానికి లేదా కొనసాగించటానికి శిక్షింపబడిన తేదీ నుండి ఆరు సంవత్సరాల కాలంపాటు అనర్హుడవుతాడు. దానికి సంబంధించి (2) ఉపవిభాగం క్రింద శిక్ష విధింపబడిన వ్యక్తి శిక్ష విధించబడిన తేది నుండి ఆరు సంవత్సరాల కాలం పాటు, విడుదల తేదీ నుండి తదుపరి అయిదు సంవత్సరాల కాలంపాటు అనర్హుడవుతాడు.

### 19వ విభాగం: (సెక్షను-19)

గ్రామపంచాయతీ సభ్యుడు / సర్పంచ్ పదవికి పోటీ చేయడానికి ఈ క్రింద పేర్కొన్న వ్యక్తులు అనర్హులవుతారు.

1. క్రిమినలు కోర్టులో శిక్షింపబడిన వ్యక్తి -

ఎ) 1955, పౌర హక్కుల పరిరక్షణ చట్టం (1955 లో 22) క్రింద నేరం;

బి) నైతిక పరమైన నేరాలకు పాల్పడినందుకు, శిక్ష విధింపబడిన తేదీనుండి అయిదు సంవత్సరాల కాలంపాటు సభ్యునిగా ఎన్నిక కావటానికి అనర్హుడవుతాడు లేదా శిక్షకాలంలో ఆయనకు ఖైదు శిక్ష విధింపబడినప్పుడు అది పూర్తయిన తేదీనుండి అయిదు సంవత్సరాల కాలం పాటు అనర్హుడవుతాడు.

2. ఎన్నికల నామినేషన్లు పరిశీలన తేదీన, లేదా నామినేషను దాఖల చేసిన తేదీన 16వ విభాగం (2) ఉప విభాగం క్రింద సభ్యునిగా ఎంపిక కాబడేందుకు ఈ క్రింద పేర్కొన్న వ్యక్తి అనర్హులవుతారు, -

ఎ) సమర్థ న్యాయస్థానం మతిస్థిమితం లేదని ప్రకటించిన వ్యక్తి;
బి) చెవిటి, మూగ వ్యక్తి లేదా కుష్టు వ్యాధితో బాధపడే వ్యక్తి;
సి) దివాలా తీసినట్లుగా ప్రకటించవలసిందిగా దారఖాస్తు చేసుకున్న వ్యక్తి లేదా అప్పులు తీర్చనట్లుగా ఇంకా ప్రకటించని వ్యక్తి;
డి) గ్రామపంచాయతీ, మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు లేదా ఏదైనా రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వంతో కాంట్రాక్టు చేసుకున్న లేదా ఏదైనా పని చేస్తున్న వ్యక్తి.

అయితే, ఈ క్రింది వాటిలో వాటా కలిగివుండటం లేదా ఆసక్తి కలిగివున్నారనే కారణంపై అట్టి కాంట్రాక్టు లేదా పనిలో అట్టి వ్యక్తికి ఆసక్తి కలిగివున్నట్లు పరిగణించరాదు -

ఎ) కంపెనీలో వాటాదారునిగా మాత్రమే వుండి, డైరక్టరుగా లేకపోవడం;
బి) ఏదైన స్థిరాస్తి కౌలు, అమ్మకం లేదా కొనుగోలు లేదా దానికి సంబంధించి ఏదైనా ఒప్పందం; లేదా
సి) పైకం రుణానికి ఒప్పందం లేదా పైకం చెల్లింపుకు మాత్రమే సెక్యూరిటీ; లేదా
డి) గ్రామ పంచాయతీ వ్యవహారాలకు సంబంధించి ఏదైన వార్తా పత్రికలో ఏదైన ప్రకటన వచ్చినప్పుడు;

**<u>వివరణ:</u>** అనుమానాలను నివృత్తి చేయటానికి ఈ విధంగా ప్రకటించడమయింది. కాంట్రాక్టును పూర్తిగా నిర్వర్తించినప్పుడు, దానిని గ్రామ పంచాయతి, మండల పరిషత్తు, జిల్లాపరిషత్తు, రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వం తమ కాంట్రాక్టు షరతులను నిర్వర్తించనట్లుగా పరిగణించరాదు.

ఇ) గ్రామపంచాయతి తరపున లీగల్ ప్రాక్టీషనరుగా లేదా గ్రామపంచాయతికి వ్యతిరేకంగా లీగల్ ప్రాక్టీషనరుగా చెల్లింపుపై నియమించబడటం;
ఎఫ్) రాష్ట్ర ప్రభుత్వానికి 25 శాతం కంటే తక్కువ కాకుండా చెల్లించిన వాటామూలధనంతో వున్న ఏదైన కంపెని లేదా కార్పొరేషను (సహకార సంఘం మినహా) లో మేనేజరు లేదా కార్యదర్శిగా నియమించబడటం;
జి) గ్రామంలోని ఏదైన భాగంపై అధికార పరిధి కలిగిన 1973, క్రిమినలు ప్రొసీజరుకోడు (1974 లో 2) క్రింద గౌరవ మేజిస్ట్రేటు;
హెచ్) ఇప్పటికే గ్రామ పంచాయతీ, మండలపరిషత్తు లేదా జిల్లాపరిషత్తు సభ్యుడిగా వుండి మరల ఎన్నికలు జరిగేనాటికి పదవీకాలం ముగియకుండా వుండటం లేదా ఇప్పటికే గ్రామపంచాయతి,

మండలపరిషత్తు లేదా జిల్లాపరిషత్తు సభ్యుడిగా ఎంపిక అయి ఇంకా పదవీకాలం ప్రారంభం కాకుండా వుండటం;

ఐ) ధన సంబంధమైన హోదాలో కాకుండా సర్‌చార్జిడు మొత్తాలతోపాటు గత సంవత్సరం వరకు సరైన బకాయిలు, దానితోపాటు గ్రామపంచాయతికి చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి బిల్లు, నోటీసు ఏదైన అందచేయటం జరిగి దానిలోపేర్కొన్న చెల్లింపు తేదీ సమయం ముగిసినచో.

అయితే, ఎవరైన వ్యక్తి అట్టి బకాయిలను, గ్రామపంచాయతీ నిధులు జమచేయటానికి ప్రభుత్వం ఆమోదించిన ప్రభుత్వ ట్రెజరి లేదా బ్యాంకులో జమ చేసి, అట్టి చెల్లింపు చేసిన గుర్తుగా చలాన్ లేదా రశీదును పొందాలి. అట్టి చెల్లింపు చేసిన తేదీ నుండి గ్రామపంచాయతి సభ్యుడు / సర్పంచుగా ఎన్నికవడానికి ఆయన అనర్హుడుకాడు.

**3) ఇద్దరు పిల్లలు కంటే ఎక్కువ మందిని కలిగివున్న వ్యక్తి గ్రామపంచాయతీ సభ్యుడు / సర్పంచుగా ఎన్నిక కావటానికి లేదా కొనసాగటానికి అనర్హుడవుతాడు.**

అయితే 1994, ఆం.ప్ర. పంచాయతిరాజ్ చట్టం ప్రారంభమయిన తేదీ నుండి ఒక సంవత్సరం లోపల జన్మించిన అదనపు శిశువులను ఈ విభాగం కార్యాల కొరకు పరిగణణలోకి తీసుకోరాదు.

అంతేకాక ఇద్దరు పిల్లలకంటే ఎక్కువ మందిని కలిగివున్న వ్యక్తి (అట్టి ప్రారంభం తేదీ నుండి ఒక సంవత్సరంలోపల పుట్టిన శిశువును మినహాయించి) అట్టి ప్రారంభం సంఖ్య పెరగకుండ వున్నంతకాలం ఈ విభాగం క్రింద అనర్హులుగా చేయరాదు.

అంతేకాక ఇంకనూ వ్రాతపూర్వకంగా రికార్డు చేసిన కారణాలపై ఒక వ్యక్తికి ఈ విభాగం క్రింద అనర్హత వర్తించదని ప్రభుత్వం ఆదేశించవచ్చు.

**19ఏ విభాగం: (సెక్షను - 19ఏ)**

ఎవరైన వ్యక్తి 1860 భారత శిక్షాస్మృతిలోని IXఏ అధ్యాయం క్రింద శిక్షింపదగు ఏదైన నేరానికి శిక్షింపబడినప్పుడు, 233 (సెక్షను) విభాగాన్ని అనుసరించి దాఖలు చేసిన ఎన్నికల పిటీషను తీర్పులో రికార్డు చేసిన ఏదైన అవినీతి చర్యకు ఎవరైన వ్యక్తి పాల్పడినట్లు రుజువైనప్పుడు లేదా ఈ చట్టంలోని 5వ భాగపు 2వ అధ్యాయం క్రింద శిక్షింపదగిన నేరానికి ఎవరైన వ్యక్తిని దోషిగా నిర్ణయించినప్పుడు, ఈ చట్టం క్రింద జరిగే ఏదైన ఎన్నికలో పోటీ చేయడానికి సందర్భాన్ని బట్టి అట్టి శిక్ష లేదా తీర్పు వెలువడిన తేదీ నుండి ఆరు సంవత్సరాలకాలంపాటు అనర్హులుగా చేయాలి.

**19బీ విభాగం: (సెక్షను - బీ)**

రాష్ట్ర ఎన్నికల సంఘం (కమిషను) సంతృప్తి చెందినట్లయితే ఒక వ్యక్తి:

(ఎ) ఈ చట్టం క్రింద లేదా ద్వారా కోరిన రీతిలో గడువులోగా ఎన్నికల ఖర్చుల అకౌంటును సమర్పించటంలో విఫలమైనట్లు; మరియు

(బి) ఆ విధంగా విఫలం కావటానికి సరి అయిన కారణం లేదా న్యాయోచితమైన సమర్ధన లేదని రాష్ట్ర ఎన్నికల సంఘం విహితపరచిన విధానాన్ని అనుసరించి, ఈ క్రింది విధంగా ఆం.ప్ర. గెజిటులో ఉత్తరువు ప్రకటించుట ద్వారా.

i) అతడు పదవియందుండుటను విరమించినట్లుగా; మరియు

ii) సదరు ఉత్తరువు తేదీ నుండి మూడు సంవత్సరాలకాలంపాటు ఈ చట్టం క్రింది ఏదేని పదవికి నిర్వహించబడు ఎన్నికలో పోటీ చేయుటకు అతనిని నిరర్హునిగా ప్రఖ్యానించవలెను.

**20ఏ విభాగం: <u>గ్రామసభ సమావేశాన్ని ఏర్పాటు చేయలేకపోయినందుకు సర్పంచు లేక ఉపసర్పంచు అనర్హత:</u>**

(1) సెక్షను 22 యొక్క నిబంధనలకు లోబడి, సర్పంచు లేక ఉపసర్పంచు సెక్షను 6 యొక్క సబ్-సెక్షను (5) క్రింద అవసరమైన రీతిగా గ్రామసభ సమావేశాలను ఏర్పాటు చేయకపోతే, ఆయన పదవిని విరమించాలి. సభ సమావేశాలను ఏర్పాటు చేయవలసిందని కోరుతూ 10 రోజులు ముగిసిన తరువాత ఆయనకు ఇచ్చిన షోకాజు నోటీసులో తెలిపిన తేదీన గాని అంతకుముందుగాని పదవీ విరమణ చేయాలి. అయితే, అట్టి విరమణ ఇతర విధంగా జరిగితేనే తప్ప, ఆయన అధికారాలను వినియోగించరాదు, విధులను నిర్వర్తించరాదు. పదవిని విరమించిన తేదీ నుండి ఒక సంవత్సరంపాటు సర్పంచు లేక ఉపసర్పంచుగా ఎన్నిక కావడానికి అర్హుడు కాడు.

(2) సబ్-సెక్షను(1) లో పేర్కొన్న అట్టి ప్రతి పదవీ విరమణను డివిజనలు పంచాయతీ అధికారి వ్రాతపూర్వకంగా సర్పంచు లేక ఉపసర్పంచుకు తెలియజేయాలి.

**ప్రజాప్రాతినిధ్య చట్టము-1951 లోని 8వ విభాగము (సెక్షను) యొక్క సారాంశము:-**

8.(1) ఈ క్రింది విషయాల్పై శిక్షించదగిన నేరాల విషయంలో కొన్ని నేరాలకు శిక్షల్పై అనర్హత.

ఎ) భారతీయ శిక్షాస్మృతి (1860 లోని 45వ చట్టం) లో 153ఎ విభాగం (మతం, జాతి, పుట్టిన నివాసస్థలం, భాష మొదలగు కారణాల్పై వివిధ వర్గాల మధ్య శత్రుత్వాన్ని పెంచే నేరం, మతసామరస్య నిర్వహణకు భంగం కల్గించే చర్యలకు పాల్పడడం) లేదా 171 ఇ విభాగం (లంచగొండితనానికి పాల్పడడం) లేదా 171 ఎఫ్ (అనుచిత ప్రభావానికి పాల్పడడం లేదా ఎన్నికలలో దొంగ ఓట్లకు పాల్పడడం లేదా 136 వ విభాగం లేదా 376 ఎ విభాగం లేదా 376 బి విభాగం లేదా 376 సి విభాగం లేదా 376 డి విభాగంలోని (1) ఉపవిభాగం లేదా (2) ఉపవిభాగం (మానభంగంకు సంబంధించిన నేరాలు) లేదా 498 ఎ విభాగం (భర్త లేదా భర్త బంధువుల చేత మహిళల్పై క్రూర చర్యలకు పాల్పడడం) లేదా 505 వ విభాగంలోని (2) ఉపవిభాగం లేదా (3) ఉపవిభాగం (వివిధ వర్గాల మధ్య శత్రుత్వాన్ని, ద్వేషభావాన్ని లేదా దురభిప్రాయాన్ని సృష్టించడం లేదా ఏదేని ఆరాధన స్థలాలు లేదా మతపరమైన ఆరాధన నిర్వహించడానికి లేదా మతపరమైన వేడుకల సందర్భంలో గుమిగూడిన ఏదేని ప్రదేశానికి సంబంధించిన నేరం) శిక్షించబడాలి; లేదా

బి) 1955, పౌరహక్కుల రక్షణ చట్టం (1955లో 22వ చట్టం) ఇందులో అంటరానితనం అనే అంశంపై ప్రసంగించడం, ఆచరించే విషయంపై ఉత్పన్నమయ్యే ఏదేని అనర్హతను అమలు పరిచే నిమిత్తం శిక్షించడానికి వీలు కల్పిస్తుంది; లేదా

సి) 1962, కస్టమ్స్ చట్టంలోని 11వ విభాగం (నిషేధించిన సరుకుల దిగుమతి, ఎగుమతి నేరానికి); లేదా

డి) 1967, చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం (1967లో 37వ చట్టం) లోని 10 నుండి 12వ చట్టం వరకు (చట్టవిరుద్ధంగా ప్రకటించిన సంఘం సభ్యునిగా కొనసాగుతున్న నేరానికి, చట్ట విరుద్ధంగా ప్రకటించిన సంఘానికి సంబంధించిన విధులను నిర్వహించడానికి నేరం లేదా ప్రకటిత ప్రదేశానికి సంబంధించి చేసిన ఒక ఉత్తరువును ఉల్లఘించడానికి సంబంధించిన నేరం); లేదా

ఇ) 1973, విదేశీమారక ద్రవ్య చట్టం (క్రమబద్దీకరణ) (1973లో 46వ చట్టం); లేదా

ఎఫ్) 1985, మత్తు కలిగించే ఔషధాలు, సైకోట్రోఫిక్ సబ్‌స్టన్సస్ చట్టం (1985లో 61వ చట్టం); లేదా

జి) 1987, ఉగ్రవాద కార్యకలాపాలు, దేశానికి భంగం కల్గించే కార్యకలాపాల (నివారణ) చట్టంలోని 3వ విభాగం (ఉగ్రవాద చర్యలకు పాల్పడే నేరాలు), లేదా 4వ విభాగం (దేశానికి భంగం కల్గించే కార్యకలాపాలకు పాల్పడే నేరాలు); లేదా

హెచ్) 1988, మతసంస్థల (దుర్వినియోగాన్ని నివారించడం) చట్టంలోని (1988లో 41వ చట్టం) 7వ విభాగం (3 నుండి 6 వరకు గల విభాగాలలో నిబంధనలను ఉల్లంఘించినందుకు నేరం);

ఐ) ఈ చట్టంలోని 125 వ విభాగంలో (ఎన్నికల విషయంలో వివిధ వర్గాల మధ్య శత్రుత్వాన్ని పెంపొందించే నేరం) లేదా, 135వ విభాగంలో (పోలింగ్‌స్టేషను నుండి బ్యాలెట్ పేపర్లను తీసుకొనిపోయినందుకు నేరం) లేదా 135ఎ విభాగంలో (పోలింగు బూతును స్వాధీనపరుచుకున్న నేరం) లేదా 136వ విభాగంలో (2) ఉపవిభాగం (ఎ) ఖండం (ఏదైనా నామినేషన్ పేపర్‌ను ద్వేషంతో చెరిపివేయడం లేదా పాడుచేయడం); లేదా

జె) 1991, ఆరాధన స్థలం (ప్రత్యేక వివరణలు) చట్టం 6వ విభాగంలో (ఆరాధన స్థలంగా మార్చినందుకు నేరం), అట్టి నేరాలకు పాల్పడిన తేదీనుండి 6 సంవత్సరాల వరకు అనర్హునిగా ప్రకటించాలి.

2. ఈ క్రింది చట్టాన్ని ఉల్లంఘించినందుకు శిక్షించబడిన వ్యక్తి

(ఎ) వసతి కల్పించడం, అక్రమ లాభార్జన పనుల నివారణ కొరకు వీలు కల్పించే చట్టం; లేదా
(బి) ఆహారం, ఔషదాల కల్తీకి సంబంధించిన ఏదేని చట్టం; లేదా
(సి) 1961 వరకట్న నిషేధ చట్టం (1961లో 28) చట్టంలోని ఏదేని నిబంధనలు; లేదా
(డి) 1987, సతీ సహగమన కమీషను (నివారణ) (1988లో 3) చట్టంలోని ఏదేని నిబంధనలు

6 నెలలు కంటే తక్కువ కాకుండా శిక్ష విధించిన, అట్టి శిక్ష విధించిన తేదీ నుండి అనర్హుడిగా చేయాలి. ఆ వ్యక్తి విడుదలయిన తేదీనుండి తదుపరి 6 సంవత్సరాల వరకు అనర్హునిగా చేయడం కొనసాగించాలి.

# అనుబంధం-II

## గ్రామపంచాయతి ఎన్నికలు

## ఫారం-1

(6వ నియమం చూడండి)

## సభ్యుడు/సర్పంచి ఎన్నికకు నోటీసు

- - - x - - -

i. గ్రామ పంచాయతీ పేరు :
ii. మండల పరిషత్తు పేరు :
iii. సర్పంచితో సహా సభ్యుల సంఖ్య :
iv. సభ్యులను ఎన్నుకొనే వార్డుల సంఖ్య :
v. సర్పంచి పదవి రిజర్వుడు అయితే
ఆ రిజర్వేషను వివరాలు :

vi. వార్డు సభ్యుల రిజర్వేషను వివరాలు :

| వర్గం | వార్డు నెంబరు |
|---|---|
| ఎస్ టి మహిళలు | |
| ఎస్ టి జనరలు | |
| ఎస్ సి మహిళలు | |
| ఎస్ సి జనరలు | |
| బిసి మహిళలు | |
| బిసి జనరలు | |
| మహిళలు | |

vii. నామినేషను పత్రాలను ఈ క్రింది విధంగా సమర్పించాలి.

ఎ) తేదీలలో :
బి) సమయం (గంటలు) : నుండి...... వరకు
సి) ప్రదేశం :
డి) సమర్పించవలసి వున్న అధికారి :

viii. నామినేషను పత్రాల పరిశీలన
ఎ) ప్రదేశం :
బి) తేదీ :
సి) సమయం :

ix. అభ్యర్థిత్వ ఉపసంహరణ

ఎ) ప్రదేశం :

బి) చివరి తేదీ :

సి) సమయం :

x. పోలింగు జరిపే వివరాలు

ఎ) ప్రదేశం :

బి) తేదీ :

సి) సమయం :

xi. ఓట్ల లెక్కింపు

ఎ) ప్రదేశం :

బి) తేదీ :

సి) సమయం :

xii. ఫలితాల ప్రకటన, ప్రచురణ

ఎ) ప్రదేశం :

బి) తేదీ :

సి) సమయం :

xiii. ఉపసర్పంచి ఎన్నికకు సమావేశం

ఎ) ప్రదేశం :

బి) తేదీ :

సి) సమయం :

తేదీ:

ప్రదేశం: **రిటర్నింగు అధికారి.**

## అనుబంధం-III

## ఫారం-3

(8(1) వ నియమం చూడండి)

## ________________ గ్రామ పంచాయతి

## (షెడ్యూల్డు ప్రాంతం / నాన్‌షెడ్యూల్డు ప్రాంతం)

## నామినేషను పత్రం

## 1వ భాగం

| | | |
|---|---|---|
| 1. పదవి పేరు | : | సభ్యుడు / సర్పంచి |
| 2. వార్డు పేరు లేదా సంఖ్య | : | |
| 3. వార్డు ఎవరికైనా రిజర్వు చేయబడిందా | : | (ఎ) ఎస్ సీ లు |
| | | (బి) ఎస్ టీ లు |
| | | (సి) బిసి లు |
| | | (డి) మహిళలు |
| 4. అభ్యర్థి పూర్తి పేరు | : | |
| 5. తండ్రి/తల్లి/భర్త పేరు | : | |
| 6. ఓటర్ల జాబితాలో అభ్యర్థి వరుస సంఖ్య | : | |
| 7. వయస్సు | : | |
| 8. లింగభేదం | : | |
| 9. వృత్తి, చిరునామా | : | |
| 10. ప్రతిపాదకుని పూర్తిపేరు | : | |
| 11. ఓటర్ల జాబితాలో ప్రతిపాదకుని వరుస సంఖ్య | : | |
| 12. ప్రతిపాదకుని సంతకం | : | |

## 2వ భాగం
(అభ్యర్థి రూఢి ప్రకటన)

1వ భాగంలో పేర్కొన్న అభ్యర్థి అయిన నేను, ఈ నామినేషనుకు సమ్మతించి ఈ క్రింది విధంగా ఇందుమూలంగా రూఢి ప్రకటన చేస్తున్నాను.

ఎ) నాకు ____________ సంవత్సరాల వయస్సు పూర్తయింది;

బి) రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దిష్టపరచిన ప్రవర్తనా నియమావళిని నేను చదివాను/ నాకు చదివి వినిపించడమయింది. నేను దీనికి కట్టుబడి వుంటాను;

సి) నా పేరు, నా తండ్రి / తల్లి / భర్త పేరును పైన తెలుగు భాషలలో సరిగ్గా వ్రాయడమయింది;

డి) నాకు తెలిసినంతవరకు, నేను విశ్వసించినంత మేరకు, సీటును భర్తీ చేయడానికి ఎన్నుకోవడం కొరకు నేను అర్హుడను. అనర్హుడను కూడా కాలేదు.

**అభ్యర్థి సంతకం.**

## 3వ భాగం
(ఎస్ సి/ఎస్ టి/ బిసి అభ్యర్థి విషయంలో రూఢి ప్రకటన)

నేను ____________ కులం / తెగకు చెందిన సభ్యుడిని. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ____________ జిల్లా లేదా ప్రాంతానికి సంబంధించిన షెడ్యూల్డు కులం / షెడ్యూల్డు తెగ / వెనుకబడిన తరగతిగా ఉన్నదని నేను ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను.

**అభ్యర్థి సంతకము.**

నాకు వ్యక్తిగతంగా తెలిసిన / ____________ చెందిన ________________ గారి ద్వారా నా సంతృప్తి మేరకు గుర్తింపబడిన ___________ అనే వారు __________ అయిన (అధికారి పేరు విడి అక్షరాలలో) నా సమక్షంలో ప్రమాణపూర్వకంగా పై ధృవీకరణను చేయడమయింది.

గెజిటెడు అధికారి లేదా

ఎమ్.ఆర్.ఓ. హోదాకు తక్కువ కాని

రెవెన్యూ శాఖకు చెందిన ఎవరేని అధికారి సంతకం.

కార్యాలయ ముద్ర

**పూర్తి హోదా:**

**తేదీ:**

**4వ భాగం**

(రిటర్నింగు అధికారి భర్తీ చేయవలసివున్నది)

నామినేషను పత్రం వరుస సంఖ్య ______________

ఈ నామినేషను పత్రాన్ని అభ్యర్థి / ప్రతిపాదకుని ద్వారా ______________________ తేదీన _____________________ (గంటలకు) నా కార్యాలయంలో నాకు అందజేయడం జరిగింది.

**రిటర్నింగు అధికారి లేదా**

**ఇతర అధీకృత వ్యక్తి సంతకం.**

**5వ భాగం**

(నామినేషను పత్రాన్ని అంగీకరించడం / తిరస్కరించడంలో రిటర్నింగు అధికారి నిర్ణయం)

2006, ఎ.పి.పి.ఆర్ (ఎన్నికల నిర్వహణ) నియమావళిలోని 12 వ నియమాన్ని అనుసరించి ఈ నామినేషను పత్రాన్ని నేను పరిశీలించి, ఈ క్రింది విధంగా నిర్ణయించడమయింది.

అంగీకరించడమయింది /తిరస్కరించడమయింది

తేదీ:- **రిటర్నింగు అధికారి**

-----------------------------------------------రంధ్రం చేయడం-----------------------------------------

**6వ భాగం**

**నామినేషను పత్రం కొరకు రశీదు మరియు పరిశీలన కొరకు నోటీసు (నామినేషను పత్రం సమర్పించే వ్యక్తికి అందజేయవలసి వున్నది).**

నామినేషను పత్రం వరుస సంఖ్య ______________

___________________ గ్రామ పంచాయతీ సర్పంచి / ______________ వార్డు నెంబరు సభ్యుడి ఎన్నిక కొరకు అభ్యర్థి అయిన ______________________________ యొక్క నామినేషను పత్రం ____________________________అభ్యర్థి / ప్రతిపాదకునిచే ____________________________ తేదీన ____________________ గంటలకు నాకు అందజేయడం జరిగింది.

______________________ (ప్రదేశంలో) _____________ తేదీన __________ గంటలకు నామినేషను పత్రాలన్నింటి పరిశీలనను చేపట్టడం జరుగుతుంది.

తేదీ: **రిటర్నింగు అధికారి**

## అనుబంధం-IV

## రాష్ట్ర ఎన్నికల కమీషను

**3 వ అంతస్తు, బుద్ధభవన్, యం. జి. రోడ్డు, సికింద్రాబాద్ - 500003.**

### ఉత్తరువు

**ఉత్తరువు నెం. 809 / రా.ఎ.క.బి1 / 2003** **తేది: 06-09-2003.**

విషయం:- స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల క్రిమినలు యాంటిసిడెంట్లు (గతచరిత్ర), ఆస్తులు, అప్పులు మరియు విద్యా విషయముల అర్హతలకు సంబంధించిన సమాచారమును వెల్లడించుట.

నిర్దేశం:-

1. సివిలు ఆప్పీలు నెం.7178 / 2002 లో గౌరవనీయ భారత సుప్రీంకోర్టు 2-5-2002 తేదీ గల తీర్పు.
2. 28-6-2002 తేదీ గల భారత ఎన్నికల కమీషను ఉత్తరువు నెం.3/ ఇ.ఆర్ / 2002 జె .ఎస్ -II / సంచిక - III
3. ప్రజా ప్రాతినిధ్య మూడవ సవరణ చట్టం, 2002, (2002) లోని (72 వ కేంద్ర చట్టం).
4. 2002 లోని రిట్‌పిటీషన్లు (సివిలు) నెం. 490, 509, 515లలో 13-3-2003 తేదీ నాటి గౌరవనీయ సుప్రీంకోర్టు యొక్క తీర్పు.
5. 27-3-2003 తేదీ గల భారత ఎన్నికల కమీషను ఉత్తరువు నెం.31/ఇ. ఆర్ / 2003 / జె. ఎస్-II.

****

పార్లమెంటు లేదా రాష్ట్రశాసన మండలి ఎన్నికలలో పోటీచేయు ప్రతి అభ్యర్థి - ఆయన / ఆమె అభ్యర్థిత్వంనకు సంబంధించి ఈ క్రింది అంశాలపై తమ నామినేషను పత్రంలో ముఖ్యమైన భాగంగా అఫిడవిట్టు ద్వారా సమాచారాన్ని కోరవలసిందని, గౌరవనీయ భారత సుప్రీంకోర్టు - పైన గల 1 వ నిర్దేశపు తీర్పులో భారత ఎన్నిక కమీషనును ఆదేశించింది.

(i) అభ్యర్థి గతంలో ఎప్పుడైనా, ఏదైనా క్రిమినలు నేరంలో దోషిగా నిర్ణయించబడినాడా / నిర్దోషిగా నిర్ణయించబడినాడా / నిర్దోషిగా విడుదల చేయబడినాడా, జైలుశిక్ష లేదా జరిమానాతో శిక్షింపబడినాడా;

(ii) నామినేషను దాఖలు చేయుటకు ఆరునెలల ముందు పెండింగులో ఉన్న ఏదేని నేరానికి రెండు సంవత్సరాలు లేక అంతకంటే ఎక్కువ కాలం పాటు జైలుశిక్షతో శిక్షింపబడు నేరానికి నిందారోపణ చేయబడి, చార్జి చేయబడి విచారణ యోగ్యమైనదిగా న్యాయస్థానం చేపట్టిందా;

(iii) అభ్యర్థి మరిము ఆయన / ఆమె యొక్క భార్య / భర్త మరియు వారి ఆధారితుల ఆస్తులు (చరా,స్థిరాస్తులు, బ్యాంకు నిల్వలు మొదవైనవి);

(iv) అప్పులు ఏవైనా ఉన్నాయా, ముఖ్యంగా పబ్లికు ఆర్థిక సంస్థల, ప్రభుత్వ బకాయిలు ఉన్నాయా;

(v) అభ్యర్థి విద్యా విషయక అర్హతలు.

**2.** గౌరవనీయ సుప్రీంకోర్టు యొక్క తీర్పును పాటిస్తూ, భారతరాజ్యాంగపు ఆర్టికలు 324 క్రింది ప్లీనరీ అధికారాలను వినియోగిస్తూ భారత ఎన్నికల కమీషను పైన రెండవ నిర్ధేశంలో తెలిపిన ఉత్తరువును జారీ చేసింది. దానిననుసరించి రాష్ట్రాల కౌన్సిలు, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభ లేక రాష్ట్ర శాసనమండలి ఏదేని ఎన్నికకు నామినేషను పత్రాన్ని సమర్పించు ప్రతి అభ్యర్థి అఫిడవిట్టు ద్వారా ఉత్తరువుకు జతపరచిన ఫారంలో సుప్రీంకోర్టు కోరిన సమాచారాన్ని సమర్పించవలసిందని ఆదేశించడం జరిగింది. అది నామినేషను పత్రంలో ముఖ్యమైన భాగం. తరువాత భారత ప్రభుత్వం ప్రజాప్రాతినిధ్య (సవరణ) ఆర్డినెన్సు (2002 లోని 4 వ ఆర్డినెన్సు) 2002 ను జారీ చేసింది. దాని స్థానే ప్రజాప్రాతినిధ్య (మూడవ సవరణ) చట్టం, 2002 చేయబడింది దాని ద్వారా ~~ఈ~~క్రింది శాసనపరమైన మార్పులు చేయబడడం జరిగింది:-

(i) ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951 లేక అందు చేయబడిన నియమావళి క్రింద అభ్యర్థి సమర్పించ వలసిన సమాచారానికి తోడుగా, సెక్షను 33 యొక్క సబ్-సెక్షను (1) క్రింద, నామినేషను పత్రంలో తెలుపవలసిన, ఈ క్రింది సమాచారం కొరకు సెక్షను 33 ఏ ను చొప్పించడం జరిగింది:-

(ఎ) సమర్థ అధికార పరిధి గల న్యాయస్థానం ద్వారా చార్జ్‌ఫ్రేం చేయబడి పెండింగులో ఉన్న కేసులో రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలంపాటు జైలుశిక్ష విధించదగిన నేరమునకు ఆయనపై నిందారోపణ జరిగినదా;

(బి) (సబ్-సెక్షను (1) లేదా (2) లేక సెక్షను 8 యొక్క సబ్-సెక్షను (3) వర్తించేవి కాకుండా) ఒక సంవత్సరం లేదా అంతకంటే ఎక్కువ జైలుశిక్ష విధించదగు ఏదేని నేరమునకు దోషస్థాపన చేయబడినదా;

(ii) ఏదేని తీర్పు, డిక్రీ లేక కోర్టు యొక్క ఏదేని డిక్రీ లేదా ఉత్తరువు లేక భారత ఎన్నికల కమీషను జారీ చేసిన ఏదేని ఆదేశం, ఉత్తరువు లేదా ఏదేని ఇతర సూచనలో ఏమి ఉన్నప్పటికిని, ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951 క్రింద వెల్లడించ వలసిన అవసరంలేని ఏదేని అట్టి సమాచారాన్ని ఏ అభ్యర్థిగాని వెల్లడించ వలసిన లేక సమకూర్చ వలసిన అవసరం లేదని తెలుపుతూ సెక్షను33 బి ని చొప్పించడం జరిగింది;

(iii) ఎన్నిక తరువాత సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన తొంభై రోజుల లోపల సంబంధిత సభ ప్రెసైడింగు అధికారికి ఆస్తులు, అప్పులు వెల్లడించడానికి వీలు కలిగిస్తూ సెక్షను 75 ఏ ను చొప్పించడం జరిగింది;

(iv) విద్యా విషయలకు అర్హతలు ఏవీ అవసరం లేదని తెలియడం జరిగింది;

(v) అఫిడవిట్టులో తప్పుడు సమాచారం ఇచ్చినందుకు పెనాల్టీని విధించడం జరుగుతుంది.

**3.** 2002 లోని రిట్ పిటీషన్లు 490, 509 మరియు 515 లలో ప్రజాప్రాతినిధ్య (3వ సవరణ) చట్టం, 2002 ను గౌరవనీయ సుప్రీంకోర్టులో సవాలు చేయడం జరిగింది. సదరు కోర్టు 2003 మార్చి 13 వ తేదీ గల తన తీర్పులో ఈక్రింది విధంగా అభిప్రాయపడింది:

(i) సెక్షను 33 బీ రాజ్యాంగ విరుద్ధమైనది;

(ii) క్రిమినలు యాంటిసిడెంటు విషయంలో ఓటరు / పౌరునికి గల సమాచార హక్కును పరిరక్షించడానికి సహకారణంగా అవసరమైనదంతా, క్రొత్తగా చొప్పించబడిన సెక్షను 33 ఏ సమకూరుస్తున్నది;

(iii) ఎన్నికైన అభ్యర్థులు తమకు గల ఆస్తులు, అప్పులను సభాపతి (స్పీకరు) లేక చైర్మనుకు తెలియ జేసే విషయంలో, క్రొత్తగా చొప్పించబడిన సెక్షను 75 లో సమకూర్చబడిన నిబంధనలు ఓటరు / పౌరునికి గల సమాచారం తెలుసుకొను మరియు భావవ్యక్తీకరణ స్వేచ్ఛను సమర్థంగా అమలు చేయలేకపోయింది. మరియు నామినేషను దాఖలు చేసే సమయంలో ఈ సమాచారాన్ని సమకూర్చేందుకు పార్లమెంటు ఒక నిబంధనను కూడా చేయవలసి ఉంటుంది.

(iv) విద్యార్హతలను వెల్లడించకపోవడం వల్ల భావవ్యక్తీకరణ స్వేచ్ఛను ఆచరణీయంగా ఉల్లంఘించినట్లుగాదు;

(v) క్రొత్తగా చొప్పించబడిన సెక్షను 33 ఏ ను మరియు ఆస్తుల, అప్పుల ప్రకటన విషయంలో లోగడ జారీచేయబడి ఇంకను కొనసాగుతున్న ఉత్తరువులను సమర్థవంతంగా అమలు చేయడానికి వీలుగా భారత ఎన్నికల కమీషను సవరణ సూచనలను జారీ చేయవలసి ఉంటుంది. అయితే, ఆస్తుల, అప్పుల వివరాలను సంక్షిప్తంగా పరిశీలించడం మరియు తప్పుడు సమాచారం ఇచ్చారని లేదా వాస్తవ విషయాలను మరుగు పరచారనే కారణంపై నామినేషను పత్రాన్ని తిరస్కరించే నిబంధనను అమలు చేయడం (కుదరదు) సాధ్యపడదు.

**4.** 2003 మార్చి 13 వ తేదీన గౌరవనీయ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుననుసరించి భారత ఎన్నికల కమీషను 4 వ నిర్దేశంలో పేర్కొనిన సవరణ ఉత్తరువులను జారీ చేసింది. వాటి సారాంశం ఈ క్రింది విధంగా ఉన్నది:-

(i) రాష్ట్రకౌన్సిలు, లోక్‌సభ ,రాష్ట్ర శాసనసభ, రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిలుకు జరిగే ఏదేని ఎన్నికలో నామినేషను దాఖలు చేయునపుడు గౌరవనీయ సుప్రీంకోర్టు నిరిష్టపరచిన విషయాలకు

సంబంధించిన సమాచారాన్ని పూర్తిగా, సంపూర్ణంగా అఫిడవిట్టులో సమర్పించవలసి ఉంటుంది. దానికి సంబంధించిన ఫారం ఉత్తరువు జత చేయబడి ఉంది;

(ii) ప్రతి అభ్యర్థి సమర్పించిన అఫిడవిట్టును మొదటి తరగతి మేజిస్ట్రేటు లేదా నోటరీ పబ్లికు లేదా సంబంధిత రాష్ట్ర హైకోర్టు నియమించిన ప్రమాణముల కమీషనరు (కమీషనరు ఆఫ్ ఓత్స్) సమక్షంలో తగురీతిగా ప్రమాణం చేయించవలెను;

(iii) ఎవరేని అభ్యర్థి అఫిడవిట్టును సమర్పించలేకపోయిన యెడల గౌరవనీయ సుప్రీంకోర్టు ఉత్తరువును ఉల్లంఘించినట్లు భావించి, నామినేషనులను రిటర్నింగు అధికారి తిరస్కరించవలెను;

(iv) ప్రతి అభ్యర్థి సమర్పించిన సమాచారపు అఫిడవిట్టు ప్రతిని తన కార్యాలయ నోటీసుబోర్డులో రిటర్నింగు అధికారి ప్రదర్శించవలెను, మరియు అంతేకాక ఇతర అభ్యర్థులకు, ప్రింటు, ఎలక్ట్రానికు మీడియా ప్రతినిధులకు సదరు అఫిడవిట్టు ప్రతులను ఉచితంగాను, ఉదారంగాను సరఫరా చేయడం ద్వారా వాటికి విస్తృత ప్రచారం కలిగించవలెను.

(v) ఎవరేని విరోధి అభ్యర్థి, అఫిడవిట్టు ద్వారా వ్యతిరేక సమాచారాన్ని అందజేసినట్లయితే, పైన తెలిపిన రీతిలో సంబంధిత అభ్యర్థి అఫిడవిట్టుతో పాటు దానికి కూడా విస్తృత ప్రచారాన్ని కలిగించాలి.

(vi) 2002, జూన్, 28 వ తేదీ నాటి ఉత్తరువు పేరా 14 (4) లోని ఆదేశానికి స్పష్టీకరణ ఇస్తూ అపెక్సు కోర్టు యొక్క 2003, మార్చి 13 వ తేదీ నాటి ఉత్తరువును పురస్కరించుకొని ఆస్తుల మరియు అప్పులకు సంబంధించిన సమాచారాన్ని సంక్షిప్తంగా విచారించడం మరియు తప్పుడు సమాచారాన్ని ఇచ్చారని లేదా వాస్తవ విషయాలను మరుగుపరచారనే కారణంపై, నామినేషను పత్రాన్ని తిరస్కరించరాదని పేర్కొనడం జరిగింది.

**5.** రాష్ట్ర శాసనసభకు లేదా రాష్ట్రలెజిస్లేటివు కౌన్సిలుకు మరియు పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును పరిరక్షించేందుకు సుప్రీంకోర్టు పైన తెలిపిన రెండు తీర్పులను వెల్లడించినప్పటికీ, వాటి ప్రభావం స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికలలో ఓటు చేసే వారిపై కూడా ఉంటుంది. ఇది రాజ్యాంగ పరమైన హోదాను కూడా సమకూరుస్తుంది. గ్రామసభ నుండి ప్రారంభమై లోక్‌సభ వరకు పిరమిడ్ పద్ధతిలో ఎన్నికల కార్యాలయాల అన్ని స్థాయిలలో ప్రజా ప్రభుత్వ ప్రక్రియ ఒకేలా ఉంటుంది. రాష్ట్ర ఎన్నికల కమీషను భారత ఎన్నికల కమీషను మధ్య గల అధికారాలు దాదాపు ఒకేలా ఉంటాయనే విషయం భారత రాజ్యాంగపు ఆర్టికలు 243 కె మరియు ఆర్టికలు 324 తో పోల్చి చూచినట్లయితే అన్ని విధాలా సమానంగా ఉంటాయని తెలుస్తుంది. అందువల్ల సుప్రీంకోర్టు ఉత్తరువులను స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా వర్తింప జేయాలని రాష్ట్ర ఎన్నికల కమీషను నిర్ణయించింది.

**6.** తదనుసారంగా, రాష్ట్ర ఎన్నికల కమీషను, భారత రాజ్యాంగం యొక్క ఆర్టికలు 243 జెడ్ ఏ తో కలిపి చదివిన ఆర్టికలు 243 కె, ఆం.ప్ర. మున్సిపాలిటీల చట్టం 1994 (1994 లో 13 వ చట్టం) యొక్క సెక్షను 200 మరియు 201, ఆం.ప్ర. మున్సిపాలిటీల చట్టం, 1965 (1965లో 6 వ చట్టం) యొక్క సెక్షను

10 ఏ మరియు హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషనుకు వర్తించే హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషను చట్టం, 1955 (1956 , 2వ చట్టం) యొక్క సెక్షను 9 లేదా ఆం.ప్ర. మున్సిపల్ కార్పోరేషనుల చట్టం 1994 (1994 లో 25 చట్టం) క్రింద ఏర్పాటు చేయబడిన ఏదేని ఇతర మున్సిపల్ కార్పోరేషను చట్టం మరియు ఈ విషయంలో దానికి వీలు కలిగించుచూ, ఈక్రింది విధంగా ఆదేశిస్తున్నది:-

(i) గ్రామపంచాయతీ సభ్యుడు లేదా సర్పంచు, మండలపరిషత్తు లేదా జిల్లాపరిషత్తు ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుని లేదా మున్సిపాలిటీ సభ్యుని పదవికి పోటీ చేసే ప్రతి అభ్యర్థి లేదా ఆయనను ప్రతిపాదించిన వ్యక్తి, ఈ ఉత్తరువుకు గల **అనుబంధం-I** లో తెలిపినట్లుగా స్వయం ప్రకటనకు గల ఫారంలో నిర్ధిష్టపరచిన విషయాలన్నింటికి సంబంధించి సమర్పించవలసిన ఏదేని ఇతర సమాచారంతో పాటు పూర్తి మరియు సంపూర్ణమైన సమాచారాన్ని ఇద్దరు సాక్షుల ద్వారా సంతకం చేయించి సమర్పించవలెను;

(ii) మున్సిపల్ చైర్మను, మున్సిపల్ కార్పొరేషను సభ్యుని లేదా మేయరు పదవికి పోటీ చేయు ప్రతి అభ్యర్థి లేక ఆయనను ప్రతిపాదించిన వ్యక్తి నామినేషను పత్రంతో పాటు, ఈ ఉత్తరువుకు గల అనుబంధం-2 లోని అఫిడవిట్టు యొక్క ఫారంలో నిర్ధిష్టపరచిన అన్ని విషయాలకు సంబంధించి సమర్పించవలసిన ఏదేని ఇతర సమాచారంతో పాటు పూర్తిగాను, సంపూర్ణమైన సమాచారాన్ని నోటరి పబ్లికు లేదా మొదటి తరగతి మేజిస్ట్రేటు సమక్షమున సమర్పించవలెను;

(iii) అభ్యర్థి లేక ఆయన ప్రతిపాదకుడు, ప్రకటనను లేక సందర్భానుసారం అఫిడవిట్టును సమర్పించని యెడల ఉత్తరువును ఉల్లంఘించినట్లు భావించి, సంబంధిత అభ్యర్థి నామినేషనును పరిశీలించే సమయంలో ఎన్నికల అధికారి లేక సందర్భానుసారం రిటర్నింగు అధికారి ఆ అభ్యర్థి నామినేషనును తిరిస్కరించినట్లు భావించవలెను;

(iv) ప్రతి అభ్యర్థి లేక సందర్భానుసారం ఆయన ప్రతిపాదకుడు, పైన తెలిపిన ప్రకటన లేదా అఫిడవిట్టులో సమర్పించిన సమాచారాన్ని ఎన్నికల అధికారి లేక సందర్భానుసారం రిటర్నింగు అధికారి ప్రకటన / అఫిడవిట్టు ప్రతిని తన కార్యాలయ నోటిసు బోర్డులో ప్రదర్శించుట ద్వారాను, కోరిన మీదట దాని ప్రతులను ఇతర అభ్యర్థులకు; ప్రింటు, ఎలక్ట్రానికు మీడియా ప్రతినిధులకు అందజేయడం ద్వారా దానికి విస్తృత ప్రచారం కలిగించవలెను;

(v) ఎవరేని విరోధి అభ్యర్థి ఇద్దరు సాక్షుల సంతకంతో ప్రకటనను లేదా ప్రమాణపూర్వకమైన అఫిడవిట్టు ద్వారా విరుద్ధమైన సమాచారాన్ని సమర్పించినట్లయితే, అట్టి ప్రకటనకు / అఫిడవిట్టు కూడా, సంబంధిత అభ్యర్థి ప్రకటన / అఫిడవిట్టుతో పాటు, పైన ఆదేశించిన రీతిలో విస్తృత ప్రచారం కలిగించవలెను; మరియు

(vi) ఎన్నికల అధికారి లేక సందర్భానుసారం రిటర్నింగు అధికారి, ప్రకటను / అఫిడవిట్టులో సమకూర్చబడిన సమాచారపు యదార్థతను సంక్షిప్తంగా లేక ఇతర విధంగా పరిశీలన జరుపరాదు. తనకు సమర్పించబడిన సమాచారం ఖచ్చితమైనది కాదని తాను అభిప్రాయపడిన యెడల నామినేషను పత్రాన్ని తిరస్కరించవలెను.

7. పై ఉత్తరువు 2003, అక్టోబరు 2 వ తేదీన లేక అటు తరువాత, ఎన్నిక ప్రకటన జారీ చేయబడిన అన్ని స్థానిక సంస్థల ఎన్నికలకు వర్తించవలెను.

**( రాష్ట్ర ఎన్నికల కమీషనరు ఉత్తరువు క్రింద మరియు వారి పేరిట)**

**సం/- ఐ. రాణీకుముదిని.**
**కార్యదర్శి.**

**ఈక్రింది వారికి:-**

పంచాయాతీరాజ్ మరియు గ్రామీణ ఉపాధి కమీషనరు ఆం.ప్ర, హైదరాబాదు.
మున్సిపల్ పరిపాలన, ఆం.ప్ర., హైదరాబాదు.
కలెక్టర్లు మరియు జిల్లా ఎన్నికల ప్రాధికార్లు అందరికి.
జిల్లాపరిషత్తు చీఫ్ ఎగ్జిక్యూటివు అధికార్లు అందరికి.
జిల్లా పంచాయతీలు / మున్సిపాలిటీలు / మున్సిపల్ కార్పొరేషన్ల కమీషనర్లు అందరికి.

**ఈ క్రింది వారికి ప్రతులు:-**

ప్రధాన కార్యదర్శి, ఆం.ప్ర.ప్రభుత్వం.
ముఖ్య కార్యదర్శి పంచాయతీరాజ్ శాఖ,
ముఖ్యకార్యదర్శి, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ.
ముఖ్యమంత్రిగారి ముఖ్య కార్యదర్శి.
గుర్తించబడిన, రిజిస్టరు చేయబడిన అన్ని రాజకీయ పార్టీలను.
కమీషనరు, ఆం.ప్ర. సమాచార, ప్రజా సంబంధాల శాఖ.
ఆం.ప్ర, హైదరాబాదు.

# అనుబంధం-IV ఏ

## <u>నామినేషను పత్రముతో పాటు ఎన్నికల అధికారి సమక్షంలో అభ్యర్థి సమకూర్చవలసిన రూఢీ ప్రకటన</u>

______________________గ్రామపంచాయతీ సర్పంచి / ______________వ వార్డు సభ్యుని ఎన్నిక కొరకు.

(1) **(ఏ)** రెండు లేక అంతకంటే ఎక్కువ సంవత్సరాల కారాగారశిక్షను విధించదగిన క్రింది నేరాలు నాపై మోపబడినవి. వాటిలో ఆరోపణలను నిర్ధిష్టపరచడమయింది. వాటి వివరాలు క్రింది విధంగా వున్నాయి:-

(i) చట్టంలోని విభాగం, విచారణకు తీసుకున్నట్టి నేర వివరణ;
(ii) విచారణకు తీసుకున్న కోర్టు;
(iii) కేసు నెం.;
(iv) విచారణకు తీసుకున్న కోర్టు ఉత్తరువు తేదీ.

**(బీ)** నేను, క్రింది నేరాలలో దోషిగా నిర్ణయింపబడి, [పోటీ నుండి అనర్హత కలిగించే నేరనిర్ణయం, శిక్షను విధించే నేరాలు కానివి], ఒక సంవత్సరం లేదా అంతకుమించిన కారాగార శిక్షకు పాత్రుడైనాను. వాటి వివరాలు క్రింది విధంగా వున్నాయి:-

(i) చట్టంలోని విభాగం, విచారణకు తీసుకున్నట్టి నేర వివరణ;
(ii) విచారణకు తీసుకున్న కోర్టు;
(iii) కేసు నెం.;
(iv) విచారణకు తీసుకున్న కోర్టు ఉత్తరువు తేదీ;
(v) విచారణకు తీసుకుంటూ చేసిన పై ఉత్తరువుల మీద చేసిన అపీలు(ళ్లు) రివిజను దఖాస్తు (లు) ఏవైనా ఉంటే వాటి వివరాలు.

(2) నేను, నాభార్య / నా భర్త, నా *ఆధారితులు ~~ఈ~~ క్రింద పేర్కొన్న స్థిరాస్తులు కలిగియున్నాము(రు).

**(ఏ). భూములు:**

(i) వ్యయసాయ భూముల వివరములు, వాటి యొక్క సొంతదారు పేరు, ప్రాంతము, విస్తీర్ణము, విలువ మరియు సొంతదారుతో అభ్యర్థికి గల సంబంధముతో సహా పేర్కొనుము;

**

| |
|---|
| |

(ii) పట్టణ భూముల వివరములు, వాటి యొక్క సొంతదారు పేరు, ప్రాంతము, విస్తీర్ణము, విలువ మరియు సొంతదారుతో అభ్యర్థికి గల సంబంధముతో సహా పేర్కొనుము;

**

| |
|---|
| |

**(బీ). భవనములు:**

(i) భవనముల వివరములు, వాటి యొక్క సొంతదారు పేరు, ప్రాంతము, కట్టడపు నిర్మాణ విస్తీర్ణము, విలువ మరియు సొంతదారుతో అభ్యర్థికి గల సంబంధముతో సహా పేర్కొనుము;

**

(3) నేను, నాభార్య / నా భర్త, నా *ఆధారితులు ఈ క్రింద పేర్కొన్న చరాస్థులు కలిగియున్నాము(రు).

(i) బంగారము, ఆభరణములు మరియు రత్నముల యొక్క వివరములు, వాటి యొక్క సొంతదారు పేరు, వాటి విలువ మరియు సొంతదారుతో అభ్యర్థికి గల సంబంధముతో సహా పేర్కొనుము;

**

(ii) బ్యాంకులో గల నగదు నిల్వ వివరములు, ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు మరియు షేర్లు వాటి విలువ, డిపాజిట్‌దారుని, కొనుగోలుదారుని వివరములు, వారితో అభ్యర్థికి గల సంబంధముతో సహా పేర్కొనుము;

**

(4) నేను, నాభార్య / నా భర్త, నా *ఆధారితులు ఈ క్రింద పేర్కొన్న పబ్లిక్ బకాయిలు, ఆర్థిక సంస్థలకు, ప్రభుత్వమునకు చెల్లించవలసిన బకాయిలు కలిగియున్నాము(రు). (వివరములు తెలియజేయుము)

**

(5) నా యొక్క విద్యార్హతలు ఈ క్రింద తెలిపిన విధంగా కలవు.(పాఠశాల, కళాశాల మరియు విశ్వవిద్యాలయ విద్య గురించిన వివరములు ఇవ్వవలెను).

**

______________________________ అను నేను, ఈ నా యొక్క స్వీయ ప్రకటనలోని వివరములు నాకు తెలిసినంతమేరకు వాస్తవమనియు, ఏ అంశమును మరుగుపరచలేదనియు మరియు ఈ ప్రకటనలోని ఏ భాగము కూడా అవాస్తవము కాదనియు ప్రకటించుచున్నాను.

**ప్రకటనదారు**

ఇందుకు సాక్షులు

1.

2.

* 'ఆధారితులు' అనగా అభ్యర్థి యొక్క ఆదాయముపై పూర్తిగా ఆధారపడినవారు.

** కేటాయించిన స్థలము సరిపోనిచో అదనపు కాగితములు వాడవచ్చును.

# అనుబంధం-V

**ఎన్నికల వ్యయ ఖాతాలకు సంబంధించి నామినేషన్‌ను దాఖలు చేస్తున్న అభ్యర్థి దాఖలు చేయాల్సిన డిక్లరేషన్**

____________________ గ్రామ పంచాయతీ సర్పంచి ____________ నెం. వార్డు సభ్యుడు పదవికి ____________________ నామినేషన్‌ను దాఖలు చేసినట్టి ________________ లో నివాసం వుండే ____________________ గారి కుమారుడనైన ______________________________ అనబడే నేను, పోటీ చేస్తున్న అభ్యర్థులచే ఎన్నిక వ్యయ ఖాతాల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తరువు నెం. 349/SEC-B1/2006, తేదీ 25-04-2006 ప్రతిని, అలాగే, సదరు పదవులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు ఖర్చు చేయదగు వ్యయంపై గరిష్ట పరిమితిని నిర్ణయించినట్టి ప్రతి కూడా నాకు సరఫరా చేయబడిందని ఇందుమూలంగా తెలియజేస్తున్నాను.

నిర్ణయించిన పరిమితిలో ఎన్నిక వ్యయం వుండేలా మరియు నిర్ణయించిన పద్ధతిలో ఖచ్చితంగా రోజువారీ వ్యయ ఖాతాలను కూడా నిర్వహించడానికి బాధ్యత తీసుకొంటానని ఇందుమూలంగా నేను ప్రకటిస్తున్నాను.

అంతేకాకుండా, ఎన్నిక వ్యయాలను పర్యవేక్షంచే 1994, ఆం.ప్ర. పంచాయతీరాజ్ చట్టంలోని దానిక్రింద జారీచేసిన నియమావళి నాకు పూర్తిగా తెలుసునని నేను పైన పేర్కొన్న పదవికి పోటీ చేస్తున్న సమయంలో వాస్తవ స్ఫూర్తితోను, ప్రజాస్వామ్య చట్టంలోని ఈ నిబంధనలకు మరియు అందులో జారీ చేసిన నియమావళికి అనుగుణంగాను వ్యవహరించుటకు బాధ్యత తీసుకుంటున్నానని నేను ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను.

నా సమక్షంలో పై డిక్లరేషన్‌పై
సంతకం చేయడమయింది.

**పోటీ చేస్తున్న అభ్యర్థి సంతకం.**

## అనుబంధం-VI

### ఫారం-5

(11వ నియమం చూడండి)

**స్వీకరించిన నామినేషన్ల జాబితా**

_________________________ గ్రామపంచాయితీ సర్పంచి / ________________________ వ వార్డు సభ్యుని ఎన్నిక.

| నామినేషను పత్రం వరుస సంఖ్య | అభ్యర్థి పేరు | తండ్రి లేదా భర్త పేరు | అభ్యర్థి వయస్సు | వృత్తి, చిరునామా | షె.కు లేదా షె.తె లేదా వె.త చెందిన అభ్యర్థుల విషయంలో కులం లేదా తెగల వివరాలు | అభ్యర్థి ఓటర్ల జాబితా సంఖ్య | ప్రతిపాదకుని పేరు | ప్రతిపాదకుని ఓటర్ల జాబితా సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| | | | | | | | | |
| | | | | | | | | |
| | | | | | | | | |
| | | | | | | | | |

____________ (స్థలం) లో __________ తేదీన, ఉదయం / సాయంత్రం ___________ గంటలకు నామినేషను పత్రాల పరిశీలనను చేపట్టడమవుతుంది.

స్థలం:

తేదీ: **రిటర్నింగు అధికారి లేదా అధీకృత వ్యక్తి సంతకం**

# అనుబంధం-VII

## ఫారం-6

12(4) వ నియమాన్ని చూడండి)

**నామినేషన్లు చెల్లుబాటైన అభ్యర్థుల జాబితా**

_______________________________ గ్రామపంచాయతీ సర్పంచి / _________________________________వ వార్డు సభ్యుని ఎన్నిక.

| వరుస సంఖ్య | అభ్యర్థి పేరు | తండ్రి/తల్లి భర్త పేరు | అభ్యర్థి చిరునామా |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

స్థలం:
తేదీ: **రిటర్నింగు అధికారి**

# అనుబంధం-VIII

## ఫారం-7

(14(1) నియమావళిని చూడండి)

**అభ్యర్థిత్వం ఉపసంహరణ నోటీసు**

____________________________ గ్రామపంచాయతీ సర్పంచి / ______________________________ వ వార్డు సభ్యుని ఎన్నిక.

రిటర్నింగు అధికారి గారికి,

పై ఎన్నికలలో చెల్లుబాటైన నామినేటెడు అభ్యర్థి అయిన _________________________-________________________________ అనే నేను, నా అభ్యర్థిత్వాన్ని ఉపసంహారించుకుంటూ ఇందుమూలంగా నోటీసు ఇస్తున్నాను.

స్థలం:

తేదీ: **అభ్యర్థి సంతకం**

~~ఈ~~ నోటీసును _______________________ (పేరు) * అభ్యర్థి / ~~ఈ~~ నోటీసును అందజేయడానికి అభ్యర్థి వ్రాతపూర్వకంగా అధికారమిచ్చిన అభ్యర్థి ప్రతిపాదకుడు / అభ్యర్థి ఎన్నికల ఏజెంటు ___________________________ తేదీన _________________________ గంటలకు నా కార్యాలయంలో నాకు అందజేశారు.

తేదీ: **రిటర్నింగు అధికారి.**

- - - - -- - - - - - -- - (రంధ్రం చేయడం) - - - - - - - - - - - - -

**ఉపసంహరణ నోటీసుకు రశీదు**

(నోటీసును అందజేసే వ్యక్తికి అప్పగించాలి)

_______________________ గ్రామపంచాయతీ సర్పంచి / __________________________ వ వార్డు సభ్యుడు ఎన్నికలో చెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థి అయిన ____________________________ ద్వారా అభ్యర్థిత్వం ఉపసంహరణ నోటీసును, అభ్యర్థి / దానిని అందచేయటానికి అభ్యర్థి వ్రాతపూర్వకముగా అధికారమిచ్చిన అభ్యర్థి ప్రతిపాదకుడు / అభ్యర్థి ఎన్నికల ఏజంటు నా కార్యాలయంలో _____________________________ తేదీన ________________________________ గంటలకు నాకు అందచేశారు.

**రిటర్నింగు అధికారి.**

*(తగిన విధంగా లేని ప్రత్యామ్నాయాలను కొట్టివేయండి)

# అనుబంధం-IX

## ఫారం-8

(14(2) నియమం చూడండి)

**అభ్యర్థిత్వం ఉపసంహారణ నోటీసు ప్రచురణ.**

_____________________________ గ్రామపంచాయతీ సర్పంచి / _______________________________వ వార్డు సభ్యుని ఎన్నిక.

సదరు ఎన్నికలో ఈ క్రింది చెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థి / అభ్యర్థులు తన / తమ అభ్యర్థిత్వాన్ని ఈ రోజే ఉపసంహరించుకున్నట్లు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమయింది.

| చెల్లుబాటైన నామినేటెడు అభ్యర్థి పేరు | నామినేషను చెల్లుబాటైన అభ్యర్థి చిరునామా | రిమార్కులు |
|---|---|---|
| 1. | | |
| 2. | | |
| 3. | | |
| 4. | | |
| 5. | | |
| 6. | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

స్థలం:

తేదీ: **రిటర్నింగు అధికారి.**

# అనుబంధం-X

## ఫారం-9

(15 వ నియమం చూడండి)

**పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితా**

______________________________ గ్రామపంచాయతీ సర్పంచి / _________________________________వ వార్డు సభ్యుని ఎన్నిక.

| వరుస సంఖ్య | అభ్యర్థి పేరు | అభ్యర్థి చిరునామా | కేటాయించిన చిహ్నం |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 5 |
| 1. | | | |
| 2. | | | |
| 3. | | | |
| 4. | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

స్థలం:-

తేదీ:- **రిటర్నింగు అధికారి**

# అనుబంధం-XI

## ఫారం-11

(18 వ నియమం చూడండి)

**ఎన్నికల ఏజెంటు నియామకం**

____________________________ గ్రామపంచాయతీ సర్పంచి / ________________________________వ వార్డు సభ్యుని ఎన్నిక.

రిటర్నింగు అధికారికి,

______________________________
______________________________
______________________________

పైన తెలిపిన ఎన్నికలో అభ్యర్థినైన _________________________ కు చెందిన ______________________ అనే నేను, పై ఎన్నికలో ఈ తేదీ నుండి ____________________________ చెందిన ______________________ ను, నా ఎన్నికల ఏజెంటుగా ఇందుమూలంగా నియమిస్తున్నాను.

స్థలం:-
తేదీ:- **అభ్యర్థి సంతకం**

పై నియామకాన్ని నేను అంగీకరిస్తున్నాను.

స్థలం:-
తేదీ:-

**ఎన్నికల ఏజెంటు సంతకం**

ఆమోదించడమయింది.

**రిటర్నింగు అధికారి,**
**సంతకం, సీలు**

# అనుబంధం-XII

## ఫారం-12

(19 వ నియమం చూడండి)

**పోలింగు ఏజెంటు నియామకం**

______________________________ గ్రామపంచాయతీ సర్పంచి / ________________________________వ వార్డు సభ్యుని ఎన్నిక.

పై ఎన్నికలో అభ్యర్థి / అభ్యర్థి అయిన ________________________________ యొక్క ఎన్నికల ఏజెంటు అయినట్టి ________________________________________ అనే నేను ____________________________ లో ________________________________పోల్ కోసం నిర్ణయించిన పోలింగు స్టేషను నెం. ______________________________కు హాజరు కావడానికి పోలింగు ఏజెంటుగా ________________________ ను (పేరు, చిరునామా) ఇందుమూలంగా నియమిస్తున్నాను.

స్థలం:-
తేదీ:- **అభ్యర్థి/ఎన్నికల ఏజెంటు సంతకం**

అట్టి పోలింగు ఏజెంటుగా పని చేయడానికి నేను అంగీకరిస్తున్నాను.

**పోలింగు ఏజెంటు సంతకం.**

<u>ప్రిసైడింగు అధికారి ముందు సంతకం చేయవలసిన పోలింగు ఏజెంటు రూఢి ప్రకటన</u>

పై ఎన్నికలో, 1994, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టంలోని 217వ విభాగం ద్వారా నిషేధించిన, ఏవేని పనులను చేయనని ఇందుమూలంగా, నేను ప్రకటిస్తున్నాను. వాటిని నేను చదివాను / నాకు చదివి వినిపించడమయింది.

**పోలింగు ఏజెంటు సంతకం.**

నా ముందు సంతకం చేశారు.

తేదీ: ________________________ **ప్రిసైడింగు అధికారి.**

## అనుబంధం-XIII

### ఫారం-13

(20 వ నియమంచూడండి)

**లెక్కింపు ఏజెంటు నియామకం**

____________________________గ్రామపంచాయతీ సర్పంచి / ________________వ వార్డు సభ్యుని ఎన్నిక.

రిటర్నింగు అధికారికి,

పై ఎన్నికలో అభ్యర్థి / అభ్యర్థి అయిన ______________________యొక్క ఎన్నికల ఏజెంటు అయినట్టి _____________ అనే నేను _____________ వద్ద ఓట్ల లెక్కింపుకు హాజరవడానికి నా లెక్కింపు ఏజెంట్లుగా ఈ క్రింది వ్యక్తులను ఇందుమూలంగా నిమయమిస్తున్నాను.

| <u>లెక్కింపు ఏజెంటు పేరు</u> | <u>లెక్కింపు ఏజెంటు చిరునామా</u> |
|---|---|

1)
2)
3)
4)
5)
6)

**అభ్యర్థి/ఎన్నికల ఏజెంటు సంతకం**

అట్టి లెక్కింపు ఏజెంట్లుగా పనిచేయడానికి నేను/ మేము అంగీకరిస్తున్నాను / ము

1.
2.
3.

స్థలం:-
తేదీ:-

**లెక్కింపు ఏజెంట్ల సంతకం**

## లెక్కింపు ఏజెంట్ల రూఢి ప్రకటన

పై ఎన్నికలో, 1994, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టంలోని 217వ విభాగంలో నిషేధించిన ఏ పనులను చేయమని ఇందుమూలంగా మేము ప్రకటిస్తున్నాం. వాటిని మేము చదివాము/మాకు చదివి వినిపించడమయింది.

1.

2.

3.

**కౌంటింగు ఏజెంట్ల సంతకం**

నా ముందు సంతకం చేశారు.

స్థలం:
తేదీ : **రిటర్నింగు అధికారి**

# అనుబంధం-XIV

## ఎన్నికల నేరాలు

**211. <u>అవినీతి చర్యలు:</u>**

ఈ చట్టం ప్రయోజనం కోసం ఈ క్రింది వాటిని అవినీతి చర్యలుగా భావించాలి:

**(1) <u>లంచగొండితనం అంటే:</u>**

(ఏ) అభ్యర్థి లేదా ఆయన ఏజెంటు లేదా అభ్యర్థి లేదా ఆయన ఏజెంటు అనుమతితో ఎవ్వరైనా ఇతర వ్యక్తి ద్వారా, ఎవ్వరైనా వ్యక్తికి, ఏదైనా ప్రతిఫలంగా ఏదైనా బహుమతిని ఇవ్వచూపడం లేదా మాట ఇవ్వడం వంటి వాటితో ప్రత్యక్షంగా లేక పరోక్షంగా ప్రేరేపించడం:

(ఎ) ఎన్నికలలో పోటీ చేయమని లేక పోటీ చేయవద్దని లేదా అభ్యర్థిత్వం నుండి ఉపసంహరించుకోమని లేదా ఉపసంహరించుకోవద్దని ఒక వ్యక్తిని ప్రేరేపించడం; లేదా

(బి) ఎన్నికలలో ఓటరును ఓటు వేయమని లేదా ఓటు వేయవద్దని లేదా రివార్డుగా ఇవ్వజూపుతూ-

i) ఒక వ్యక్తిని ఎన్నికలలో ఆ విధంగా పోటీ చేయమని లేదా పోటీ చేయవద్దని లేదా ఆయన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోమని లేదా ఉపసంహరించు కోవద్దని కోరుట; లేదా

ii) ఓటరుని ఓటు చేయమని లేదా ఓటు చేయవద్దని వత్తిడి చేయుట,

(బీ) ఉద్దేశపూర్వకంగా ఏదైనా ప్రతిఫలాన్ని స్వీకరించడం లేదా స్వీకరించడానికి అంగీకరించడం, లేక రివార్డును పొందుతూ,

(ఎ) ఒక వ్యక్తి ఎన్నికలలో పోటీ చేయుట లేదా పోటీ చేయకుండుట లేదా అభ్యర్థిత్వం నుండి ఉపసంహరించుకొనుట లేదా ఉపసంహరించుకోకుండుట; లేక

(బి) స్వయంగా తనకు లేదా ఎవ్వరైనా ఇతర వ్యక్తికి సంబంధించి ఓటు వేయమని లేదా ఓటు వేయవద్దని లేదా ఎవ్వరైనా ఓటరును ఓటు వేయమని లేదా ఓటు వేయవద్దని ప్రేరేపించడం లేదా ప్రేరేపించడానికి ప్రయత్నించడం లేక ఎవ్వరైనా అభ్యర్థిని తన అభ్యర్థిత్వం నుండి ఉపసంహరించుకోమని లేదా ఉపసంహరించుకోవద్దని కోరుట.

**<u>వివరణ:-</u>** ఈ ఖండంలోని కార్యాల కోసం 'ప్రతిఫలం' అనే పదాన్ని ధన సంబంధమైన ప్రతిఫలం లేదా ప్రతిఫలాలకు పరిమితం చేయలేదు. వినోద సంబంధమైన అన్ని రకాల అంశాలు, రివార్డు కోసం అన్ని రకాల ఉపాధికల్పన అంశాలు ఈ పదంలో చేరి ఉంటాయి. అయితే సదుద్దేశంతో చేసిన ఏవేని వ్యయాల చెల్లింపులు లేదా ఏదేని ఎన్నికల కార్యం కోసం చేసిన చెల్లింపులు, ఎన్నికల వ్యయం అక్కౌంటులో తగువిధంగా నమోదు చేసిన చెల్లింపులు ఈ పదంలో చేరవు.

**(2)** అనుచిత ప్రభావం అంటే, ఏదేని ఎన్నికల సంబంధమైన హక్కును స్వేచ్ఛగా వినియోగించటంలో అభ్యర్థి లేక ఆయన ఎన్నికల ఏజెంటు లేక అభ్యర్థి లేక ఆయన ఏజెంటు అనుమతితో ఎవ్వరైనా ఇతర వ్యక్తి ప్రత్యక్షంగా లేక పరోక్షంగా కలుగజేసుకోవడం లేక కలుగజేసుకోవడానికి ప్రయత్నించడం అని అర్థం.

అయితే,-

(ఎ) ఈ ఖండంలోని సాధారణ నిబంధనలకు ప్రతికూల ప్రభావాన్ని చూపకుండా అందులో నిర్దేశించినట్లుగా ఎవ్వరైనా అట్టి వ్యక్తి-

i) అభ్యర్థి లేదా ఓటరు ఆసక్తి కలిగిన ఎవ్వరైనా అభ్యర్థి లేదా ఎవ్వరైనా ఓటరు లేదా ఎవ్వరైనా ఇతర వ్యక్తిని సామాజికంగా వెలివేయడం, ఏదైనా కులం లేదా సమాజం నుండి బహిష్కరించడం, వెలివేయడంతోపాటు ఏదైనా హాని కలిగిస్తానని భయపెట్టడం; లేదా

ii) ఎవ్వరైనా అభ్యర్థి లేదా ఓటరుకు ఆయన లేక ఆయనకు ఇష్టమైన ఎవరేని వ్యక్తి దేవుని అయిష్టానికి లేక దేవుని కోపానికి గురి అవుతాడు లేదా బాధ్యుడవుతాడని నమ్మించడానికి ప్రేరేపించడం లేదా ప్రేరేపించడానికి ప్రయత్నించడం, అట్టి వ్యక్తి లేదా ఓటరు ఈ ఖండం అర్థం లోపల ఎన్నికలకు సంబంధించిన హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడంలో జోక్యం చేసుకుంటున్నాడని భావించాలి;

(బి) ఎన్నికలకు సంబంధించిన హక్కులో జోక్యం చేసుకునే ఉద్దేశం లేకుండా ప్రభుత్వ విధాన ప్రకటన లేదా ప్రభుత్వ చర్యకు వాగ్దానం లేదా కేవలం న్యాయపరమైన హక్కును వినియోగించడం, ఈ ఖండం అర్థం లోపల జోక్యం చేసుకున్నట్లుగా భావించకూడదు.

**(3)** అభ్యర్థి లేదా ఆయన ఎన్నికల ఏజెంటు ద్వారా లేదా అభ్యర్థి లేదా ఆయన ఏజెంటు అనుమతితో ఎవరేని ఇతర వ్యక్తి ద్వారా ఎవ్వరైనా వ్యక్తిని ఆయన మతం, వర్గం, కులం, సమాజం లేదా భాష కారణంగా ఓటు వేయమని లేదా ఓటు వేయవద్దని అప్పీలు చేయడం, లేదా ఆ అభ్యర్థి ఎన్నిక అవకాశాలకు సహాయపడేందుకు లేదా ఎవరేని అభ్యర్థి ఎన్నికకు ప్రతికూల ప్రభావాన్ని చూపడానికి మతపరమైన గుర్తులు వినియోగించడం లేదా అప్పీలు చేయడం లేదా జాతీయ జెండా లేదా జాతీయ చిహ్నం వంటి జాతీయ గుర్తులను వినియోగించడం లేదా అప్పీలు చేయడం.

అయితే, ఈ ఖండం ప్రయోజనం కోసం మతపరమైన గుర్తు లేదా జాతీయ గుర్తును అభ్యర్థికి ఈ చట్టం క్రింద కేటాయించలేదని భావించాలి.

**(4)** అభ్యర్థి లేక ఆయన ఎన్నికల ఏజెంటు లేక అభ్యర్థి లేక ఆయన ఏజెంటు అనుమతితో ఎవ్వరైన ఇతర వ్యక్తి, ఆ అభ్యర్థి ఎన్నిక అవకాశాలకు సహాయపడడానికి, లేదా ఎవ్వరైనా అభ్యర్థి ఎన్నికకు ప్రతికూలాభిప్రాయాన్ని చూపడానికి, మతం, వర్గం, కులం, సమాజం లేదా భాష కారణాలపై భారత పౌరులలో వివిధ తరగతుల మధ్య శతృత్వ లేదా ద్వేష భావాలను పెంపొందించడం లేదా పెంపొందించడానికి ప్రయత్నించడం.

(4) (ఏ) ఒక అభ్యర్థి యొక్క ఎన్నిక అవకాశాలను మెరుగుపరచడానికి లేక పక్షపాత వైఖరితో ఎవరేని అభ్యర్థి యొక్క ఎన్నికను దెబ్బ తీసేందుకు అభ్యర్థి యొక్క లేక ఆయన ఎన్నికల ఏజెంటు యొక్క అంగీకారంతో సతి ఆచరణను లేక చేయించుటను, విస్తరించజేయుట లేక పొగడుట.

<u>**వివరణ:-**</u> ఈ క్లాజు ప్రయోజనం నిమిత్తం "సతి" మరియు "పొగడుట" అను పదములకు, 1987 సహగమనం (నివారణ) చట్టంలో వాటికి ఇవ్వబడిన అర్థములనే కలిగి ఉంటాయి.

(5) అభ్యర్థి లేదా ఆయన ఎన్నికల ఏజెంటు లేదా అభ్యర్థి లేదా ఆయన ఏజెంటు అనుమతితో, ఎవ్వరైనా ఇతర వ్యక్తి చేసిన ప్రచురణ లేదా ఆ అభ్యర్థి యొక్క ఎన్నిక అవకాశాల ప్రతికూలాభిప్రాయానికి సంబంధించి తగినట్లుగా వివరణను ఇస్తూ అభ్యర్థి వ్యక్తిగత సత్ప్రవర్తన లేదా ప్రవర్తనకు సంబంధించి లేదా అభ్యర్థి అభ్యర్థిత్వానికి లేదా ఉపసంహారణకు సంబంధించి ఆయన అసత్యమని నమ్మే లేదా వాస్తవం కాదని నమ్మే అసత్యమైన ఏదేని వాస్తవ అంశాల వివరణ.

(6) అభ్యర్థి లేదా ఆయన ఎన్నికల ఏజెంటు లేదా అభ్యర్థి లేదా ఆయన ఏజెంటు అనుమతితో ఎవరేని ఇతర వ్యక్తి ఏదైనా వాహనాన్ని లేదా వెసల్‌ను చెల్లింపుపై గాని లేదా ఇతర విధంగా అద్దెకు తేవడం లేదా సేకరించడం, లేదా పోలింగుస్టేషనుకు లేదా పోలింగుస్టేషను నుండి అభ్యర్థి స్వయంగా ఆయన కుటుంబ సభ్యులు లేదా ఆయన ఏజెంటు కాకుండా ఎవరైనా ఇతర ఓటరును స్వేచ్ఛగా పంపడం కోసం అట్టి వాహనం లేదా వేసల్‌ను వినియోగించడం.

అయితే, ఒక ఓటరు లేదా కొందరు ఓటర్లు ఆయనను లేదా వారిని ఏదేని అట్టి పోలింగుస్టేషనుకు లేదా పోలింగుకు నిర్ణయించిన ప్రదేశానికి వెళ్లడానికి అక్కడ నుండి తీసుకురావడానికి వారి ఉమ్మడి ఖర్చులతో అద్దెకు తీసుకున్న వాహనం లేదా వెసల్ యాంత్రికశక్తితో నడిచేది కానట్లయితే ఈ ఖండం క్రింద అవినీతి చర్యగా భావించకూడదు.

అయితే, ఇంకనూ ఎవ్వరైన ఓటరు అట్టి పోలింగుస్టేషనుకు లేదా పోలింగుకు నిర్ణయించిన ప్రదేశానికి వెళ్లడానికి లేదా రావడానికి ఆయన స్వంతఖర్చుతో ఏదేని ప్రభుత్వ రవాణా వాహనాన్ని లేదా వెసల్‌ను వినియోగించడం ఈ ఖండం క్రింద అవినీతి చర్యగా భావించకూడదు.

<u>**వివరణ:-**</u> ఈ ఖండంలో 'వాహనం' అంటే యాంత్రికశక్తితో లేక ఇతర విధంగా నడిచేదైనా, ఇతర వాహనాలను తీసుకువెళ్లడానికి లేక ఇతర విధంగా వినియోగించేదైనా రోడ్డు రవాణా కార్యం కోసం వినియోగించే యోగ్యత గల వాహనం అని అర్థం.

(6) (ఏ) 230ఏ విభాగానికి విరుద్ధంగా చేసిన వ్యయం లేక అధీకృత ఖర్చులు.

(7) అభ్యర్థి లేదా ఆయన ఎన్నికల ఏజెంటు లేదా అభ్యర్థి లేదా ఆయన ఏజెంటు ద్వారా అనుమతితో ఎవరేని ఇతర వ్యక్తి ద్వారా రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వం, స్థానిక సంస్థ లేదా రాష్ట్ర, లేదా కేంద్ర ప్రభుత్వానికి చెందిన లేదా నియంత్రణ క్రింద వున్న కార్పొరేషను సర్వీసులో వున్న ఎవరేని వ్యక్తి నుండి అభ్యర్థి ఎన్నిక అవకాశాలకు సహాయపడేందుకు ఏదైనా సహాయాన్ని (ఓటు వేయడం కాకుండా) పొందడం లేక సేకరించడం లేక ప్రేరేపించడం లేక పొందడానికి లేక సేకరించడానికి ప్రయత్నించడం.

అయితే, ఎవరేని వ్యక్తి, రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ లేదా స్థానిక సంస్థకు చెందిన సర్వీసులో వున్నట్లయితే, తన విధినిర్వహణలో ఆశయ సాధనతో ఏవేని ఏర్పాట్లు చేసినట్లయితే లేదా ఏవేని సౌకర్యాలు కల్పించినట్లయితే, లేదా ఏదేని చర్య లేదా కార్యకలాపానికి పాల్పడినట్లయితే, ఆ విధంగా లేదా అందుకు సంబంధించి, ఎవరేని అభ్యర్థి లేదా అతని ఏజెంటు లేదా ఎవరేని ఇతర వ్యక్తి, అభ్యర్థి లేదా అతని ఎన్నికల ఏజెంటు సమ్మతితో పని చేసినట్లయితే (అభ్యర్థి ఏదేని కారణంపై కార్యాలయంలో పనిచేసినట్లయితే లేదా ఏదేని ఇతర కారణాల్లపై) అట్టి ఏర్పాట్లు, సౌకర్యాలు లేదా చర్య లేదా కార్యం అభ్యర్థి ఎన్నికల ప్రాజెక్టుల ప్రోత్సాహానికి సహాయంగా వుండగలదని భావించరాదు.

**(8)** అభ్యర్థి లేక ఆయన ఎన్నికల ఏజెంటు లేక ఇతర వ్యక్తి ద్వారా బూత్ ఆక్రమణ-

**వివరణ:-**

**(1)** ఈ విభాగంలో 'ఏజెంటు' అనే మాటలో ఎన్నికల ఏజెంటు, ఒక పోలింగు ఏజెంటు. అభ్యర్థి సమ్మతితో ఎన్నికలకు సంబంధించి ఒక ఏజెంటుగా వ్యవహరించే ఎవరేని వ్యక్తి అనే మాటలు చేరి వుంటాయి.

**(2)** (7) వ ఖండానికి క్లాజుకు సంబంధించి ఒక అభ్యర్థి యొక్క ఎన్నికల ఏజెంటుగా ఒక వ్యక్తి వ్యవహరిస్తున్నట్లయితే అట్టి అభ్యర్థి యొక్క ఎన్నికల అవకాశాల ప్రోత్సాహానికి తోడ్పడుతున్నట్లుగా భావించాలి.

**(3)** (7) వ ఖండానికి (క్లాజుకు) సంబంధించి, ఏదేని ఇతర చట్టంలో ఏమి వున్నప్పటికి, నియామకం, రాజీనామా, సర్వీసు నుండి తొలగింపు, బర్తరఫ్ లేదా ప్రభుత్వ సర్వీసులోని ఒక వ్యక్తి సర్వీసు నుండి తొలగింపుకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ గెజిటు ప్రచురణలో కడపటి రుజువులు ఈ విధంగా వుండాలి:-

(i) అట్టి నియామకం, రాజీనామా, సర్వీసు నుండి తొలగింపు, బర్తరఫ్ లేక సందర్భాన్నిబట్టి సర్వీసు నుండి తీసివేత, మరణం; మరియు

(ii) అట్టి నియామకం, రాజీనామా, సర్వీసు నుండి తొలగింపు, బర్తరఫ్ లేదా సర్వీసు నుండి తీసివేత, సందర్భాన్ని బట్టి, అట్టి ప్రచురణలో తెలియజేసిన తేదీ నుండి అమలులో తీసుకున్నట్లయితే, అట్టి వ్యక్తి సదరు తేదీ నుండి నియామకం అమలులోకి వచ్చినట్లయితే లేదా రాజీనామా విషయంలో, సర్వీసు నుండి తొలగింపు, బర్తరఫ్ లేదా సర్వీసుల నుండి తొలగింపుల విషయంలో, సదరు తేదీ నుండి అట్టి సర్వీసు నిలిచిపోయినట్లుగా భావించాలి.

(4) సబ్-క్లాజు (8) ప్రయోజనముల నిమిత్తం "బూత్ ఆక్రమణ" అను పదములకు సెక్షను-224 లో వాటికి ఇవ్వబడిన అర్థమునే కలిగి ఉండును.

## 212. ఎన్నికలలో వాహనమును న్యాయవిరుద్ధంగా అద్దెకు తీసుకొనినందుకు లేక సమకూర్చుకొనినందుకు పెనాల్టీ:-

ఎన్నికలకు సంబంధించి ఎవరేని వ్యక్తి సెక్షను 211 యొక్క సబ్-సెక్షను (7) లో నిర్దిష్టపరచిన అవినీతి చర్యలకు పాల్పడిన యెడల మూడు నెలల వరకు జైలుశిక్షతో మరియు జరిమానాతో శిక్షింపబడదగిఉండును.

**213. <u>ఎన్నికలకు సంబంధించి వర్గాల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహించడం:-</u>**

ఈ చట్టం క్రింద ఎన్నికలకు సంబంధించి ఎవరేని వ్యక్తి దేశంలోని వివిధ వర్గాల మధ్య మతం, జాతి, కులం, వర్గం లేదా భాష, భావాలు లేదా శత్రుత్వం లేదా ద్వేషానికి పాల్పడటం లేదా ప్రోత్సహిస్తున్నట్లయితే ఆ వ్యక్తి మూడు సంవత్సరాల కారాగార (జైలు) శిక్ష, మూడు వేల రూపాయల వరకు గల జరిమానాతో శిక్షింపబడుతారు.

**214. <u>వోలింగు తేదీకి ముందు బహిరంగ సమావేశాలను నిషేధించుట:-</u>**

**(1)** ఏ వ్యక్తియు,-

(ఎ) ఎన్నికలకు సంబంధించి ఏదేని బహిరంగసభను ఏర్పాటు చేయరాదు, నిర్వహించరాదు, అందు హాజరుకారాదు, పాల్గొనరాదు లేక అందు ఉపన్యసించరాదు; లేక

(బి) సినిమాటోగ్రఫీ, టెలివిజను లేక అటువంటి పరికరాల ద్వారా ప్రదర్శించరాదు; లేక

(సి) మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులకు ఎన్నికలు జరిగే సమయంలో వోలింగు ముగియడానికి నిర్ణయించిన గంటకు 48 గంటల ముందు, గ్రామపంచాయతీల విషయంలో 44 గంటల ముందు, ఏదేని ఎన్నికల సమాచారాన్ని తెలియజేయడానికి ఏదేని వోలింగు ప్రాంతంలో ప్రజలను ఆకట్టుకొనేందుకు ఏదేని సంగీత కచేరి లేక థియేటరులో ప్రదర్శన లేక ఏదేని ఇతర వినోద కార్యక్రమం లేక ఆహ్లాదభరితమైన ప్రదర్శనలను నిర్వహించరాదు లేక ఏర్పాటు చేయరాదు.

**(2)** సబ్-సెక్షను (1) క్రింది నిబంధనలను ఉల్లంఘించువారెవ్వరైనను రెండు సంవత్సరాలపాటు జైలుశిక్ష లేక జరిమానా లేక రెండింటితోను శిక్షింపబడదగి ఉండును.

**(3)** ఈ సెక్షనులో "ఎన్నికల విషయం" అనగా ఎన్నికల ఫలితానికి ఉద్దేశించిన లేక గణించిన లేక ప్రభావితం చేసే ఏదేని విషయం అని అర్థం.

**215. <u>ఎన్నికల సమావేశాలలో అవరోధం:-</u>**

**(1)** ఈ విభాగం వర్తించే బహిరంగ సమావేశాలలో ఎవరేని వ్యక్తి తానుగాని లేదా ఇతరులను ఎందుకోసం ఈ సమావేశం ఏర్పాటు చేశారో ఆ వ్యవహారాన్ని నిరోధించే ఉద్దేశంతో శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించినట్లయితే, ఆయన 6 నెలలపాటు జైలుశిక్ష లేక రెండు వేల రూపాయల వరకు ఉండే జరిమానాతో శిక్షింపబడదగి ఉండును.

(1.ఏ) సబ్-సెక్షను (1) క్రింద శిక్షింపదగిన నేరం సంజ్ఞేయ (కాగ్నిజబుల్) మైనదిగా ఉండును.

**(2)** ఏదేని నియోజకవర్గంలో స్థానిక సంస్థల సభ్యుడు లేదా సభ్యులు లేదా కార్యాలయ సభ్యుల ఎన్నికను నిర్వహించేందుకు చేసిన ప్రకటన నుండి ఆ ఎన్నిక జరిగే తేదీ మధ్య కాలంలో అట్టి నియోజకవర్గంలో నిర్వహించే ఎవ్వరైన రాజకీయ నాయకుని బహిరంగ సభకు ఈ విభాగం వర్తిస్తుంది.

**(3)** ఎవరేని పోలీసు అధికారి (1) వ ఉప విభాగం క్రింద ఏదేని నేరానికి పాల్పడినట్లు ఎవరేని వ్యక్తిని అనుమానిస్తున్నట్లయితే, సమావేశపు అధ్యక్షుని కోరికపై అట్టి వ్యక్తి యొక్క పేరు, చిరునామా కోరినప్పుడు అతడు అందుకు తిరస్కరించినట్లయితే, లేదా పోలీసు అధికారి ఆ వ్యక్తి తన పేరు, చిరునామా తప్పుడుగా తెలియజేసినట్లు అనుమానించినట్లయితే పోలీసు అధికారి ఎలాంటి వారంటు లేకుండా అరెస్టు చేయవచ్చు.

**216. <u>కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటి ముద్రణపై ఆంక్షలు (నిర్బంధనలు) (రెస్ట్రిక్షన్సు):-</u>**

**(1)** ముద్రణదారు, దానికి సంబంధించిన ప్రచురణకర్త పేర్లు, చిరునామాలు లేనట్టి ఏదేని ఎన్నికల కరపత్రాలు లేదా పోస్టరును ఏవ్యక్తి గాని ముద్రించరాదు లేదా ప్రచురించరాదు లేదా ముద్రించవలసిన, ప్రచురింపవలిసిన వాటికి ఆధారం కారాదు.

**(2)** ఏదేని ఎన్నికల కరపత్రాన్ని లేదా పోస్టరును ఎవరేని వ్యక్తి ముద్రించరాదు, లేదా ముద్రింపచేయరాదు,-

ఎ) ప్రచురణకర్త తన గుర్తింపుకు సంబంధించి స్వయంగా సంతకం చేసి సదరు సంతకమును తనను వ్యక్తిగతంగా ఎరిగిన మరో ఇద్దరి ద్వారా అటెస్టేషన్ చేయించిన డిక్లరేషన్, డూప్లికేట్‌లో ముద్రణదారునికి ఇస్తేనే తప్ప;

బి) తగిన సమయంలోపల డాక్యుమెంటును ముద్రించిన తరువాత డాక్యుమెంటు ప్రతితో పాటు డిక్లరేషను యొక్క ప్రతిని ముద్రణదారు ఈ క్రింద తెలిపిన వారికి పంపితే తప్ప-

i) అది రాష్ట్ర రాజధానిలో ముద్రించినట్లయితే, రాష్ట్ర ఎన్నికల కమీషనరుకు; మరియు

ii) ఏదేని ఇతర సందర్భంలో (కేసులో) కరపత్రాలు, పోస్టర్లు ముద్రించబడిన ఆ జిల్లాలోని జిల్లా మెజిస్ట్రేటుకు.

**(3)** ఈ విభాగం (సెక్షను) కార్యం నిమిత్తం:

ఎ) చేతి ద్వారా ప్రతిని తయారు చేసే ఇతర డాక్యుమెంట్లు కాకుండా, డాక్యుమెంట్ల ప్రతులను ముద్రించడానికి చేసే ఏదేని ప్రాసెస్‌ను ముద్రణగా భావించాలి. ముద్రణ అనే పదజాలాన్ని తదనుగుణంగా అన్వయించుకోవాలి; మరియు

బి) ఎన్నికల 'కరపత్రం' లేదా 'పోస్టర్' అనగా ఎన్నికల అభ్యర్థి లేదా అభ్యర్థుల వర్గానికి మేలుచేసే నిమిత్తం లేదా పక్షపాతం చూపే నిమిత్తం పంపిణి చేసిన ఏదేని కరపత్రం లేదా ఇతర డాక్యుమెంటు లేదా ఎన్నికలను పురస్కరించుకొని ఏదేని ప్రదర్శన కార్డు లేదా పోస్టర్లు అని అర్థం. ఎన్నిక సమావేశం కొరకు ప్రకటించే తేదీ, సమయం, ప్రదేశం మరియు ఇతర వివరాలను తెలిపే ఏదేని కరపత్రం, ప్రదర్శన కార్డు లేదా పోస్టర్ లేదా ఎన్నికల ఏజెంట్లకు లేదా పనివారికి సాధారణంగా జారీ చేసిన ఆదేశాలు ఇందులో చేరవు.

**(4)** చట్టంలోని (1) ఉప విభాగం లేదా (2) ఉపవిభాగంలోని ఏవేని నిబంధనలను ఉల్లఘించే ఎవరేని వ్యక్తికి 6 నెలల వరకు కారాగారశిక్ష విధించవచ్చును. లేదా 2000 రూపాయల వరకు జరిమానా విధించవచ్చు లేదా రెండింటిని విధించవచ్చు.

**217. ఓటింగు రహస్యాన్ని పరిరక్షించుట:-**

**(1)** ఓట్లను రికార్డు చేసే లేదా ఓట్లను లెక్కించడానికి సంబంధించి విధి నిర్వహణలో వున్న ప్రతి అధికారి, గుమస్తా, ఏజెంట్లు లేదా ఇతర వ్యక్తి ఓటింగు రహస్యాన్ని పరిరక్షించాలి, మరియు పరిరక్షించడానికి దోహదపడాలి. అట్టి ఓటింగు రహస్యాన్ని ఉల్లఘించడానికి పాల్పడే ఏదేని సమాచారాన్ని ఏ వ్యక్తికి అందించరాదు. (ఏదేని చట్టం ద్వారా లేదా దాని క్రింద అధికారమివ్వబడిన కొన్ని కార్యకలాపాలలో తప్ప)

**(2)** చట్టంలోని (1) ఉపవిభాగపు నిబంధనలను ఉల్లఘించే ఎవరేని వ్యక్తికి 3 నెలల వరకు జైలుశిక్ష లేదా జరిమానా లేదా రెండింటిని విధించవచ్చు.

**218. ఎన్నికలలో అధికారులు మొదలైనవారు అభ్యర్థుల తరుపున వ్యవహరించకూడదు లేదా ఓటింగు తీరును ప్రభావితం చేయరాదు:-**

**(1)** జిల్లా ఎన్నికల అధికారి లేదా రిటర్నింగు అధికారి లేదా సహాయ రిటర్నింగు అధికారి లేదా ప్రిసైడింగు అధికారి లేదా పోలింగు అధికారి లేదా రిటర్నింగు అధికారి నియమించిన అధికారి లేదా గుమస్తా లేదా ఎన్నికలకు సంబంధించి ఏదైనా విధిని నిర్వహించడానికి ప్రిసైడింగు అధికారి ఎన్నికలో ఓటు వేయుట తప్ప అభ్యర్థి ఎన్నికల అవకాశాలకు సహాయపడే ఏవైనా ఇతర చర్యలు చేపట్టరాదు.

పైన పేర్కొన్న అట్టి వ్యక్తి మరియు పోలీసు బలగానికి చెందిన సభ్యుడు,-

ఎ) ఎన్నికలలో ఓటు చేయవలసిందిగా ఏ వ్యక్తిని వత్తిడి చేయరాదు; లేదా

బి) ఎన్నికలలో పోటీ చేయకుండా ఏ వ్యక్తిని నిరుత్సాహ పరచరాదు; లేదా

సి) ఎన్నికలలో ఏ విధంగాను ఏ వ్యక్తి ఓటు వేయటంపై ప్రభావం చూపించరాదు.

(3) (1) ఉపవిభాగం లేదా (2) ఉప విభాగంలోని నిబంధనలను ఉల్లంఘించిన ఎవరేని వ్యక్తికి 6 నెలల పాటు జైలుశిక్ష విధించవచ్చు లేక జరిమానా విధించవచ్చు లేక రెండింటిని విధించవచ్చు.

**219. పోలింగుస్టేషన్ల వద్ద లేదా సమీపంలో ప్రచారం చేయడంపై నిషిద్ధం:-**

**(1)** ఏదైనా పోలింగుస్టేషను వద్ద పోలింగు జరిగే తేదీన లేదా తేదీలలో ఎవ్వరైన వ్యక్తి పోలింగుస్టేషను లోపల లేదా పోలింగుస్టేషనుకు 100 మీటర్ల దూరం లోపల గల ఏదైనా పబ్లిక్ లేదా ప్రయివేటు స్థలాలలో ఈ క్రింది చర్యలను చేపట్టరాదు.

ఎ) ఓట్ల కొరకు ప్రచారం; లేదా

బి) ఎవ్వరైనా ఓటరును ఓటు అడగడం; లేదా

సి) ఏదైనా ప్రత్యేక అభ్యర్థికి ఓటు వేయకుండా ఓటరును వత్తిడి చేయడం; లేదా

డి) ఎన్నికలలో ఓటరు ఓటు వేయకుండా వత్తిడి చేయడం; లేదా

ఇ) ఎన్నికలకు సంబంధించి ఏదైనా నోటీసును లేదా గుర్తులు (అధికార నోటీసులు కాకుండా) ప్రదర్శించడం.

**(2)** సబ్-సెక్షను (1) లోని నిబంధనలను ఉల్లంఘించిన ఏ వ్యక్తికైనను రెండువందల యాభై రూపాయల వరకు జరిమానా విధించవచ్చు.

## 220. పోలింగు కేంద్రం లోపల లేదా సమీపాన క్రమరహిత ప్రవర్తనకు అపరాధ రుసుము (పెనాల్టీ):-

**(1)** ఏ వ్యక్తి ఏదేని పోలింగు కేంద్రంలో పోలింగు జరిగే తేది లేదా తేదీలలో క్రింది వాటిని చేయకూడదు,-

(ఎ) మానవ స్వరాన్ని పెంపొందింపచేయడం లేదా ప్రతిధ్వనింపచేయడం కోసం మెగాఫోను లేదా లౌడ్‌స్పీకరు వంటి ఏవేని పరికరాలను పోలింగు కేంద్రం ప్రవేశం వద్ద లేదా లోపల లేదా దాని సమీపాన ఏదేని ప్రభుత్వ లేదా ప్రయివేటు స్థలాలలో ఉపయోగించడం లేదా నిర్వహించడం;

(బి) పోలింగు విషయమై పోలింగు కేంద్రాన్ని సందర్శించే ఎవరేని వ్యక్తికి చికాకు కలిగించే విధంగా లేదా పోలింగు కేంద్రంలో విధి నిర్వహణలో వున్న అధికార్లు, ఇతర వ్యక్తుల పనితో జోక్యం చేసుకొనే విధంగా పోలింగు కేంద్రం ప్రవేశం వద్ద లేదా లోపల లేదా దాని సమీపాన వున్న ప్రభుత్వ లేదా ప్రయివేటు స్థలాలో అరవడం లేదా క్రమరహితంగా ప్రవర్తించడం.

**(2)** ఉపవిభాగం (1) లోని నిబంధనలను ఉల్లంఘించిన లేదా ఉల్లంఘించడానికి ఉద్దేశపూర్వకంగా సహాయపడిన లేదా ప్రోత్సహించిన వ్యక్తికి మూడు నెలల జైలుశిక్ష లేదా జరిమానా లేదా రెండింటితో శిక్ష విధించాలి.

**(3)** ప్రిసైడింగు అధికారి, ఈ విభాగం క్రింద ఎవరేని వ్యక్తి శిక్షించదగు నేరాన్ని చేస్తున్నట్లు లేదా చేసినట్లు భావించడానికి కారణం వున్నట్లయితే, అతను అట్టి వ్యక్తిని అరెస్టు చేయమని ఎవరేని పోలీసు అధికారిని ఆదేశించవచ్చును. దరిమిలా ఆ పోలీసు అధికారి ఆ వ్యక్తిని అరెస్టు చేయాలి.

**(4)** ఎవరేని పోలీసు అధికారి ఉపవిభాగం (1) లోని నిబంధనల ఉల్లంఘనను అడ్డుకోవడం కోసం సముచితంగా అవసరమైన చర్యలను తీసుకోవచ్చును. బలగాన్ని ఉపయోగించవచ్చును. అట్టి ఉల్లంఘన కోసం ఉపయోగించిన పరికరాలను స్వాధీనపరచుకోవచ్చును.

## 221. పోలింగు కేంద్రం వద్ద దుర్వర్తనకు (అపరాధరుసుం) పెనాల్టీ:-

**(1)** పోలింగు కేంద్రం వద్ద పోలింగు కోసం నిర్ధారించిన సమయంలో తనకుతానుగా దుర్వర్తనకు పాల్పడిన లేదా ప్రిసైడింగు అధికారి యొక్క న్యాయబద్ధమైన ఆదేశాలను పాటించడంలో విఫలుడయిన వ్యక్తిని విధి నిర్వహణలో వున్న పోలీసు అధికారి లేదా ప్రిసైడింగు అధికారి లేదా ఇందు నిమిత్తం అట్టి ప్రిసైడింగు అధికారిచే అధికారమివ్వబడిన ఎవరేని వ్యక్తి పోలింగు కేంద్రం నుండి తొలగించవచ్చును.

**(2)** ఉపవిభాగం (1) ద్వారా లభ్యమైన అధికారాలను పోలింగు కేంద్రంలో ఇతర విధంగా ఓటు వేయడానికి అర్హత కలిగిన ఓటరును ఆ కేంద్రంలో ఓటువేసే అవకాశాన్ని అడ్డుకోవడానికి వినియోగించకూడదు.

**(3)** పోలింగు కేంద్రం నుండి ఆ విధంగా తొలగించబడిన వ్యక్తి ప్రిసైడింగు అధికారి అనుమతి లేకుండా పోలింగు కేంద్రంలోకి తిరిగి ప్రవేశించినట్లయితే ఆయనకు మూడు నెలల జైలుశిక్ష లేదా జరిమానా లేదా రెండింటితో శిక్షించవచ్చును.

**221ఏ. ఓటింగు ప్రక్రియను పాటించనందుకు పెనాల్టీ:-**

బ్యాలెటు పేపరును తీసుకొన్న ఓటరు, ఓటింగు ప్రక్రియను పాటించుటకు తిరస్కరించిన యెడల, ఆయనకు జారీ చేసిన బ్యాలెటు పేపరు వెనుకకు తీసుకొని, దానిని రద్దు (క్యాన్సిలు) చేయవలెను.

**221బీ. పోలింగుస్టేషను లేదా దాని సమీపంలో ఆయుధాలు ధరించి తిరుగరాదు:-**

**(1)** పోలీసు అధికారి, మరియు పోలింగుస్టేషను వద్ద శాంతి భద్రతలు కాపాడేందుకు నియమించబడిన ఎవరేని ఇతర వ్యక్తి కాకుండా మరెవ్వరైనను ఆయుధాలు ధరించి 1959, ఆయుధాల చట్టంలో నిర్వచించిన విధంగా ఎటువంటి ఆయుధాలనుగాని ధరించి పోలింగుస్టేషను లోపల, దాని పరిసరప్రాంతంలో సంచరించరాదు.

**(2)** సబ్-సెక్షను (1) యొక్క నిబంధనలను ఉల్లఘించు ఏ వ్యక్తి అయినను రెండు సంవత్సరాలపాటు జైలుశిక్షతో లేక జరిమానా లేక రెండింటితో శిక్షింపబడుదురు.

**(3)** సబ్-సెక్షను (2) క్రింది నేరం సంజ్ఞేయమైనది (కాగ్నైజబుల్) అవుతుంది.

**222. ఎన్నికల సందర్భంలో అధికారిక బాధ్యతలను ఉల్లంఘించడం:-**

**(1)** ఈ విభాగం (సెక్షను) వర్తించే ఎవరేని వ్యక్తి తన అధికారిక బాధ్యతల నిర్వహణలో సబబైన కారణం లేకుండా ఏదేని పని చేసినందుకు లేక విధి నిర్వహణలో లోపం చేసినందుకు ఆయనను అయిదు వందల రూపాయల వరకు జరిమానాతో శిక్షించాలి.

**(2)** పైన పేర్కొన్న అట్టి చర్య లేదా లోపానికి సంబంధించి పరిహారం కోసం ఆ వ్యక్తిపై దావా లేదా ఇతర న్యాయపరమైన చర్యలను చేపట్టకూడదు.

**(3)** జిల్లా ఎన్నికల అధికార్లు, రిటర్నింగు అధికార్లు, సహాయ రిటర్నింగు అధికార్లు, ప్రిసైడింగు అధికార్లు, పోలింగు అధికారులు నామినేషన్ల స్వీకరణ లేదా అభ్యర్థిత్వాల ఉపసంహరణ కోసం విధులను నిర్వర్తించడానికి లేదా ఎన్నికలో ఓట్ల లెక్కింపు లేదా రికార్డింగు కోసం నియమితుడైన ఎవరేని వ్యక్తులకు ఈ విభాగం వర్తిస్తుంది. 'అధికారిక' బాధ్యత అనే పదాన్ని ఈ విభాగం ఉద్దేశం కొరకు ఆవిధంగా అన్వయించుకోవాలి. ఇందులో ఈ చట్టం క్రింద లేదా ద్వారా కాకుండా ఇతర విధంగా నిర్ధారించిన బాధ్యతలను చేర్చకూడదు.

**223. ఎన్నికల ఏజెంటు, పోలింగు ఏజెంటు లేదా కౌంటింగు ఏజెంటుగా వ్యవహరించిన ప్రభుత్వ అధికారులకు అపరాధ రుసుం(పెనాల్టీ):-**

రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వం లేదా స్థానిక సంస్థ లేదా రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ స్వంత లేదా నియంత్రణలో వున్న కార్పోరేషను సర్వీసులో పనిచేస్తున్న ఎవరేని వ్యక్తి ఏదేని ఎన్నికలో అభ్యర్థిగా లేదా ఎలక్షను ఏజెంటుగా వ్యవహరిస్తే ఆయనను మూడు నెలల జైలుశిక్ష లేదా జరిమానా లేదా రెండింటితో శిక్షించాలి.

**224. బూత్‌ల ఆక్రమణ నేరం అవుతుంది:-**

**(1)** బూత్‌ల ఆక్రమణ నేరానికి పాల్పడినవారు ఒక సంవత్సరానికి తగ్గకుండాను మూడు సంవత్సరాల వరకు ఉండే జైలుశిక్షతోను మరియు జరిమానాతోను శిక్షింపబడుదురు. ప్రభుత్వ సర్వీసులోని వ్యక్తి ఇట్టి నేరానికి పాల్పడినట్లయితే మూడు సంవత్సరాలకు తగ్గకుండాను అయిదు సంవత్సరాలకు మించకుండాను ఉండే జైలుశిక్షతో మరియు జరిమానాతో శిక్షింపబడుదురు.

**వివరణ:-** ఈ సబ్-సెక్షను (విభాగం) మరియు 232ఏ సెక్షను కార్యాలకోసం భూత్‌ను స్వాధీనం చేసుకోవడం అనే పదజాలంలో, ఇతర విషయాలతోపాటుగా, ఈ దిగువ పేర్కొన్న అన్నీ లేదా ఏవేని కొన్ని కార్యకలాపాలు చేరి వుంటాయి, అవేవనగా-

(ఎ) ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులు పోలింగ్ కేంద్రాన్ని స్వాధీనం చేసుకొని, పోలింగ్ అధికారులను లొంగదీసుకొని బ్యాలెటు పత్రాలను లేదా ఓటింగ్ మెషిన్లను స్వాధీనం చేసుకోవడం, ఎన్నికలను క్రమబద్ధంగా నిర్వహించేందుకు భంగం కలిగే విధంగా ఏవేని ఇతర చర్యలకు పాల్పడడం;

(బి) ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులు పోలింగ్ కేంద్రాన్ని స్వాధీనం చేసుకుని, తన లేదా తమ మద్దతుదారులను మాత్రమే తమ ఓటుహక్కును వినియోగించుకొనేందుకు అనుమతిస్తూ, ఇతరులను ఓటు వేయనీయకుండా అడ్డుకోవడం;

(సి) ఎవరేని ఓటరును బెదిరించి, ఓటువేసేందుకు పోలింగ్ కేంద్రానికి వెళ్లనీయకుండా అడ్డుకోవడం;

(డి) ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులు ఓట్ల లెక్కింపు ప్రదేశాన్ని స్వాధీనం చేసుకొని పోలింగు అధికారులను లొంగదీసుకొని, బ్యాలెటు పత్రాలను స్వాధీనం చేసుకోవడం, ఓట్ల లెక్కింపు క్రమబద్ధంగా నిర్వహించేందుకు భంగం కలిగించే విధంగా ఏవేని ఇతర చర్యలకు పాల్పడటం;

(ఇ) ప్రభుత్వ సర్వీసులోని ఎవరేని వ్యక్తి పైన పేర్కొన్న అన్నీ లేదా ఏవేని కొన్ని కార్యకలాపాలకు పాల్పడటం ద్వారా అభ్యర్థి ఎన్నిక అవకాశాలకు దోహదపడే విధంగా ఏదేని అట్టి కార్యకలాపం విషయంలో సహాయం చేయడం లేదా నిర్లక్ష్యం వహించడం.

**(2)** సబ్-సక్షను (1) క్రింద శిక్షింపదగిన నేరం సంజ్ఞేయమైనది (కాగ్నైజబుల్) అవుతుంది.

**225. బ్యాలెట్ పత్రాలు లేదా బ్యాలెట్ పెట్టెలను పోలింగ్‌స్టేషన్లనుండి తొలగించడాన్ని నేరంగా పరిగణించడం:-**

**(1)** ఏదేని ఎన్నికలో, పోలింగ్ కేంద్రం నుండి వెలుపలికి బ్యాలెట్ పత్రాన్ని లేదా బ్యాలెట్ పెట్టెను మోసపూరితంగా తీసుకువెళ్లే లేదా తీసుకవెళ్లేందుకు ప్రయత్నించే ఎవరేని వ్యక్తి లేదా ఏదేని అట్టి చర్యలకు బుద్ధిపూర్వకంగా సహాయపడే లేదా ప్రోత్సహించే ఎవరేని వ్యక్తి అయిదు సంవత్సరాల వరకు వుండదగు ఖైదుతోను, అయిదువేల రూపాయల వరకు వుండదగు జరిమానాతోను శిక్షార్హుడుగా వుండును.

**(2)** ఎవరేని వ్యక్తి సబ్-సెక్షను (1) క్రింద శిక్షింపదగు ఏదైన నేరం చేస్తున్నారని లేదా నేరానికి పాల్పడతారని విశ్వసించేందుకు పోలింగ్ కేంద్రంలోని ప్రిసైడింగ్ అధికారి ఏదయినా కారణాన్ని కలిగివున్నట్లయితే, అట్టి వ్యక్తి

పోలింగ్ కేంద్రాన్ని వదలివెళ్లేలోగా, అట్టి అధికారి సదరు వ్యక్తిని అరెస్టు చేయవచ్చును లేదా అట్టి వ్యక్తిని అరెస్టు చేయవలసిందిగా పోలీసు అధికారిని ఆదేశించవచ్చును. అంతేకాకుండా, పోలీసు అధికారి చేత అట్టి వ్యక్తిని సోదా చేయించవచ్చును. అయితే, మహిళను సోదా చేయాల్సి వుంటే, సభ్యతను పరిగణలోనికి తీసుకొంటూ ఆ పనిని మరొక మహిళ చేత చేయించాలి.

**(3)** అరెస్టు అయిన వ్యక్తిని సోదా చేసినప్పుడు ఆయన వద్ద ఏదయినా బ్యాలెటు పత్రం వున్నట్లు కనుగొన్నట్లయితే, ప్రిసైడింగ్ అధికారి అట్టి పత్రాన్ని పోలీసు అధికారి వద్దభద్రంగా వుంచాలి. లేదా పోలీసు అధికారి సోదా చేసినప్పుడు, అట్టి అధికారి దానిని భద్రంగా వుంచాలి.

**225 ఏ. <u>పోలింగు రోజున సారాయిని అమ్ముట లేక పంపిణీ చేయుట వంటి వాటిని చేయరాదు:-</u>**

**(1)** మండలపరిషత్తులు జిల్లాపరిషత్తుల విషయంలో పోలింగు ముగియడానికి 48 గంటలముందు, గ్రామపంచాయతీల విషయంలో పోలింగు ముగియడానికి 44 గంటల ముందు మరియు కొంటింగు రోజునను స్పిరిటు సంబంధమైన, పులియబెట్టిన లేక మత్తు కలిగించు సారాయి లేక ఇతర మత్తుపానీయాలను హోటలు, భోజనవసతి గృహాలు, టావెరిన్లు, దుకాణాలు లేక ఏదేని ఇతర పబ్లికు లేక ప్రయివేటు స్థలాలలో విక్రయించరాదు, అందజేయరాదు లేక పంపిణీ చేయరాదు.

**(2)** సబ్-సెక్షను (1) యొక్క నిబంధనలను ఉల్లఘించు ఎవరేని వ్యక్తి, 6 నెలలపాటు జైలుశిక్షతో లేక రెండు వేల రూపాయల వరకు ఉండగల జరిమానాతో లేక రెండింటితో శిక్షింపబడదగి ఉండును.

**(3)** ~~ఈ~~ సెక్షను క్రింద నేరస్థాపన చేయబడిన వ్యక్తి కలిగి ఉన్న స్పిరిటు సంబంధమైన, పులియబెట్టిన లేక మత్తు కలిగించు సారాయి లేక ఇతర మత్తు పానీయాలను స్వాధీనం చేసుకొని, విహితపరచిన రీతిలో వాటిని పరిష్కరించవలెను.

**225 బీ. <u>అత్యవసర పరిస్థితులలో పోలింగును వాయిదా వేయుట:-</u>**

**(1)** ఏదేని పోలింగుస్టేషను లేక అట్టి స్థలంలో ప్రకృతి వైపరిత్యాలు లేక ఏదేని తగిన కారణం వల్ల దొమ్మి, బహిరంగంగా జరిగిన హింస మూలంగా పోలింగు ప్రక్రియకు అడ్డంకులు లేక అవరోధం ఏర్పడి పోలింగు జరపడానికి వీలుకాని సందర్భంలో ప్రిసైడింగు అధికారి పోలింగును తరువాత ప్రకటించబడు మరో తేదీకి వాయిదా వేసి ఆ విషయాన్ని సంబంధిత రిటర్నింగు అధికారికి వెంటనే తెలియజేయవలెను.

**(2)** సబ్-సెక్షను (1) క్రింద పోలింగు వాయిదా వేయబడినపుడు రిటర్నింగు అధికారి పరిస్థితులను జిల్లా ఎన్నికల ప్రాధికారికి, రాష్ట్ర ఎన్నికల కమీషనుకు సాధ్యమైనంత త్వరగా తెలియజేయవలెను. కమీషను పూర్వామోదంతో రీపోలింగు తేదీని నిర్ణయించి పోలింగు జరిగే సమయాలను తెలియజేయవలెను. వాయిదాపడిన పోలింగు పూర్తి అయ్యేంతవరకు ఓట్ల లెక్కింపును చేపట్టరాదు.

**(3)** పైన తెలియజేసిన ప్రతి సందర్భంలోను, కమీషను ఆదేశించునట్టి రీతిలో రిటర్నింగు అధికారి సబ్-సెక్షను (2) క్రింది రీపోలింగు తేదీని, సమయాన్ని (గంటలను) నోటిఫై చేయవలెను.

**225 సీ. <u>బ్యాలెటు పెట్టెలను ధ్వంసం చేసినందుకు తాజాగా పోలింగును నిర్వహించుట:-</u>**

**(1)** ఏదేని ఎన్నికలో,-

(ఎ) పోలింగుస్టేషనులో ఉపయోగించిన ఏదేని బ్యాలెటు పెట్టెను ప్రిసైడింగు అధికారి లేక రిటర్నింగు అధికారి కస్టడీ నుండి అన్యాయంగా తీసుకొనిపోబడినపుడు లేక పోలింగు ఫలితాన్ని తెలియజేయ వీలులేనంతగా ప్రమాదవశాత్తు లేక ఉద్దేశపూర్వకంగా నాశనం చేసిన లేక నష్టపరచిన లేక పాడుచేసిన లేక విహీనపరచిన యెడల; లేక

(బి) ఎన్నికల ప్రక్రియలో ఏదేని తప్పిదం లేక అక్రమం వల్ల పోలింగు నిష్ఫలమైనపుడు రిటర్నింగు అధికారి ఆ విషయాన్ని కమీషనుకు వెంటనే రిపోర్టు చేయవలెను.

**(2)** ఆ మీదట, రాష్ట్ర ఎన్నికల కమీషను అన్ని వాస్తవ పరిస్థితులను లెక్కలోనికి తీసుకొనిన తరువాత,-

(ఎ) ఆ పోలింగుస్టేషనులో జరిగిన పోలింగు చెల్లుబాటు కాదని తాజాగా పోలింగు జరిపే తేదీని, సమయాన్ని నియమించవలెను. అది ఉచితమని భావించునట్టి రీతిలో తాజా పోలింగు రోజును సమయాన్ని నోటిఫై చేయవలెను; లేక

(బి) ఒక పోలింగుస్టేషనులో జరిగే తాజా పోలింగు వల్ల, పోలింగు ఫలితాలపై పెద్దగా ప్రభావం ఉండబోదని లేక ఓటింగు ప్రక్రియలో తప్పిదం లేక అక్రమం వల్ల పెద్దగా నష్టం వాటిల్లబోదని భావించినట్లయితే తదుపరి పోలింగు ప్రక్రియను సక్రమంగా నిర్వర్తించి ఎన్నికను పూర్తిచేయడానికి రిటర్నింగుఅధికారికి అవసరమైన ఆదేశాలను జారీ చేయవలెను.

**(3)** ఈ చట్టపు నిబంధనలు మరియు అందు చేయబడిన ఏవేని నియమాలు లేక ఉత్తరువులు అసలు పోలింగుకు వర్తించునట్లుగానే తాజా పోలింగుకు కూడా వర్తించవలెను.

**225 డీ. <u>కౌంటింగు సమయంలో బ్యాలెటు పేపర్ల ధ్వంసం, నష్టపరచడం వంటి చర్యలు:-</u>**

**(1)** కౌంటింగు పూర్తి అవడానికి ముందు ఎప్పుడైనను, పోలింగుస్టేషనులో ఉపయోగించిన ఏవేని బ్యాలెటు పేపర్లు రిటర్నింగు అధికారి కస్టడీ నుండి అన్యాయంగా తీసుకొనిపోబడినపుడు లేక పోలింగు ఫలితాన్ని తెలియజేయవీలులేనంతగా ప్రమాదవశాత్తు లేక ఉద్దేశపూర్వకంగా నాశనం చేసిన లేక నష్టపరచిన లేక పాడు చేసిన లేక విహీనపరచిన యెడల రిటర్నింగు అధికారి ఆ విషయాన్ని కమీషనుకు వెంటనే రిపోర్టు చేయవలెను.

**(2)** తదుపరి, రాష్ట్ర ఎన్నికల కమీషను అన్ని వాస్తవ పరిస్థితులను లెక్కలోనికి తీసుకొనిన తరువాత,-

(ఎ) ఓట్ల లెక్కింపును నిలిపివేయవలసిందని ఆదేశించవలెను. ఆ పోలింగు స్టేషనులో జరిగిన పోలింగు చెల్లుబాటు కాదని, అందు తాజా పోలింగు తేదీని, సమయాన్ని తెలియజేయగలమని ప్రకటించవచ్చును. తాము ఉచితమని భావించునట్టి తేదీని, సమయాన్ని నోటిఫై చేయవలెను; లేక

(బి) ఒక పోలింగుస్టేషనులో జరిగే తాజా పోలింగు వల్ల, పోలింగు ఫలితాలపై పెద్దగా ప్రభావం ఉండబోదని అది భావించినట్లయితే, కౌంటింగును కొనసాగించి, పూర్తి చేయడానికి తాము ఉచితమని భావించునట్టి ఆదేశాలు జారీ చేయవచ్చును.

**(3)** ఈ చట్టపు నిబంధనలు మరియు అందుచేయబడిన ఏవేని నియమములు లేక ఉత్తరువులు అసలు పోలింగుకు వర్తించునట్లుగానే తాజా పోలింగుకు కూడా వర్తించవలెను.

**226. ఎన్నికలో మరొక వ్యక్తిగా వ్యవహరించడం:-**

ఎన్నికలో ఎవరయినా ఒక వ్యక్తి, జీవించివున్న లేదా మరణించిన మరొక వ్యక్తి పేరుతో లేదా బూటకపు పేరిట బ్యాలెటు పత్రానికి ధరఖాస్తు చేసినట్లయితే లేదా ఓటు వేసినట్లయితే లేదా ఎవరేని వ్యక్తి అట్టి ఎన్నికలో ఒకసారి ఓటువేసి మరల అదే ఎన్నికలో తన సొంత పేరు మీద బ్యాలెటు పత్రానికి ధరఖాస్తు చేసినట్లయితే, ఏదయినా అట్టి మార్గంలో ఓటు వేయించడానికి ఎవరయినా వ్యక్తి మరొకరిని ప్రోత్సహించినప్పుడు లేదా ప్రోత్సహించడానికి ప్రయత్నించినప్పుడు అట్టి వ్యక్తి, అయిదు సంవత్సరాలవరకు వుండదగు ఖైదుతోను, అయిదు వేల రూపాయల వరకు వుండదగు జరిమానాతోను శిక్షార్హుడుగా వుండాలి.

**227. ఇతర నేరాలు, వాటి క్రింద జరిమానాలు:-**

**(1)** ఎవరయినా వ్యక్తి ఏదయినా ఎన్నికలో ~~ఈ~~ క్రిందివిధంగా చేసినట్లయితే, ఎన్నికలనేరానికిగాను శిక్షకు అర్హులు కావాలి:-

(ఎ) ఏదయినా నామినేషన్ పత్రాన్ని మోసంతో విరూపం చేయడం లేదా మోసంతో విధ్వంసం చేయడం; లేదా

(బి) రిటర్నింగ్ అధికారి లేదా ఆయన అనుమతి క్రింద అంటించిన ఏదేని జాబితా నోటీసు లేదా ఇతర దస్తావేజులను మోసంతో విరూపం చేయడం లేదా విధ్వంసం చేయడం లేదా తొలగించడం; లేదా

(సి) ఏదయినా బ్యాలెట్ పత్రాన్ని లేదా అధికారిక గుర్తును లేదా ఏదయినా బ్యాలెట్ పత్రం లేదా ఏదయినా ప్రకటనకు సంబంధించిన గుర్తింపును లేదా పోస్టల్ బ్యాలెటు ఓటువేయడానికి సంబంధించి ఉపయోగించిన అధికారిక ఎన్వలప్‌ను వంచనతో విరూపం చేయడం; లేదా వంచనతో విధ్వంసం చేయడం; లేదా

(డి) తగు అనుమతి ఏదీ లేకుండా ఎవరేని వ్యక్తికి ఏదేని బ్యాలెటు పత్రాన్ని సరఫరా చేయడం లేదా ఎవరేని వ్యక్తి నుండి ఏదేని బ్యాలెటు పత్రాన్ని తీసుకోవడం లేదా ఏదేని బ్యాలెటు పత్రాన్ని కలిగివుండడం; లేదా

(ఇ) బ్యాలెటు పెట్టెలో వేయడానికి చట్టబద్ధంగా అనుమతించినట్టి బ్యాలెటు పత్రం కాకుండా దేనినయినా ఏదేని బ్యాలెటు పెట్టెలో మోసపూరితంగా వేయడం; లేదా

(ఎఫ్) ఎన్నిక ప్రయోజనాలకు ఆ సమయంలో ఉపయోగిస్తున్నట్టి ఏదేని బ్యాలెటు పెట్టెను లేదా బ్యాలెటు పత్రాలను తగిన అనుమతి లేకుండా విధ్వంసం చేయడం, తీసుకోవడం, తెరవడం లేదా ఇతర విధంగా ప్రమేయం కలిగించుకోవడం; లేదా

(జి) సందర్భాన్ని బట్టి, మోసపూరితంగా లేదా తగిన అనుమతి లేకుండా పైన పేర్కొన్నట్టి ఏవేని చర్యలకు పాల్పడేందుకు ప్రయత్నించడం లేదా బుద్ధిపూర్వకంగా సహాయం చేయడం లేదా ఏవేని అట్టి చర్యలకు పాల్పడేందుకు ప్రోత్సహించడం.

**(2)** ఈ విభాగం (సెక్షను) క్రింద ఎన్నికల నేరానికి పాల్పడిన ఎవరేని వ్యక్తి:

(ఎ) తాను పోలింగ్ కేంద్రంలోని రిటర్నింగు అధికారి లేదా సహాయ రిటర్నింగ్ అధికారి లేదా ప్రిసైడింగు అధికారి లేదా ఎన్నికకు సంబంధించి అధికారిక విధి నిర్వహణపై నియమితులయిన ఎవరేని ఇతర అధికారి లేదా గుమాస్తా అయినట్లయితే, రెండు సంవత్సరాలవరకు వుండదగు ఖైదుతోను లేదా జరిమానాతోను లేదా రెండింటితోను అట్టి వ్యక్తి శిక్షార్హులయివుండాలి;

(బి) ఎవరేని ఇతర వ్యక్తి అయినట్లయితే, ఆరు మాసాల వరకు వుండదగు ఖైదు లేదా జరిమానా; లేదా రెండింటితో అట్టి వ్యక్తి శిక్షార్హుడుగా వుండాలి.

**(3)** ఈ విభాగం (సెక్షను) కార్యాలకోసం, ఎవరయినా వ్యక్తి ఎన్నికల విధి నిర్వహణలో వున్నట్లయితే ఆ వ్యక్తిని అధికారిక విధి నిర్వహణపై వున్నట్లుగా భావించాలి. ఈ కర్తవ్యాలలో ఓట్ల లెక్కింపు, అట్టి ఎన్నికకు సంబంధించి ఉపయోగించిన బ్యాలెటు పత్రాలకు, ఇతర దస్తావేజులకు ఎన్నిక తరువాత బాధ్యతవహించడం చేరి వుంటాయి. అయితే, "అధికారిక కర్తవ్యం" అనే పదజాలంలో ఈ చట్టం ద్వారా లేక క్రింద కాకుండా ఇతర విధంగా అప్పగించిన ఏదేని కర్తవ్యం చేరిఉండకూడదు.

**228. <u>ఈ చట్టంలో వీలు కల్పించినవి కాకుండా ఇతర నేరాలకు జరిమానా (పెనాల్టీలు):-</u>**

ఈ చట్టంలో పొందుపరచినట్లు కాకుండా ఇతరత్రా, ఈ చట్టంలోని ఏవేని నిబంధనలకు లేదా ఏదేని నియమానికి, ప్రకటనకు లేదా దాని క్రింద చేసిన, జారీచేసిన లేదా ఆమోదించిన ఉత్తర్వులకు విరుద్ధంగా ఎవరయినా ఏదేని చర్యకు పాల్పడినట్లయితే, నేర నిర్ణయం జరిగిన తరువాత, ఆ వ్యక్తి, రెండు సంవత్సరాల వరకు వుండదగు ఖైదుశిక్షతోను, రెండు వేల రూపాయల మేరకు ఉండదగు జరిమానాతోను శిక్షించదగివుండాలి.

**229. <u>కంపెనీలు నేరాలకు పాల్పడడం:-</u>**

**(1)** ఏదయినా కంపెనీ ఈ చట్టం క్రింద నేరానికి పాల్పడినట్లయితే, నేరం జరిగిన సమయంలో, కంపెనీతో పాటుగా కంపెనీ వ్యవహారాలను నిర్వహించేందుకు ఇన్‌చార్జీగా వున్న, బాధ్యులుగావున్న ప్రతి వ్యక్తి నేరం చేసినట్లుగా భావించాలి. సదరు వ్యక్తులు ఆ ప్రకారంగా శిక్షకు అర్హులుగా వుండాలి.

అయితే, నేరం తన పరిజ్ఞానం లేకుండా జరిగిందని లేదా అట్టినేరం జరుగకుండా నిరోధించడానికి తాను అన్ని విధాల తగు శ్రద్ధ తీసుకొన్నట్లు సదరు వ్యక్తి రుజువు చేసినట్లయితే, అట్టి వ్యక్తిని శిక్షార్హునిగా చేయడానికి ఈ విభాగంలోనిదేదీ వర్తించదు.

**(2)** (1)వ విభాగంలో (సెక్షనులో) ఏమి ఉన్నప్పటికి దానితో సంబంధం లేకుండా, ఈ చట్టం క్రింద ఏదయినా నేరాన్ని కంపెనీ చేసి, సదరు నేరం కంపెనీలోని ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేదా ఇతర అధికారి సమ్మతితో లేదా రహస్య సమ్మతితో జరిగినట్లు రుజువయి, ఏదేని వారి నిర్లక్ష్యం కారణంగా ఆ నేరాన్ని వారికి ఆపాదించినట్లయితే, అట్టి డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేదా ఇతర అధికారి ఆ నేరం చేసినట్లు భావించాలి. తదనుసారంగా వారు శిక్షార్హులుగా వుండాలి.

**వివరణ:-** ఈ విభాగం (సెక్షను) కార్యం కోసం,-

ఎ. "కంపెనీ" అంటే ఏదేని సంఘటిత సంస్థ అని అర్థం. ఈ మాటలో సంస్థ లేదా ఇతర అసోషియేషను లేదా వ్యక్తులు చేరి వుండాలి; మరియు

బి. సంస్థకు సంబంధించిన "డైరెక్టరు" అంటే సంస్థలో భాగస్వామి అని అర్థం.

## అనుబంధం-XV

### స్థానిక సంస్థల ఎన్నికలకు ఆదర్శ ప్రవర్తన నియమావళి
### (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్)

భారత రాజ్యాంగంలోని 243 కె మరియు 243 జెడ్ ఎ అధికరణాలు, ఇందుకు సంబంధించి సాధికారతను కల్పించిన ఇతర అధికారాల క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు, నగర పంచాయతీలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్లకు స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా, శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా చూడటానికి వీలుగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ క్రింది ప్రవర్తన నియమావళిని జారీ చేస్తున్నది.

<u>ప్రవర్తన నియమావళి</u>

1. (ఎ) ఈ నియమావళిని స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రవర్తనా నియమావళిగా పేర్కొనాలి;
   (బి) దీనిని రాజకీయపార్టీలు, పోటీచేస్తున్న అభ్యర్థులు, మంత్రులు, రాష్ట్రప్రభుత్వం, స్థానిక సంస్థల ఉద్యోగులు, స్థానిక సంస్థల ఎన్నికలతో సంబంధం కలిగివున్న ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపు చేయాలి.

2. ఈ నియమావళి ఎన్నికల ప్రకటన జారీ అయిన తేదీ నుండి అమలులోకి వస్తుంది.

3. ఈ నియమావళిలో ఉపయోగించిన మాటలు, పదజాలాలకు 1994, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం, 1965 ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీ చట్టం, 1955 గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టం మరియు వాటి క్రింద రూపొందించిన నియమావళి క్రింద వాటికి సూచించిన అదే అర్థాన్ని కలిగి ఉంటుంది.

*3 (ఎ) గ్రామీణ స్థానిక సంస్థలకు గానీ పట్టణ స్థానిక సంస్థలకు గాని సాధారణ ఎన్నికల ప్రకటన జారీ చేయబడినప్పుడు,ఆదర్శ ప్రవర్తన నియమావళిని రాష్ట్రం మొత్తానికి వర్తిస్తుంది.

*3 (బి) గ్రామీణ స్థానిక సంస్థలకు గానీ పట్టణ స్థానిక సంస్థలకు గాని రాష్ట్రం మొత్తం జరుగు సాధారణ ఎన్నికలు కాకుండా పరిమిత స్థాయిలో గాని యాదృచ్ఛిక (కాజువల్) ఎన్నికలు ఆదర్శ ప్రవర్తన నియమావళిని గాని ప్రకటింపబడినపుడు ఆదర్శ ప్రవర్తన నియమావళిని అమలులో ఉండు ప్రాంత వివరాలు ఈ క్రింద విధంగా ఉంటాయి.

<u>**జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుని ఎన్నిక ప్రకటింపబడినపుడు:-**</u> అట్టి ఎన్నిక జరుగు ప్రాంతము ఏ రెవెన్యూ డివిజను పరిధిలోకి వచ్చునో అట్టి రెవెన్యూ డివిజన్ పరిధి యొక్క మొత్తం ప్రాంతం.

**పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుని ఎన్నిక ప్రకటింపబడినపుడు:-** అట్టి ఎన్నిక_ జరుగు ప్రాంతము ఏ మండల పరిషత్ పరిధిలోకి వచ్చునో అట్టి మండల పరిషత్ యొక్క మొత్తం ప్రాంతం.

**గ్రామ పంచాయతి సర్పంచ్ లేదా గ్రామ పంచాయతీ వార్డు సభ్యుని ఎన్నిక లేదా రెండు ఎన్నికలు ప్రకటింపబడినప్పుడు:-** అట్టి ఎన్నిక/ఎన్నికలు జరుగు గ్రామ పంచాయతీ ప్రాంతం మొత్తం.

**పురపాలక సంఘము లేదా నగర్ పంచాయతీ సంఘము సభ్యుని ఎన్నిక ప్రకటింపబడినపుడు:-** అట్టి ఎన్నిక జరుగు పురపాలక సంఘము లేదా నగర్ పంచాయతీ సంఘము యొక్క ప్రాంతం మొత్తం.

**నగర పాలక సంఘము సభ్యుని ఎన్నిక**:- అట్టి ఎన్నిక జరుగు నగర పాలక సంఘం యొక్క ప్రాంతం మొత్తం.

*(3 (ఎ) అండ్ 3 (బి) లు సవరణ ప్రకటన నెం. 2540/రా.ఎ.సం.బి1/2006 తేది.13-11-2006 ద్వారం చేర్చబడినవి)

## I. సాధారణ ప్రవర్తనకు సంబందించి:-

1. ప్రస్తుతంవున్న విభేదాలను పెంచే లేదా పరస్పర ద్వేషాలనుకలుగజేసే లేదా విభిన్న కులాలు, వర్గాలు, మతాలు లేదా భాషల మధ్య ఉద్రిక్తతకు దారితీసే ఎట్టి కార్యకలాపానికి పార్టీగాని లేదా అభ్యర్థిగాని పాల్పడకూడదు.
2. ఓట్లను పొందడానికి మతం, వర్గం లేదా కులం భావాలతో అభ్యర్థించకూడదు.
3. దేవాలయాలు, మసీదులు, చర్చీ మొదలగునటువంటి ఆరాధన ప్రదేశాలను ఎన్నికల ప్రచారానికి వేదికగా ఉపయోగించకూడదు.
4. అభ్యర్థుల వ్యక్తిగత జీవితానికి సంబంధించి అతని ప్రజా జీవితంతో సంబంధంలేని ఏదేని అంశంపై విమర్శను చేయరాదు. పరిశీలించలేని వాస్తవాలు లేదా సంఘటనలపై ఆధారపడే ఏవేని ఆరోపణలను చేయకూడదు.

5. ఒక రాజకీయ పార్టీని విమర్శించేటపుడు, దాని విధానాలు, కార్యక్రమాలు, గత రికార్డు, పనులకు పరిమితం చేయాలి. పరిశీలించలేని ఆరోపణల ఆధారంగా విమర్శలను చేయకూడదు.

6. వ్యక్తుల గృహాల ముందు, వారి అభిప్రాయం లేదా కార్యకలాపానికి నిరసనను తెలియజేస్తూ ప్రదర్శన లేదా పి కెటింగులను ఏర్పాటు చేసే కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితులలోను పాల్పడకూడదు.

7. జెండా కొయ్యలను అమర్చడానికి, నోటీసులు, పోస్టర్లు లేదా నినాదాలు మున్నగు వాటిని అంటించడానికి ఏదేని ప్రయివేటు ఆస్తిని / ప్రభుత్వ ఆస్తిని వాడుకోవడానికి లేదా బ్యానర్లను వేలాడదీయడానికి సంబంధిత ఆస్తి యజమాని / సమర్థ అధికారి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఏ పార్టీ లేదా అభ్యర్థి తమ అనుచరులను అనుమతించరాదు. అంతేకాకుండా, అట్టి వ్రాతపూర్వక అనుమతి ప్రతిని వెంటనే ఎన్నికల అధికారి / జిల్లా ఎన్నికల అధికారికి పంపాలి.

8. మరో అభ్యర్థి లేదా రాజకీయపార్టీ అమర్చిన జెండాను లేదా అంటించిన పోస్టరును ఏ అభ్యర్థి లేదా అతని కార్యకర్తలు తొలగించరాదు లేదా చెరిపివేయరాదు.

9. ఎన్నికల చట్టం క్రింద అవినీతి పద్ధతులు, నేరాలుగా వున్న అన్ని కార్యకలాపాలను అన్ని పార్టీలు, అందరు అభ్యర్థులు తప్పనిసరిగా నివారించాలి; అవేవంటే,-

   i. మతం, కులం లేదా వర్గం ప్రాతిపదికన ఓట్లను వేయమని లేదా ఓట్లను వేయవద్దని అభ్యర్థించడం; మరియు ఓట్లను అభ్యర్థించడానికి ఏదేని మతపరమైన గుర్తును ఉపయోగించడం;

   ii. ముద్రాపకుడు, పబ్లిషరు పేరు, చిరునామాను పేర్కొనకుండా ఏదేని పోస్టరు, పాంప్లెటు, లీఫ్‌లెట్, సర్క్యులరు, ప్రకటనను ముద్రించడం లేదా ప్రచురించడం;

   iii. అభ్యర్థియొక్క వ్యక్తిగత ప్రవర్తన లేదా నడవడికకు సంబంధించి అతని లేదా ఆమె ఎన్నిక అవకాశాలపై తీవ్రంగా ప్రభావం చూపాలనే ఉద్దేశంతో, అసత్యమయిన లేదా నిజమని నమ్మలేని ప్రకటనను లేదా వార్తా అంశాన్ని ప్రచురించడం;

   iv. మరో రాజకీయ పార్టీ లేదా అభ్యర్థిచే ఏర్పాటు చేయబడిన ఏదేని ఎన్నికల సమావేశాన్ని ఆటంకపరచడం లేదా భంగపరచడం;

   v. ఈ క్రింది గడువు కాలంలో ఊరేగింపులను లేదా సమావేశాలను జరపడం:-

      ఎ. మున్సిపల్ కార్పోరేషన్లు మున్సిపాలిటీలు, నగరపంచాయతీ ఎన్నికల విషయంలో, పోలింగు ముగియు సమయానికి (48) నలభై ఎనిమిది గంటల ముందు నుండి;

      బి. జిల్లా పరిషత్తులు మరియు మండల పరిషత్తుల ఎన్నికల విషయంలో, పోలింగు ముగియు సమయానికి (48) నలభై ఎనిమిది గంటల ముందు నుండి;

సి. గ్రామ పంచాయతీల ఎన్నికల విషయంలో పోలింగు ముగియు సమయానికి (44) నలభై నాలుగు గంటల ముందు నుండి;

vi. ఓటర్లకు ఏ రూపంలోనైనా లంచం లేదా రివార్డును ఇవ్వజూపడం;

vii. పోలింగు కేంద్రానికి వంద మీటర్ల లోపల ఓట్లకోసం ప్రచారం చేయడం, అర్థించడం;

viii. పోలింగు కేంద్రానికి లేదా పోలింగు కేంద్రం నుండి ఓటర్లకు వాహనాలను రవాణా సాధనాలను ఉపయోగించడం;

ix. పోలింగు కేంద్రంలోపల లేదా దాని వద్ద అదుపుతప్పి ప్రవర్తించడం లేదా పోలింగు అధికారి తన విధులను నిర్వర్తించడాన్ని అడ్డగించడం;

x. ఓటరుకు బదులుగా వ్యవహరించడం, లేదా ఓటరు మారు పేరు క్రింద ఓటు వేయడానికి ప్రయత్నించడం.

10. ఇతర రాజకీయ పార్టీల సభ్యులను లేదా వాటి నాయకులను అనుకరించే దిష్టిబొమ్మలను తీసుకెళ్లడాన్ని ప్రజల సమక్షంలో అట్టి దిష్టిబొమ్మలను తగులబెట్టడం, అట్టి ఇతర రకాల ప్రదర్శనలను ఏ రాజకీయపార్టీగాని, అభ్యర్థిగాని ప్రోత్సహించరాదు.

## II. సమావేశాలకు సంబంధించి:-

1. సమర్థ, స్థానిక అధికారుల నుండి అవసరమైన అనుమతిని పొందకుండా ఏ పార్టీ లేదా అభ్యర్థి బహిరంగ సమావేశాలు లేదా ఊరేగింపులను నిర్వహించరాదు.

2. ఏ పార్టీగాని లేదా అభ్యర్థిగాని, సమర్థ అధికారినుండి అవసరమైన అనుమతి పొందకుండా, లౌడ్‌స్పీకర్లను ఉపయోగించరాదు. ప్రత్యక్షంగా లేదా రికార్డు చేసిన ప్రసంగాలను ప్రసారం చేసేందుకు కాకుండా వేరేవాటికోసం లౌడ్‌స్పీకరును ఉపయోగించరాదు. లౌడ్‌స్పీకర్లను, సంగీతాన్ని లేదా పాటలను ప్రసారం చేయడానికి ఉపయోగించరాదు. లౌడ్‌స్పీకర్లను ఉదయం 6.00 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలి. ఎవరైనా దీనిని అతిక్రమించినట్లయితే, ఆ పరికరాన్ని జప్తు చేసే అధికారం పోలీసులకు ఉన్నది. ఎన్నికల ప్రచారం మూలంగా రోగులకు అసౌకర్యం కలుగకుండా నివారించడానికై ఆసుపత్రుల చుట్టుప్రక్కల ఎలాంటి గందరగోళం జరుగకుండా ఉండేలా రాజకీయపార్టీలు, అభ్యర్థులు ప్రయత్నించాలి.

3. సార్వజనిక ప్రదేశంలో ఎన్నికల సమావేశాన్ని నిర్వహించేందుకు అనుమతినిచ్చేటపుడు, అభ్యర్థులు లేదా రాజకీయ పార్టీల మధ్య విచక్షణ చూపరాదు. ఒకరికంటే ఎక్కువ మంది అభ్యర్థులు లేదా రాజకీయపార్టీలు ఒకే ప్రదేశంలో ఒకే తేదీన, ఒకే సమయంలో సమావేశాన్ని నిర్వహించేందుకు అనుమతిని కోరిన సందర్భంలో, మొట్టమొదటగా దరఖాస్తు చేసుకున్న అట్టి అభ్యర్థి లేదా రాజకీయ పార్టీకి అనుమతి ఇవ్వాలి.

## III ఊరేగింపులకు సంబంధించి:-

1) ఊరేగింపును నిర్వహిస్తున్న పార్టీ లేదా అభ్యర్థి, ఊరేగింపును ప్రారంభించే సమయం, స్థలం, వెళ్లేదారి, ఊరేగింపును ముగించే సమయం, స్థలాన్ని ముందే నిర్ణయించాలి. సాధారణంగా కార్యక్రమంలో ఏ మార్పు ఉండరాదు.

2) ఊరేగింపు నిర్వాహకులు తమ కార్యక్రమాల గురించి స్థానిక పోలీసు అధికారులకు ముందుగా సమాచారం ఇవ్వాలి. అందువల్ల, పోలీసులు అవసరమైన ఏర్పాట్లు చేయడానికి వీలవుతుంది.

3) ఊరేగింపు ఏ దారిగుండా వెళుతుందో ఆ ప్రాంతాలలో ఏవేని నిర్బంధ ఉత్తర్వులు అమలులో వున్నట్లయితే, వాటిని నిర్వాహకులు తెలుసుకొని, సమర్థ అధికారి ప్రత్యేకంగా మినహాయిస్తేనే తప్ప, సదరు నిర్బంధాలకు కట్టుబడి వుండాలి. ఏవేని ట్రాఫిక్ రెగ్యులేషన్లను లేదా నిర్బంధాలను కూడా జాగ్రత్తగా పాటించాలి.

4) ఊరేగింపుకు దారిని ఏర్పాటు చేయడానికి నిర్వాహకులు ముందుగా చర్యలు తీసుకోవాలి. ఆ విధంగా, ట్రాఫిక్‌కు ఎలాంటి దిగ్బంధం లేదా ఆటంకం కలుగదు. ఊరేగింపు చాలా పొడవుగా వున్నట్లయితే, తగిన పొడవుగల సెగ్‌మెంట్లలో ఆ ఊరేగింపును నిర్వహించాలి. అనుకూలమైన అంతరాలలో, ప్రత్యేకంగా ఊరేగింపు రోడ్డు కూడళ్లద్వారా వెళ్లవలసివచ్చే ప్రదేశాలలో, నిలిచిపోయిన ట్రాఫిక్‌ను దశలవారీగా వెళ్లేందుకు అనుమతించడానికి వీలవుతుంది. అందువల్ల, అధిక ట్రాఫిక్ రద్దీని నివారించవచ్చును.

5) ఊరేగింపులను సాధ్యమైనంతవరకు రోడ్డుకు కుడివైపున వెళ్లేలా క్రమబద్ధీకరించాలి. డ్యూటీలో వున్న పోలీసుల ఆదేశాలను, సలహాలను ఖచ్చితంగా పాటించాలి.

6) రెండు లేదా అంతకంటే ఎక్కువ రాజకీయపార్టీలు లేదా అభ్యర్థులు అదే మార్గంలో లేదా దానిలోని భాగాలలో సుమారుగా అదే సమయంలో ఊరేగింపులను తీసుకెళ్లాలని ప్రతిపాదించినట్లయితే, నిర్వాహకులు ముందుగా నిర్ణయానికి వచ్చి ఊరేగింపులు, ఒకదానితో మరొకటి ఎదురవకుండా లేదా ట్రాఫిక్‌కు అవరోధం కలిగించకుండా ఉండేలా తీసుకోవలసిన చర్యలను నిర్ణయించాలి. సంతృప్తికరమైన ఏర్పాట్లు చేయడానికిగానూ స్థానిక పోలీసుల సహాయాన్ని తీసుకోవాలి. ఇందుకోసం, పార్టీలు వీలయినంత త్వరగా పోలీసులను సంప్రదించాలి.

7) రాజకీయ పార్టీలు లేదా అభ్యర్థులు, ప్రత్యేకంగా, ఉద్రేకపూరిత సమయాలలో, అవాంఛనీయ శక్తులు దుర్వినియోగం చేయకుండా, ఊరేగింపుదారులు తీసుకువెళ్లే వస్తువుల విషయంలో సాధ్యమైనంత మేరకు నియంత్రణను కలిగివుండాలి.

**IV. పోలింగ్ రోజుకు సంబంధించి:-**

1. పోలింగు జరిగే రోజున, అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు

(ఎ). అధికారమిచ్చిన వారి కార్యకర్తలకు తగిన బ్యాడ్జిలు లేదా గుర్తింపుకార్డులను సరఫరా చేయాలి.

(బి). జిల్లా పరిషత్తులు మరియు మండల పరిషత్తుల ఎన్నికల విషయంలో పోలింగు ముగియు సమయానికి (48) నలభై ఎనిమిది గంటల ముందు నుండి మరియు గ్రామ పంచాయతీ ఎన్నికల విషయంలో పోలింగు ముగియు సమయానికి (44) నలభై నాలుగు గంటల ముందు నుండి ఎన్నికలు జరుగు ప్రదేశములో మద్యం పంపిణీ నిలిపివేయాలి. అదే విధముగా ఓట్లు లెక్కింపు దినము నాడు కూడా మద్యం పంపిణీ నిలిపివేయాలి.

(సి). పార్టీలు, అభ్యర్థుల కార్యకర్తలు, సానుభూతిపరులలో ప్రతిఘటనలు, ఉద్రిక్తతలను నివారించడానికిగాను పోలింగు కేంద్రాల వద్ద రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఏర్పాటు చేసిన శిబిరాల వద్ద అనవసరమైన గుంపులను అనుమతించరాదు.

(డి). పోలింగు రోజున ఉపయోగించే వాహనాలపై విధించిన ఆంక్షలను పాటించడంలో అధికారులతో సహకరించి, వాటికి పర్మిట్లను పొంది, ఆ పర్మిట్లను సదరు వాహనాలపై స్పష్టంగా కనిపించేటట్లు ప్రదర్శించాలి.

2. ఓటర్లకు యిచ్చే గుర్తింపు చీటీలు తెల్లకాగితాలపై వుండాలి. వాటిపై ఏ అభ్యర్థి గుర్తు, పేరు వుండరాదు. గుర్తింపు చీటీపై ఓటరు పేరు, ఆయన/ఆమె తండ్రిపేరు/భర్త పేరు, వార్డు నెంబరు, పోలింగు బూత్ నెంబరు, ఓటర్ల జాబితాలోని ఓటరు వరుస సంఖ్య మాత్రమే వ్రాసి వుండాలి.

3. పోలింగు ప్రశాంతంగానూ, సక్రమంగాను జరిగేటట్లు చూడడం కోసం ప్రతి అభ్యర్థి, రాజకీయ పార్టీ ఎన్నికల విధులలోని అధికారులతో సహకరించాలి.

V. **పోలింగ్ కేంద్రం:-**

ఓటర్లు కాకుండా ఇతరులెవ్వరూ ఎన్నికల సంఘము జారీచేసిన చెల్లుబాటు అయ్యే పాస్ లేకుండా పోలింగ్ కేంద్రంలో ప్రవేశించరాదు.

VI. **పరిశీలకులు:-** రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల పరిశీలకులను నియమిస్తుంది. అభ్యర్థులు గాని వారి ఏజెంట్లు గానీ ఎన్నికల నిర్వహణ విషయములో వారి నిర్దిష్ట ఫిర్యాదుగాని వారి సమస్యను గానీ అట్టి పరిశీలకుల దృష్టికి తీసుకొనిరావచ్చును.

VII. ఎన్నికల వ్యయమునకు సంబంధించి:-

1. పోటీ చేసే అభ్యర్థి రాష్ట్ర ఎన్నికల సంఘం, ప్రకటన ద్వారా నిర్ణయించిన ఖర్చుకు మించి ఎన్నికల ఖర్చును చేయరాదు.

2. పోటీ చేసే అభ్యర్థి, నిర్ణీత నమూనాలో రోజువారీ వ్యయాన్ని తెలిపే రికార్డును నిర్వహించాలి. అతని అభ్యర్థిత్వాన్ని అనుమతించిన తేదీన వీటిని ఉచితంగా అతనికి సరఫరా చేయడం జరుగుతుంది.

3. పోటీ చేసే ప్రతి అభ్యర్థి, ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 45 రోజుల లోపల నిర్ణీత నమూనాలో ఎన్నికల వ్యయం అకౌంటును జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించాలి.

VIII. అధికారంలో ఉన్న పార్టీకి సంబంధించి:-

1. ప్రభుత్వ ఉద్యోగి, ఎన్నికల సమయంలో ఖచ్చితంగా ఎలాంటి పక్షపాతం చూపకూడదు. పోటీ చేసే అభ్యర్థి లేదా రాజకీయ పార్టీ తరపున లేదా వారికి వ్యతిరేకంగా ఎలాంటి ప్రచార కార్యకలాపానికి పూనుకోరాదు.

2. మంత్రిగారు తన ఎన్నికల పర్యటనలో ఒక వ్యక్తి ఆహ్వానాన్ని అంగీకరించి, ఆవ్యక్తి ఇంటిలో నిర్వహించిన ఏదైనా కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగి పాల్గొనరాదు, లేదా మంత్రిగారితో పాట వెళ్లరాదు.

3. ఎన్నికల సమావేశాలను నిర్వహించేందుకు మైదానాలు వంటి సార్వజనిక ప్రదేశాలను, ఎన్నికలకు సంబంధించి ఎయిర్ ఫ్లయిట్ల కోసం హెలిపాడ్‌ను ఉపయోగించే విషయంలో అధికారంలో వున్న పార్టీ గుత్తాదిపత్యం చూపరాదు. అధికారంలో వున్న పార్టీ అట్టి ప్రదేశాలు, సౌకర్యాలను ఏ నియమ నిబంధనలపై ఉపయోగిస్తున్నదో అవే నియమ నిబంధనలపై అట్టి ప్రదేశాలు, సౌకర్యాలను ఉపయోగించడానికి ఇతర పార్టీలను, అభ్యర్థులను అనుమతించాలి.

4. రెస్ట్‌హౌస్‌లు, సర్క్యూట్‌హౌస్‌లు, ఇతర ప్రభుత్వ వసతిని ఉపయోగించుకోవడానికి అధికారంలో వున్న పార్టీ ఏ నియమనిబంధనలపై అనుమతించదగిఉందో అవే నియమనిబంధనలపై వాటిని ఉపయోగించుకోవడానికి అందరు అభ్యర్థులను, అన్ని రాజకీయ పార్టీలను అనుమతించాలి. అయినప్పటికి, ఎన్నికల ప్రచారం నిమిత్తం అట్టి భవనాలు లేదా వాటి క్యాంపస్‌లను ఉపయోగించుకోవడానికి ఏ అభ్యర్థిని లేదా పార్టీని అనుమతించరాదు.

5. ఎయిడెడ్ విద్యాసంస్థ లేదా రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం నుండి ఎయిడ్ పొందుతున్న ఏదైనా ఇతర విద్యాసంస్థ మేనేజ్‌మెంటుకు ఇన్‌చార్జిగా ఉన్న లేదా దానితో ఏదైనా విధంగా సంబంధమున్నట్టి పోటీ చేస్తున్న అభ్యర్థి, తన ఎన్నికల అవకాశాలను మెరుగుపరచుకునేందుకు అట్టి సంస్థకు చెందిన భవనాలు, మౌళిక సదుపాయాలు, సిబ్బంది, నిధులు లేదా వాహనాలను దుర్వినియోగపరచరాదు.

6. సాధారణంగా, ఎన్నికల సమయంలో నిర్వహించిన అన్ని సమావేశాలను ఎన్నికల సమావేశాలుగా పరిగణించాలి. వాటిపై ప్రభుత్వ పైకాన్ని ఖర్చు చేయరాదు. శాంతి భద్రతల నిర్వహణకు ఇన్‌చార్జిగా ఉన్న లేదా భద్రతా విధులకు తరలించబడినవారు తప్ప, ఏ ప్రభుత్వ ఉద్యోగి అట్టి సమావేశానికి హాజరు కారాదు,-

(i) ఒక మంత్రి, ఎన్నికలు జరుగుతున్న జిల్లాలోని ఏదైనా ప్రాంతానికి పర్యటన చేపట్టినట్లయితే, అట్టి పర్యటనను ఎన్నికల పర్యటనగా పరిగణించాలి. భద్రతా కార్యాల కోసం నియమించినవారు తప్ప, ప్రభుత్వ ఉద్యోగి ఎవ్వరూ ఆ మంత్రి వెంట వెళ్లరాదు. అట్టి పర్యటన కోసం ప్రభుత్వ వాహనాలనుగాని, ఏదైనా ఇతర సౌకర్యాలనుగాని లభ్యపరచరాదు;

(ii) ప్రభుత్వం లేదా స్థానిక సంస్థలు లేదా ప్రభుత్వ రంగ సంస్థలు లేదా సహకార సంస్థలు లేదా ప్రభుత్వ గ్రాంట్లు పొందుతున్న ఏవైనా ఇతర సంస్థలకు చెందిన వాహనాలను వేటిని ఎన్నికల నోటిఫికేషను తేదీ నుండి ఎన్నికల ఫలితాల ప్రకటన తేదీ వరకు ఏవిధంగాను ఎన్నికల ప్రచారం కోసం ఎవరైనా మంత్రికి లేదా పార్లమెంటు లేదా శాసనసభ సభ్యునికి లేదా అభ్యర్థికి సమకూర్చరాదు.

7. మంత్రులు, ఎన్నికల ప్రచారం పనితో తమ అధికార సందర్శనలను జోడించరాదు. అధికార యంత్రాంగం సిబ్బంది లేదా ప్రభుత్వ వాహనాలతో సహా ప్రభుత్వ వనరులను ఉపయోగించుకోరాదు.

8. ఎన్నికలు జరుగబోయే ఏదైనా ప్రాంతంలో, ఎన్నికలు ప్రకటించిన సమయం నుంచి ఫలితాలను ప్రకటించే తేదీ వరకు, లబ్ధిదార్లను గుర్తించిన చోట, గ్రాంటు లేదా సబ్సిడీ సాధారణ స్వభావమైనది కాని యెడల రాష్ట్ర నిధులలో నుండి ఏదైనా గ్రాంటు లేదా సబ్సిడీని మంత్రులు, ఇతర అధికార్లు మంజూరు చేయరాదు. వారు ఏదైనా కొత్త పథకాలను మంజూరు చేయరాదు లేదా అట్టి కొత్త పథకాలను ప్రకటించరాదు. ఎన్నికల కాలపరిమితిలో ఏదైనా పథకం లేదా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయరాదు, లేదా వాటి ప్రారంభోత్సవం చేయరాదు.

9. రాష్ట్ర ఎన్నికల సంఘం, ఎన్నికలను ప్రకటించిన తేదీ నుండి, మంత్రులు, ఇతర అధికార్లు, ఈ క్రింది వాటిని చేయరాదు:

(ఏ). అధికారంలో వున్న పార్టీకి అనుకూలంగా ఓటర్లను ఆకర్షించగలిగే ప్రభావం ఉండబోయేలా, ప్రభుత్వంలోను, ప్రభుత్వ రంగ సంస్థలలోను ఏదైనా అడ్‌హాక్ నియామకాలు చేయడం;

(బి). రోడ్ల నిర్మాణం, త్రాగునీటి సౌకర్యాల కల్పన వంటి హామీలను ఇవ్వడం.

10. కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు, ఒక అభ్యర్థిగా లేదా ఓటరుగా లేదా అధీకృత ఏజెంటుగా తమ హోదాలలో తప్ప ఏదైనా పోలింగు స్టేషను లేదా ఓట్ల లెక్కింపు ప్రదేశంలోకి ప్రవేశించరాదు.

11. అధికారంలో వున్న పార్టీ అవకాశాలను మెరుగు పరచడానికి ఉద్దేశించిన పక్షపాత వర్తింపు కోసం ఎన్నికల కాలపరిమితిలో వార్తా పత్రికలు, ఇతర మీడియాలలో ప్రభుత్వ ఖజానా ఖర్చుతో అడ్వర్‌టైజ్‌మెంట్లు జారి చేయడాన్ని ఖచ్చితంగా నివారించాలి.

## IX. అభియోగానికి గురిచేయుట గురించి:-

1. ఈ నిబంధనల ఉల్లంఘున వివిధ చట్టాల క్రింద శిక్షంచదగి ఉంది.

2. జిల్లా ఎన్నికల అధికారి, డిప్యూటి జిల్లా ఎన్నికల అధికారి, అదనపు జిల్లా ఎన్నికల అధికారి, పోలీసులు, రాష్ట్ర ఎన్నికల కమిషనరుకు తెలియపరుస్తూ సమర్థ క్రిమినలు కోర్టులలో ఈ నియమావళిని ఉల్లంఘించిన వార్పై ప్రాసిక్యూషనును ప్రారంభించడానికి అధికారమివ్వడమయింది.

**పి.రమాకాంత్ రెడ్డి**,
రాష్ట్ర ఎన్నికల కమీషనరు,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

## అనుబంధం-XVI

## రాష్ట్ర ఎన్నికల సంఘం

## 3 వ అంతస్తు, బుద్ధభవన్, యం.జి రోడ్డు, సికిందరబాదు -3

**నెం.179/రా.ఎ.సం-బి1/2011** **తేదీ.24.4.2011**

**ఆదేశం**

విషయం: 2011, పంచాయతీరాజ్ సంస్థలకు-మూడవ సాధారణ ఎన్నికలు - ఎన్నికల ప్రచారానికి లౌడ్ స్పీకర్లను ఉపయోగించుట - సూచనలు - జారీ చేయుట - గురించి.

*****

**1.** ఎన్నికల ప్రచారం కొరకు అన్ని రాజకీయ పార్టీలు, వారి కార్యకర్తలు, సానుభూతిపరులు లౌడ్ స్పీకర్లను ఉపయోగించడం జరుగుతున్నది. ఈ లౌడ్ స్పీకర్లను ఉపన్యాస వేదికల వద్ద ఒక చోట స్థిరంగా బిగించి ఉపయోగించడమే కాకుండా ట్రక్కులు, టెంపోలు, కార్లు, టాక్సీలు, వ్యానులు, మూడు చక్రాల వాహనాలు, సైకిలు, రిక్షాలు మొదలైన వాటికి పైన బిగించి వాడడం జరుగుతుంది. ఈ వాహనాలు అన్ని రోడ్లపైన, వీధులు, సందులలో తిరుగుతూను, బస్తీలు, మొహలాలు, కాలనీలు స్థానిక ప్రాంతాలలో రణగొణ ధ్వనితో తిరుగుతూ ఉంటాయి. అందువల్ల ప్రజాభద్రతకు, శాంతి వాతావరణానికి భంగం వాటిల్లుతుంది. ముఖ్యంగా విద్యార్థి లోకానికి ఎనలేని హానికలిగిస్తుంది. తెల్లవారు ఝాముననే ప్రారంభమై రోజంతా భరించరాని ధ్వనులతో రాత్రి పొద్దు పోయేంత వరకు వీటి శబ్దాలు ఉండటం వారి చదువులకు తీరని నష్టం కలిగిస్తాయి. వృద్ధులు, వికలాంగులు మరియు సంస్థలు, ఆసుపత్రులలోని రోగులకు, ఇళ్లవద్ద ఉండే వారికి ఎంతో అసౌకర్యం కలిగిస్తాయి.

**2.** ఎన్నికల ప్రచారానికి, ప్రజానీకానికి సమాచారాన్ని సమకూర్చడంలో ఈ లౌడ్ స్పీకర్లు ఎంతగానో ఉపయోగిస్తున్నందున వీటిని పూర్తిగా నిషేధించడం సాధ్యం కాదని కమిషనుకు తెలుసు. అంత మాత్రాన విచక్షణారహితంగా, విశృంఖలంగా అన్ని వేళలయందు, అన్ని స్థలాలలో బిగ్గరగా వీటిని ఉపయోగించడం వల్ల ప్రజాభద్రత, శాంతివాతావరణానికి భంగం వాటిల్లి సాధరణ ప్రజలకు, రోగులకు, విద్యార్థులకు తీరని నష్టం వాటిలుతున్నందున వాటిపై సబబైన నిర్బంధనలు విధించడం ఎంతైనా అవుసరం.

**3.** ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నివాస ప్రాంతాలలో లౌడ్ స్పీకర్ల వినియోగాన్ని వాహనాల హార్నర్‌లను, ఔట్లు, క్రాకర్లు కాల్చడం వంటి వాటిని నిషేధిస్తూ ఇటీవలె భారత సుప్రీంకోర్టు ఉత్తరువు జారీ చేసింది.

**4.** వీటి విషయంలో అంశాలను బాగా పరిశీలించిన మీదటను, రాజ్యాంగపు ఆర్టికలు 243 కె ద్వారా లభించిన అధికారాలను పురస్కరించుకొని, ఇక ముందు జరుగబోయే పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలలో లౌడు స్పీకర్ల వినియోగాన్ని ఈ విధంగా కచ్చితంగా రెగ్యులేటు చేయాలని సంకల్పించింది:-

(i) ఎన్నికల ప్రకటన జారీ అయిన తేదీ నుండి ఫలితాలు వెలువడే తేదీ ముగియు వరకు వాహనాల్లపై బిగించినవైనను, పబ్లికు మీటింగులలో స్థిరంగా బిగించినవైనను ఈ లౌడు స్పీకర్లను ఉదయం 6 గంటల నుండి సాయంత్రం10 గంటల మధ్య మాత్రమే అనుమతించాలి;

(ii) క్లాజు (i) లో తెలిపిన నిర్ణీత సమయాలలో మాత్రమే సాధారణ ప్రచారానికి వెళ్లే పబ్లికు మిటింగులకు లేదా ఊరేగింపులు మొదలైన వాటికి వినియోగించాలని ఆపై వాటిని ఎంతమాత్రం వాడరాదని ఆదేశించడమైంది;

(iii) పైన తెలిపిన సమయాలకు మించి ఉపయోగించే లౌడ్‌స్పీకర్లను, వాటి అన్ని పరికరలతోపాటు స్వాధీనం చేసుకోడం జరుగుతుంది;

(iv) అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మరిము ఇతరులు నిషేధం విధించబడిన ట్రక్కులు, టెంపోలు, కార్లు, టాక్సీలు వ్యానులు, మూడు చక్రాల వాహనాలు స్కూటర్లు, సైకిలు, రిక్షాలు మొదలైనటువంటి వాటిపై లౌడ్‌స్పీకర్లను వినియోగించునపుడు. అట్టి వాహనాల రిజిస్ట్రేషను గుర్తింపు నెంబరును లౌడుస్పీకర్లు వినియోగించడానికి అనుమతి ఇచ్చే అధికారులకు, అట్టి వివరాలను సంబంధిత అధికారులకు తెలియజేయవలెను;

(v) పైన తెలిపినట్లుగా వ్రాతపూర్వకమైన అనుమతి (పర్మిటు) లేకుండా లౌడు స్పీకరుతో ఏదేని వాహనం తిరుగుతున్నట్లయితే, ఆయా పరికరాలతో పాటు వాటిని స్వాధీనం చేసుకోడం జరుగుతుంది;

(vi) కదులుతున్న వాహనాలలో లేక నిర్ణీత స్థలంలో లౌడు స్పీకర్లను వినియోగించే అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు లేక ఎవరేని ఇతర వ్యక్తి ఈ క్రింది వారికి తెలియజేయాలి:-

(1) సంబంధిత రిటర్నింగు అధికారికి; మరియు

(2) ఏవేని లౌడు స్పీకర్ల వినియోగం నిమిత్తం పొందిన పర్మిట్ల పూర్తి వివరాలను స్థానిక పోలీసు అధికారులకు తెలియజేయాలి. మొబైలు లౌడుస్పీకర్లను వినియోగించే సందర్భంలో అట్టి వాహనాల రిజిస్ట్రేషను గుర్తింపు నెంబర్లను సంబంధిత రిటర్నింగు అధికారి మరియు పోలీసు అధికారుల వద్ద రిజిస్టరు చేయవలెను.

(vii) పై ఆదేశాలలో వేటినైనను ఉల్లంఘిస్తూ ఎవ్వరూగాని లౌడుస్పీకర్లను వినియోగించకుండా ఉండేటట్లు, వాటికి పర్మిట్లు ఇచ్చే స్థానిక అధికార్లు బాధ్యత వహించాలి;

(viii) రోగులకు అసౌకర్యం కలుగకుండా ఉండేందుకుగాను ఆసుపత్రుల సమీప ప్రాంతాలలో లౌడుస్పీకర్ల వినియోగంపై రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తగు శ్రద్ధ వహించవలెను.

**5.** మండలపరిషత్తు మరియు జిల్లాపరిషత్తుల ఎన్నికల విషయంలో పోలింగు ముగియడానికి నలభైఎనిమిది (48) గంటల కాలావధి లోపలను, గ్రామపంచాయతీల ఎన్నికలకు పోలింగు ముగియడానికి

నిర్ణయించిన సమయానికి నలభైనాలుగు (44) గంటల ముందును లౌడుస్పీకర్లను బిగించిన ఏవేని వాహనాలు లేక ఇతరమైన వాటిని అనుమతించరాదు. పోలింగు ముగిసిన తరువాత కూడా ఫలితాలు వెల్లడించి ఎన్నిక ప్రక్రియ పూర్తి అయ్యేటంత వరకు శాంతిభద్రతలు కాపాడవలసిన అవసరం ఉంటుంది. లౌడు స్పీకర్ల వినియోగం వల్ల రాజకీయ వాతావరణం వేడెక్కి పబ్లికు న్యూసెన్సుకు ఆనవాలవుతుంది. జిల్లా పాలనా యంత్రాంగం, లౌడు స్పీకర్ల వినియోగం కొరకైన (పర్మిటు) దరఖాస్తులను పరిశీలించే సమయంలో, ఎన్నికలు పూర్తి అయ్యేటంత వరకు శాంతిభద్రతలను కాపాడే విషయాన్ని దృష్టిలో ఉంచుకొనవలెను.

ధ్వని కాలుష్యాన్ని అదుపులో ఉంచి, ప్రజా శాంతిభద్రతలను కాపాడటానికి ఉద్దేశించిన, కమీషను యొక్క పై ఆదేశాలను నిష్పక్షపాతంగా, నిస్సందేహంగా, ఖచ్చితంగా ఎన్నికల ప్రాధికారులందరు అమలు చేయవలసి ఉంటుంది. ఏదేని ఉల్లంఘన జరిగినట్లయితే దానిని కమిషను తీవ్రంగా పరిగణించి సంబంధిత అధికారులపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోడం జరుగుతుంది.

ఈ ఉత్తర్వు యొక్క ప్రతిని జిల్లాలోని గుర్తింపు పొందిన, రిజిస్టరైన అన్ని పార్టీ యూనిట్లకు అందుబాటులో ఉండునట్లు చేసి తిరుగు రశీదు (అక్నాలెడ్జిమెంటును) పొందవలెను.ఈ లేఖ అందినట్లు వెంటనే తిరుగు రశీదు (అక్నాలెడ్జిమెంటు) పొందవలెను.

**(రాష్ట్ర ఎన్నికల కమీషనరు ఉత్తరువు క్రింద మరియు వారి పేరిట)**

**సం. జి.యం.రమేష్ కుమార్.**
**కార్యదర్శి (ఎఫ్. ఏ. పి)**

ఈ క్రింది వారికి:-

1. రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు మరియు ఎన్నికల ప్రాధికార్లు అందరికి.
2. రాష్ట్రంలోని పోలీసు సూపరింటెండెంట్లు అందరికి.
3. రాష్ట్రంలోని జిల్లాపరిషత్తు ముఖ్య కార్యనిర్వాహణాధికారులు అందరికి.
4. రాష్ట్రంలోని జిల్లా పంచాయతీ అధికార్లు అందరికి.
5. రాష్ట్రంలోని రిటర్నింగు అధికార్లు అందరికి (జిల్లాపరిషత్తుల సి.ఇ.ఓ.ల ద్వారా)
6. ఆం.ప్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ ఉపాధి, కమీషనర్ గారికి

# అనుబంధం-XVII

## రాష్ట్ర ఎన్నికల కమీషను

## 3వ అంతస్తు, బుద్ధభవన్, యం.జి.రోడ్, సికిందరాబాదు - 500 003.

<u>సర్క్యులరు నెం.177/ రా.ఎ.సం-బి1/ 2011</u>     <u>తేదీ: 23.5.2011</u>

<u>సర్క్యులరు</u>

విషయం: రాష్ట్ర ఎన్నికల కమీషను - 2011, పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికలు - ఎన్నికల సమయంలో పబ్లికు మరియు ప్రైవేటు స్థలములను వికృతం చేయడాన్ని నివారించడం - సూచనలు జారీ - గురించి.

***

**1.** ఎన్నికల సమయంలో మోడల్‌కోడు ఆఫ్ కాండక్టును ఉల్లంఘిస్తూ ప్రైవేటు మరియు పబ్లికు స్థలాలలోని గోడలపై, ఎన్నికల అడ్వర్టైజమెంట్లు అంటించడం మరియు వ్రాతలతో వాటిని వికృతంగా తయారు చేయడం జరుగుతూ ఉంటుంది.

**2.** అలా చేయడంవల్ల నివాసాల అందచందాలు పాడవుతాయని వేరే చెప్పనవసరం లేదు. ఇంటి యజమానులు తమ ఇంటి గోడలకు పెయింటు వేయించుకొని అందంగా, శుభ్రంగా ఉంచుకొనేవారు ఎన్నో కష్ట నష్టాలకు గురికావలసి ఉంటుంది. అట్టి వికార చేష్టలను నివారించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ, బహిరంగ స్థలాలను వికృతం చేయడాన్ని నివారించడానికి మరియు అశ్లీల, ఆ క్షేపణీయమైన పోస్టర్లను, ప్రకటనలను నిషేధించు చట్టం, 1997 (1997 లోని 28వ చట్టం) ను చేసింది.

**3.** సదరు చట్టపు సెక్షను 4 ప్రకారం, ఏదేని పబ్లికు లేదా ప్రైవేటు స్థలాన్ని వికృతపరచడం నేరం అవుతుంది. అందుకు 3 నెలల జైలుశిక్ష లేదా ఒక వెయ్యిరూపాయలకు తక్కువ కాకుండా రెండు వేల రూపాయల వరకు ఉండే జరిమానా లేదా రెండింటితోను శిక్ష విధించడం జరుగుతుంది. అట్టి వికృత చర్యలను ప్రోత్సహించడం కూడా సదరు చట్టపు సెక్షను 5 శిక్షార్హం చేస్తుంది. అందలి సెక్షను 6 అనుసరించి పోలీసు అధికార్లు ఆ క్షేపణీయ అడ్వర్టైజమెంట్లను తొలగించడానికి, తుడిచివేయడానికి, పీకివేయడానికి లేదా నాశనం చేయడానికి అధికారం కలిగి ఉంటారు.

**4.** పైన నిర్దేశించిన శాసన నిబంధనలననుసరించి, ఎన్నికల ప్రచార సమయంలో ప్రైవేటు, పబ్లికు ఆస్తులను వికృతం/అందవికారంగావించే అనారోగ్య విధానం పట్ల కఠినంగా వ్యవహరించి దానిని అరికట్టేందుకు రాష్ట్ర ఎన్నికల కమీషను కృతనిశ్చయంతో ఉన్నది. పబ్లికు/ ప్రైవేటు ఆస్తులను వికృతంగా చేసే గోడలపై గల పోస్టర్లను / స్లోగనులను తొలగించడానికి, వెంటనే అవసరమైన చర్యలను తీసుకోవలసిందని రాజకీయపార్టీలను, పోటీచేయు అభ్యర్థులను కమీషను ఆదేశిస్తున్నది. అభ్యర్థుల సొంత ఖర్చులతో గోడలకు పెయింటు చేయించవలసిందని కూడా వారిని హెచ్చరించడం జరిగింది. పై సూచనలను పాటించని వార్పై

నిబంధనల క్రింద అభియోగం మోపాలని సూచించడం జరిగింది. ఎన్నికల ప్రచార సమయంలో ఇట్టి దుష్ట చర్యల విషయంలో గట్టి నిఘా ఏర్పాటు చేసి, నిబంధనలను ఉల్లంఘించిన వార్పై తగిన శాసనిక చర్యను తీసుకోవలసి ఉంటుందని కూడా కమీషను ఆదేశించింది.

**5.** జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు తమ క్రింది అధికారులకు తగిన సూచనలు జారీ చేస్తూ, పైన నిర్ధేశించిన 1997 లోని 28 వ చట్టపు సెక్షన్లు 4,5 లను పరిగననలోనికి తీసుకొని ఎన్నికల ప్రచారం సమయంలో అప్పుడప్పుడు తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి మోడలు కోడు ఆఫ్ కాండక్టులోని అంశము 11 ను కచ్చితంగా అమలు చేయవలసిందని రాష్ట్ర ఎన్నికల కమీషను వారిని ఆదేశిస్తున్నది. నేరస్తులపై సకాలంలో చర్యలు తీసుకోడంవల్ల ఇతరులు అట్టి దుశ్చర్యలకు పాల్పడకుండా నివారించడానికి వీలవుతుంది. సదరు చట్టపు నిబంధనలు, మోడలు కోడు ఆఫ్ కాండక్టు లోని అంశం 11 విషయంలో సాధారణ పబ్లికు, రాజకీయ పార్టీలు మరియు పోటీ చేయు అభ్యర్థులకు బాగా అవగాహన కలిగించవలసిందని కూడా వారిని కోరడం జరిగింది.

**6.** పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల సమయంలో పైన తెలిపిన చట్టం క్రింద ప్రారంభించిన అభియోగాలు, వాటి విషయంలో తీసుకొన్న చర్యలను గురించి ఎప్పటికప్పుడు తమకు తెలియజేయవలెనని కూడా కమీషను ఆదేశిస్తున్నది.

**7.** తక్షణ నిర్ధేశం కోసం సదరు చట్టపు కాపీని దీనికి జతపరచడం జరిగింది.

(రాష్ట్ర ఎన్నికల కమీషనరుగారి ఉత్తరువు క్రింద మరియు వారి పేరిట)

**సం. జి.యం. రమేష్ కుమార్,**
**కార్యదర్శి (ఎఫ్.ఏ.సి)**

**<u>ఈ క్రింది వారికి:-</u>**

1. రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు అందరికి (పేర్లుతో పాటు).
2. రాష్ట్రంలోని పోలీసు సూపరింటెండెంట్లు అందరికి.
3. రాష్ట్రంలోని ముఖ్య కార్యనిర్వాహణాధికారులు అందరికి.
4. రాష్ట్రంలోని జిల్లా పంచాయతీ అధికార్లు అందరికి.
5. రాష్ట్రంలోని మండలపరిషత్తు అభివృద్ధి అధికార్లు అందరికి.
   (జిల్లాపరిషత్తు సి.ఇ.ఓల ద్వారా)
6. ఆం.ప్ర. పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనరు.
7. పోలీసు డైరెక్టరు జనరలు, హైదరాబాదు.

# అనుబంధం-XVIII

## రాష్ట్ర ఎన్నికల సంఘం

## 3 వ అంతస్తు, బుద్ధభవన్, యం.జి.రోడ్డు, సికిందరాబాదు - 500003

**నెం.174/ రా.ఎ-సం-బీ1/ 2011** **తేది: 27-5-2011**

## ఉత్తరువు

విషయం:- ఎన్నికలు-2006, పంచాయతీరాజ్ సంస్థలకు మూడవ సాధారణ ఎన్నికలు - కరపత్రాలు, పోస్టర్లు మున్నగువాటి ముద్రణపై నిర్బంధనలు - ఉత్తరువులు - జారీచేయడమైనది.

****

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం, 1994 యొక్క సెక్షను 216 యొక్క నిబంధనల ననుసరించి ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు మున్నగు వాటి ముద్రణ జరుగుతుంది. వాటి వివరాలు ఈక్రింది విధంగా ఉంటాయి:-

**కరపత్రాలు, పోస్టర్లు మున్నగువాటి ముద్రణపై నిర్బంధనలు:-**

**1.** ఏవ్యక్తియు, ఏదేని ఎన్నిక కరపత్రాన్ని లేక పోస్టరును దానిపై ప్రింటరు లేక పబ్లిషరు పేర్లు, అడ్రసులు లేకుండా ప్రింటు చేయరాదు లేక పబ్లిషు చేయరాదు లేక ప్రింటు చేయునట్లు చేయరాదు లేక పబిషు చేయునట్లు చేయరాదు.

**2.** ఏ వ్యక్తియు,ఏదేని ఎన్నిక కరపత్రాన్ని లేక పోస్టరును,-

(ఎ) దాని పబ్లిషరు, తన గుర్తింపు గురించి సంతకం చేసిన, మరియు తనను ఎరిగినట్లుగా ఇద్దరు వ్యక్తులు చేసిన ప్రకటనను రెండు ప్రతులలో ప్రింటరుకు అందజేసిననే తప్ప; మరియు

(బి) పత్రము ప్రింటు చేయబడిన తరువాత సబబైన సమయంలోపల ప్రకటన ప్రతితో పాటు ప్రత్రం యొక్క ప్రతినొకదానిని,-

(i) అది రాష్ట్రరాజధానిలో ప్రింటు చేయబడిన యెడల రాష్ట్ర ఎన్నికల కమీషనరుకు; మరియు

(ii) ఏదేని ఇతర సందర్భంలో, అది ప్రింటు చేయబడిన జిల్లాలోని జిల్లామేజిస్ట్రేటుకు, ప్రింటరు పంపిననేతప్ప, ప్రింటుచేయరాదు లేక ప్రింటింగు చేయించరాదు.

**3.** ఈ సెక్షను ప్రయోజనం కొరకు:-

(ఎ) ఒక పత్రమును చేతితో కాపీ చేయుటకాక, దాని ప్రతులను అధిక సంఖ్యలో తీయుటను ప్రింటు చేయుట అని అర్థం. ' ప్రింటరు ' అను పదాన్ని దానికి అనుగుణంగా భావించు కొనవలెను, మరియు

(బి) "ఎన్నిక కరపత్రం లేక పోస్టరు" అనగా అభ్యర్థి యొక్క లేక అభ్యర్థుల గ్రూపు యొక్క ఎన్నిక అవకాశాలను మెరుగు పరచు లేక భంగం కలిగించడానికి పంపిణీ చేయబడిన కరపత్రం, హేండు బిల్లు లేక ఇతర పత్రం లేక ఎన్నికను గురించిన నిర్దేశంతో ఏదేని ప్లేకార్డు లేక పోస్టరు అని అర్థం. అయితే, ఈ పదంలో కేవలం ఎన్నిక సమావేశపు తేదీ, సమయం, స్థలం లేదా ఇతర వివరాలు లేదా ఎన్నిక ఏజెంట్లకు లేదా కార్యకర్తలకు మామూలుగా ఇచ్చే సూచనలను తెలిపే ఏదేని హేండు బిల్లు, ప్లేకార్డు లేదా పోస్టరు చేరిఉండదు.

**4.1** సబ్ - సెక్షను (1) లేదా సబ్-సెక్షను (2) యొక్క నిబంధనలలో దేన్నైనను ఉల్లంఘించినట్టి ఎవరేని వ్యక్తి ఆరునెలలవరకు జైలుశిక్ష లేదా రెండు వేల రూపాయల వరకు ఉండే జరిమానతో లేదా రెండింటితో శిక్షింపబడుదురు.

**4.2** ఎన్నిక కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటి ప్రింటింగుపై విధించిన సూచనలు వాటిని ప్రింటు చేసిన లేక పబ్లిషు చేసిన వారిని గుర్తించడానికి వీలవుతుంది. అట్టి పత్రాలలో మతం,జాతి,కులం, తెగ లేక భాష ప్రత్యర్థి కేరక్టరును నాశనం చేసే అన్యాయమైన, ఆక్షేపణీయమైన విషయాలు ఉన్నట్లయితే, సంబంధించిన వార్పై అవసరమైన నివారణ చర్యలు తీసుకోడానికి వీలవుతుంది. ఎన్నిక కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటి ప్రింటింగు, పబ్లిషింగులలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు వారి మద్ధతుదార్లు అనధికారికంగా చేయు కార్యకలాపాలను కనిపెట్టడానికి కూడా తోడ్పడతాయి.

**4.3** ఎన్నికల సమయంలో పైన తెలిపిన నిర్బంధనలను పాటించ కుండా ఎక్కువ సంఖ్యలో కరపత్రాలను, పోస్టర్లను ప్రింటు చేసి, పబ్లిషుచేసి, సర్కులేటు చేసి వాటిని ప్రైవేటు లేక ప్రభుత్వ భవనాల గోడలపై అంటించడం జరుగుతుంది.

**4.4** రాష్ట్ర ఎన్నికల కమీషను, పైన తెలిపిన నిర్బంధనలను కచ్చితంగా పాటింప జేయడానికి రాజ్యాంగంలోని ఆర్టికలు 243 కె. క్రింద తన అధికారాలను, (ఈ విషయంలో అందుకు వీలు కలిగించు అన్ని ఇతర అధికారాలను) వినియోగిస్తూ ఈ క్రింది విధంగా ఆదేశిస్తున్నది:-

(ఎ) రాష్ట్రఎన్నికల కమీషను, పంచాయతీరాజ్ సంస్థలలో నేరుగా పదవులకు ఏదేని ఎన్నికను ప్రకటించిన వెనువెంటనే, ఎన్నికల ప్రకటన జారీ అయిన మూడు రోజులలోపల జిల్లామేజిస్ట్రేట్లు తమతమ జిల్లాలలోని ప్రింటింగు ప్రెస్సులన్నింటికి ఆ విషయాన్ని వ్రాతపూర్వకంగా తెలియజేయవలెను,

(i) పైసెక్షన్లలోని ఆవశ్యకతలను ముఖ్యంగా ప్రింటరు, పబ్లిషరు పేర్లు, అడ్రసులు స్పష్టంగా తెలపాలని, వారుప్రింటు చేసే ఇతర విషయాలను వివరించాలని;

(ii) (ప్రింటు చేసిన వాటి మూడు కాపీల తోపాటు) పబ్లిషరు నుండి పొందిన ప్రకటనను కూడా పంపించవలసిందని ప్రెస్సుల వారిని ఆదేశించడం;

(iii) పై నిబంధనలను, రాష్ట్ర ఎన్నికల కమిషను చేసిన పై ఆదేశాలను ఏ విధంగానైన ఉల్లంఘన జరిపినట్లయితే, దానిని తీవ్రంగా పరిగణించి ప్రింటింగు ప్రెస్సుల వారి లైసెన్సును ఉపసంహారించడం ఆయాసందర్భాలలో కఠిన మైన చర్యలు తీసుకోడం కూడా జరుగుతుందని వారికి తెలియజేయడం జరుగుతుంది.

(బి) ఎన్నికల అధికారి మరియు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ కమీషనరు రాష్ట్రంలోని ప్రింటింగు ప్రెస్సుల వారికి పై అన్ని విషయాలను తెలియ జేయవలెను.

(సి) ఎన్నిక కరపత్రాలను, పోస్టర్లు మొదలైన వాటి ప్రింటింగును చేపట్టేముందు ప్రింటరు, రాష్ట్ర ఎన్నికల కమీషను అనుబంధం 'ఏ' లో నిర్దేశించిన ఫారంలోని ప్రకటనను పబ్లిషరు నుండి పొందవలెను, ఈప్రకటన్పై పబ్లిషరు సంతకం చేయవలెను, మరియు ఆయనకు తెలిసిన ఇద్దరు వ్యక్తులు దాని పై ధృవీకరణ సంతకం చేయవలెను. దానిని ఎన్నిక ప్రాధికారికి (పంచాయతీరాజ్ కమీషనరు) లేక సందర్భాను సారం సంబంధిత జిల్లామేజి స్ట్రేటుకు పంపునపుడు ప్రింటరు, ప్రమాణీకరించవలెను.

(డి) పైన ఆదేశించినట్లు ప్రింటరు, పబ్లిషరు ప్రకటనతోపాటు తాను ప్రింటు చేసిన వాటి తాలూకు (4) నాలుగు కాపీలను అవి ప్రింటు చేయబడిన (3) మూడు రోజులలోపల అందచేయవలెను. ముద్రించిన పత్రాలు, పబ్లిషరు ప్రకటనతో పాటు ముద్రించిన ప్రతుల సంఖ్యతో పాటు వాటికి అయిన ఖర్చు వివరాలను రాష్ట్ర ఎన్నికల కమీషను నిర్దేశించిన అనుబంధం 'బీ' లోని ఫారంలో తెలియ జేయవలెను. ప్రింటరు తాను ప్రింటు చేసిన కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటిని అవి ప్రింటు చేయబడిన మూడు రోజులలోపల ప్రతిఎన్నిక విషయంలో అన్నీ కలిపి కాకుండా విడివిడిగా సమాచారాన్ని అందచేయవలెను.

(ఇ) జిల్లా మేజిస్ట్రేటు, ప్రింటింగు ప్రెస్సు నుండి తనకు అందిన ఏవేని ఎన్నిక కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటిని పరీక్షించి, న్యాయపరమైన అవసరాలను, రాష్ట్ర ఎన్నికల కమీషను ఇచ్చిన ఆదేశాలను పబ్లిషరు, ప్రింటరు సరిగా పాటించినదీ లేనిదీ పరిశీలించవలెను. వాటి ప్రతిఒక దానిని తన కార్యాలయంలో స్పష్టంగా కనిపించేచోట ప్రదర్శించవలెను. అలా చేయడం వల్ల అట్టి పత్రాలను అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మరియు ఇతర ఆసక్తి గల వ్యక్తులు వాటిని పరిశీలించి, వేటి విషయంలోనైన ఏదేని ఉల్లంఘన జరిగినట్లు తమకు తోచిన యెడల ఆ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావడానికి వీలువుతుంది.

(ఎఫ్) ఎన్నికల ప్రాధికారి మరియు పంచాయతీరాజ్ కమిషనరు, తనకు అందిన కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటి విషయంలో పై సబ్-పేరా(ఇ) లో తెలిపినట్లుగా తదుపరి చర్యలను చేపట్టవలెను.

(జి) ఎన్నికల ప్రాధికారి మరియు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ కమీషనరు, జిల్లా మేజిస్ట్రేట్లు - కరపత్రాలు, పోస్టర్ల ప్రచురణ విషయంలో సెక్షన్ల నిబంధనలు, రాష్ట్ర ఎన్నికల కమీషను ఇచ్చిన ఆదేశాలలో వేటినైన ఉల్లంఘించినట్లు భావించిన యెడల వాటిని దర్యాప్తు చేయడానికి సరైన తక్షణ చర్యను ప్రారంభించవలెను. అట్టి అన్ని కేసులలోను నిందితులపై అభియోగములు త్వరగా ప్రారంభించవలెను. సంబంధిత కోర్టులు కూడా ~~ఈ~~ కేసులను సత్వరంగా పరిశీలించి పరిష్కరించవలెను.

**5.** రాష్ట్ర ఎన్నికల కమీషను, పైన తెలిసిన విషయాలలో ఏదేని నియమ ఉల్లంఘన, కమీషను ఆదేశాలను పాటించనట్లయితే, దానిని అత్యంత తీవ్రంగా పరిగణించి అందుకు బాధ్యులైన వారిపైకఠిన చర్యలు తీసుకోడం జరుగుతుందని, అన్నిరాజకీయ పార్టీలను, అభ్యర్థులను సంబంధిత ఇతరులందరిని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నది.

**6.** పైన తెలిపిన న్యాయనిబంధనలను, రాష్ట్ర ఎన్నికల కమీషను ఇచ్చిన ఆదేశాలను అమలు చేసే బాధ్యత గల ఎవరేని అధికారి, తన అధికార డ్యూటీని సరిగా నిర్వర్తించడం లేదని కనుగొనబడిన యెడల ఆయనపై తీసుకొనదగు ఏదేని పీనలు చర్యతో పాటు కఠినమైన క్రమశిక్షణచర్యను కూడా తీసుకోడం జరుగుతుంది.

**(రాష్ట్ర ఎన్నికల కమీషనరుగారి ఉత్తరువుక్రింద మరియు వారిపేరిట.)**

**సం. జి.యం. రమేష్ కుమార్,**
**కార్యదర్శి.**

**<u>ఈక్రింది వారికి:-</u>**

1. రాష్ట్రంలోని కలెక్టర్లు, జిల్లా ఎన్నికల ప్రాధికారులు అందరికి.
2. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మరియు గ్రామీణ ఉపాధి కమీషనరుకు.
3. రాష్ట్రంలోని పోలీసు సూపరింటెండెంట్లు అందరికి.

**<u>ఈక్రింది వారికి ప్రతులు:-</u>**

జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వాహణాధికారులందరికి
జిల్లా పంచాయతీ అధికారులందరికి.

## అనుబంధం - ఏ

## ఎన్నికల పోస్టర్లు, కరపత్రాలు మొదలైన వాటి పబ్లిషరు సమర్పించదగు ప్రకటన ఫారం.

## (ఆం.ప్ర. పంచాయితీ రాజ్ చట్టం, 1994 యొక్క సెక్షను 216 ను చూడుడు).

................................................... గారి కుమారుడు / కుమార్తె / భార్య అయిన ................ .............................................. అను నేను.................................... ...................... (గ్రామం / పట్టణం) ......................................... జిల్లా ....................................... రాష్ట్రంలో నివసించువాడనని .................... ................... (ఎన్నిక పోస్టరు, కరపత్రం మొదలైన వాటి సంక్షిప్త వివరాలు వ్రాయవలెను ................................................ ప్రింటింగు ప్రెస్‌పేరు) ద్వారా ముద్రించబడే........................పబ్లిషరునని ఇందుమూలంగా ప్రకటించుచున్నాను.

స్థలం ............................
తేదీ..................................
(పబ్లిషరు సంతకం)
పూర్తి అడ్రసు.........................
(పబ్లిషరుకు స్వయంగా తెలిసిన వ్యక్తి)
ద్వారా ధ్రువీకరించబడినది.

1. సంతకం
(పేరు, అడ్రసు)

2. సంతకం
(పేరు, అడ్రసు)

కౌంటరు సంతకం
(ప్రింటరు పేరు,
అడ్రసు).

## అనుబంధం - బీ

**ఎన్నికల పోస్టర్లు, కరపత్రాలు ప్రింటింగుకు సంబంధించిన సమాచారాన్ని సమర్పించేందుకు ఫారం.**

1. ప్రింటరు పేరు, అడ్రసు...........................................

2. పబ్లిషరు పేరు, అడ్రసు..........................................

3. పబ్లిషరు ప్రింటింగు ఉత్తరువు తేదీ..................................

4. పబ్లిషర్ల ప్రకటన తేదీ.............................................

.........................................................................

5. ఎన్నిక పోస్టరు, కరపత్రం మొదలైనవాటి వివరాలు..................................

6. ముద్రించబడిన్పై ప్రతుల సంఖ్య..................................................

7. ముద్రణ తేదీ...............................................

8. పై పత్రం గురించి పబ్లిషరు నుండి (పేపరు ఖరీదుతో సహా) వసూలు చేసినముద్రణ ఖర్చులు.........................................

స్థలం............................ (ప్రింటరు సంతకం) xxxx

తేదీ................................ (ప్రింటరు సీలు).xxxx

# అనుబంధం-XIX
# గ్రామపంచాయతీ ఎన్నికలు, 2006.

## అభ్యర్థులు మరియు వారి ఎన్నికల ఏజెంట్లకు మార్గదర్శకత్వం కోసం చేయవలసినవి మరియు చేయకూడనివి.

- <u>చేయవలసినవి:</u>

1. ఎన్నికలకు సంబంధించిన న్యాయ నిబంధనల గురించి స్వయంగా తెలుసుకోండి.
2. గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలను సేకరించి వాటిని తనిఖీ చేసుకోండి.
3. ఎన్నికలలో పోటీ చేయడానికి నిర్ణయించుకొనే ముందు ప్రస్తుత ఓటర్ల జాబితాలో మీ పేరు, చిరునామా మొదలగు వివరాలను తనిఖీ చేసుకోండి.
4. ఎన్నికలలో పోటీచేసేందుకు మీరు అర్హులుగా వున్న విషయాన్ని తనిఖీ చేసుకోండి.
5. ఎన్నికలలో పోటీ చేసేందుకు మీరు అనర్హులు కారనే విషయాన్ని నిర్ధారణ చేసుకోండి.
6. నామినేషన్ ఫారం నిర్ణీత నమూనాలో (నమూనా-IIIలో) వున్నట్లు తనిఖీ చేసుకోండి.
7. నామినేషన్ ఫారాన్ని స్వయంగా సమర్పించండి లేదా మీ ప్రతిపాదకుని ద్వారా పంపండి. అంతేకాని ఇతరుల ద్వారా పంపకండి.
8. మీ ప్రతిపాదకుడు మీరు వార్డు సభ్యుని పదవికి పోటీచేయుచున్నట్లయితే సంబంధిత వార్డులోని లేదా మీరు సర్పంచు పదవికి పోటీచేయుచున్నట్లయితే ఆ గ్రామపంచాయతీలోని ఏదేని వార్డులోని ఓటర్ల రిజిష్టరులో రిజిష్టరైన ఓటరుగా ఉండేటట్లు చూసుకోండి.
9. మీరు కావాలనుకుంటే ఒకటి కంటే ఎక్కువ నామినేషను పత్రాలను సమర్పించండి.
10. మీరు సమర్పించిన నామినేషను పత్రానికి రసీదును పొందండి.
11. నామినేషన్ల పరిశీలన సమయంలో మీరు స్వయంగా హాజరుకండి.
12. చెల్లుబడి అయ్యే నామినేషన్ల జాబితాలో మీ పేరు ఉన్నట్లు తనిఖీ చేసుకోండి.
13. చెల్లుబాటు అయ్యే నామినేటెడు అభ్యర్థుల జాబితాలో మీ పేరు ఖచ్చితంగా ఉన్నట్లు తనిఖీ చేసుకోండి.
14. పోటీ చేసే అభ్యర్థుల జాబితాలో మీ పేరు, చిరునామా, ఇతర వివరాలు ఖచ్చితంగా ఉన్నట్లు తనిఖీ చేసుకోండి.
15. నోటిఫై చేసినట్లుగా పోలింగు గంటలు ఖచ్చితంగా ఉండునట్లు తనిఖీ చేసుకోండి.

16. సకాలంలో, సక్రమమయిన రీతిలో ఎన్నికల ఏజెంటును నియమించండి.
17. పోలింగుస్టేషన్ల జాబితా ప్రతిని పొందండి.
18. ప్రతి ఒక పోలింగ్‌స్టేషనుకు సకాలంలో, సక్రమమయిన రీతిలో ఒక పోలింగ్ ఏజెంటును, ఒక ప్రత్యామ్నాయ (రిలీఫ్) ఏజెంటును నియమించండి.
19. మీ పోలింగ్ ఏజెంట్లకు ఓటర్ల జాబితా ప్రతులను సమకూర్చండి.
20. సక్రమమైన రీతిలో, కౌంటింగు ఏజెంట్లను నియమించండి.
21. కౌంటింగు సమయంలో స్వయంగా హాజరుకండి.
22. నామినేషను దాఖలు చేసిన తేదీ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే తేదీ వరకు, మీ ఎన్నికల ఖర్చులకు సంబంధించిన లెక్కలను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నమూనాలో పొందుపర్చండి.
23. నామినేషను పత్రంపై సంతకం చేయండి.
24. నామినేషను దాఖలు చేయునపుడు అభ్యర్థి యొక్క క్రిమినలు యాంటిసిడెంట్లు (గతచరిత్ర), ఆస్తులు, అప్పులు మరియు విద్యా విషయముల అర్హతలకు సంబంధించిన సమాచారమును వెల్లడించుట కొరకు నిర్ధిష్టపరచిన పత్రముపై మీరు మరియు ఇద్దరు సాక్షులు సంతకం చేయండి.

- **<u>చేయకూడనివి:</u>**

1. నామినేషను పత్రాన్ని, సమర్పించేందుకు నిర్ణయించిన నిర్ధిష్టవేళలకు ముందుగా గాని, తరవాతగాని సమర్పించకండి.
2. నామినేషను పత్రాన్ని, రిటర్నింగు అధికారికి లేక ఈ విషయంలో అధికారం పొందిన అధికారికి కాకుండ, ఏ ఇతర వ్యక్తికి సమర్పించకండి.
3. అవసరమయిన పైకాన్ని డిపాజిట్ చేయడం మరచిపోకండి.
4. ఎవరేని వ్యక్తి స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకొనే విషయంలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జోక్యం చేసుకోకండి లేదా జోక్యం చేసుకోడానికి ప్రయత్నించకండి.
5. మతం, జాతి, కులం, వర్గం లేదా భాష కారణాలపై ఓటు వేయవలసిందని లేదా ఓటు వేయవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేయకండి.
6. మతపరమయిన చిహ్నాలను లేదా జాతీయ చిహ్నాలను ఉపయోగించకండి, లేదా విజ్ఞప్తి చేయకండి.

7. మతం, జాతి, కులం, వర్గం లేదా భాష కారణాలపై వివిధ తరగతుల పౌరుల మధ్య శతృత్వ లేదా ద్వేషభావాలను రెచ్చకొట్టకండి, లేదా రెచ్చకొట్టడానికి ప్రయత్నించకండి.

8. ఎవరేని అభ్యర్థి వ్యక్తిగత ప్రవర్తన గురించి, లేదా అభ్యర్థిత్వానికి సంబంధించిన లేదా ఎవరేని అభ్యర్థిత్వ ఉపసంహరణకు సంబంధించిన తప్పుడు ప్రకటనలను ప్రచురించకండి.

9. ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు చేర్చడానికి లేదా అచటినుండి వారిని తరలించడానికి వాహనలను అద్దెకు తీసుకోకండి లేదా సేకరించకండి.

10. మీ ఎన్నికలకు గరిష్ఠంగా నిర్ణయించిన దానికంటే ఎక్కువగా ఖర్చుచేయకండి లేదా ఖర్చుచేయడానికి అనుమతించకండి.

11. ఎవరేని ప్రభుత్వ ఉద్యోగి మద్దతును పొందకండి.

12. పోలింగ్ కేంద్రం వద్ద చెడు ప్రవర్తనకు పాల్పడకండి.

13. ఏదేని పోలింగ్ కేంద్రంవద్ద లేదా దాని సమీపంలో అనుచితంగా ప్రవర్తించకండి.

14. పోలింగ్ ముగియడానికి నిర్దేశించిన సమయానికి 48 గంటలు ముందుగా పోలింగు ప్రాంతంలో బహిరంగ సమావేశాన్ని నిర్వహించకండి.

15. ఎన్నికల సమావేశాలలో అల్లర్లను సృష్టించకండి. ఎన్నికల తేదీ లేదా తేదీలలో పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల ప్రచారం చేయకండి.

16. రిటర్నింగుఅధికారి లేదా అయన అనుమతి క్రింద అంటించిన ఏదేని జాబితాను లేదా నోటీసును లేదా ఇతర దస్తావేజులను లేదా నామినేషను పత్రాన్ని వంచనతో ధ్వంసం చేయకండి.

17. ఏదేని బ్యాలెట్ పత్రాన్ని లేదా బ్యాలెటు పత్రాలపై ఉన్న ఏదేని అధికారిక గుర్తు (అఫీషియల్ మార్కు) ను లేదా ఏదేని గుర్తింపు డిక్లరేషనును ధ్వంసం చేయకండి. బ్యాలెటు పత్రాలు కాకుండా ఇతరమైన దేనినిగాని బ్యాలెటు పెట్టెలలో వేయకండి.

18. ఏదేని బ్యాలెట్ పెట్టెను లేక బ్యాలెటు పత్రాన్ని ధ్వంసం చేయకండి, బయటకు తీసుకొని పోకండి లేదా ఇతర విధంగా వాటి విషయంలో జోక్యం చేసుకోకండి.

19. అభ్యర్థుల వ్యక్తిత్వానికి సంబంధించి లేక ప్రవర్తన గురించి లేక అభ్యర్థిత్వము గురించి లేక అభ్యర్థిత్వ ఉపసంహరణ గురించి మీ అనుమతితో గాని, మీ ఎన్నికల ఏజెంటు అనుమతితోగాని, ఎన్నికలో అభ్యర్థి పై ప్రతికూలాభిప్రాయానికి ఉద్దేశించిన

వివరణ ఇస్తూ అసత్యమని, వాస్తవం కాదని, మీరు నమ్మిన తప్పుడు ప్రకటన చేయకండి.

20. ఏ అభ్యర్థినిగాని, ఏ ఓటరునిగాని, ఏ వ్యక్తినిగాని, సంఘము నుండి వెలివేయుటతో పాటు కులం లేక సమాజం నుండి వెలి / బహిష్కరించుటకు బెదిరించ ప్రయత్నం చేయకండి.

21. ఏ అభ్యర్థినిగాని లేక ఓటరునిగాని అతను లేక ఆయన హితము కోరియున్న వ్యక్తినిగాని దైవకోపానికి లేక ఆధ్యాత్మిక ఆక్షేపణలకు గురి అగుదురని నమ్మించుట, మభ్యపెట్టుటగాని, ప్రయత్నించుటగాని చేయకండి.

22. ఎన్నికలలో ఒకరి ఓటును ఇంకొకరు వేసే నేరాన్ని ప్రోత్సహించకండి.

23. ఎన్నికల ఫలితాలను ప్రకటించిన తేదీ నుండి 45 రోజుల లోపల మీ ఎన్నికల ఖర్చు లెక్కలను సంబంధిత మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ద్వారా జిల్లా ఎన్నికల అధికారికి (జిల్లా కలెక్టరుకు) దాఖలు చేయడం మరిచిపోకండి.

24. పోలింగు కేంద్రం వద్దను, ఓట్ల లెక్కింపు కేంద్రం (హాల్) వద్దను సెల్ ఫోనులు ఉపయోగించకండి.

25. మీకు ఓటు వేసేందుకు గాను ఓటర్లకు మీపేరును, లేదా మీగుర్తును లేదా ఏదేని ప్రాధాన్యం గల గుర్తింపు చీటీలను ఇవ్వకండి.

26. ఎన్నికలో అభ్యర్థిగా పోటీ చేయడానికి లేదా పోటీచేయకుండా వుండడానికి లేదా తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవడానికి లేదా ఉపసంహరించుకోకుండా వుండడానికి లేదా ఎన్నికలలో ఓటు వేయడానికి లేదా ఓటు వేయకుండా వుండడానికి ఇతరులను ప్రోత్సహించడానికి ఏవ్యక్తికి కూడా బహుమానం లేదా ప్రతిఫలాన్ని ఇవ్వచూపకండి లేదా ఇస్తానని వాగ్దానం చేయకండి.

## పోలింగ్ ఏజెంట్ల మార్గదర్శకత్వం కొరకు చేయవలసినవి మరియు చేయకూడనివి.

పోలింగ్ ఏజెంటు యొక్క అతిముఖ్యమైన కర్తవ్యం పోలింగు కేంద్రంలో తనను నియమించిన అభ్యర్థియొక్క ప్రయోజనాలను పరిరక్షించడం.

- **<u>చేయవలసినవి:</u>**

1. అభ్యర్థిగాని లేక ఆయన పోలింగ్ ఏజెంటుగాని సంతకము చేసిన నిర్దిష్ట నమూనాలో పోలింగ్ ఏజెంటు నియామకపు లేఖను పొంది, దానిని సంబంధిత పోలింగు కేంద్రంలోని ప్రిసైడింగు అధికారికి సమర్పించండి.

2. పోలింగుకు ముందు, పోలింగు సమయంలో, మరియు పోలింగు ముగిసిన తరువాత బ్యాలెటు పెట్టెలను నియమావళిననుసరించి సరైన రీతిలో భద్రపరచి, సీలు చేయుటలో సహకరించండి.
3. పోలింగు ముగిసిన తరువాత ఎన్నికల రికార్డుల న్నింటిని నియమావళిని అనుసరించి వాటిని భద్రపరచి, సీలు చేయబడేటట్లు చూడండి.
4. అసలైన ఓటరును గుర్తించే విషయంలో అనుమానం వచ్చినట్లయితే, అటువంటి వారి విషయంలో ప్రశ్నలు వేసి, ఒకరి ఓటును మరొకరు వేయకుండా చూడండి.
5. పోలింగు కేంద్రానికి సంబంధించిన ప్రస్తుత ఓటర్ల జాబితా ప్రతినొకదానిని మీవద్ద ఉంచుకోండి.
6. చనిపోయిన, హాజరుకాని, ఆరోపించబడిన, అనుమానాస్పద ఓటర్ల పేర్లు ఏవైన ఓటర్ల జాబితాలో ఉన్నట్లయితే అట్టి జాబితాను మీవద్ద ఉంచుకోండి.
7. భద్రపరచబడిన ఎన్నిక పత్రాలను ఉంచిన కవర్లపై సీలు వేయడానికి ఉపయోగించే చిన్న ఇత్తడి సీలును మీరు తెచ్చుకోండి.
8. నియమావళిననుసరించి తయారు చేయబడిన బ్యాలెటు పేపరు అక్కౌంటు యొక్క ధ్రువీకృత ప్రతిని ప్రిసైడింగ్అధికారి నుండి పొందండి.

- <u>చేయకూడనవి:</u>

1. రహస్య ఓటింగు నియమాన్ని భంగపరిచే ఏ సమాచారాన్ని ఏ ఇతర వ్యక్తికి తెలియచేయకండి.
2. ఏవరేని వ్యక్తి స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే విషయంలో, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జోక్యం చేసుకోకండి.
3. ఏదేని బ్యాలెటు పెట్టె లేక బ్యాలెటు పేపరును ధ్వంసం చేయడం, బయటికి తీసుకొనిపోవడం లేక ఇతర విధంగా నాశనం చేయడం వంటి వాటికి పాల్పడకండి.పోలింగు కేంద్రంవద్ద దుష్టప్రవర్తనకు పాల్పడకండి.
4. పోలింగు స్టేషనువద్ద చెడుప్రవర్తనకు పాల్పడకండి.
5. ఒకరి ఓటును ఇంకొకరు వేసే నేరాన్ని ప్రోత్సహించ కండి.
6. పోలింగు రోజు పోలింగు కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయకండి.
7. పోలింగు కేంద్రంలోనికి సెల్ ఫోనులు తీసుకురాకండి.
8. పోలింగు కేంద్రంలోపల పొగ త్రాగకండి.

## కౌంటింగు ఏజెంట్ల మార్గదర్శకత్వం కోసం చేయవలసినవి మరియు చేయకూడనివి.

- **చేయవలసినవి:**
    1. అభ్యర్థి లేదా ఆయన ఎన్నికల ఏజెంటు సంతకం చేసిన నిర్దిష్టమైన నమూనాలో నియామకపు లేఖను రిటర్నింగు అధికారికి కౌంటింగు తేదీన సమర్పించి, ఆయన సమక్షంలో సంతకం చేయండి.
    2. ఓట్లలెక్కింపు హాలులో ఖచ్చితమైన క్రమశిక్షణ నెలకొనే విధంగా రిటర్నింగు అధికారితో సహకరించండి.
    3. ఓట్ల లెక్కింపుకు సంబంధించిన నియమావళిని, ప్రక్రియలను క్షుణ్ణంగా తెలుసుకోండి.
    4. బ్యాలెటు పెట్టెలకు వేసిన సీలు చెక్కుచెదరకుండా ఉన్నట్లు పరిశీలించి అవి సక్రమంగా ఉన్నట్లు రూఢిపరచుకోండి.
- **చేయకూడనవి:**
    1. రహస్య ఓటింగు నియమాన్ని భంగపరిచే ఏ సమాచారాన్ని ఏ ఇతర వ్యక్తికి తెలియచేయకండి.
    2. బ్యాలెటు పెట్టెలు, బ్యాలెటు పేపరును ధ్వంసం చేయడం, బయటికి తీసుకొనిపోవడం లేక ఇతర విధంగా నాశనం చేయడం వంటి వాటికి పాల్పడకండి.
    3. ఓట్ల లెక్కింపు హాలులో చెడుప్రవర్తనకు పాల్పడకండి.
    4. ఓట్ల లెక్కింపు హాలులో పొగ త్రాగకండి.
    5. ఓట్ల లెక్కింపు హాలులోనికి సెల్ ఫోనులు తీసుకురాకండి.

# అనుబంధం-XX

## ఫారం-26

[57 (11), 59, 60, 92 నియమాలను చూడండి]

**<u>తుది ఫలితం షీటు</u>**

**(పోలింగు కేంద్రం వారీగా లెక్కింపు చేయునపుడు ఫలితాన్ని రికార్డు చేయడం కోసం వినియోగించవలసినది)**

_______________________________________ గ్రామపంచాయతీ సర్పంచి / _________________ వ వార్డు సభ్యుని ఎన్నిక.

| పోలింగు కేంద్రం వరుస సంఖ్య | అభ్యర్థి పేరిట వేసిన చెల్లుబాటైన ఓట్ల సంఖ్య | | | చెల్లుబాటయిన ఓట్ల మొత్తం | నిరాకరించిన ఓట్ల సంఖ్య | మొత్తం | టెండర్డు ఓట్ల సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|
| | ఎ | బి | సి | | | | |
| 1 | | | | | | | |
| 2 | | | | | | | |
| 3 | | | | | | | |

పోలింగు కేంద్రంలో రికార్డయిన ఓట్ల మొత్తం సంఖ్య :__________

పోస్టలు బ్యాలెట్ పత్రాలపై రికార్డయిన ఓటర్ల సంఖ్య :__________

పోలైన మొత్తం ఓట్లు :__________

స్థలం:-

తేదీ:- **రిటర్నింగు అధికారి**

# అనుబంధం-XXI

## ఫారం-27

[62 (1) (ఎ) నియమాన్ని చూడండి]

**(సీటు కోసం పోటీ చేసినపుడు ఎన్నికలో ఉపయోగించడం కోసం)**

**ఎన్నిక ఫలితాల ప్రకటన**

2006, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ (ఎన్నిక నిర్వహణ) నియమావళిలోని 62 (1) (ఎ) వ నియమం ప్రకారం ____________________ గ్రామ పంచాయితీ సర్పంచ్ / ____________________ వార్డు సభ్యుని పదవికి ఈ క్రింది అభ్యర్థి ఎన్నికయినట్లు నేను ప్రకటించుచున్నాను.

పేరు:____________________

____________________

చిరునామా:

____________________

____________________

____________________

స్థలం:-

తేదీ:- **రిటర్నింగు అధికారి సంతకం**

# అనుబంధం-XXII

## ఫారం-28

(62 (1) (బి) వ నియమం చూడండి)

**<u>ఎన్నిక రిటర్న్</u>**

______________________________ గ్రామ పంచాయితీ సర్పంచి/ ____________ వ వార్డు సభ్యుని ఎన్నిక.

| వరుస సంఖ్య | అభ్యర్థి పేరు | పోలయిన ఓట్ల సంఖ్య |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

(ఓటర్ల మొత్తం సంఖ్య ________________________________)

పోలయిన చెల్లుబాటు ఓట్ల మొత్తం సంఖ్య ________________________________

నిరాకరించిన ఓట్ల మొత్తం సంఖ్య ________________________________

టెండర్డు ఓట్ల సంఖ్య ________________________________

____________________________________________________________________ గారు (పేరు) __________________________ ___________________________________(చిరునామా) సీటును భర్తీచేయడానికి తగురీతిగ ఎన్నికయ్యారని నేను ప్రకటిస్తున్నాను.

ప్రదేశం: ______________________________

తేదీ: ________________________________ **రిటర్నింగు అధికారి**

# అనుబంధం-XXIII

## ఫారం-29

(63 వ నియమం చూడండి)

**<u>ఎన్నిక ధృవపత్రం</u>**

____________________________________ గ్రామపంచాయతీ సర్పంచి /________________ వ వార్డు సభ్యుని ______________________________________ ఎన్నికకు రిటర్నింగు అధికారినయిన __________________________________________________ అను నేను ______________________________________ తేదీన ______________________________________ శ్రీ/ శ్రీమతి/ కుమారి ________________ గారు సాధారణ / ఆకస్మిక ఎన్నికలో సదరు పదవికి తగురీతిగ ఎన్నికయ్యారని ప్రకటిస్తున్నానని, అందుకు గుర్తుగా నేను ఈ ఎన్నిక ధృవపత్రాన్ని ఆయనకు జారీ చేశానని, ఇందుమూలముగా ధృవపరుస్తున్నాను.

ప్రదేశము: ________________________
తేదీ: ________________________

**రిటర్నింగు అధికారి**

**ముద్ర**

# అనుబంధం-XXIV

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

### సంక్షిప్తి

నియమావళి - 2006, ఆం.ప్ర. పంచాయతీరాజ్ (గ్రామపంచాయతీ ఉపసర్పంచు ఎన్నిక నిర్వహణ)కు సంబంధించిన నియమావళి- జారీ చేయడమైనది.

---

**పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి (ఎన్నికల నియమావళి) శాఖ**

**జి.ఓ.ఎం.ఎస్.నెం.172** **తేదీ: 10-05-2006**

రాష్ట్ర ఎన్నికల కమీషను కార్యదర్శి (ఎఫ్.ఏ.సి) గారి నుండి అందిన 2006, ఏప్రిలు 17వ తేదీ గల లేఖ నెం.2841/ రా.ఎ.క-బీ2/ 2006.

****

**ఉత్తరువు:-**

ఇందు జతపరచిన ప్రకటనను ఆంధ్రప్రదేశ్ గెజిటు అసాధారణ సంచికలో ప్రచురించవలెను.

**(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరుగారి ఉత్తరువు క్రింద మరియు వారి పేరిట.)**

ఎం. శామ్యూల్,
ప్రభుత్వ ముఖ్య (ప్రిన్సిపల్),
కార్యదర్శి.

ఈ క్రింది వారికి:

కమీషనరు, ముద్రణ, స్టేషనరీ, స్టోర్సు కొనుగోలోలు (ముద్రణ విభాగం) చంచల్‌గూడా, హైదరాబాదు.
(ఆం.ప్ర.గెజిటులో ప్రకటనను ప్రచురించవలసిందని, 500 ప్రతులను పంపవలసిందని కోరడమైనది)
కార్యదర్శి, రాష్ట్ర ఎన్నికల కమీషను, బుద్ధభవన్, సికింద్రాబాదు.
కమీషనరు, పంచాయతీరాజ్ మరియు గ్రామీణ ఉపాధి, ఆం.ప్ర.హైదరాబాదు.
రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు అందరికి.
జిల్లాపరిషత్తు చీఫ్ ఎగ్జిక్యూటివు అధికార్లు అందరికి.
రాష్ట్రంలోని జిల్లా పంచాయతీ అధికార్లు అందరికి.

ఈ క్రింది వారికి ప్రతులు:

ఇంజనీరు-ఇన్-చీఫ్ (పంచాయతీరాజ్ శాఖ)హైదరాబాదు.
డైరెక్టరు, లోకలు ఫండు ఆడిటు, హైదరాబాదు.
న్యాయ(ఇ)శాఖ.
శాఖాధిపతులందరికి.
సచివాలయంలోని అన్ని శాఖలకు.
పి.ఆర్, ఆర్.డి.లోని అన్ని సెక్షన్లకు.
పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారి పి.ఎస్.
ఎస్.ఎఫ్ / ఎస్.సి.

# ప్రకటన

1994, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం (1994లో 13 వ చట్టం) సెక్షను-14 యొక్క సబ్-సెక్షన్లు (9), (10) తో పాటు చదివిన సెక్షను 268 యొక్క సబ్-సెక్షను (2) లోని క్లాజు(i) ద్వారా లభించిన అధికారాలను పురస్కరించుకొనియు 1995, జూన్ 5వ తేదీ గల పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధిశాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.470 లో జారీ అయిన నియమావళిని రద్దు పరుస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నరు గ్రామపంచాయతీ ఉపసర్పంచు ఎన్నిక నిర్వహణకు సంబంధించిన ఈ క్రింది నియమావళిని (నియమాలను) ఇందుమూలంగా చేయుచున్నారు.

## నియమావళి (నియమాలు)

**1. సంగ్రహనామము:-** ఈ నియమావళిని 2006, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (గ్రామపంచాయతీ ఉపసర్పంచు ఎన్నిక నియమావళి) అని పిలువవచ్చును.

**2. నిర్వచనములు:-** (1) ఈ నియమావళిలో సందర్భము ఇతర విధంగా కోరిననే తప్ప,-

(ఎ) "చట్టం" అనగా 1994 ఆం.ప్ర.పంచాయతీరాజ్ చట్టం అని అర్థం;

(బి) "నమూనా (ఫారం)" అనగా ఈ నియమావళికి జతపరచబడిన నమూనా అని అర్థం;

(2) ఈ నియమావళిలో ఉపయోగించబడి, అయితే నిర్వచించబడని పదములు, పదసముదాయాలు చట్టంలో వాటికి ఇవ్వబడిన అర్థాలనే కలిగి ఉండును.

**3. ప్రత్యేక సమావేశం ఏర్పాటు:-** (1) గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల ఫలితాలు ప్రచురించబడిన తేదీననే గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచు ఎన్నిక జరుగుతుంది. ఇందుకోసం సభ్యులను ప్రత్యేకంగా సమావేశపరచడం జరుగుతుంది. దీనికి సంబంధించిన నోటీసు నమూనా-I లో ఇవ్వబడింది.

అయితే, జిల్లా పంచాయతీ అధికారి లేదా ఆయన అధికారమిచ్చిన ఎవరేని వ్యక్తి, ఉపసర్పంచు ఎన్నిక సమావేశాన్ని గ్రామపంచాయతీ (ఆఫీసు) కార్యాలయంలో కాకుండా ఏదేని అది పంచాయతీ సభ్యుని ఇంటిలో ఉన్నట్లయితే లేక గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించడం సౌకర్యంగా లేకపోయినట్లయితే ఆయన నిర్ధిష్టపరచిన ఇతర ప్రదేశంలో అట్టి సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చును.

అంతేకాక, ఏదేని కారణం వల్ల ఉప-సర్పంచు ఎన్నిక పైన తెలియజేసిన తేదీన జరుగని యెడల ఆ మరుసటిరోజున (అట్టి రోజు గ్రామపంచాయతీ సెలవు రోజుగా పరిగణించినను, లేకున్నను) తప్పనిసరిగా జరుగవలెను

అంతేకాక ఇంకనూ, రాష్ట్ర ఎన్నికల కమీషను ఆయా సమయములందు, వ్రాసి ఉంచదగు కారణాలపై ఉపసర్పంచు ఎన్నికను ఏదేని (ఇతర) మరొక రోజున జరుపుటకు ఆదేశించవచ్చును లేక అనుమతించవచ్చును.

(2) సబ్-రూలు (1) లో పేర్కొన్న సమావేశానికి గ్రామపంచాయతీ సర్పంచి మరియు వార్డు సభ్యుల సాధారణ ఎన్నికల నిర్వహణ నియమించబడిన రిటర్నింగు అధికారి అధ్యక్షత వహించవలెను.

**4. కోరం:-** ఉపసర్పంచు ఎన్నిక కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన మొదటి, రెండవ సమావేశాలు, సర్పంచుతోపాటు గ్రామపంచాయతీ మొత్తం సభ్యుల సంఖ్యలో సగంమందికి తక్కువ కాకుండా, సమావేశానికి నిర్ణయించబడిన సమయం నుండి ఒక గంటలోపల, హాజరైననే తప్ప వాటిని నిర్వహించరాదు. అయితే తరువాత జరిగే సమావేశం లేదా సమావేశాలకు కోరం లేకపోయినప్పటికి వాటిని నిర్వహించవచ్చును.

**వివరణ:** ఈ సబ్-రూలులో "మొత్తం సభ్యుల సంఖ్యలో సగంమంది" ని నిర్ణయించినపుడు ఏదేని భిన్నం వచ్చిన యెడల దానిని ఒకటిగా భావించుకొనవలెను.

**5. ఎన్నిక జరుగు విధము (తీరు):-** (1) ఉపసర్పంచు ఎన్నికకు ఎవరైనా సభ్యుడు ఒకే ఒక సభ్యుని ప్రతిపాదించవలెను, మరొక సభ్యుడు ఆయనను బలపరచవలెను. తగురీతిగా ప్రతిపాదించబడి బలపరచబడిన అభ్యర్థుల అందరి పేర్లను సమావేశానికి అధ్యక్షతవహించిన అధికారి (ప్రిసైడింగు అధికారి)పైకి గట్టిగా చదివి వినిపించవలెను. పోటీ చేసే అభ్యర్థులు ఉపసంహరించుకొనుటకు 30 నిముషాల వ్యవధిని ఇవ్వడం జరుగుతుంది.

(2) చెల్లుబాటు అయ్యే విధంగా ఒకే ఒక అభ్యర్థి ఉన్నట్లయితే, ఆయనే ఎన్నిక కాబడినట్లు ప్రకటించవలెను.

(3) ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది బరిలో ఉన్నట్లయితే, చేతులెత్తి చూపుట ద్వారా ఎన్నిక జరుపవలెను.

(4) చేతులెత్తి చూపుట ద్వారా ప్రతి అభ్యర్థికి వచ్చిన ఓట్లను ప్రిసైడింగు అధికారి లెక్కించి రికార్డు చేయవలెను. ప్రతి అభ్యర్థికి వచ్చిన ఓట్లను ఆయన ప్రకటించి, అత్యధికంగా ఓట్లు గెలుచుకున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించవలెను.

(5) ఒకవేళ అభ్యర్థుల మధ్య ఓట్లు సమానంగా వచ్చిన యెడల ప్రిసైడింగు అధికారి అభ్యర్థుల సమక్షంలో లాటరీ తీయవలెను. అందు మొదట వచ్చిన పేరు గల వ్యక్తి తగురీతిగా ఎన్నిక కాబడినట్లు ప్రకటించవలెను.

(6) ఈ ఎన్నికలో అభ్యర్థి మరియు సర్పంచు కూడా ఓటు చేయడానికి హక్కు కలిగి ఉంటారు.

**6. ప్రొసీడింగుల రికార్డు:-** ప్రిసైడింగు అధికారి సమావేశం తరువాత వెనువెంటనే,-

(ఎ) సమావేశపు ప్రొసీడింగుల రికార్డు తయారుచేసి దాన్పై సంతకం చేయవలెను. అందులో ఏవేని దిద్దుబాట్లు ఉన్నట్లయితే, వాటి వద్ద పొడి సంతకం (ఇనీషియలు) చేయవలెను. సమావేశానికి హాజరైన ఎవరేని సభ్యుడు అట్టి రికార్డుపై సంతకం చేయదలచుకున్నట్లయితే, ఆయనను కూడా అందుకు అనుమతించవలెను; మరియు

(బి) ఉపసర్పంచుగా ఎన్నికైన వ్యక్తి పేరును తెలియజేస్తూ తాను సంతకం చేసిన ప్రకటనను గ్రామపంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డులో గ్రామపంచాయతీ కార్యాలయము లేనిచో ఆ

గ్రామంలో అందరికి కనిపించు చోట ప్రదర్శించవలెను. అట్టి నోటీసు ప్రతులను జిల్లా పంచాయతీ అధికారికి, జిల్లా కలెక్టరుకు, పంచాయతీరాజ్ కమీషనరుకు మరియు రాష్ట్ర ఎన్నికల కమీషనుకు పంపవలెను. ఒక ప్రతిని ఉపసర్పంచుగా ఎన్నికైన అభ్యర్థికి కూడా అందజేయవలెను.

**7. ఆకస్మిక ఖాళీలను భర్తీ చేయుటః-** (1) ఉప సర్పంచు పదవిలోని ఆకస్మిక ఖాళీని అట్టి ఖాళీ ఏర్పడిన తేదీ నుండి 30 రోజుల కాలావధి లోపల దానిని భర్తీ చేయవలెను.

అయితే, ఉపసర్పంచు ఆకస్మిక ఎన్నిక జరుగడానికి ముందు, గ్రామపంచాయతీకి ఎన్నికైన సభ్యుని పదవిలోని ఆకస్మిక ఖాళీని భర్తీ చేయవలెను.

(2) ఇందుకోసం రెవిన్యూ ఇన్‌స్పెక్టరు హోదాకు తక్కువకానట్టియు జిల్లా పంచాయతీ అధికారి అధికారమిచ్చిన వ్యక్తి గ్రామపంచాయతీ సమావేశాన్ని ఏర్పాటు చేయవలెను. సమావేశం జరుగు తేదీ, సమయాన్ని తెలిపే ప్రకటనను నమూనా -II లో సదరు తేదీకి 3 రోజుల ముందు జారీ చేయవలెను.

(3) 4, 5 మరియు 6 నియమాలు ఆకస్మిక ఖాళీని భర్తీ చేయడానికి అన్ని ఇతర విషయాలలోను వర్తిస్తాయి.

**ఎం. శామ్యూల్,**
**ప్రభుత్వ ముఖ్య (ప్రిన్సిపల్)**
**కార్యదర్శి**

# నమూనా-I

## <u>గ్రామపంచాయతీ ఉపసర్పంచు ఎన్నిక కొరకు</u>

## <u>సమావేశపు నోటీసు</u>

[3(1)వ నియమమును చూడండి]

............................................. గ్రామపంచాయతీకి, ఈ రోజున జరిగిన సాధారణ ఎన్నికలో ఎన్నికైనట్లు ప్రకటించబడిన సర్పంచు / సభ్యుడు శ్రీ / శ్రీమతి / కుమారి .............................. గారికి, గ్రామపంచాయతీ ఉపసర్పంచు ఎన్నిక కొరకు, సర్పంచు మరియు సభ్యుల ప్రత్యేక సమావేశం ఈ రోజు .................... తేదీన ....................... స్థలంలో, .................. సమయంలో జరుగగలదని ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

ఏదేని కారణం వలన, పైన తెలిపిన తేదీన ఎన్నిక జరుగనిచో అది మరుసటిరోజు ............................ తేదీన ............................ సమయంలో (దానిని గ్రామపంచాయతీ సెలవురోజుగా ప్రకటించినను, లేకున్నను) జరుగగలదు.

సమావేశానికి హాజరగుటకు వీలు కలుగచేసుకోవలసిందని సర్పంచు / సభ్యుని కోరడమైనది.

**రిటర్నింగు అధికారి సంతకం**

స్థలం:
తేదీ :                                                                                              హోదా (డెజిగ్నేషను)

...................................... గ్రామపంచాయతీ సర్పంచు / సభ్యుడు శ్రీ/ శ్రీమతి/ కుమారి
...................................... గార్కి,

## నమూనా-II

(7(2)వ నియమమును చూడండి)

**<u>గ్రామపంచాయతీ ఉపసర్పంచు ఆకస్మిక ఎన్నిక (క్యాజువల్ ఎలెక్షను) కొరకు సమావేశపు నోటీసు:</u>**

........................................... గ్రామపంచాయతీ సర్పంచు / సభ్యుడు శ్రీ/ శ్రీమతి / కుమారి .............................. గార్కి, ఉపసర్పంచు ఆకస్మిక ఖాళీని భర్తీ చేసే ఎన్నిక కొరకు .............................. తేదీన, ....................... స్థలంలో, ................. సమయంలో గ్రామపంచాయతీ సర్పంచు / సభ్యుల సమావేశం జరుగగలదని ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

ఏదేని కారణం వలన, పైన తెలిపిన తేదీన ఎన్నిక జరుగనిచో అది మరుసటిరోజు ............................ తేదీన ............................ సమయంలో (దానిని గ్రామపంచాయతీ సెలవురోజుగా ప్రకటించినను, లేకున్నను) జరుగగలదు.

సమావేశానికి హాజరగుటకు వీలు కలుగ చేసుకోవలసిందని సర్పంచు / సభ్యుని కోరడమైనది.

**సంతకము**

స్థలం:

తేదీ : హోదా (డెజిగ్నేషను)

...................................... గ్రామపంచాయతీ సర్పంచు / సభ్యుడు శ్రీ/ శ్రీమతి/ కుమారి
...................................... గార్కి,

# అనుబంధము XXV

## రాష్ట్ర ఎన్నికల సంఘం

## 3 వ అంతస్తు, బుద్ధభవన్, యం.జి.రోడ్, సికిందరాబాదు-500 003

## ఉత్తరువు

**నెం.168/ రా.ఎ. సం-బి1/ 2011** **తేదీ: 18-05-2011**

విషయం: 2011, పంచాయతీరాజ్ సంస్థలకు 4 వ సాధారణ ఎన్నికలు - ఎన్నికల ఖర్చు - లెక్కల నిర్వహణ మరియు పరిశీలన - ఉత్తరువులు - జారీ చేయడమైనది.

***

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం క్రింద జరుగు ఎన్నికలో పోటీచేయు ప్రతి అభ్యర్థి అట్టి ఎన్నికకు సంబంధించి తను నామినేషను వేసిన తేదీ నుండి ఎన్నిక ఫలితాలు ప్రకటించబడు తేదీ వరకు (రెండు రోజులు కలుపుకొని) చేసిన ఖర్చులన్నింటి లెక్కలను తాను స్వయంగా గాని, తన ఎన్నిక ఏజెంటు ద్వారా గాని విడిగాను, యదార్థంగాను నిర్వహించవలెను అని సదరు చట్టపు 230-ఏ సెక్షను నిబంధిస్తున్నది.

రాష్ట్రఎన్నికల సంఘం ఉత్తరువు ద్వారా నిర్ధిష్టపరచునట్టి విధంగా ఎన్నికల ఖర్చు లెక్కల వివరాలు ఉండాలని సెక్షన్ 230-ఏ యొక్క సబ్-సెక్షన్ (2) నిబంధిస్తున్నది.

పంచాయతీరాజ్ సంస్థలలోని వివిధ స్థానాలకు ఎన్నికలో పోటీ చేయు అభ్యర్థులు చేయదగు ఖర్చు గరిష్ట మొత్తాన్ని నిర్ధిష్టపరచడానికి సెక్షన్ 230ఏ యొక్క సబ్ సెక్షను (3) రాష్ట్ర ఎన్నికల సంఘమునకు అధికారమిస్తున్నది. జిల్లా పరిషత్తు, మండల పరిషత్తు ప్రాదేశిక నియోజకవర్గాలకు పోటీచేయు అభ్యర్థులు చేయదగు గరిష్ట మొత్తపు పరిమితులను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటన ద్వారా నిర్దిష్ట పరచవలెను.

ఎన్నికలో పోటి చేయు ప్రతి అభ్యర్థి తన ఎన్నికల ఖర్చు తుది లెక్కలను అనగా 230ఏ సెక్షను క్రింద అభ్యర్థి లేదా ఆయన ఎన్నిక ఏజంటు నిర్వహించిన లెక్కల యొక్క నకలును, అట్టి ఎన్నిక ఫలితము ప్రకటింపబడిన 45 రోజుల లోపల జిల్లా ఎన్నికల ప్రాధకారికి సమర్పించవలెనని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ చట్టం 1994లోని సెక్షను 230బి నిబంధిస్తున్నది. అట్టి తుది లెక్కలను ఫలితాలు ప్రకటించబడిన తేదీ నుండి 45 రోజుల లోపల మండల పరిషత్తు అభివృద్ధి అధికారుల ద్వారా అభ్యర్థులు జిల్లా ఎన్నికల ప్రాధికారులకు సమర్పించవలెను.

సదరు చట్టం క్రింద కోరబడిన రీతిలోను, ఆ సమయంలోను, ఎన్నికల ఖర్చుల లెక్కను సమర్పించని అభ్యర్థిని 3 సంవత్సరాల కాలావధి పాటు ఎన్నికలలో పోటీ చేయకుండా అభ్యర్థిని అనర్హుని చేయుటకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం, 1994 యొక్క 19బి సెక్షను రాష్ట్ర ఎన్నికల సంఘానికి అధికారమిస్తున్నది. ఒకవేళ అభ్యర్థి ఎన్నికైన యెడల లెక్కలను సమర్పించనందుకుగాను ఆయన తన పదవిని కోల్పోవును.

సందేహముల నివృత్తి కొరకు, సదరు చట్టపు 230 ఏ సెక్షను క్రింద ~~ఈయబడిన~~ వివరణను ~~ఈ~~ క్రింద మరల ఇవ్వడం జరిగింది:

**వివరణ-1:** ఈ చట్టపు ప్రయోజనం నిమిత్తం 'ఎన్నిక ఖర్చులు' అనగా ఎన్నికకు సంబంధించిన అన్ని ఖర్చులు అని అర్థం, అవేవనగా-

(ఏ) పోటీచేయు అభ్యర్థి చేసిన లేదా ఆయన అధికారమిచ్చిన ఎన్నికల ఏజెంటు చేసిన ఖర్చులు;

(బి) ఏదేని అసోసియేషను లేదా వ్యక్తుల సముదాయము లేదా (అభ్యర్థి లేదా ఆయన ఎన్నికల ఏజెంటుకాని) ఎవరేని ఇతర వ్యక్తి సంబంధిత అభ్యర్థి ఎన్నిక అవకాశాలను మెరుగు పరచుటకు చేసిన ఖర్చులు; మరియు

(సి) అభ్యర్థి ఎన్నికయ్యే ఆవకాశాలను మెరుగుపరచేందుకు ఆయనను ప్రతిపాదించిన ఏదేని రాజకీయపార్టీ చేసిన ఖర్చులు ఉంటాయి.

అయితే, ఏదేని రాజకీయపార్టీ తన సాధారణ ప్రచారంలో భాగంగా (నిర్థిష్టమైన అభ్యర్థి ఎన్నిక అవకాశాలను మెరుగుపరచేందుకు చేయు చర్యలకు భిన్నంగా) వ్రాతపూర్వకమైన లేదా ఉచ్చరించిన మాటల ద్వారా, లేదా గుర్తులు లేక సంజ్ఞల (సైగల) ద్వారా లేక దృశ్య-శ్రవణ సాధనముల ద్వారా లేక ముద్రణల ద్వారా లేక ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా లేక ఇతర విధంగా చేయు ప్రక్రియలకు అయ్యే ఖర్చు ' ఎన్నికల ఖర్చు' పదపరిధిలో చేరి ఉండదు.

**వివరణ-2:**

(1) సందేహాలను తొలగించేందుకు ఈ విధంగా ప్రకటించడమైనది, "ఎవరేని వ్యక్తి చేసిన ఏర్పాట్లు, సమకూర్చిన సౌకర్యాలు లేదా ప్రభుత్వ సర్వీసు తన డ్యూటీ నిర్వహణలో సెక్షను 211 యొక్క క్లాజు (7) లో తెలిపిన తరగతులవారి కోసం చేసిన ఏదేని పని లేక ఇతర చర్యకు సంబంధించి చేసిన ఏవేని ఖర్చులను ఈ సబ్‌సెక్షను అర్థంలో అభ్యర్థి లేక ఆయన ఏజెంటు చేసిన ఎన్నికల ఖర్చుగా భావించరాదు".

(2) రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తరువు ద్వారా నిర్దిష్టపరచునట్టి వివరాలను ఎన్నికల ఖర్చు లెక్కలలో చూపవలెను.

(3) అట్టి ఖర్చు అంతా కలిపి రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తరువు ద్వారా నిర్దిష్టపరచునట్టి గరిష్ట మొత్తానికి మించరాదు.

ఈ విషయంలో లోగడ జారీ చేయబడిన సూచనలను రద్దు చేయుచూ, 1994 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టపు 230-ఏ సెక్షను యొక్క సబ్ సెక్షను (2) క్రింద ఒసగబడిన అధికారములను వినియోగిస్తూ పంచాయతీరాజ్ సంస్థలకు జరుగబోయే ఎన్నికలలో నిర్వహించవలసిన ఎన్నికల ఖర్చుకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమీషను ఈ ఉత్తరువులు జారీ చేయుచున్నది:

1. **<u>ప్రొఫార్మాలో నిర్దిష్టపరచబడినట్లుండు లెక్కలు:-</u>** పోటీచేయు అభ్యర్థుల రోజువారీ ఎన్నిక ఖర్చు ప్రొఫార్మా-1 లో నిర్వహించవలెను. నియతకాలిక లెక్కల సంక్షిప్తిని పోటీచేయు ప్రతి అభ్యర్థి ప్రొఫార్మా-2 లో నిర్వహించవలెను. పై రెండు ప్రొఫార్మాలలోని ఎన్నిక ఖర్చులెక్కలను కోరినపుడు, రిటర్నింగు అధికారికి లేదా రాష్ట్ర ఎన్నికల కమీషను అధికారమిచ్చిన ఇతర అధికారులకు పరిశీలన నిమిత్తం సమర్పించవలెను.

2. పోటి చేయు అభ్యర్థి లేదా ఆయన ఎన్నికల ఏజెంటు లేదా అభ్యర్థికి మద్దతు దారులు, ఏదైనా రాజకీయపార్టీ లేదా సంస్థ లేదా అనోసియేషన్ లేదా మద్దతునిచ్చు ఇతర వ్యక్తులు అభ్యర్థి యొక్క గెలుపు అవకాశాలను. మెరుగుపరుచు నిమిత్తం చేసిన ఎన్నికల ఖర్చును ప్రొఫార్మా-1లో నమోదు చేయవలెను.

3. ప్రొఫార్మా-1 లో నమోదు చేసిన లెక్కలకు వోచర్లు పొందుట అసాధ్యమైన సంధర్భలలో మినహాయించి, చట్ట ప్రకారం సరైన వోచర్లను జతచేయవలెను. అలా జత చేయనట్లయితే వాటిని వాస్తవమైన లెక్కలుగా పరిగణించబడదు.

4. ఖర్చులకు సంబంధించిన వోచర్లపై అభ్యర్థి లేదా ఆయన ఎన్నికల ఏజెంటు పూర్తి సంతకము చేయవలెను.

5. అభ్యర్థి లేదా ఆయన అధికారమిచ్చిన ఎన్నికల ఏజెంటు ప్రచారసమయంలో నియతకాలిక ఖర్చు సంక్షిప్తిని ఈ ఉత్తరువుకు జత చేసిన ప్రొఫార్మా-2 లో తయారుచేసి దానిపై యదార్థతను ధృవీకరిస్తూ అభ్యర్థి లేదా ఎన్నికల ఏజెంట్ సంతకము చేసిన పిమ్మట తనిఖీ మరియు పరిశీలన నిమిత్తం ప్రాధికారమివ్వబడిన అధికారులకు సమర్పించవలెను.

6. (భారత శిక్షాస్మృతి) ఇండియన్ పీనలు కోడు యొక్క సెక్షను 171 యొక్క నిబంధనలను అన్ని రాజకీయ పార్టీలు మరియు పోటీచేయు అభ్యర్థుల దృష్టికి తెచ్చేందుకు, వాటిని ఈ క్రింద తెలియజేయడమైనది:

"<u>171.హెచ్. ఎన్నికలకు సంబంధించి చేసిన న్యాయవిరుద్ధమైన చెల్లింపులు:</u> అభ్యర్థి యొక్క వ్రాతమూలకమైన సాధారణ లేదా ప్రత్యేకమైన అధికారము లేకుండా, ఆయన ఎన్నిక అవకాశములను మెరుగుపరచుటకు లేదా ఆయన ఎన్నికయ్యేందుకు ఏదేని పబ్లికు మీటింగు జరుపుటకు, ఏదేని ప్రచారప్రకటనను, సర్క్యులరును, ప్రచురణలను, లేదా ఏదైన ఇతరవిధముగాను ఖర్చుచేయు లేదా ఖర్చు చేయుటకు అధికారము పొందినవారు అయిదువందల రూపాయల జరిమానాతో శిక్షింపబడుదురు.

అయితే, ఎవ్వరైనను అధికారం లేకుండా పది రూపాయలకు మించని ఖర్చులు చేసి, పదిరోజుల లోపల అభ్యర్థి ఆమోదం పొందిన యెడల ఆ ఖర్చులు న్యాయమైన విధంగానే భావించవలెను".

అందుచే, పై నిబంధనను బట్టి చూస్తే, అభ్యర్థి ఎన్నికకు సంబంధించి ఆయన ఆమోదం లేకుండా మద్దతుదార్లు ఖర్చు చేసిన యెడల క్రిమినలు నేరం అవుతుంది. అట్టి వ్యక్తులు, మద్దతుదార్లు, రాజకీయపార్టీలు, సంస్థ లేదా అనోసియేషను ప్రాసెక్యూషనుకు (అభియోగము) బాధ్యులగుదురు. సంబంధిత అభ్యర్థి ఆమోదంతో చేసిన అట్టి ఖర్చులన్ని న్యాయసమ్మతమైనవిగానే భావించబడతాయి.

7. (భారత శిక్షాస్మృతి) ఇండియన్ పీనలుకోడు యొక్క సెక్షను 171 హెచ్ నిబంధనలను ఉల్లంఘిస్తూ చేయు ఎన్నికల ఖర్చుపై పటిష్టమైన అదుపును కలిగి ఉండేందుకు, రాష్ట్ర ఎన్నికల కమీషను భారత రాజ్యాంగం యొక్క ఆర్టికలు 243 కె క్రింది మరియు పంచాయతీరాజ్ చట్టపు సెక్షను 230 ఏ క్రింది అధికారములను పురస్కరించుకొని ఈ క్రింది విధంగా ఆదేశిస్తున్నది:

(i) అభ్యర్థి యొక్క సాధారణ లేదా ప్రత్యేకమైన ఉత్తర్వులేకుండా ఏదేని రాజకీయపార్టీ ఇతర అనోసియేషను, సంస్థ లేదా వ్యక్తులు ఏవేని కటౌట్లు, హోర్డింగులు, గోడలపై పెయింటింగులు,

జండాలు, బ్యానర్లు, బంటింగులు, వార్తా పత్రికలలో ప్రకటనలు, ఎలక్ట్రానిక్ మీడియా మొదలైన వాటిని ఏర్పాటు చేయరాదు. ఈ నియమములు ఉల్లంఘించువారిపై తీవ్రమైన దండన చర్యలు తీసుకోడం జరుగుతుంది;

(ii) పార్టీయేతర ప్రాతిపదికపై గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయి కనుక ఈ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల మద్దతు కోసం రాజకీయపార్టీలు ఏవేని కటౌట్లు, హోర్డింగులు, గోడలపై పెయింటింగులు, బ్యానర్లు మొదలైన వాటిని ఏర్పాటు చేయరాదు;

(iii) ఏదైన ఒక రాజకీయ పార్టీ, అసోసియేషన్ లేదా సంస్థ తన సాధారణ ప్రచారంలో భాగంగా, ఒక నిర్ధిష్ట అభ్యర్థి ఎన్నిక నిమిత్తం తను చేయు ప్రచారంతో సంబంధం లేకుండా ఉండునట్లు, మరియు ఈ క్రింది ఖండం (iv)కు లోబడి, ఏవేని కటౌట్లు, హోర్డింగులు మొదలైన వాటిని ఏర్పాటు చేయవచ్చును. ఉదా:- పోస్టరు, బ్యానరు మొదలైనవి ఫలానా పార్టీకి ఓటు వేయవలసిందనే మాటలు, బొమ్మలు లేదా పార్టీ కార్యకర్తల ఫోటోలతో ఓటర్లకు విజ్ఞప్తి చేసిన యెడల అది సాధారణ ప్రచారం అవుతుంది. అలాకాక ఫలానా అభ్యర్థికి ఓటు చేయవలసిందని పోస్టరు, బ్యానరు మొదలైన వాటి ద్వారా ఓటర్లకు విజ్ఞప్తి చేసిన యెడల వాటికైన ఖర్చును అభ్యర్థి ఎన్నికల ఖర్చులోనే జమ చేయవలసి ఉంటుంది;

(iv) సంబంధిత ప్రభుత్వ అధికారుల లేదా జిల్లాపరిషత్తు, మండలపరిషత్తు, గ్రామపంచాయతీల వంటి స్థానిక సంస్థల వ్రాతపూర్వకమైన ముందస్తు అనుమతి లేకుండా ఏ రాజకీయ పార్టీ, పోటీ చేయు అభ్యర్థి, అసోసియేషను, సంస్థ లేదా ఇతరులు పై క్లాజు (i) లేదా (iii) క్రింద ఏవేని కటౌట్లు, హోర్డింగులు మొదలైనవాటిని ఏర్పాటు చేయరాదు;

(v) పైన తెలిపిన అనుమతిని మంజూరు చేసేముందు పార్టీలు, అసోసియేషన్లు, సంస్థలు లేక వ్యక్తులు చేసుకున్న అప్లికేషన్లను సంబంధిత ప్రభుత్వ అధికారులు లేక స్థానిక సంస్థలు క్షుణ్ణంగా పరిశీలించి ప్రతిపాదిత స్థలంలో ఏర్పాటు చేయదలచిన కటౌట్లు హోర్డింగులు మొదలైనవి, సాధారణ ప్రజల రక్షణ, భద్రతలకు ఆటంకంలేని విధంగాను, ట్రాఫిక్కు మరియే విధమైన పరిస్థితులకు చోటు లేకుండా ఉండేటట్లు చూడవలెను. అంతేకాకుండా పైన తెలిపిన క్లాజులు (i) (ii) లలో తెలిపినట్లు అప్లికేషనుదారు అభ్యర్థి నుండి ఏదేని అధికారము పొందవలసి ఉన్న యెడల, ఆ విధంగా దానిని పొందినాడా లేదా అని అనుమతి మంజూరు చేసే అధికారులు పరిశీలించవలెను.

(vi) ఏవేని రహదార్లు, రోడ్ల ప్రక్కల, జన సంచారం రద్దీగా ఉన్న చోట్ల, క్రాసింగుల వద్ద, విద్యుత్తు, టెలిఫోను స్థంభాలపై, ప్రభుత్వ భవనాలు ఆస్తులపైనను సంబంధిత డిపార్టుమెంటు లేక స్థానిక సంస్థల వ్రాతపూర్వకమైన అనుమతి లేకుండా అభ్యర్థి పూర్వ ఆమోదం లేకుండాను కటౌట్లు, హోర్డింగులు మొదలైన వాటి ఏర్పాట్లు జరుగకుండా ప్రభుత్వ అధికారులు, స్థానిక అధికార్లు జాగ్రత్త వహించవలెను. అవసరమైన అనుమతి, అధికారం లేకుండా ఏర్పాటు చేయబడిన ఏదేని కటౌటు, హోర్డింగు మొదలైనవాటిని, అందుకు బాధ్యులైనవారి ఖర్చుతో వెంటనే తొలగించవలెను;

(vii) (భారత శిక్షాస్మృతి) ఇండియన్ పీనలుకోడు యొక్క సెక్షను 171 హెచ్ మరియు ఆంధ్రప్రదేశ్ బహిరంగ స్థలమును పాడు చేయుటను నివారించు మరియు అశ్లీల ఆక్షేపణీయమైన పోస్టర్లను, ప్రకటనలను నిషేధించు చట్టం, 1997 యొక్క సెక్షన్లు, 4,5 ల క్రింద తప్పిదము చేసిన పార్టీలు, అసోసియేషన్లు, సంస్థలు, ఇతరులపై సంబంధిత అధికార్లు క్రిమినలు చర్యలు కూడా వెంటనే ప్రారంభించవలెను;

(viii) ఏవేని అట్టి సంఘటనలు ఎన్నిక ఖర్చుల పరిశీలకునికి, జిల్లా ఎన్నికల అధికారులకు, రిటర్నింగు అధికారులకు, పోలీసు అధికారులతో సహా ఎన్నికల నిర్వహణలోని సంబంధిత ఇతర అధికారుల దృష్టికి వచ్చిన యెడల, వారు పైన తెలిపిన క్లాజులు (vi), (vii) లలో తెలిపినట్లుగా సకాలంలో సరైన చర్యలను చేపట్టవలెను.

**8.** పై ఆదేశాల ఉల్లంఘనను తీవ్రంగా పరిగణించి, అందుకు బాధ్యులైన పార్టీలు, అసోసియేషన్లు, సంస్థలు లేదా వ్యక్తులపై అత్యంత తీవ్రమైన, కఠినమైన చర్యలు తీసుకోడం జరుగుతుందని సంబంధితులందరినీ ఇందు మూలంగా కమీషను హెచ్చరిస్తున్నది.

**9.** పైన తెలిపిన విధంగా సరైన, సత్వరమైన చర్య తీసుకొనని ఎవరేని అధికార్పై తన అధికార విధులను సక్రమంగా నెరవేర్చనందుకు కఠినమైన క్రమశిక్షణ చర్యకు పూనుకోడం జరుగుతుంది.

**10.** ఈ ఉత్తరువుకు జతపర్చిన ప్రొఫార్మా-1 లోని **"రోజువారీ ఖర్చులెక్కలు"**, ప్రొఫార్మా-2 లో గల నియతకాలిక ఖర్చు సంక్షిప్తిని రాష్ట్ర ఎన్నికల కమీషను ప్రత్యేకంగా నిర్దిష్టపరచే తేదీలలో డిజిగ్నేటు చేసిన అధికారులకు సమర్పించవలెనని పోటి చేయు అభ్యర్థులను ఆదేశిస్తున్నది.

**11.** రాష్ట్రంలో మండలపరిషత్తులు, జిల్లాపరిషత్తులు మరియు గ్రామపంచాయతీలకు జరిగే 4 వ సాధారణ ఎన్నికలకు సంబంధించి, ఎన్నికల ప్రచార సమయంలో రోజువారీ ఖర్చు లెక్కలు, నియతకాలిక ఖర్చు సంక్షిప్తిని తనిఖీ మరియు పరిశీలనకుగాను కమీషను **రిటర్నింగు అధికారులను** డిజిగ్నేటు చేస్తున్నది మరియు ఈ విషయంలో ఈ క్రింది సూచనలను చేస్తున్నది.

(1) అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు ప్రొఫార్మాలు-1,2 లలో తెలిపిన ఎన్నిక ఖర్చుల లెక్కలను డిజిగ్నేటు చేయబడిన అధికారికి లేక ఆయన నామినేటు చేసిన అధికారికి పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ తేదీ నుండి ప్రతి మూడు రోజులకు ఒకసారి సమర్పించవలసి ఉంటుంది.

(2) అభ్యర్థులు సమర్పించిన లెక్కలను స్వీకరించేందుకు అధికారులను నామినేటు చేయడానికి రిటర్నింగు అధికారులకు అధికారమివ్వబడింది. తెలిపిన తేదీలలో ఎన్నికల ఖర్చు లెక్కలను అభ్యర్థులు లేక వారి ఏజెంట్లు సమర్పించవలసిన స్థలం, సమయాన్ని కూడా వారు ప్రకటిస్తారు. ఆయా తేదీలు, స్థలములు, సమయాలలో నామినేటు చేయబడిన అధికార్లు హాజరులో ఉండి ఆయా లెక్కలను స్వీకరించి, తనిఖీ, పరిశీలనలు జరిపి ఏకీకృత రిపోర్టును రిటర్నింగు అధికారికి, ఎన్నికల ఖర్చు పరిశీలకునికి సమర్పించవలసి ఉంటుంది.

(3) ఎన్నికల ఖర్చు పరిశీలకులు అనుకూలంగా ఉండగలవని భావించిన సదరు తేదీలలోనే లెక్కల తనిఖీ, పరిశీలనలను జరుపవచ్చును. రిటర్నింగు అధికారులు నామినేటు చేసిన అధికారుల నుండి కూడా లెక్కలను తెప్పించుకొని పరిశీలించవచ్చును.

**12.** రాష్ట్ర ఎన్నికల కమీషను తెలియజేసిన (గరిష్ట పరిమితికి) సీలింగుకు మించి అభ్యర్థులు, వారి మద్ధతుదార్లు, రాజకీయపార్టీలు, సంస్థలు లేదా అసోసియేషన్లు చేయు ఖర్చును చాలావరకు తగ్గించేందుకు వీలుగా రోజువారీ రిటర్నులు, నియతకాలిక రిటర్నులను ప్రజలకు మరియు కమీషనుకు ఆయా లెక్కల తనిఖీ విషయంలో సహకరించు ఇతర సభ్యులకు అందుబాటులో స్పష్టంగా కనిపించునట్లు చేయవలెను. డిజిగ్నేటెడ్ అధికారులు అట్టి ప్రతులు ఇతర పోటీ అభ్యర్థులు పబ్లికు లేదా ప్రభుత్వేతర సంస్థలు కోరిన మీదట జిరాక్సింగు చార్జీలు చెల్లింపు చేసిన మీదట వారికి భారత సాక్ష్య చట్టం, 1872 యొక్క సెక్షను 76 ననుసరించి సర్టిఫైడు కాపీని వారికి అందజేయాలని, మీడియాకు ఉచితంగాను అందజేయాలని నిర్ణయించడమైనది. అందువల్ల వివిధ కార్యాలయాలకు పోటీ చేయు అభ్యర్థులు చేసే ఖర్చు సీలింగును మించకుండా చూచేందుకు కమీషనుకుసహకరించడానికి దోహదం చేస్తుంది. ఎన్నికల ఖర్చులను బహిరంగపరచుట వలన వలన ఎన్నికలు స్వేచ్ఛగాను, నిష్పక్షపాతంగాను నిర్వహించడానికి వీలవుతుందని కమీషన్ భావిస్తుంది.

**13.** అభ్యర్థులు తాము పోటీ చేసిన పదవుల ఎన్నిక ఫలితాలు ప్రకటించిన 45 రోజులలోపల మండలపరిషత్తు అభివృద్ధి అధికారి ద్వారా, సంక్షిప్తితో పాటు ఎన్నికల లెక్కల తుది రిటర్నును జిల్లా ఎన్నికల ప్రాధికారులకు సమర్పించవలసి ఉంటుంది. వీరు ఈ రిటర్నులను పబ్లికుకు అందుబాటులో ఉంచి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (ఎన్నికల నిర్వహణ) నియమావళి, 2006 లోని 101,102,103(1) లో తెలిపిన రీతిలో తదుపరి చర్య తీసుకొనవలెను.

**14.** జిల్లా ఎన్నికల ప్రాధికారి, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (ఎన్నికల నిర్వహణ) నియమావళి 2006 లోని నియమం 103 యొక్క ఉపనియమం (2), (3) లలో తెలియజేసిన విధంగా, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం, 1994 క్రింద కోరబడిన సమయం మరియు ఆ రీతిలో ఎన్నికల ఖర్చు లెక్కలను సమర్పించని అభ్యర్థుల విషయంలో తదుపరి చర్య తీసుకొనుటకు ఉపక్రమించవలెను.

మండలపరిషత్తు, జిల్లాపరిషత్తు మరియు గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల ప్రాధికారులు ఈ సూచనల ప్రతిని పోటీచేయు అభ్యర్థులకు అందచేసి, వారి నుండి రశీదును (అక్నాలెడ్జిమెంటు) పొందవలసినదని ఆదేశించడమైనది.

**(రాష్ట్ర ఎన్నికల కమీషనరు గారి ఉత్తరువు క్రింద మరియు వారి పేరిట)**

సం/-జి.యం. రమేష్ కుమార్,
కార్యదర్శి (ఎఫ్. ఏ. సి).

**<u>ఈ క్రింది వారికి:-</u>**

1. జిల్లా కలెక్టర్లు మరియు జిల్లా ఎన్నికల అధికారులందరికి
2. జిల్లాపరిషత్తు ముఖ్య కార్యనిర్వాహణాధికారులు అందరికి (ఈ సూచనలు తమ తమ (జూరిస్‌డిక్షను) అధికార పరిధిలోని రిటర్నింగు అధికారులందరికి అందజేయడానికి)
3. జిల్లా పంచాయతీ అధికారులు అందరికీ (ఈ సూచనలను తమ తమ పరిధిలోని రిటర్నింగు అధికారులందరికి అందజేయడానికి)

# ప్రొఫార్మా - 1

## ఎన్నికల ఖర్చు లెక్కలను నిర్వహించేందుకు ప్రొఫార్మా

1) అభ్యర్థి పేరు :
2) పోటీ చేసిన పదవి :వార్డు మెంబరు (వార్డును తెలియజేయవలెను) సర్పంచు / మం.ప.ప్రా.ని / జిల్లా పరిషత్తు ప్రాదేశిక నియోజకవర్గం సభ్యుడు
3) గ్రా.పం / మం.ప/ జిల్లా పరిషత్తు /పేరు ________________
4) ప్రాదేశిక నియోజకవర్గం పేరు
5) ఎన్నిక తేదీ:

| ఖర్చు తేదీ | ఖర్చు పేరు | ఖర్చు పైకము | | చెల్లింపు తేదీ | చెల్లింపు పొందినవారి పేరు, అడ్రసు | పైకం చెల్లించిన యెడల వోచరు వరుస సంఖ్య | ఇంకను చెల్లించవలసిన యెడల బిల్లు వరుస సంఖ్య | ఇంకనూ చెల్లించవలసిఉన్న యెడల ఆయనపేరు, అడ్రసు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | చెల్లించినది | ఇంకనూ చెల్లించవలసినది | | | | | | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) |
| | | | | | | | | | |
| | | | | | | | | | |
| | | | | | | | | | |
| | | | | | | | | | |

**గమనిక:** వోచర్లు తీసుకోవలసిన అవసరంలేని ఖర్చులకు (ప్రైకం చెల్లింపు పొందే వారిపేరు, అడ్రసు) వివరములు తెలియజేయనవసరం లేదు.

ఎన్నిక ఏజెంటు | అభ్యర్థి సంతకము / ఎన్నికల ఏజెంటు

నేను / నా ఎన్నికల ఏజెంటు ఉంచుకొన్న లెక్కల నకలు ప్రతి అని ధృవీకరించడమైనది

**పోటీచేయు అభ్యర్థి**

(తిరుగు రశీదు)

(కార్యాలయ ఉపయోగార్థము మాత్రమే)

________________________ తేదీన ఫలితాలు ప్రకటించబడిన ______________________ (నియోజకవర్గము) నుండి ________________________అభ్యర్థి యొక్క ఎన్నిక ఖర్చుల లెక్క ____________________ సంవత్సరం __________________ (నెల) తేదీన నాకు అందినది.

**రిటర్నింగు అధికారి**

# ప్రొఫార్మా - 2

## ఎన్నికల ఖర్చు లెక్కల సంక్షిప్తి

1) అభ్యర్థి పేరు :

2) పోటీ చేసిన పదవి : వార్డు మెంబరు (వార్డును తెలియజేయవలెను) సర్పంచు/ మం.ప.ప్రా.ని / జిల్లాపరిషత్తు ప్రాదేశిక నియోజకవర్గం మెంబరు

3) గ్రా.పం / మం.ప/ జిల్లా పరిషత్తు పేరు : _______________

4) ప్రాదేశిక నియోజకవర్గం పేరు :

5) ఎన్నిక తేదీ :

6) _______________ నాటి ఖర్చు

| వరుస సంఖ్య | అంశము పేరు | చేసిన / అభ్యర్థి ప్రాధికారం ఇచ్చిన/ ఆయన ఎన్నికల ఏజెంటు ఖర్చు | | తమ అభ్యర్థి గెలుపును మెరుగుపరచేందుకు రాజకీయ పార్టీ/ పార్టీలు చేసిన ఖర్చు | | ఆయన మద్దతుదార్లు (ఒక్కొక్కరు / సంస్థ / అనోసియేషనులు మొ) | మొత్తం ఖర్చు | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | చెల్లించినది | ఒప్పుకొనినది అయితే ఇంకను చెల్లించనిది | చెల్లించినది | ఒప్పుకొనినది అయితే ఇంకను చెల్లించనిది | | చెల్లించినది | ఒప్పుకొనినది అయితే ఇంకను చెల్లించవలసినది |
| 1. | ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రణ ఖర్చు | | | | | | | |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 2. | పోస్టర్లను అంటించుటకు, చేతి బిల్లులను పంపిణీ చేయుటకు ఖర్చు | | | | | | | |
| 3. | హోర్డింగులు, గోడలపై వ్రాతలు, కటౌట్లు మొదలైన వాటికి ఖర్చు | | | | | | | |
| 4. | అభ్యర్థులు, ఏజెంట్లు, మద్దతుదార్లు ప్రచారం నిమిత్తం ప్రకటనల ముద్రణ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలకు చేసిన ఖర్చు | | | | | | | |
| 5. | ప్రచారం కోసం బహిరంగ సభల మరియు బహిరంగ సభలకు ఏర్పాట్లు చేయుటకైన ఖర్చు | | | | | | | |
| 6. | ప్రచార కార్యాలయం, కార్యాలయ సిబ్బంది నిమిత్తం అద్దె చార్జీలు | | | | | | | |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 7. | వాహనముల చార్జీలు,వాహనముల వినియోగానికి కావలసిన పెట్రోలు, ఆయిలు, లూబ్రికేషను చార్జీలు మొదలైనవి | | | | | | | |
| 8. | లౌడు స్పీకర్ల అద్దె చార్జీలు | | | | | | | |
| 9. | ఆడియో, వీడియో కేసెట్లు, ఫిల్ము స్లైడ్లు మొదలైనవాటి తయారీ, ఉపయోగం నిమిత్తం ఖర్చు | | | | | | | |
| 10. | గేట్లు, ఆర్చీలు మరియు ప్రచారం నిమిత్తం విఐపిలు, పార్టీ నాయకులు సందర్శనలకు అయిన ఖర్చు | | | | | | | |
| 11. | మద్దతుదార్లు, పోలింగు ఏజెంట్లు, ఓట్ల లెక్కింపు ఏజెంట్లు మరియు ఇంటి ఇంటికి తిరిగి | | | | | | | |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | ప్రచారం చేసేవారికి తినుబండారాలకు ఖర్చు. | | | | | | | |
| 12. | అభ్యర్థి లేదా ఆయన ఎన్నిక ఏజెంటు లేదా ఆయన ప్రాధికారమిచ్చిన మద్దతుదార్లు మొదలైనవారికి ప్రయాణం ఖర్చులు | | | | | | | |
| 13. | అభ్యర్థి నిర్వహించిన ర్యాలీలు మొదలైనవాటికై చేసిన ఖర్చు. | | | | | | | |
| 14. | ఎన్నికల ప్రచారం నిమిత్తం ఇతరవ్యక్తులు, సంస్థ, అసోసియేషను, మద్దతుదార్లు మొదలైనవారు చేసిన ఖర్చు | | | | | | | |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 15. | అభ్యర్థికి రాజకీయపార్టీ పార్టీలు సరఫరా చేసిన ప్రచార సామాగ్రి విలువ | | | | | | | |
| 16. | పైన తెలిపిన అంశాలలో చేరిఉండని వివిధ ఖర్చులు | | | | | | | |
| | మొత్తం. | | | | | | | |

**రూఢీ ప్రకటన:**

పైన తెలియజేసిన వివరములు నాకు తెలిసినంతవరకు వాస్తవములని, కచ్చితమైనవని ధ్రువీకరించుచున్నాను.

**పోటీచేయు అభ్యర్థి సంతకము**

**గమనిక:**

ఎన్నికల ఖర్చు లెక్కను అభ్యర్థి ఎన్నికల ఏజెంటు సమర్పించిన యెడల దానిని అభ్యర్థి కౌంటరు సంతకము చేయవలెను మరియు ఆ లెక్క తన వద్ద ఉంచుకొన్న దానికి ఖచ్చితమైన నకల ప్రతి అని ధృవీకరించవలెను.